శ్రీరస్తు.

కాళిదాసచరిత్రప్రకరణము.

A DRAMA.

ఇది 9046

ప్రస్తుతవేంకటగిరిప్రభువులు

అనఁగా

ఇరువదెనిమిదవపురుషులు

అయిన

వెలుగోటి.

శ్రీరాజగోపాల కృష్ణయాచేంద్రులవారి

ధనసహాయమువలన

చిలకపాటి - వేంకటరామానుజ శర్మ విరచితము.

చిలకపాటి - తిరుమలాచార్యులచే

"హిందూరత్నాకర" ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడియె.

చెన్నపురి.

1928.

 Price Rs. 1-8-0.

చెన్నపురి :

ఓరుగం. వేంకటకృష్ణారావు పంతులు గారి,

“హిందూరత్నాకర” ముద్రాక్షరశాలయందు,

ముద్రితము.

1928.

ప్రస్తావము.

ఓ వైదుష్యభూషణులారా! మహాకవికాళిదాసుచరిత్రము విరజాక్షస్మృతి
మని యెల్లవారు నెఱింగినదేగదా! అట్టియతనిచరిత్రమునందు; భోజరాజకూఁతురును
కనకాంబుజా, విరజాంబుజ యను విదుషీశిరోమణులయు నాదయాదిత్యుం డనువిప్రరా
జకుమారునియు చరితముతో సంబంధించినకథాంశమును వినోదకథాకల్పవల్లి యను పేరఁ
జంపూరూప మగుశ్రావ్యప్రబంధముగా రచియించి; ఆమహాకవి మదనసేన యను
రాజకుమార్తెను, గాంచనమాల యను (లీలావతి) వేశ్యాకన్యను ధర్మపత్నిని, భోగ
పత్నులఁగాఁ గైకొన్నకథాంశమును శృంగారరసోపేత దృశ్యప్రబంధముగా
రచించి ముద్రించినాఁడను. రసమును బ్రత్యక్షముగఁ గనఁబఱచుటంజేసి దృశ్యప్ర
బంధము లనఁబడురూపక గ్రంథములు పూర్వకాలంబున నిప్పుడును సహృదయుల్లాం
బుల కానందనిష్యందంబులైయొప్పుచుండుట సుప్రసిద్ధము. కాని నాటకమునకు నెంత
వది యయినప్రకరణముగా నిది రచింపఁబడినయది.

ఏతద్గ్రంథకథాసంక్షేపము.

ఈగ్రంథమునందు నమాత్యకేసరిమంత్రికుమారుఁడగు గోవిందచంద్రుఁడను కుమారుఁడును
సం గాడిదలమేపువారిం గలసియుండి మదనసేన యనురాజపుత్రిం బెండ్లాడి కాళి
దాసుం డనఁబ్రసిద్ధిపడసి పత్నిం గోలుపోయి ధారానగరంబునఁ గాంచనమాల యను
వేశ్యాకన్యకంజేపట్టి భోజునిసాన్నిధ్యమున వెండియుం దనసతిని బడసినచరిత్రము పద్య
ములును; చాటుసమస్యా శ్లోకములును గలసియుండుమృదుమధురవచనములచేఁ బది
యంకములు గలప్రకరణముగా స్త్రీలును బాలురును సులభముగఁ దెలిసికొనునట్లు
రచింపఁబడినది.

కథాంశములవివరణము.

౧. టియంకమున:—మధుమంతపురాధినేతకూఁతు మదనసేనను దానివిద్యా
గురువుగామించి యేకతమున బలాత్కరించి యాకన్నియచెప్పుహితముఁ బ్రతిహత
ముచేసి దానియందు వ్యతిక్రమము సేయం గడంగుట; చూచుచున్నవాఁడు చూడవల
సినశృంగారరసప్రతిబింబము.

౨. వయంకమున:—గౌతముఁడును సారథియును మదనసేనను మరణింపఁజే
దింపంబోయి లంబభుజుం డనువెలుకం బట్టుకొన నమకట్టఁగా; నాయాచార్యుఁడొ
నరించునసాగరికసంభాషణాదులు హృదయంగమం బగుహాస్యరసముతో నొప్పుచుండు
లు చుండు.

౩. వ అంకమున:—నాగరికవేషము ధరింపఁజేసి మహాపండితుఁ డని చెప్పంబడిన లంబభుజుండు రాజసభయందు విభ్రాంతుండై గ్రామ్యోక్తులు పల్క గౌతముఁడు వానివచనములు సాధుశబ్దంబు లని సమర్థించి రాజసుతకు భ్రమ గల్పించి వివాహంబు సేయించుట యద్భుతహాస్యరసంబులయావేశవిశేష మయి యుండు.

౪. వ అంకమున:—శోభనమందిరమునందు లంబభుజుండు వెఱఁగుపడి యొనరించినపరిహాసనీయకార్యంబుల నారసి మదనసేన దుఃఖించుటయు; ఆకస్యకవలన నతఁడు గాళిదాసుం డగుటయు; గౌతముఁడు కపటంబున నాదంపతుల నెడబాపి మదనసేన నపహరించుటయు హాస్య, కరుణా, ఉద్భుతరసంబుల కాలవాలంబులై యుండు.

౫. వ అంకమున:—గౌతముని నిబద్ధుం గావించి కరూశాధిపతి మదనసేన నపహరించుట వీరశృంగారరసంబుల భూమికలై చూపట్టు.

౬. వ అంకమున:—మదనసేనం గోలుపోయి కాళిదాసుండు దుఃఖించుటయు ధారానగరంబునఁ గాంచనమాల యనువేశ్యాకన్యను సంప్రాప్తయౌవనం గావించి రాజస్యాలునిచేతం జిక్కకపోయినయాకన్యను దప్పించి దానిం దనకుఁ బ్రణయపరిగ్రహముగా చేసికొనుటయు విప్రలంభశృంగారము నద్భుతహాస్యరసంబులను బ్రత్యక్షీకరించు.

౭. వ అంకమున:—రాజస్యాలకుఁడు గాళిదాసునిం జంపందలంచి కపటంబున బ్రహ్మరాక్షసునికడకుం దేర్ప నాతఁ డక్కవిని మెప్పించి కవి తనపత్నియుండువిధంబుఁ దెలిసికొనుటయు; కాంచనమాలానర్తనం బగు రాజస్యాలకుని భోజుండు స్త్రీవేషధారి యైనబుద్ధిసాగరుండనువానిచే వంచనాపరిహాసంబున దేలుపుచ్చుటయు నద్భుతహాస్యమయంబులై వేడుకఁ బుట్టించు.

౮. వ అంకమున:—కాళిదాసుండు కాంచనమాలయింటికిఁ జని విలాసోక్తుల నాయింతి నలరించుటయు, నాయతివ కవికిం గలప్రియావిరహవ్యథం గని పెట్టుటయు, బుద్ధిసాగరుండు కవిం గాంచుటయు శృంగారశాంతరసంబుల యవతారంబులై వెలయు.

౯. వ అంకమున:—కాళిదాసునియత్యద్భుతకార్యములు శృంగారసమస్యాపూరణములు భోజకాళిదాసులసమావేశమును అద్భుతరసప్రధానంబులై మహామోదదాయకంబులై యుండు.

౧౦. వ అంకమున:—భోజలీలావతులును గాంచనమాలయుఁ గాళిదాసునికి మదనసేనం జేర్చుటయు; కడుశోచనీయావస్థయం దుండుప్రియురాలిం గని కవివరుం బెండ్లిచేయుటయుఁ గరుణను శృంగారంబున నద్భుతంబునను మానసంబులం దేలించు.

శ్రీరాధానాథవిరజ మనుమూగ్రంథశాలయందు చిలకపాటి - వేంకట రామానుజశర్మగారిచే విరచితమైన గ్రంథముల జాబితా.

వినోదకథాకల్పవల్లి యను మహాకవికాళిదాసచరిత్ర.

దీనియందు ; నాటకచ్ఛాయ, మాయాసుందరీవిజయము, రససంజీవనము అను నాటకత్రయము గర్భితమై యుండును.

ఈవినోదకథాకల్పవల్లియందు ; వైదుష్యంబునం గాళిదాసాదిమహాకవులతో సమానులయిన భోజునికూతులం ; దరుణాంబుజయు విరజాంబుజయు ననువారల విద్వద్రాజకుమారుండగునుదయాదిత్యునికిం గాళిదాసుండు పెండ్లిసేయించినయతివిచిత్రచరిత్రము నుడువంబడియుండును.

ఈగ్రంథమునందుఁ బ్రతిపాదింపఁబడియుండుకథాసంక్షేపము.

విద్యాసర్వస్వ యనుకపటపు వేశ్యాకన్యక తనరూపవయోవిలాసములకు మోహించి వచ్చినవారివలన నొక్కొకరాత్రికిని వేయివరహాలు గైకొని యట్లువచ్చినవారిని తనయింటి ఉరహజారములయందుఁ గావలియుంచువిదుషీశిరోమణులం గొని విద్యాప్రసంగంబున నోడించి తనకన్యకాత్వమునకు భంగంబు గలుగకుండ మాయోపాయంబులం బ్రవర్తించుటయెఱిఁగి మహాకవికాళిదాసుఁడు కట్టెలమ్ముకొనువానివేషంబుతోఁజని యరఁటియాఁకులకట్టను దన పేర్మి మెయి నాకనకాంగికి వేయివరహాలకు విక్రయించి యాధనమునే పడపురోయిగ నొసంగి తనయసమానవైదుషీవిశేషంబు వెల్లడిసేయుచు నొక్కొకద్వారంబునందుం బెక్కులు శృంగారపద్యములు సెప్పుచు నావాకిళులఁగడచి లోనం బ్రవేశించి యావేశ్యతో విద్యావివాదంబు సలిపి దానింజయించి యదియేర్పఱిచి యుండుప్రతిసిద్ధాంతశాసనంబుల వెలకొసి తత్తన్మతతత్త్వోపన్యాసపూర్వకంబుగ జయించి నాటకచ్ఛాయ యనునొకయుపరూపకం బాడించి యాశోపవంతి నతిచతురత్వంబునఁ బయల్పఱిచి కాళికాదేవిని భోజభూపతిప్రముఖులకు సాక్షాత్కరింపంజేసితదనుచరీగణంబువలన మాయాసుందరీవిజయ మననొక యుపరూపకమునాడించి భోజునిరాణిపైఁగలిగిన యపవాదంబు నివర్తింపఁజేసి తరుణాంబుజా విరజాంబుజలకు నుదయాదిత్యునికిని బ్రణయవిశేషంబు ప్రవృత్తం బయినయతి మనోహరచరిత్రంబును రససంజీవనమను పేరం బరఁగు నేకాంకమునాటకంబుగ సభినయింపఁజేసి వసుధారిణి యనుమతియొకరాజకన్యకారత్నంబుతో భోజసుతల నుదయాదిత్యునికిఁ బెండ్లిసేయించినకథ. వెల రూ. 3-0-0

కాళిదాసచరిత ప్రకరణము.— ఈగ్రంథమునందుఁ గరూశదేశపతి మంత్రికుమారుండు గళాచంద్రుండు గురుశాపమున గాడిదెయైగాయువారిం గలసియుండి మదనసేన యనురాజపుత్రిం బెండ్లాడి కాళిదాసుండనం బ్రసిద్ధివడసి పత్నింగోలుపోయి ధారానగరంబునఁ గాంచనమాల యను వేశ్యాకన్యకం జేపట్టి భోజునిసెయ్యమున వెండియుం జనపతిం బడిసినచరిత్రము. వెల రూ. 1 - 8 - 0

శ్రీమదాంధ్ర భోజచరిత్రము.— ఇది "భోజరాజచరిత నాటకము" అనియు "భోజరాజ కవిరాజచరితము" అనియు రెండుభాగములుగల యొకసంపుటము. భోజరాజచరిత నాటకమునందు సింధులమహారాజు జరాభరంబున కోర్వంజాలక కుమారుఁడగు భోజునికి బుద్ధిసెప్పి ముంజునికి రాజ్యంబప్పగించుటయు; భోజునిజన్మపత్రిక వినిముంజుండు భోజునింజంప వత్సరాజును నియమించుటయు; వత్సరాజు భోజునింజంప శ్మశానమునకుం దోడ్కొనిచనగా నాయనుప్రకారం జరిగిన చర్యలును; ప్రాణపరిత్యాగంబుచేసికొనం గడంగిన లీలావతీకన్యకను మారువేషంబుఁ దాల్చినకుమారుండు రక్షించుటయు; పుత్రవధశోకాతురుండై ముంజుఁడువహ్నిప్రవేశంబొనరింపఁ గడంగుటయుఁ గీర్తిచే బుద్ధిసాగరుండు తప్పించి కుమారు నప్పుడు బ్రదికించినట్లు తెలిపి భోజునికి లీలావతీ పాణిగ్రహణంబును ధారానగరరాజ్య పట్టాభిషేకంబును; భోజరాజ కవిరాజచరితమునందు:— భోజరాజునకును; కాళిదాస, భవభూతి, భట్టబాణ, దండి మాఘ, మల్లినాథ, శంకర, శుక, క్రీడాచంద్ర ప్రముఖులగు ననేకకవిరాజులకును జరిగిన చరిత్రంబు చెప్పంబడియుండు. వెల రూ. 1 - 8 - 0

చమత్కారకథాకల్లోలిని. ఇది, రోచనుఁడను రాజకుమారుఁడు మందారమాల, మదనమాల, మదనసేన, వసంతసేన, మదలేఖ, చందనలేఖ లనువిద్యాధరరాజ కన్యారత్నంబులను బరకీయాభావంబునఁ బరిణయమైన శృంగారచరిత్రము.
రెండుభాగములు. వెల రూ. 1 - 8 - 0

శ్రీమదాంధ్ర వచన బ్రహ్మవైవర్తమహా పురాణము. ఇది వ్యాస విరచితమగు సంస్కృతమునకు సరియైనది సకలశ్రుతీతిహాస పురాణములయందు గలసందేహములం బోగొట్టుటకు. పురాణసూత్రమనునామాంతరముతో బదవమహాపురాణముగ నితర పురాణాదికథలకు మూలభూతములగు గోలోక భూలోక రాధాకృష్ణులకథలును, లక్ష్మీ, సరస్వతీ, దుర్గా, సావిత్రీ, తులసీ, గంగా, వసుంధరాదిసమస్తస్త్రీ దేవతోపాఖ్యానములు మూఁటను, నారాయణ, మహాదేవ, విరాట్పురుష, గణేశాది చరిత్రంబులనేకంబులు, తన్మంత్రోపాసనావిధులును, జనులకావశ్యకముగ నెఱుంగవలసిన ప్రతివిషయంబులును మహర్షి దీనియందు జెప్పెను. దీనిలోని శాఖాకథలంబట్టి పురాణాంతరంబులు, నిందలి ప్రమాణములంబట్టిస్మృతులు ఏర్పడినవి. వెల రూ. 3 - 8 - 0

శ్రీరాధికాపరిణయము అను శ్రీగోపికథాకౌముది:—ఇందు పమయూఁడు యయాధములగోపికల యవతారంబులును; వారిపూర్వజన్మవృత్తాంతములును; ప్రస్తుతమున కృష్ణప్రాప్తికై వారుసలిపిన వ్రతాదులును; ఫలప్రాప్తియు; శ్రీరాధికావతారంబును; ఆమెవైభవంబును; శ్రీరాధికావివాహంబును; శ్రీరాధ కృష్ణునినటవేషంబు గాంచి మోహించితత్ప్రాప్తికై తదాజ్ఞచే దులసీవ్రతంబు సలుపుటయు స్త్రీవేషధారియైవచ్చి శ్రీహరి రాధను పరీక్షించుటయు గోపికలలోఁగలిగిన యంతఃకలహంబు నివృత్తంబుసేయు ముక్తావృక్షములను మొలపించి తన్ప్రభావము విశదపఱిచి శ్రీరాధాదేవి తనకు గోకులపట్టపుమహిషియని తెల్పి యాదేవితో రాసోత్సవంబు లనుభవించి నందనందనుండు శ్రీరుక్మిణ్యాదికాంతల ప్రార్థనంబున ద్వారకకుం దోడ్కొనిచనుటయు నిత్యాది కృష్ణచరితము లనేకములిందుగలవు. వెల రూ. 1-0-0

ఆంధ్రకల్కిపురాణము. ఇది శ్రీనారాయణమూర్తి యీకల్యంతంబునం జేయం బోవుపదవదియగు కల్క్యవతారముయొక్క చరిత్రము. శ్రీవ్యాసవిరచితమైన సంస్కృత కల్కిపురాణము ననుసరించి పద్యకావ్యముగ రచింపబడినది. వెల రూ 1-0-0

ఆంధ్రతనిశ్లోకి. ఇది ద్రవిడభాషలో పెరియ వాచ్చాంబిళ్ళెగారు రచించిన తనిశ్లోకికిసరిగా నాంధ్రీకరింపబడినద్యోదాహృతములగు ప్రమాణవాక్యములకర్థముతో శ్రీరామాయణములోముఖ్యములగు శ్లోకములకుశ్రుత్యాదిసమ్మతములగు మహార్థములొక్కొక్కపదమునకు వాక్యమునకు నలువదేబదివిధములనుపన్యసింపంబడి యుండు.

వెల రూ. 1-0-0

శ్రీతులస్యుపాఖ్యానము. ఇది లక్ష్మీదేవి తులసియను రాజపుత్రియై జన్మించి శంఖచూడునికింబత్నియై నారాయణునిచేత పాతివ్రత్యభంగంబునుబొంది తత్పత్నియై తులసీపత్రరూపమునుధరించిభగవంతునికైకాంతకైంకర్యప్రవణయైనచరిత్రము,

వెల రూ. 0-8-0

సుమనో వినోదనభాణము. ఇది శాకుంతలాదులవంటినాటకము. సుమశేఖరుఁడనుశృంగారనాయకుఁడు నవమంజరియను భోగముకన్నెకుఁ దాలిగన్నెతికముపెట్టిన శృంగార చరిత్రము. పద్యములుగలసినవచనశైలి బహురసవంతమైయుండును. 0-4-0

వినోదకథాకల్పవల్లియు, కాళిదాసచరిత్రప్రకరణంబును, ఆంధ్రభోజచరిత్రంబును పరస్పరసంబంధముగలవిగానవీనిలో నొకటిజదువుకొన్న వారికి మఱిరెండు నత్యావశ్యకము.

చిలకపాటి - వేంకటరామానుజశర్మ అండు సన్.

నెం. 18, పెరుమాళ్ కోవిల్ తోట వీధి, మద్రాసు.

వెనుక నుదహరించిన గ్రంథములు వలయువారి క్రిందివిలాస దారులకు వ్రాసి తెప్పించుకొనవలయును.

1. చిలకపాటి. వేంకటరామానుజ శర్మ అండ్ సన్,

నెం. 16, పెరుమాళ్ కోవిల్ తోట వీధి,

సాహుకారిపేట పోస్టు,

మద్రాసు.

2. పిడుగు. వేంకటకృష్ణారావు పంతులు,

2/40, పెద్ది నాయని వీధి,

మింట్ బిల్డింగ్స్ పోస్టు,

మద్రాసు.

శ్రీరస్తు.

శ్రీరాధాకృష్ణపరబ్రహ్మణేనమః.

కాళిదాసచరిత ప్రకరణము.

ప్రథమాంకము.

నాందీపద్యము.

కం. ఇదె! పూర్వకవీంద్రులకును । హృదయాబ్జములఁ బొదలఁబఱచినపోలె వెలిఁగి,
ఇచ్చెదఁ బద్మవాసినీవా । గ్మదపతులకటాక్షలీల మనుజవ్యులకున్.
నాంద్యంతంబున సూత్రధారుండు రంగంబుఁ బ్రవేశించె.,

సూత్రధారుఁడు.

చం. సరసిజసంభవాదిసురసంతతి కైన నలభ్యుఁడౌ మహా,
పురుషుఁడు వేదవాక్యనుతభూతిఁ జెలంగుమహాత్మ గోపికా,
తరుణులఁ గూడి భక్తపరతారతి లీలఁ జెలఁగుచుండునా,
పరమదయామయుండు పశుపాలకబాలుఁడు మమ్ముఁ బ్రోచుతన్.

అని పుష్పాంజలివికిరణంబుఁ గావించి,,

ప్రకరణార్థప్రకాశిక.

నాటకాదిరూపకములకు మొదటం జెప్పఁబడుపద్యము నాంది యనంబడును.

అందుఁగావ్యార్థసూచన ముండవలయును ఇచటం బూర్వకవి యనుటవలన నేతత్ప్రబంధప్రతిపాద్యుఁడు పూర్వకవి కాళిదాసుండను కావ్యార్థము శబ్దసూచితమగు చున్నది.

మఱియుఁ బద్మవాసినీవాగ్మదపతులకటాక్షలీల మనుజవ్యాలకున్,, అనుట వలనవారు సంపదయుఁ దత్సంపాదకమగువిద్యయుఁ గలవారను నర్థము స్పష్టమయ్యెని.

ఈ నాందియందు ఎనిమిది పదము లున్నవి గాన నిది యష్టపదమైననాంది యనంబడు.

ఏం? ఓ! నాచేయఁదలఁచినరూపకప్రయోగంబునకుం దోడ్పడువారెవ్వరును రాక యున్నారు?

నటి. ప్రవేశించి ,,

ఆర్య! భవన్నియోగం బనుష్ఠింప నిదె యేగుదెంచినదాన.

సూత్రధారుఁడు. నటీ! అట్లైన నేతత్పరిషత్సమారాధనంబు సేయంబూని నాకుసహాయవై ప్రవర్తింపుము.

గీ. గీతకళాకుశలలుఁ బ్ర । ఖ్యాతగుణోత్తరులు రసికు లధిగతశాస్త్ర,
వ్రాతమహాశాత్ము లధికవి । నీతులు సభఁ జేరి రిపుడు నెమ్మి దలిర్పన్.

నటి. ఆర్య! ఇట్టియపరిమేయవైదుష్యభాషణులకుం బరితోషంబుఁ గల్పింప మనకు శక్యంబగునే!

సూత్రధారుఁడు. నటీ! అట్లనుకొనకుము. పండితగోష్ఠి నలరించుటకష్టంబు గాదు. వారు గుణమాత్రగ్రాహకులు గాన సంతసింతురు.

నటి. ఆర్య! అగుఁగాక! ఇంతకుముం బ్రవృత్తంబులై యుండురూపకంబు లెల్ల నీసరసాగ్రేసరులు గాంచియుండకపోరు. అట్టివి ప్రయోగించిన ఫలం బేమి?

గీ. అనుపమోదారరససమాహార్య మగుచు । నభినవాద్భుతసద్వస్తుసుభగ మైన,
రూపకవరంబు గాని నిరూఢిఁ గాంచ । దీయభిజ్ఞులనెమ్మది కింపు నింప.

అట్టిది యారయం దగు!

సూత్రధారుఁడు. స్మృతి నభినయించి హర్షంబుతో ,,

ఓనటీ! భవద్వచనంబువలన తథావిధప్రశస్తి వడసియుండునదిమదీయస్మృతిపథసంచారంబుం గాంచె. అది చిలకపాటి వేంకటరామానుజశర్మ రచియించినకాళిదాసచరిత్రప్రకరణంబు.

నాందీశ్లోకంబు పఠియించి మొదటిసూత్రధారుఁడు నిర్గతుం డయిన నట్టివాఁడు మఱియొకరుండు ప్రవేశించి ప్రస్తావనాంగంబుల జరుపును.

సూత్రధారుండనఁగా:— నాంద్యుపకరణముఁ బ్రవర్తింపఁజేయువాఁడు. సూత్రమనఁగా:— నాంద్యుపకరణములు.

నటి. ఆర్యా! సరే! ఏతద్రూపకప్రతిపాదితం బగువస్తువు తొల్లి యజ్ఞదత్త ప్రముఖులు తమతమపాత్రంబులతో నఖిలాగమవేదు లయినరసికవరులు శ్లాఘింపం గవివరుసంగుం గలగౌరవవిశేషం బన నభినయించినది గాదే!

సూత్రధారుఁడు. నటీ! ఔను! తదనుసారంబుగ నీయాంధ్రకవి తెలుఁగు బాసం గల్పించిన వాఁడు.

నటి ప్రమోదంబుతో,,

ఆర్యా! మనసేయుంబూవినసమృద్ధిగ తాభినయశాస్త్రపారీణతాప్రదర్శనంబు సఫలంబగు.

శా. శృంగారంబు రసంబు సాధుజననిస్సీమప్రమోదావహం,
బంగంబు ల్కరుణాదికంబు లతిచిత్రార్థంబు సద్వస్తువు,
త్తుంగోదారయుతు ల్సభాసదులు సంస్తుత్యస్వభావంబులై,
యంగారుం గవిపుల్కు లన్ని యిట నాహా కూడె మోదంబుగన్.

కావం దత్ప్రకరణప్రయోగంబు మహోత్సాహదాయకంబు గాఁగలదు.

సూత్రధారుఁడు. అట్లగు నేని యీ ఋతువు నధికరించి గీతం బొక్కటి పాడుము.

నటి. ఆర్య! ఇదె భవన్నిదేశం బనుష్ఠించెదను.

పాడుచున్నది,,

కం. * మలయానిలమిళనోత్కట । కలమదకలకలవిరావకలకంఠంబై,
లలితమధులుబ్ధషట్పద । మిల మధువు ప్రమోదభరము నిగుర్తించెన్.

సూత్రధారుఁడు. నటీ! నీవు పాడినగీతంబు కడురసావహంబైయొప్పె. ఈవసంతాగమమును నేను వర్ణించెదను వినుము.

ఉ. చారువనస్థలీనవవసంతవివాహమహోత్సవంబునన్,
సారసబాణవహ్నిశుభసాక్షికమై తగుదానియందు నా,
సారపికద్విజావళులు జాతముదంబున మాటిమాటికిన్,
జేరి మనోహరధ్వనులఁ జెప్పెడి మంగళమంత్రసంతతిన్.

---

* మలయానిలముసంబంధపడుటవలనఁ దద్దయు మోహనందపుటామునుం గొని కోవెలలు కలకలధ్వనులు సేయుచున్నవని యర్థము.

నటి. శ్లాఘించుచు,,

ఆర్య! మీరు వర్ణించినమధువర్ణనంబువలన వివాహోత్సవంబునందు ద్విజవరులు మంత్రోచ్చారణంబు సేయుచు రవము వేర్పడుటంజేసి మధుమంతపురాధిపతి యగువిక్రమసింహునికూతురు మదనసేనకు వేదవిద్యాశిరోమణినాదమనోహరంబుగఁ బరిణయంబు జరుగుట యభివ్యజ్యమానం బగుచున్నయది.

సూత్రధారుఁడు. నటీ! అది యిప్పుడెట్లు జరుగును? మదనసేనయందుం దమకం బుంచే విద్యాగురుఁడగు గౌతముఁడు దానిలోఁ గలసి యుక్తులు లాగుచున్నవాఁడు. రాజపుత్రి యతని కొల్లదు. బ్రాహ్మణుండును గడుమోసగాఁడు. అలంతింబోఁజ వాఁడు గాఁడు.

* నేపథ్యంబున,,

చం. అనుపమ రామణీయక విహారపదం బగు మోముదమ్మియున్,
స్వనుతనవాభిరూప్యరమ నేడుకఁ గుల్కెడునంగయష్టియున్,
ఘనఘృతవిలాసవైభవము వంగు సెలంగెడు కాను నొప్పునా,
వనజదళాక్షిఁ గూడి సుఖవారిధిఁ దేలనిజన్మ మేటికిన్.

సూత్రధారుఁడు. నేపథ్యంబువలనికి దృష్టులు నిగుడించి శంకించుచు,,

ఆ! ఇదె వచ్చుచున్నవాఁడు గౌతముఁడు! మోసగాఁ డని తన్నుఁ బల్కిన పల్కు వినియెం గాఁబోలు! అల్లుఁడేని నాయందుఁ గినుకఁ గాంచు.

నటి. ఆర్య! ఇతఁడు గౌతముఁడు గాఁడు. తన్నేపథ్యధారి యయి చనుదెంచు మనమణికంఠుండు.

సూత్రధారుఁడు. నటీ! నన్ను బయితమించుక భ్రమపఱచినయితని యభినయ చతురత కడు నభినందనీయంబు. ఇఁక మన మనంతరకరణీయంబునకుం బ్రయత్నింప జనుము. పోవుదము రమ్ము.

అని నిష్క్రాంతులైరి.

† ప్రస్తావన.

---

* నేపథ్య మనఁగా:—గాయకులు మొదలగువా రుండెడు యవనికాంతస్థలము.

† ప్రస్తావన యనఁగా:—సూత్రధారుఁడు నటితోనైనఁ డె, నటునితోనైనఁ డె, విదూషకునితోనైనఁ డె, మాటలాడుచుం జిత్రోక్తులం దనకార్యంబు నుడువునెపమునం బ్రస్తుతకథోపక్షేపణము గావించుట. దీని కాముఖ మనియుం బేరు.

గౌతముఁడు ప్రవేశించి,,

ఆ! రాజపుత్రయగు మదనసేన రూపరేఖావిలాసంబులనే నెంతని వర్ణింపఁగలవాఁడ.

ఉ. పూర్ణశశాంకబింబమును బోలెడు ముద్దులు గుల్కు మోమును,
గర్ణతలోపరక్త ధవళాసితచంచల నేత్రపద్మముల్,
వర్ణితచంచలాలతఁ బాసి చెలంగెడు సంగయష్టియుం,
దూర్ణము పెట్టి దిట్టలను దూఁగఁ జేయవె మానసంబులన్.

ఈ మనోహరాంగి నాతో విద్యాభ్యాసంబు సేయం గడంగినకొన్ని నాళ్లకు

సీ. ఇంచుకించుక మించు చంచలభావంబు విప్పువాల్గన్నుల మెప్పు గుల్క,
శ్రీకరంబైన స్మరస్మేరవిలాసము ల్మోముపంకజంబున మురువు లీన,
సన్మితంబులై యుదుటు పూపఁ గడంగు పచ్చకోకచన్నులు గులుకులొలుక,
సమగ్రమయి యొప్పునరుణంపు నునుతళుకు యధరబింబంబున పొదలింప,

గీ. భావసౌరభ మెదను జూపట్టఁ దొడఁగ,
సంగకంబుల లావణ్య మలవరింప,
యౌవనోద్భేదవేళ నీ పూవుఁబోఁడి,
యుండు సింగారమాత్మ మోహార్తి ముంచె.

ఇట్టి యతివిలోభనీయం బగు యౌవనోద్భేదంబున,

చం. చదువులు సెప్పుచెప్పు దలఁచాన మనోజ్ఞవిలాసవైఖరుల్,
మదిని గలంప సాగ నను మానవిలగ్న నిందు కోఁగిటన్,
బొదవఁ దలంచి గ్రక్కున బుద్ధి మరల్పుచుఁ గాముఁ దూఱుచున్,
మదవతికి న్వివేకముఁ గ్రమంబునఁ దెల్పు నెపంబు దోఁపఁగన్.

అదియటునుండఁగాక,

గీ. ముగుద పతిధుంపఁ గోరి నామోహ్రిల పొండ,
దాని సోయగమే మదిఁ దలఁతుఁగాని,
శాస్త్రపారార్థములు పల్కువాయ తెలివి,
నించుకేనిఁ దలంపున కెక్కవపుడు.

మఱియు నాచంద్రవదనామణినగుమొగంబుఁ గనుంగొననియొక్క క్షణంబు నయితము యుగసహస్రంబుగాఁ దోఁచుచున్నది. క్రమక్రమంబున నొడఁబఱచి యేన దీనిం బెండ్లాడెదను. ఇది యెల్లవిద్యలయం దసదృశం బగుపాండిత్యంబుం గడించియున్నది గాన దనకంటె విద్యలయందుం దక్కువైయుండువాని వరియింపం గడంగదు. ఏన దీనికంటె నెల్లవిద్యలయం దధికుండను. నామనోగతార్థంబు నివేదితంబు సేయ వల్లెయనును.

చింతయభినయించుచు ,,

ఏలకో ! యీదంతిగమన యింతదనుక రాకున్నది ! సూర్యోపస్థానాదు లొనర్చినప్పుడ నాసన్నిధికిం జేరునావన్నెలాడి సూర్యుండు యుగాంతరాధిరూఢుం డయ్యును దడయుచున్నది.

ప్రోలం గనుంగొని ,,

ఇదె మదనసేనసఖి గుణమాలిని వచ్చెడిని ! దీనివెనువెంట నదియు వచ్చు !
గుణమాలిని ప్రవేశించి. ఊరుపునిగుడ్చుచు. ఆత్మగతమున ,,

ఇప్పటికేఁ గదా ! నామానసంబు సుస్వస్థతం గాంచినది. రాజపుత్రి ఋజుబుద్ధితోఁ బ్రవర్తించుచున్నది బ్రాహ్మణుండు సుతాసమాన యగుశిష్యం గోరుట తగునా యని యెంచక మదనసేనయం దనురక్తుండై యున్నవాఁడు. తల్లక్షణంబు లుపలక్షించుచు, గురువునం దతిభక్తిగలది గాన నాప్రియసఖి మదనసేనకది యే మనుకొనునో యని తలంచి యెఱింగింపక యుండెద. ఎప్పుడేని యీపాఱుండు పదరి పైఁబడం గడంగు నని భయం పడుచు వీరియుభయసన్నిధానంబు వదలక మెలంగుచున్నదాన. నాగోరుచుండినరాజు మువలయు నేటి కయ్యె. ఇంక నాకుం గంటికిం గూరుకు పట్టు. బ్రాహ్మణునికి వృత్తాంతంబు దెలిపెదను.

పరిక్రమించి ,,

ఆ ! ఈబ్రాహ్మణుఁడు మదనసేనయం దాసక్తుఁడై కడు నిడుమలు పడుచున్నవాఁడు.

ఉ. నిద్దుర లేక రక్తరుచినిర్భరమై కనుదోయి యొప్పెడిన్,
వద్దయు మేను పుష్పశరతాపము హెచ్చుటఁ జిక్కెవైళమే,
ప్రొద్దును జింతయుం జిడత పుల్కలు నష్టము లైనయూరుపుల్,
పెద్దయు నీతనిం దొడరి పీడితుఁ జేయుచునున్న వక్కటా.

ఈమందప్రతిభుం డందరానిపండున కన్ను సాచుచున్నాఁడు. కఠోరం బగు రాజాముదలకు వెలుఁగంది పదరక బాధలుపడుచుండెడిని. ఈయడియాసయునిర్తతిని వర్తింపంబోయెడి.

ప్రకాశముగ,,

బ్రాహ్మణోత్తమా! వందనము!

గౌతముఁడు. ఓసి గుణమాలినీ! అభీష్టప్రాప్తిచేసలయుచుండుము విశేషమేమి?

గుణమాలిని. వేదవిద్యాశిష్టుఁడా! నీపలుకులువ్యర్థంబులగునే! మీర లీవేళఁ * ప్రియార్థంబు వడయఁబోయెదరు.

గౌతముఁడు. సొంతసంబుతో ఆత్మగతమున,,

ఈగుణమాలిని పలికినపలుకు; మదనసేన నాయందుం బ్రియంబుం గొనియున్న దనునర్థంబును సయితము బోధించుచున్నది. అట్లయగునేని యింతకంటె శ్రేయంబు వేఱొండు గలదా!

ప్రకాశముగ,,

ఓసీ! ప్రియార్థంబని నీనుడివినపదంబు బహువిధార్థంబుల బోధించుచు నభీష్టార్థంబును దోఁపమింజేసి మానసంబునకుం ద్వైరార్తిఁగల్పించుచున్నయది. దానివివరింపుము.

గుణమాలిని. నవ్వుచు,,

గురుపుంగవా! ఏపదంబునకేనిశ్రోత్రియు నిజభావానుసారముగ నర్థము స్ఫురింపఁజేయంగలఁడు గాదె! కాని మీరకనేకార్థంబు లగుచున్నవేమో?

గౌతముఁడు. ఆత్మగతమున,,

ఈగుణమాలిని బహుచతుర. నాకుం గలయుత్కంఠార్తి యెఱింగియే యిట్లనుచున్నది. ఈయర్థంబుఁ బ్రచ్చి యడిగిన నవ్వు చేలం జేయు. కాననిది మాని యొండర్థంబుఁ బ్రస్తావించెదను.

ప్రకాశముగ,,

ఓసి గుణమాలినీ! రాజపుత్రి శాస్త్రపాఠంబు పఠియింప నింత తడవయ్యె నేల రాకున్నయది.

---

* ప్రియార్థము:— ఇష్ట మయినధనము,, అనునది పైకిఁదోఁచునర్థము. ప్రియ యనఁగా నిష్టురాలైననాయిక. తద్రూపమగునర్థ మనఁగా తదుత్క్యాత్మకవస్తువు,, అనునది గూఢార్థము.

గుణమాలిని. గురువర్యా! ఇఁక నీశాస్త్రపాఠంబు లేల! అన్నియుఁ ముగిసె.

గౌతముఁడు. ఆత్మగతమున,,

ఆమగువయు నావలె మదనశరార్తయయ్యె నేమొ? కానిచోఁ బాఠంబు లేఁల వదలుకొనును?

ప్రకాశముగ,,

ఓసి గుణమాలిని! మదనసేన శాస్త్రపాఠంబులు వదలుట యేల?

గుణమాలిని. ఓశ్రోత్రియా! నీయదృష్టంబు ఫలోన్ముఖం బయ్యె. అదియ కారణమనం జనును.

గౌతముఁడు. సంతసంబుతో. ఆత్మగతమున,,

ఈగుణమాలిని మాటలతీరు మదనసేన నాయందుం బ్రేమింపఁబడియుండునను నర్థంబు సూచితంబు గావించెడిని. ఇంకను నమ్మం జనదు. క్రమక్రమంబుగ మాటలవెంబడిఁ దేటతెల్లంగ విస్పష్టంబుగ నెఱుంగుదునుగాక.

ప్రకాశముగ,,

ఓసీ యింతదనుక నిగూఢార్థంబుగ మాటలాడితివి. కలిగినయర్థంబు వెల్లడిసేయుము.

గుణమాలిని. పండితవర్యా! గూఢార్థంబు మఱేమియు లేదు. భర్తృదారిక మిమ్ము గురుదక్షిణాప్రదానపరితోషితస్వాంతులం గావింప నపరిమితమణిగణపూర్ణంబులగు బంగరుపళ్లెరంబుల దాసీగణముచే నెత్తించికొని భవత్పాదార్చనంబున కిఁచుక తడసి వచ్చె. అర్థంబెల్లరకుం బ్రియంబు. అదిపుణ్యఫలంబువలనం గాని ప్రాప్తింపదు అట్టివిత్తం బనంతంబుగఁ గలుగం బోయెడిని. కానఁ బ్రియార్థంబుం బడయంబోయెద రనియు మీయదృష్టంబు ఫలోన్ముఖం బయ్యె ననియుఁ బల్కితిని. ఇందేమియు గూఢార్థంబు గానంబడదే! ఉండునుపో! మావంటిమూఢాత్ముల కెట్లెఱుకపడు?

గౌతముఁడు. వెలవెలఁబోవుమోముతో ఆత్మగతమున,,

కట్టా! తా నొక్కటి దలంప దైవం బొకటి దలంచు నన్నమాట యథార్థం బయ్యె. ఏను రాజపుత్రీపరిణయ పరీరంభాదిసుఖంబులం గోరుచుండఁ దదీయదర్శన సల్లాప వినోదంబు సయితము దుర్లభంబు గాబోయెడిని. హా! దైవంబు కడుఁ గ్రూరతరంబు. ఏమిసేయుదు!

అని తల వాంచుకొని యూరకుండె,,

గుణమాలిని. నవ్వుకొనుచు,,

ఓపండితోత్తమా! అపరిమితంబు లగుమణిగణంబులు మీకుఁ బ్రాప్తింపంబో యెడినని నేఁ జెప్పినవచనంబు చెవి సోఁక నపగతఖేదుండవై సుప్రహాసాతిశయంబుఁ గాంచిన మొగంబుతోఁ గనంబడవలసియుండ నట్లు గాక దీనతాభాజనం బనం దగిన వాఁడవు వోలెఁ జూపట్టెద విది యేలకో? ప్రియశిష్య యగుమదనసేనం బాయ మనంబు రాకున్నది కాఁబోలు?

గౌతముఁడు. ఆత్మగతమున,,

ఇది యాప్రతివచనముగ నధిక్షేపించినయది. రాజకులసంచారనిపుణ లిట్టియర్థం బుల నతిచతురలు గారె!

ప్రకాశముగ,,

ఓసి గుణమాలినీ! అందుకై కాదు! మఱియుం గొన్నిశాస్త్రంబులు పఠనీయం బులు గల వవి పఠియింపకయ విద్యాపరిచయమునుండి విరమించుకొనుట యేలకో యని విచారపడియెదను.

గుణమాలిని. బ్రాహ్మణోత్తమా! మదనసేన మీతో ననేకశాస్త్రంబు లభ్యసించె. ఇంక నిప్పటి కీయెలజవ్వని యభ్యసింపం దగుశాస్త్రం బొండు గల దది దానిమగనితో నభ్యసింపంగలదు సూవె! అందు కేల మీరు విచారంపడియెదరు?

గౌతముఁడు. ఆత్మగతమున,,

ఆ! ఈచేటిక యెట్లు మాట్లాడినను మరల్చుచున్నది. నామొగమువలన నేను భర్తృదారికయం దనురక్తుఁడనై యుండు నర్థంబు రాఁబట్టం గడంగెడిని. అనువు మెయిం దప్పించుకొనుచు మాటలాడంజనును.

ప్రకాశముగ,,

ఓసీ! నీవక్రోక్తిచాతుర్యం బటుండనిమ్ము. ఇప్పుడేమ రత్నంబుల కాశించితినా!

గుణమాలిని. మందస్మితంబుతో,,

ఓమహాత్మా! భర్తృదారికగుణరత్నంబులపైఁ గోరిక యొదవమీకుఁ గేవల రత్నంబులయం దాస వొడమునే!

గౌతముఁడు. ఆత్మగతమున,,

ఆ! ఈచేటికకుటిలవచనంబు లేమందును. వీనిని సమర్థించెద.

ప్రకాశముగ,,

ఓసి దాసీ! దానివినయాదిగుణంబు లట్టివె!

గుణమాలిని. బ్రాహ్మణోత్తమా! అట్లగుటంజేసికాదె మదనసేనయందుం * ప్రియంబుంచితిరి.

నేపథ్యంబునఁ గలకలము,,

గౌతముఁడు. ఓసీ గుణమాలినీ! ఆకోలాహలం బేమి?

గుణమాలిని. బ్రాహ్మణోత్తమా! భర్తృదారిక మీకు గురుదక్షిణ సమర్పింప మణిగణపూర్ణంబు లగుబంగరుపళ్లెరంబులు దాసికలు గొనిరాఁ దూర్యస్వనములతో భవన్మందిరమున కేగుదెంచుచున్నది. ఆరాజపుత్రికం బలసికొని యేతెంచుగజఘటలయు గజ్జెంబులయు ఘీంకారహేషితధ్వానంబులును భూషణగణవిరావంబులును వర్షవరుల సాహసోనినాదంబులును బెఱసి యీమహాకలకలంబు వీతెంచెడిని. భర్తృదారిక సను దెంచు వృత్తాంతం బెఱింగింప దొలుత భవత్సన్నిధానంబున కేఁ జనుదెంచినదాన.

గౌతముఁడు. త్వరతో,,

ఓసీ గుణమాలినీ! నీవు వైళంబ భర్తృదారికకడ కరిగి నన్నస్వస్థశరీరుంగా నె ఱింగించి బలంగమును వాకిట నాపి ఒంటిమై రమ్మనుము.

గుణమాలిని. ఆత్మగతమున,,

ఇది యావిప్రుండు మదనసేనతో నేకతంబున మాటలాడ నారసి చేసినయనువు. కానిమ్ము. ఇ ట్లొనరింతునో!

ప్రకాశముగ,,

గురువర్యా! భవన్నిరోగం బనుష్ఠించెద.

అని నిష్క్రాంత యయ్యె.

గౌతముఁడు. కట్టా! ఏమి సేయంజాలుదు. మదవతీముఖచంద్రదర్శనోత్సవంబు పతతము నాకింక లభింపం బోదు. ఇప్పుడైన నీయిందీవరేక్షణతో మాటలాడి యేక తంబున మానసం బెఱింగింతు నటన్న నో గుణమాలిని దాని నెడబాయకుండుటంజేసి యనువుపడం బోలదు. దేవుం డెట్లు సేయనున్నవాఁడో!

* సంతోషముంచితిరి. అనునది పైకిఁదోఁచునర్థము. స్నేహముంచితిరనునదిగూఢార్థము.

చం॥ మదవతి నాకడ న్నిలిచి మాటలు సెప్పఁ గడంగు వేళ నా,
మది రొతిఘించెద న్నియతి మంచిఫలంబు నిడు ద్విజేని స,
మ్మదధరణీధ్రకోటితటమండలి కొక్కనవాడ నాడు పెం,
పొదవు నిలాతలంబున శుభోన్నతి యన్నది యియ్యి దారయాన్.

అట్లు గానినాఁడు,

చం॥ సుమశరతాపదావశిఖి శుష్కతృణం బటు చచ్చుకంటె నా,
రమణిని గాఁగిటం బొదివి రాజనిభాననవేమసంగసౌ,
ఖ్యముఁ ద్రుటి గాంచి భూరమణకల్పితదండశ మేను వాసి ని,
స్సమముద మందుదు న్నికృతిశాలితఁ బట్టెదఁ గామినీమణిన్.

గుణమాలినీద్వితీయయై మదనసేన ప్రవేశించుచున్నది.

మదనసేన. ససంభ్రమముగ నరుగుచు,,

ప్రియసఖి! గుణమాలిని! మనయాచార్యుం డింతయస్వస్థశరీరుం డగుటకుం గతం బేమొకో!

గుణమాలిని. భర్తృదారికా! ఈయర్థంబు * తన్మనోజవృత్తివిశేషైకవేద నీయంబైయున్నది.

మదనసేనయుం గుణమాలినియుం గౌతమునిసమీపమునకుం జనిరి.

మదనసేన. వినయంబుతో,,

ఆచార్యులపాదకమలముల కంతేవాసిని మదనసేన యభివాదనము సేయుచున్నది.

గౌతముఁడు. రాజపుత్రి! బుద్ధిమతి వగుదువు గాఁక.

గుణమాలిని. ఇంచుక నవ్వుచు,,

బ్రాహ్మణవర్యులయాశీర్వాదంబు తథ్యంబు గావలయును.

మదనసేన. ఓమహాత్మా! మీర లస్వస్థశరీరులరై యున్నారని వింటిని. రాజనకునికిం జెప్పిపంపి నిదానదక్షు లగుభిషక్శిరోమణుల రప్పించెదను. ముదలయే?

---

* మనస్సునం గలిగినవ్యాపారవిశేషంబున కొక్కటికే యెఱుంగందగినది. అనఁగా:—అతనిమనోవృత్తికే యది తెలియును అనిభావము. ఇది పైకిం దోఁచునర్థము మనోజవృత్తివిశేషము అనఁగా:—మన్మథావస్థావిశేషము, తదైకవేద్యము; అనఁగా:—అది యొకటిగానే యెఱుంగునది. అనుపీయర్థము గూఢము.

గౌతముఁడు. ఆత్మగతమున,,

ఈగోల నాకుంగలిగియుండువ్యాధిని నివర్తింపంజేయు సిద్ధౌషధంబు తాన యై యుండ నది యెఱుంగక యితరుల వెజ్జుల రప్పించెద ననుచున్నది. ఇది దీనితో నీప్సితంబు సంపాదింపం దగువేళ గాఁగలదు. ఈనెపంబున నీచేటిని వెడలనడిచితి నేని రాజపుత్త్రికి మదీయమనోరథంబుం దెలుపవచ్చు. దైవం బనుకూలంబై రాజసుత చేత నీమాట చెప్పించె.

ప్రకాశముగ,,

రాజపుత్త్రి ! వైళంబ యగదంకారులఁ బిలిపించుట యొప్పు.

మదనసేన. మహాత్మా ! అట్ల యొనరించెదను.

గుణమాలినిం గాంచి,,

ప్రియసఖి ! నీ వతివేగంబునం జని యాచార్యులయస్వస్థశరీరత నాజనకునికి విన్నవించి తత్ప్రేషితుల నగదంకారులం దోడ్కొని రమ్ము.

గుణమాలిని. ఐనని యట్లుండెను,,

మదనసేన. ప్రియసఖీ ! ఆచార్యునికి వ్యాధి ప్రబలము, బెంపు వడయుచు న్నది. కడువలపట యగును. ఇంకలకుం బ్రతిక్రియ సేయం దడయఁ జనదు. నిన్ను వేఁడుకొనియెదనే ! వైళంబ చని భిషజ్జనులం దోడ్కొనిరమ్ము.

గుణమాలిని ఆత్మగతమున,,

భర్తృదారిక ఋజుహృదయ యగుటంజేసి కపటం బెఱుంగక నన్నుం బనుచు చున్నది. ఏ నిచ్చోట వాసి చనిన నీబ్రాహ్మణుం డీమానవేశ్వరునికన్యకయందతి క్రమంబుంగావింపంబోయెడిని. కాముకుల కెట్టియతిక్రమంబుఁ గావించుటకైనను మాన సంబు తెంపుఁగొనును. రాజపుత్త్రియాజ్ఞను జరుపకపోరాదు. ఇచ్చోటువిడిచి పోతి నేని యీనాతికింగష్టంబు గల్గకపోదు, ఏమైన జేయఁజేయవచ్చు. పోకతీరదు. ఇడుమ రాకమానదు. అగుఁగాక! నాశక్తికొలఁది తన్నిభర్తవోచితసంవిధానంబునొనరించెద.

ప్రకాశముగ,,

భర్తృదారికా! నీచేసినముదల యనుష్ఠింపక యుండంజాలుదునా ! నేనేపాటిప్రజ్ఞ యుంబు సంపాదించితిని నీకుం బరిచారిక నేకదా ! పరిజనమునకు భర్తృదారికలయాజ్ఞ దురతిక్రమణీయంబు బని యెఱుంగవా !

మదనసేన. అనునయముతో,,

ప్రియసఖీ! యింతదనుక నీవు నామాటజవదాటుట కొక్కింతయేనిం దడవు చేసిన దానవు గావు. ఇప్పు డివ్విధంబున నావచనం బుల్లంఘింప నిపుణవేనిదానవువోలెం బ్రవర్తించెదవు. ఇందుకుగతం బెఱుంగక యుమ్మలించుచున్నదానను. ఏనాఁడేని నీయందుం బరిజనమునందుంబోలెఁ బ్రవర్తించియుందునటే! నాజీవితనిర్విశేష వని తలంచియున్నదానను నీవయితేని యాచార్యునికోగమూలంబుఁ గలతెఱంగున నెఱింగించి తగువారలం దోడ్తెత్తువని పొమ్మంటిని. ఈయర్థంబు సేయం బ్రియంపడవు. ఇదేలకో! ప్రియసఖీ! కరుణించి పోయిరమ్ము.

గుణమాలిని. భర్తృదారికా! నేను పోయి వచ్చునంతలోనన యీయాచార్యునికి వేదనాశాంతి గలుగఁబోలు!

మదనసేన. సంశయించుచు,,

ప్రియసఖీ! నీనుడివినవచనంబున కర్థంబు నిగూఢంబై యున్నది. వైద్యులం రాక యింతలో వ్యాధి యడంగుట యెట్లు?

గుణమాలిని. భర్తృదారికా! నానుడిని వచనంబులకు గూఢార్థం బేమియు లేదు. మీతండ్రికి నేనిది విన్నవించి వెండియు నిక్కడకు వచ్చునంతలో వైద్యులు సమదించి యితనివ్యాధిశాపం బడంపంగల రనియు నీకార్యము పిలుపులోనయినదాన మరలి వచ్చునంతలో చక్కంబడు ననియు నింతవెళ్ళంబ ప్రవర్తించి పనియొనర్పంగల వార లుండెదరనియు నావచనంబులభావంబు.

గౌతముండు. సాసూయముగ. ఆత్మగతముగ,,

ఈదాసీపుత్రి భర్తృదారిక సెప్పినవచనంబు పేయక విళంబించుచున్నది. ఇదియాచోటు విడిచిపోకయే యిట్టిమక్కువవచనంబులం బ్రొద్దుపుచ్చునని తోఁచెడిని. దీనిందలమక కార్యంబు గాదు. కాలం బతిక్రాంతం బయ్యెడిని.

ప్రకాశముగ,,

ఓరాజపుత్రి! నేను శిరోవేదనాపీడితుండ నయి యున్నాఁడఁ గానమీయిరువురమాటలు వినుటకు నయితము కష్టపడుచున్నాఁడ. ఊరకుండుండు. మాలి వెంచుక యేనిలే కుండిన నది సంభృతార్తులకుం గొంత యుపశాంతిఁ జేయు.

మదనసేన. త్వరతో,,

ప్రియసఖి: ప్రియసఖి! యీయాచార్యునికి జ్వరార్తిక్షణక్షణమున కధిక మగుచున్నది. వైద్యులు వచ్చునంతలో నే మగునో! ఓసి! నాప్రాణంబులపై యాన, తత్క్షణము నావచనం బనుష్ఠింపుము.

గౌతముఁడు. ఆత్మగతమున, సంతసించుచు,,

ఈలంజ యింక నేమి సేయగలదు. పోవలసినట్లు విధి యయ్యె.

గుణమాలిని. ఆత్మగతమున,,

బుజాబుద్ధి యగునీభర్తృదారిక కింకను వీనికపటం బవగతంబు గాకయున్నది. నేను తనమాట సలుపనికోపమున నొట్టుపెట్టి చెప్పెను. ఇఁకఁ బోక తప్పదు. ఇప్పుడు నాతి విస్పష్టంబుగ నీయర్థంబుఁ దెల్పుచుం జనియెద.

ప్రకాశముగ,,

వారువచ్చునంతలో నేమికావలయునో యది యగును.

అనుచు నిష్క్రాంతయయ్యె.

మదనసేన. ఓమహాత్మా! ఇంతదనుక నొక్కనాఁడేని యీగుణమాలిని మద్వచనంబునకు మాఱు వల్కియెఱుంగదు. ఇప్పుడిట్లు సేయకుండుటకుం గతం బెద్దియో! ఆ యర్థం బెఱుంగనైతిని.

ఓమహాత్మా! మీ కిప్పు డిట్టిజ్వరార్తి దుర్భరంబై పెరుగుటకుం గారణం బేమొకో?

గౌతముఁడు. మందస్మితము సేయుచు,,

ఓకామినీమణీ! యిది యిట్లు పెరుగుటకుం గారణంబు వ్యాధితత్త్వం బెఱింగి చికిత్స సేయం గడంగుటకు లేకపోవుటయే!

మదనసేన. ఓమహాత్మా! నాతండ్రికడ నుండు వైద్యులు కడు సామర్థ్యముగల వారు. వార లిచ్చోటకు రాఁగాఁ గలగుణం బెఱింగి ప్రతీకారంబు సేయుదురు. మీకు శరీరారోగ్యంబు గలుగుట కిద్దియే నేఁబూనియున్నదానను.

గౌతముఁడు. మోమున వింత యగువిలాసముతో,,

ఓకలువకంటీ! ఈ వ్యాధితత్త్వంబు వైద్యు లెఱుంగునది గాదు. దీనినిగుదుర్చుటకు వారు తగరు. నాకారోగ్యంబు గల్గుట కిద్దియైన నిచ్చెద నని నీవాడినపలుకు సత్యంబు గావించెదవేని నాకీజ్వరార్తియడంగు. కానిచో నంతకంతకు దుర్భరంబై ప్రాణాంతంబుం గావించు.

మదనసేన. మహాత్మా! అది తప్పిపోవుటయుఁ గలదే! కులపాలికాజనంబున కిది తగునే! మీకు దేహారోగ్యంబు గల్గుట కేదియేని యున్నదానను. ఈవేదనం గుదుర్చుటకు వైద్యులు దగరని యానతిచ్చితిరి. మఱి యెవ్విధంబున నీజ్వరార్తి యడంగును?

గౌతముఁడు. ఓమదవతీవతంసమా! నాకుం గలిగియుండు వేదనకుం బ్రతిక్రియ వినుము.

చం. కమలదళాక్షి నీవు బిగికౌఁగిటఁ జేర్చి యురోజచర్చితో,
త్తమనవకుంకుమంబును నుదారత మై గలయంగ నొత్తి కా,
మమునను మోవిపానకముఁ గ్రక్కున నానఁగ నిచ్చితేని నా,
సుమశరసంజ్వరార్తి యిది శోభనగాత్రి యడంగుఁ జెచ్చెరన్.

మదనసేన. వెఱఁగుపడి. తలవాంచుకొని యూరకున్నది,,

గౌతముఁడు. ఓవరవర్ణినీతిలకమా! ఏల మోము వాంచుకొనియెదవు.

ఉ. దుర్భరతాపకారణముఁ దోయజనేత్రి వచింపఁ బూనసం,
దర్భముదాఁకఁ దత్తరిలి తన్వియి లేలకో! యూరకుండెదా,
విర్భవదుత్కటార్తిఁ గని వేమఱు బల్కినఁబల్క కల్లరో,
నిర్భరమన్మథాస్త్రశిఖి నిచ్చలు గ్రాఁగెడునన్నుఁ గావుమీ.

మదనసేన. ఆత్మగతమున,,

ఆ! ఏమనవచ్చు! ఇట్టిసర్వవిద్యానిధు లయ్యు నీయాచార్యులు కామునిం జయింపలేకయున్నారు. కామాంధులు కృత్యాకృత్యంబు లెఱుంగరనుట నిక్కమం బయ్యె.

ఉక్తవాక్యంబధిక్షేపించుచు,,

ఇట్టివారి కిదియొకదోసమా పో!

కరమువిరక్తు లయినమహర్షులు సయితము కామినీమణుల రూపాతిశయములకు మనసు గరంగి తత్పరతంత్రతం గైకొన్నవారు. ఇంతమాత్రానన యీమహామతిని నిరాకరింపం జనునా! విద్యాగురువునందు భక్తిఁదొలంగినం దదుక్తంబులగువర్ణంబులు స్ఫురింపక నిరర్థంబులై చెడునని చెప్పుదురు. కావ నితనిం గుపితునింజేయంజనదు. అనువుమెయి నవర్తించి యీదుర్వ్యవసాయంబువలన నివృత్తుం జేసెదను.

ప్రకాశముగ,,

మహాత్మా! మీర లిన్నిదినంబులదనుక యీయంతేవాసినియందు సుతావాత్సల్యం బ్రకాశింపంజేసి యిప్పుడివ్విధి ననుచితంబు లయినవచనంబు లాడుటతగవా? సమస్తధర్మంబులును మీవలన నేకజావింటిని. నాతండ్రి నన్నింక నంతఃపురంబుం బాసిరాఁజన గనిముదలయిడియె. మీతో విద్య లభ్యసించినందుకు మీకు గురుదక్షిణ లొసంగి యనుజ్ఞవడసి చనంజనుదెంచియున్నదాన. శిష్యవాత్సల్యంబున నాతెచ్చినవస్తువులం గైకొని నాకుం బోవ నాజ్ఞయొసంగుఁడు. అనర్ఘంబులగుమణులును బంగారంబును మాయయ్య మీకుం బంపియున్నాఁడు.

గౌతముఁడు. ఓమదవతీవతంసమా! ఈమణులు నాకేల? ఈబంగార మేల? అభినవరాగమనోహరం బగునీయధరవిద్రుమమణియ నాకిష్టంబు. నాకుఁ గావలసినబంగారము నీయొడలిబంగారమే! ఇది యెఱుంగక నీజనకుండు పెరయవి బంపిన నాకవియేల? ఓరసజ్ఞురాలా! నాతో విద్యాభ్యాసంబు సల్పినదానవు; సమస్తకళాకౌశలంబున పరిపూర్ణతం బొలెడుదానవు; నీకంటెం గళాకౌశలంబున నధికుండు మదన్యుండు లేఁడు.

చం. ముదము దొలంగఁ జేడె యొకమూఢుని గూడి యడంగుకంటె నా,
మదవతి పండితోత్తముని మానితరీతి వరింప నుత్తమం,
బది. యొకరత్నహారము నియత్యభియుక్తిని గోఁతిచేత నా,
పదపడుఁ జిక్కె; కాంచెడిని భద్రము రత్నగుణజ్ఞలబ్ధమై.

కాన నో మానినీమణీ! యితరములయినతలంపులు మాని మానసీయుత నన్నుం జెట్టుము. నీకుఁ దగినవాఁడు పండితుండును రూపయౌవనసంపన్నుండును నగువాఁడు నాకంటె శ్లాఘ్యతముండు లేఁడు.

చం. కమలముఖీవతంసమ! నికామరతిన్ నను బెండ్లియాడి భ,
ద్రముగఁ గళావళీజలధిఁ దాఁటిన నేరుపు సార్థకంబు నే,
యుము. పెరవానిఁ గోరి విభవోజ్జ్వలమారసభావవిజ్ఞతన్,
గ్రమము దొలంగ బ్రామ్మెడి కావనచంద్రిక నేయఁ బోకుమా.

మదనసేన. మహాత్మా! కన్యకాజారత్వము దగనివారని సంపాదించుట తలిదండ్రులపని. ఇతరుల కంటం బ్రవర్తించుట తగదు. కొందఱు రాజకన్యకలు తామె వరుల వరించిరి. సకలసుజనశ్లాఘ్యలగు బనయుటం జేసి యవి యుక్తంబు లయ్యె. అట్లుగాని నాఁడు తామ పతులం గోరువారు ప్రఖ్యాతింజెంది కీర్తి గలిగించువారలు గాక పోరే!

శ్లో. * పితా రక్షతి కౌమారే భర్తా రక్షతి యౌవనే,
రక్షంతి వార్ధకే పుత్రా న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి.

అనునుక్తియు మీరు నాకుం దెల్పినదియ. మఱియు.

శ్లో. † జ్యేష్ఠ భ్రాతా పితా చైవ యశ్చ విద్యాం ప్రయచ్ఛతి,
అన్నదాతా భయత్రాతా పంచైతే పితర స్స్మృతాః.

అని యుండుటంబట్టి మిమ్ముఁ గోరం దగదు. పితృసమానుల రగుమీరు నన్ను శాస్త్రమర్యాదాపేతం బగుపథంబునకుం బూన్పం జనదు.

గౌతముఁడు. ఓమందయానా! నీనుడివినపల్కులు యుక్తంబుల. ఒండు వినుము.

గీ. జనకతుల్యుండ నగుటచేఁ జాన నీదు! కష్టసుఖముల వారసి యిష్టముగను, హితముఁ దెల్పితి. దుఃఖింతు వెలమిఁజెప్పి! నట్టిచదువులు వ్యర్థంబులగుచె యనుచు.

ఓమతిమంతురాలా! నీ వలంకారశాస్త్రవిచక్షణురాలవు. విద్యాప్రదాత జనకతుల్యుం డనుటకు భావం బెఱుంగవే.

గీ. రెండువస్తువులకు సమరీతి గవులు! చెప్ప; నఖిలార్థముల నది యొప్పఁబోదు.
జనకతుల్యత హితకాంక్ష సలుప నగున! టన్నదేకాని; కా దఖిలార్థసమత.

---

* కుమారి యయి యుండఁగాఁ దండ్రి రక్షించు. యౌవనమునందుఁ బతిరక్షించు. వృద్ధురాలైనఁ బుత్రులు రక్షించెదరు. కాన స్త్రీకి స్వాతంత్ర్య మనునది లేదు. ఇచటం గుమారి రై యుండునప్పుడు తండ్రిరక్షించుట యనునది; సముచితవరసంప్రదానంబునుక నని భావము. దీనఁ గన్యకకు వరసంపాదనము జనకుఁడు సేయునది గాన నందుం బాలస్వతంత్రరై ప్రవర్తింపం జన దని తెలియపఱుచుచున్నది.

† జ్యేష్ఠభ్రాతయు, తండ్రియు, విద్య నేర్పినవాఁడును, అన్న మిడినవాఁడును, భయంబువలనం గాచినవాఁడును, అనునీయైదుగురు దండ్రు లగుదురు. ఇందు గౌతముఁడు విద్యాప్రదాత గానఁ బిత యయ్యె. పితరు బెండ్లాడఁజనదు గాన నతనిని బెండ్లాడంపగ దని భావము.

ఈయర్థంబు బిల్హణు నేలుకొన్న యామినీపూర్ణతిలక వివరించియుండలేదా! ఆకవి విద్యాగురు వయ్యు నఖిలగుణగణంబు లొప్పియుండు రసజ్ఞశిఖామణి యని యెుకదా! యా రాజముఖీమణి తాన కామించె. ఈ వట్ల నేయవు.

మదనసేన. ఓమహాత్మా! మీరు నుడువినయర్థంబు సంగతార్థంబ యయ్యు నా దరణీయతం గాంచంబోదు. సకలధర్మతత్త్వవేది యగునర్జునుండు తనవలన నాట్యవిద్యాభ్యాసంబు సల్పినవిరాటదుహిత నుత్తరయనుదాని దానిజననీజనకులు బెండ్లాడం బ్రార్థించిన ను శిష్యయగుటంజేసి సుతానిర్విశేష యని యాదరింపక పోయె. కాన విద్యాప్రదాతకు జనకతుల్యత్వంబు సెప్పుటకుం బరిణయాదికార్యంబులందును నిషేధంబె భావం బగును.

గౌతముండు. నవ్వుచు,,

ఓసిచతురా! నీనుడివినవచనంబులు నీకే విరోధము లయ్యె. ఎట్లంటివేని! ఆయర్జునుం డుత్తర తనకు సుతానిర్విశేష యయినం దనకుమారుం డగునభిమన్యునికి సగర్భానిర్విశేష గాదె!

శ్లో. * గురుపుత్ర స్తథా భ్రాతా పోష్యః పరమబాంధవః,

అనుప్రామాణికోక్తి యెఱుంగకయ కాంబోలు! తనశిష్యను దనకుమారునికిం గట్టిపెట్టినవాండు. మహనీయులగుద్వైపాయనాదిమునులును దాని కభ్యుపగమము సల్పిన, వారల! ఇవి యారసి చూడ నతనికి విరాటదుహితం దాను బరిణయముచేసికొనుటకుం బ్రియంబు లేక వయోవిశేషాదులం దదనురూపుండై యుండుటంజేసి తనకుమారునికిం దగునని యెంచి తన కాకన్య యిష్టముగా దనుమాటకు బదులుగా శిష్యయగుటంజేసి తానిష్టపడ ననియె నంతియ కాని శిష్యను బరిణయముచేసికొనం గూడదని కాదు; నీవు శాస్త్రార్థంబు నెఱింగినదానవు. ఆరసి చూడుము.

మదనసేన. మహాత్మా! మీరు బుద్ధిచాతుర్యంబునందు గీష్పతిసమానులరు ఏవచనంబుల కేకథల కేయాచారంబులకు నైన నభిమతార్థానుయోగంబుం గల్పింపం జాలినవారు. మీతో వివాదంబు సలుప నే నెంతటిదానను. విద్యాప్రదాత శిష్యం గోరుటయు నది యియ్యకొనుటయు నిర్యోది యయ్యురువురకులశీలయశోవిభవంబులకుం గళంకంబయగు.

గౌతముండు. విదుషీరత్నమా! నీ వఖిలపురాణంబు లెఱింగినదానవు. నానుడువం బోవునర్థం బందు విస్పష్టంబు గాదె! మహనీయు లగువారలు తాము గోరినసారంగనయనలం గూడుటయె సంప్రదాయాగతం బగునర్థం బని యెఱుకపడుచున్నది.

---

* గురువు తండ్రియయినట్లు గురుపుత్రుండు భ్రాతయగు. అంతియగాదు పోష్యవర్గంబునను జేరినవాండు. పోరానిచుట్టము నగు.

చం. లలనల రూపయౌవనకళావిభవంబుల నొప్పువారలన్,
గలయఁ గఁ గోర్కి యుప్పతిలఁ గా నిటు లాత్మల సంశయించిరే,
సలిలజసూతి చంద్రుఁడును సర్వసుపర్వగణాధినేతయున్,
గలయరె కూఁతుతో గురునికామినితో మునినాథుపత్నితోన్.

మదనసేన. మహాత్మా! మీర లానతిచ్చినయర్థంబు విస్పష్టంబు. * తేజస్వు లగుటం జేసి వారికార్యంబులు పాపావహంబులు గాకపోయెనని సమర్థింపం జనును గాని ప్రమాణంబు లని యంగీకరింపం జనునా! చను నందు రేని † నిషేధశాస్త్రంబులు నిష్ప్రయోజనంబు లగు. మఱియు.

చం. ‡ అలఘుమహత్త్వపూజితులయాచరణంబులు సుప్రమాణతన్,
జెలఁగవు. వారివాక్యములు సూవె ప్రమాణతరంబు లౌను. ని,
స్తులఘనయోగవైభవులు దుర్గ్రహమై తగు కారణంబుచే,
నలసుజనాళి సేయనిక్రియల్ రచియించిరి తొల్లి యిచ్ఛమై.

సీ. § సృష్టికర్తకుఁ దొల్లిస్మృతివినాశము గల్గ భగవదాదిష్టయై బ్రాహ్మి నలువ,
మోమునఁ బొడసూపి కామినియయ్యె నాతనికి వెండియు స్మృతిదప్పకుండ,
చందురుం డలగురుచంద్రాననను గూడెమమతయందు వ్యతిక్రమంబుగురుఁడు,
నలుపుటఁజేసి. యానన్మార్గవర్తికి దౌష్యంతివంశంబు ధరణియందు.

ఇందుకుం బ్రమాణము. శ్రీభాగవతము.

శ్లో. * ధర్మవ్యతిక్రమో దృష్ట ఈశ్వరాణాంచ సాహసం,
తేజీయసాం నదోషాయ వహ్నే స్సర్వభుజో యథా.

ఇందుకుం బ్రమాణము.

శ్లో. † నైత త్సమాచరే జ్జాతు మనసాపి హ్యనీశ్వరః,
వినశ్య త్యాచర న్మౌఢ్యా ద్యథా రుద్రోబ్ధిజం విషం.

ఇందుకుం బ్రమాణము.

శ్లో. ‡ ఈశ్వరాణాం వచ స్సత్యం తదే వాచరితం క్వచిత్.
తేషాం యత్స్వవచో యుక్తం బుద్ధిమాం స్తత్త దాచరేత్.

§ తొల్లి సరస్వతి భగవత్సన్నిధానమున నుండి; బ్రహ్మ కదాటునవినష్టమై పోయినస్మృతిని వెండియుఁ బుట్టించి యాస్మృతివిభ్రంశము వెండియు గలుగకుండ నాపద్మసంభవునిదండన యుండు మని యాభగవంతునిచే నాజ్ఞాపితయై యట్లొనర్చె.

గీ. వితథుఁ గల్పించి వెండియు విస్తరిల్లఁ,
జేయుటకె యుట్టిమతిఁ గల్గఁ జేసె విధియు,
త్రిదశపతి కాయహల్యకు మది గలయుట,
వేదములయందుఁ జెప్పఁగా వినమె యెపుడు.

శంభుండు లోకహితార్థంబు విషము మెసవె నని యది దినం గడంగినం బెర వారలు తనువు నిల్పుకొనం గలరె.

(గౌతముఁడు. ఆత్మగతమున,,

కట్టా! తన్నుం గట్టఁ ద్రాళ్లు తానె తెచ్చుకొన్నట్లు దీనికి నిఖిలవిద్యా విశేషంబులం గఱపుట నాకె సంకెలు లయ్యె. ఉత్తరోత్తరయుక్తివాదంబున దీనిం జయింపలేను. జయించితినిపో! ఇది యీవిధంబున నీయర్థంబునకు సమ్మతింపదు.

మఱియు నిట్లు ప్రశ్నోత్తరంబులు సలుపుచున్న గుణమాలిని సనుదెంచె నేనిఁ గార్యంబు చెడు. యింతలో నీయింతిని బలాత్కరించి యుద్దిష్టంబు నెఱవేర్చుకొనుటయు నరవు. విద్యాప్రదాతయను గౌరవంబుచేతనైన నామనోరథంబు సమ్మతార్థ సమ్మతింపకపోదు. దీనిచరణంబుల పై వ్రాలి వేఁడుకొనదు నేని శృంఖలానిగళితయగు కరేణువు పగిదిఁ గట్టువడు.

(ప్రకాశముగ,,

ఓపృథునితంబా! బింబాధరా! ఇందుకోదండబదుమా!

చం. కలికిరో యుట్టిపల్కులను గాలము పుచ్చుట యేల యారకే,
సలిలజబాణబాణచయసంతతవర్ష మసహ్య మయ్యె నీ,
కులుకుమిటారి గబ్బిచనుగొండలయండకుఁ జేర్చి కావు వి,
మ్మలమతి నీపదంబులకు మానిని మ్రొక్కెద నాదరింపుమా.

ఇదియుఁ జంద్రుఁడు తారను బట్టినకథయు నతివిపులముగ నేనాధీకరించి యుండు శ్రీబ్రహ్మవైవర్తమహాపురాణమునం దెలిసికొనవచ్చును.

బృహస్పతి యుతథ్యునిభార్య యగుమమతయను దానిం బలాత్కరించి దానితోఁ గూడె. తనసహోదరునిభార్యయం దిట్టివ్యతిక్రమంబు నేయుటంబట్టి యితనిభార్యను సముండపహరించునట్లు సంభవించినది. దేవగురువువలను మమతకును వితథుం డను వాఁడు జనియించి సంతానార్థియై యజ్ఞ మొనరించినభరతునికి దేవతలచే నీఁబడి యుతనికి వంశకరుండయ్యె. ఈకథ భాగవతనవమస్కంధమునఁ జూడవచ్చు.

అని నమస్కరించు చున్నాఁడు,,

మదనసేన. సంభ్రమంబుతో. ఆత్మగతమున,,

ఆ! ఈతఁడు కామపిశాచాభిభూతుండై కృత్యాకృత్యవివేకంబు మాని నాకుం బ్రణమించుచున్నాఁడు. ఇంతటిపనికిం బూనినవాఁ డిఁక నెంతటి కార్యంబునకేని రోమాటించునా! ఇఁక నియ్యెడం దడయుట యుక్తంబు గాదు. ఈయర్థం బెఱింగియే కాఁబోలు గుణమాలిని నాపనుపునప్పుడు జంపు చేసినయది! దానిభావం బెఱుంగక మందబుద్ధినై కఠినంబుగఁ బల్కి పంపితిని.

అని యనుకొనుచు గృహబహిర్ద్వారాభిముఖి యై త్వరితముగఁ బరిక్రమించు చున్నది.

గౌతముఁడు. ప్రణమించి లేచి,,

ఆ! ఇది నాకు శిష్య యయ్యుఁ బ్రణతుండ నైన న న్నాదరించె. ప్రణామంబునకుం గడంగినవాఁడను పైకొనుటకుం గడంగితినేని యభిమతార్థంబు సమకూరి యుండదే! ఇదితొలుతం దోఁచక పోయె. ఏమి సేతు!" * విప్రాః పశ్చాద్బుద్ధయః,, అన్నలోకోక్తి నాయంద యన్వయించె. ఇప్పటికిని కార్యం బేమియుఁ జెడలేదు. త్వరితగతి దానివెంట నంటియాయిల్లుదాఁటునంతలో నాపల్లవాధరంబట్టుకొని మనోరథంబుఁ దీర్చుకొనియెద.

అని సత్వరముగఁ బరిక్రమించుచున్నాఁడు,,

మదనసేన. వెనుకకు మరలిచూచి. భయపడుచు,,

ఆ! ఈతండు నావెనువెంటనంటి సరభసగతి నేతెంచెడిని. నన్నుం బలాత్కరించి యశ్రేయంబు జరుపం బూనియున్నాఁడని తోఁచెడిని. నాకు రక్షణార్థంబుగ నటుండంచి యుండుభటులఁ బిలుతునన్నను వారలు కడుదవ్వుల నుండుటంబట్టి నాపిలుపు వారికి వినంబడదు. ఈగృహబహిర్ద్వారంబుం గడచునంతలో నే నితనిచేతం బడక తప్పించు కొనవలె నని తోఁచెడిని. శక్తి గలకొలందిఁ దప్పించుకొనఁ బ్రయత్న పడవలయు. అనంతరము దైవాయత్తము.

అని తలంచుకొనుచు ద్రుతతరంబుగఁ బఱువిడుచున్నది,,

గౌతముఁడు. పరువునంజనుచు,,

ఆ! ఇప్పుడు గదా! నానయనంబులు సఫలంబులయ్యె. ఈమందగమన గడుం సంభ్రమంబున నరుగువిలాసం బుల్లంబునకుఁ గరము మోదావహంబయ్యెడిని.

---

* బ్రాహ్మణులు ముందాలోచనలేనివారు.

చం. కులుకుఁగుచంబులం బయిఁటకొంగు వెసం దిగజాఱఁ గట్టుకొం,
గలఘునితంబబింబయుగమండలికాంచిగుణానుషక్తమై,
సెలకొన ముంగురు ల్చెదరి సెమ్మొగమెల్లను గ్రమ్ముచుండ నీ,
యళికచ వోవునీటు సురతాంతవిలాసపులీలఁ గ్రాలెడిన్.

ఓ బాలికామణీ! యిదె చేయలంతిం జిక్కితివి. అని పట్టుకొనం దరిసెను.

మదనసేన. భయంపడుచు,,

హా! ఇతనిచేతం జిక్కుకొంటి నే!

అని పరువుపాఱుచున్నది,,

గౌతముఁడు. ఓ రాకేందుబింబాననా! రావే రావే!! యని వైళంబ పట్టుకొనం బోయె.

మదనసేన. బిగ్గరగ,,

ఓ యయ్యా! సుతావత్సల! యీనిర్దయునిచేతం బడంబోవుచున్న సత్వరంబుగ వచ్చి రక్షింపుము రక్షింపుము.

సంభ్రమంబుతో రాజును గంచుకియుం బ్రవేశించిరి.

రాజు. ఆయుష్మతీ! భయంపడకుము; భయంపడకుము. నిన్నుంగావ నిదె చనుదెంచుచున్నాఁడను.

మదనసేన. నిలువంబడి నిట్టూరుపువిడిచి. తుఱుము చక్కఁ జొత్తుకొని. చీర సవరించుకొని. ఆత్మగతమున,,

ఆ! దైవగతి నిప్పుడు రక్షితనైతిని. ఇఁక స్వస్థచిత్తనయ్యెదను.

గౌతముఁడు. ఖేదముతో. మదనసేన కనుపదమున నిలువంబడి. ఆత్మగతమున,, కట్టా! విపరీతపువిధి యీభూపతి నియ్యెడకు రప్పించె. వ్యర్థమనోరథుండనైన చెడుటయగాక యార్ద్రాపరాధంబుతోఁ బట్టువడినవాఁడనైతి. ఱేఁడు దండింపకపోఁడు. ఇప్పుడేమి సేయంగలవాఁడ.

రాజు. ఆయుష్మతీ! నీవిట్లు కాతరభావంబుం జెందం గారణం బేమి?

మదనసేన. ఆత్మగతమున,,

ఇప్పు డీతండొనరించినయపరాధంబు బయల్పఱచితి నేని నాయయ్య యీ విప్రు నందుంగడుఁగ్రూరం బగునాగ్రహంబుం జెంది తలదునిమి వేయక పోఁడు. బ్రాహ్మణ హననంబున నైనపాపంబు దప్పక గలుగు ; అంతియ కాదు. ఇతండు నాకు విద్యా గురువు గానగురుహత్యాదోషంబు సంభవించు. కాన నిప్పుడు భయ కారణం బన్యంబు వచించి యీతని రక్షించుటయ యురవు.

ప్రకాశముగ,,

అయ్యా! మఱేమియు లేదు. ఆచార్యుండస్వస్థశరీరుండై యున్నాఁ డని మీకడకు గుణమాలిని నగదంకారులం బిలుచుకొనిరానంపి యది రాఁదడవగు టయుఁ దన్మార్గప్రతిపాలనంబు సేయఁ దలవాకిట శేతెంచుచుంటి. మఱియందుం గల భ్రమంబున నేమొ యొకబ్రహ్మరాక్షసుండు నాపైఁ బడవచ్చినట్లుండె. అసహాయనై యెన్నఁడు నన్నదానం గాను. కాన భయంపడినిన్నుం బిలిచితిని.

గౌతముఁడు. ఆ! ఏమి దీనిచాతుర్యంబు! జరిగినయర్థంబు శ్లేషార్థోక్తినయం బుగ నన్యథాసమర్థితంబు గావించె. నే నపరాధంబుఁ జేసినవాఁడ నయ్యు నన్ను బట్టి యీజన దని యెంచి యిట్లు చేసె. దైవవశంబున మృత్యుదంష్ట్రలవలనం దప్పించు కొంటిని. ఏను నీమానినీమణివచనానురూపముగఁ బల్కం జనును.

ప్రకాశముగ,,

మహారాజ! జయం బగుంగాత. ఏను గొన్నిదినంబులనుండి మద్గృహంబును గాచి యప్పుడప్పుడు పొడసూపి జనుల భయపెట్టుచు వచ్చుచుండినయొకబ్రహ్మ రాక్షసుని నుచ్చాటితునిఁ జేయ మంత్రోపాసనంబు సల్పుచున్నవాఁడను. దాన నారాక్షసుం డిల్లు విడిచి పోవలసి నట్లయ్యె. రాఁబోవుకాలంబున నాయసుర యీ మదనసేన కగపడి భయంబుపుట్టించె. ఆబ్రహ్మరాక్షసుండును నిగృహీతుం డయిన వాఁడు. ఇది భయభ్రాంత యై బిగ్గరగ నఱచుటం జేసి దీనిం గావ నేనును ద్వరితగతిం బఱతెంచుచున్నాఁడ.

రాజు. ఆశ్చర్యముతో, ఆత్మగతముగ,,

ఆ! జ్యోతిషికుండు సెప్పినవచనంబులకు నిర్యోడం జరుగుచుండు వృత్తాం తంబుసరిపోయినది. ఇది కర ముబ్బురంబై తోఁచెడిని. ఆవృద్ధబ్రాహ్మణుండనయము నా క్షేమంబ యాకాంక్షించుచుండువాఁడు. నక్షత్రశాస్త్రపరిశీలనంబున రాఁబోవునెడరుఁ దెలిసి తాన సనుదెంచి నాకుం దెల్పినవాఁడు. ఇట్టిసంకటంబులందుఁ దొలుతం దెలిపి

తత్ప్రతివిధానంబు గావింపఁ బనుచుటకేకద భూపతులు జ్యోతిషవిద్యానిధుల నపరిమితధనంబు లొసంగి తమకడ నుంచుకొని పోషించెదరు. బ్రాహ్మణపోషణంబు సేయువారల నారసి భగవంతుండు గాచుచుండుఁ గాదే! బ్రహ్మరక్షోభిభూత యగునా ముద్దులపట్టి నిట్టియనయనం గాంచినవాఁడు గౌతముఁడు సూవే! ఇతండు చేరువకుం బిలి తెంచినకతంబున నారక్కసుండు నాకూఁతుం బాసి పోయెనోటు!

ప్రకాశముగ,,

ఓ పట్టీ! దైవవశంబుచే బ్రహ్మరాక్షసునివలన విముక్తవయితివి. ఇప్పుడు నిన్ను వెండియుం బుట్టినదానవుగా నమకొనియెదను. గుణమాలినిని నాకడ కంపితి నంటివి. అది నాయొద్దకు రాలేదు. ఆచేటి నాసకాశమునకుం జేరునంతలో నేనాస్థానమండపమును బాసి వేఱొండుమార్గంబునం జనుదెంచియుండుదుం గాఁబోలు?

మదనసేన. తండ్రీ! అట్లయిన మీర లియ్యెడ కిప్పుడు సనుదెంచుటకుంగతంబేమి?

రాజు. పుత్రీ! వినుము. ఏను గొన్నినిమిషములకాలమునకు ముందు సభాస్థలంబున నుండునప్పుడు కౌశికుం డనుమనయాస్థానజ్యోతిషకుఁడు త్వరితగమనంబునం జనుదెంచి నాయిచ్చునర్ఘ్యాదికంబు నొప్పరికించి నన్నుం జూచి యిట్లనిరు. ఓరాజా! నీముద్దులపట్టి మదనసేనకుత్తరక్షణంబున బ్రహ్మగ్రహాభియోగంబుచే నడరు దొడరం బోయెడిని. ఆయెదరునం గావ నీ వయ్యబలకడ కఱుగం జను. జంపు సేయం జనదు. నీపుత్రికజన్మపత్రికం బరికించుచుండి గ్రహసంచారానురూపముగ సంప్రాప్తంబు గాఁగల యీయెదరు నామానసంబున కదాటునం దోఁప నది నీకు దెల్పి తత్ప్రతివిధానంబును గావింప నిట యతిత్వరితగతిం జనుదెంచినవాఁడ. అనిచెప్పఁగా నే నదరిపడి చామరగ్రాహిణీవలన నీ వియ్యెడకుం జనుదెంచియుండుట యెఱింగి ససంభ్రమముగ నిట పాదసంచారమునఁ బరువిడుచు నేతెంచితిని. దైవవశంబున నీవు సురక్షితవై యుండం గాంచితిని. ఓయమ్మ! నీ వియ్యెడ నుండి గురుదక్షిణ లన్నియు సమర్పింపం జాలవు. ఈకంచుకియె పరిచారికాసమావీతంబులైననానావిధరత్నంబులును ధనంబులును వస్త్రవాహనాలంకారాదులును వెవ్వేఱ నీవిద్యాగురునకు సమర్పించు. నీవు బ్రహ్మగ్రహాభియోగజనితం బగుభయాతిరేకంబునఁ గడు నలసటం జెంది యున్నావు. వైళంబ నాతోఁ జనుదెంచియుండు. పరిచారికాజనంబు గొల్వనీయింటివెంగపాళంబునకుం దేఁబడియుండుకరేణుకాసస్తమంబు నధిష్ఠించి నీతల్లికడకుం జనుము.

మదనసేన. తండ్రీ! ఆజ్ఞ! అనిపరిక్రమించుచు. ఆత్మగతమున,,

ఇప్పుడు [illegible] వేశంబుం గనుంగొన గుణమాలిని కరము చతురతం

ప్రవర్తించినవిధంబు మానసంబునకుం దోఁచుచున్నది.

ఆనాసఖి గుణమాలిని యాచార్యుండు నేయంబోయెడుదురతిక్రమంబుం దొలుతనూహించి, వైద్యులం బిలిపింపఁ బంపు పడసి పోయినయాయూఁద నన్ని యెడల వలనం దప్పింప నను వారసి కౌశికునికడకుం జని యాతనిం గొని నాతండ్రి సిద్యోదకుఁ బంపెను. నాయనుజ్ఞ లేక నాయయ్య కీగౌతమునిదుర్వ్యవసాయం బెఱిఁగింప నిచ్చగింపక యీపని యొనర్చినయది. దీన నే నీయాచార్యుని చేతం జిక్కుపడక తప్పించుకొనుటయును బ్రాహ్మణదండనజనితపాపంబు సంభవింపక పోవుటయు నయ్యె. నావిద్యాగురుని దురుద్యమంబు విన్న నాయయ్య కరము కినుకం జెంది యతని దండితునిం జేయకపోఁడు. ఇం దను వారని సమయోచితకార్యంబు సలిపినగుణమాలినికి గుణమాలిని యన్న పేరు తగినయదియ. ఏఁ జని దాని నభినందించెదను.

అనితలంచుకొనుచు నిష్క్రాంతయయ్యె.

రాజు. గౌతమునింగాంచి,,

ఓపండితోత్తమా ! ఇంతకుం బూర్వమున నేనిచ్చ్యాటకు వచ్చునప్పుడు రావే ! రావే ! యని యొకఁడు పిలిచినవిధంబు నాకుం గర్ణగోచరం బయ్యె. అందు సందియంబు నొందియున్నాఁడను. తత్ప్రకారం బెఱింగింపుము.

గౌతముఁడు. భయంపడుచు. ఆత్మగతమున,,

ఈరాజు మోహావేశంబున మదనసేనను నేఁ బిలిచినమాటలు విన్నాఁడు. సంశయాకులుండై యడిగె. దీని నాబుద్ధిచతురతచే వేఱువిధంబుగ సమర్థించి యితనిమనఃకాలుష్యంబుఁ బోనడంచెదను.

ధైర్యంబుఁదెచ్చుకొని ప్రకాశముగ,,

ఓరాజా ! రావే ! రావే ! యని నుడివినది యేన. అవి నేను దొల్లి రచించిన పురవర్ణనమును బోధించుసంస్కృతపద్యంబులోనివి. అవి యిప్పుడుస్మృతిపథంబునకు వచ్చుటనుచ్చరితంబు లయ్యె.

రాజు. ఆత్మగతమున,,

ఇతఁడు వర్ణనంబునం గరము సమర్థుండు. ఇతఁ డొనరించినపురవర్ణనంబు కడు రసావహంబై యుండకపోదు. వినవలయు.

ప్రకాశముగ,,

ఓపండితోత్తమా! మీరచించినపద్యంబు రసోత్తరంబై యుండు. కరుణించి వినిపింపుఁడు.

గౌతముఁడు. రాజా! వినుము. ఈపద్యంబు భవత్పురవర్ణనంబు గావించుచు నానుడివినయది.

శ్లో॥ * గేహేగేహే జంగమా హేమవల్లీ। వల్ల్యాంవల్ల్యాం పార్వణః చంద్రబింబః,
బింబేబింబే కోకిలానాం విరావో। రావేరావే మన్మథః పంచబాణః.

రాజు. పరమామోదంబుతో,,

ఓకవివరా! భవద్వచనసరణిం గలసారస్యం బేమని పొగడంగలను?

గీ. ఇత్తెఱఁగురససారసంపద లెలమిఁ గాంచి। ముగుదతనమున నుండెడుముగుదమిన్న,
ప్రణయలజ్జాకులాపాంగపఙ్క్తివోలె। నల్లము హరించె నీపల్కు లురవు మీఱ.

పండితోత్తమా! ఇఁక మీకుబాలికాధ్యాపనకార్యంబు లేదు. కాన మత్సభాస్థలంబున నంశఃపండితులకుం బ్రముఖత్వంబుఁ దాల్చి యథాసన్మానాదులు వడయుచు నాకడకు దినదినము వచ్చుచుం బోవుచుండుఁడు. భవత్పల్లాపామృతధారలచే మామోదించుచుండంగలవారము. ఇప్పుడు నాకంచుకి సమర్పింపంబోవురత్నంబులం గైకొనుఁడు.

కంచుకివలనికిం జూచి,,

కంచుకీ! మదనసేనవిద్యాగురుదక్షిణావస్త్రముల మోచుకొని వచ్చినపరిచారికాజనంబుల నిర్యోదకుం దవ్వుల నిలువంబడియుండువారిం దోడ్కొని వచ్చి తత్సమానీతంబులగురత్నపుంబంగ్లారంబుల నీపండితోత్తమునకర్పించి యితనిమొదలఁగొని నాకడకు రమ్ము. నేను సభాస్థలంబున కేగి కాళికుని సన్మానింపవలయును. పోయెదను.

సంస్కృతశ్లోకమునకు సరి యయినవి సీసపాదములును, వానిభావముఁ దెలుపు పట్టిది గీతము నీక్రిందిపద్యమునం దుండు.

* సీ. ఇంటింటఁ గద్గొన హేమలతాతతు లంచితరతి సంచరించుచుండు,
లతలత కొక్కొకలలితపార్వణశారదేందుబింబము వొల్చువంద మమరు,
ప్రతిపార్వణేందుబింబంబునఁ గలకంఠకంఠనాదంబులు గడలుకొనును,
రావరావమునకు రతిపతి ధృతపంచబాణుఁడై మొనయుచు రాణఁ జెలఁగు,
గీ. ననఁగ బంగరుదీవెల కెన యనంగఁ। జాలుచెలజవ్వనపుశరచ్చంద్రముఖుల,
కంఠనాదము కలకంఠకంఠరుతము। మాడ్కిఁ గలిగించు నంగవోన్మాద మనుట.

కంచుకి. మహారాజ! ఇదె యుత్తమతురంగంబులం బూన్చినరథం బాయత్తంబై సారథిసమానీతం బగుచు వాకిలిముంగట నున్నది. మహారాజా సభాస్థలంబు నకు విచ్చేయ రథారోహణంబు నొనరింపుడు నేలికనియోగం బనుష్ఠింప నేఁ జను చున్నాఁడ.

రాజు. కంచుకీ! అగుఁగాక. రథంబుకడకుంజనియెద.

కంచుకి. దేవ! ఇటు! ఇటు!

రాజును గంచుకియు నిష్క్రాంతులైరి,,

గౌతముఁడు. మహాదుఃఖంబుతో,,

ఇఁక నేమి సేయఁగలవాఁడను. ఇక్కన్యక నే నెంత యనువర్తించినను నా వేఁడికోలున కియ్యకొనక పోయె. సకలశాస్త్రప్రవీణుఁడ నగునన్ను నొప్పరికించినది గాన దీనివిద్యాభిజనసౌభాగ్యగర్వం బడంగునట్లు మూఢుని నొక్కనిం బతి సేయ వలయు. తదర్థ మను వారయుచుండి యది గావించి గూడు దీర్చుకొనియెదను. ఇప్పుడు కన్యకారత్నంబు చెయిజారిపోయె. తక్కినరత్నంబులకైన నేల విడువ వలయు. పోయి కైకొందుం గాక.

అని నిష్క్రాంతుండయ్యె.

ఇది కాళిదాసచరిత్రప్రకరణంబునందుం

ప్రథమాంకము సంపూర్ణము.

శ్రీరాధాకృష్ణపరబ్రహ్మణేనమః.

శ్రీరస్తు.

---

* రంగప్రవేశంబుచే నాయకుచరితము ప్రత్యక్షముగఁ గావించుచు; నర్థప్రకృతి పంచకమునం జేరినబిందువును వ్యక్తము సేయుచు నానావిధము లగునవాంతర ప్రయోజనములకును గథాసన్నివేశములకును రసములకు నాశ్రయమై యుండునది యంక మనంబడును. ఇది ప్రాయికము.

బిందువనఁగా :—అవాంతరఫలములచే విచ్ఛిన్న మయినప్రధానఫలంబు చెడ కుండుటకుఁ గారణ మయినయొకయర్థప్రకృతి.

శ్రీరస్తు.

కాళిదాసచరిత్రప్రకరణము.

ద్వితీయాంకము.

గుణమాలిని ధనమాలిని అను చేటికలు ప్రవేశించిరి.

ధనమాలిని. ప్రియసఖి! నన్నుం గాంచినప్పు డెల్ల సత్యాదరంబుతో మాట లాడుదానవు నే నేతెంచి యింతతడ వయ్యుఁబల్కరించుకొనక యున్నావ దేలనే!

గుణమాలిని. అనునయముగా,,

ప్రియసఖి! కోపగించుకొనకుము. నితాంతచింతాసంతానసమాకులస్వాంత నై యున్నదానను. ఈకతంబున నీవు వచ్చుటయు నెఱుంగను. నాతప్పు మన్నింపుము.

ధనమాలిని. ప్రియసఖి! యుపచారోక్తు లటుండనిమ్ము. నీవు నాకు నుప చారంబు సల్పలే దని గాదు చెప్పినది! ఇట్టిచింతకుం గారణ మే మని యడిగినదానను.

గుణమాలిని. ప్రియసఖి! వేఱుకారణం బే మున్నది? మనభర్తృదారిక మదనసేన తాఁబట్టినకుందేటికి మూఁడేకాళ్లని సాధింపఁగడంగియున్నది. అదియే.

ధనమాలిని. ప్రియసఖి! మనభర్తృదారిక పట్టిన పట్టేమి? యేల యిట్టి పట్టుపట్టె?

గుణమాలిని. ప్రియసఖి! ఈమదనసేనకుం బరిణయయోగ్య మగుప్రాయంబు సంప్రాప్తం బయిన దాదిగ మనరాజు సకలదేశములరాజకుమారులం బిలిపించి కూఁతుఁ తో నీకుం బ్రియుండగువానిని వరియింపు మన నాబిడ్డయు నొక్కొక్కని నొక్కొక దుర్గ్రహమగుసమస్య యిచ్చి యోడించి యిట్లందఱం దఱుమం గొట్టినయది. తనకంటె విద్యావిశేషసంపన్నునిఁ గాని వరియింపదట. అట్టివాఁ డిందనుక దొరికినవాఁడు గాఁడు. ఈయర్థంబునం బ్రవర్తించి రాజును రాణియుఁ గడు నలయుచున్నవారు. వరునితో సంగత యైనకూఁతుం జూడఁ గోరి త్వరాకులితహృదయులై వరసంపాదనమునం దనారతమాత్మభృత్యుల నెల్లించెదరు. ఇది యెట్లు పోయి యెట్లు వచ్చునో! ఈయర్థంబునం బ్రియసఖి! నే నెంత చెప్పినను భర్తృదారిక పెడచెవిం బెట్టుచున్నది. ఇది మంచి కగునో! చెఱుపున కగునో!

ధనమాలిని. ప్రియసఖి! స్త్రీలకిట్లు మిక్కుటముగ విద్యాభ్యాసము సేయించుట యెప్పటికింగాని యనర్థావహంబు గాకపోదు. మనరాజు మదనసేనను సర్వవిద్యలయందుఁ గరము చతురం గావించినవాఁడు. దాన నిట్టికష్టం బనుభవింపవలసివచ్చె.

గుణమాలిని. ప్రియసఖి! తొల్లింటిరాజకన్యక లెల్ల నపరిమితవిద్యాచతురత్వంబు గలవారలు గారే! వారివలన వారితలిదండ్రులకీ క్లేశములు పడవలసివచ్చెనా! గాలవుఁడు రాజపుత్రికతోఁ దనకంటె విద్యాచతురుండు లేఁడని గర్వించి పల్కెనట. కాన వానికంటె పండితునిం బరీక్షించి తెలిసికొని యట్టివానిని పెండ్లాడవలయు నని యున్నది. ఇది యిట్టిపట్టు పట్టుటకు మూలం బదియ. స్త్రీలకల్పవిద్యయగునేని యనర్థావహంబగుం గాని సత్సంప్రదాయలబ్ధం బయిననిరవధికవిద్యావిశేషంబు లిడుమలకు మూలంబు లగునే! మఱియు నట్టివారలు * సావిత్రీ, ద్రౌపదీప్రముఖలవలెఁ బతిసౌఖ్యప్రద లగుదురు.

సత్వరంబుగ వసుమాలిని యనునొకచేటి ప్రవేశించి. బొమ్ముసచేయి యిడుకొని.

కట్టా! కార్యంబుగతి యిట్టు లయ్యెఁ గా! దీన ననర్థంబు వాటిల్లక పోదు. ఈయర్థంబు ముగియుదనుక నుండి తనకుం దెల్పు మని చెప్పి నన్ను రాజకులంబున నునిచి యార్య గుణమాలిని యింటికిం జనినయది. త్వరితగతిం జని జరిగినవృత్తాంతంబు దెల్పెదను.

అని పరిక్రమించుచున్నది.

గుణమాలిని. ప్రియసఖిధనమాలిని! రాజకులంబునం జరుగువృత్తాంతంబుం దెలిసికొని వచ్చి నాకుం దెల్పు మని నాయనుజాతను వసుమాలిని నయ్యెడ నిలిపివచ్చితిని. ఈ దినము కరూశాధిపతికుమారుండు మనభర్తృదారికతో విద్యావివాదంబు సేయ నేతెంచియున్నాఁడు. అతండు జయంబు వడసి రాజపుత్రిం జెట్టపట్టంగలండో? లేక యోటువడి పరిభవంబున గోడిగట్టం గలండో? యితండును విజితుం డయ్యెనేని యిప్పటిరాజకుమారులలో నింక నీమదనసేనం జయింపఁగలవాఁడు లేఁ డనవలయు. వృత్తం బేమయ్యెనో వసుమాలినివలన నెఱుంగ నగు.

ముందుకు దృష్టులు నిగుడ్చి. కుతూహలంబుతో,,

ఆవసుమాలినియు నిదె వచ్చుచున్నది. ఓసీ! ఆయుష్మతి వసుమాలిని! కరూశాధీశునికుమారుండు మనభర్తృదారిక యడిగినప్రశ్నల కుత్తరంబు లేమైనఁ జెప్పెనా!

---

* వీరుభర్తలకు సౌఖ్యముఁ గల్పించిన విధము గ్రంథాంతంబునఁ దెల్పంబడు.

వసుమాలిని. ఓయార్యా! ఉత్తర మన్నమాటయెక్కడిది! గౌతమునికపటమునం బరాతిసంధానంబునందుఁ బరము కౌశలముం గానిపించు మనభర్తృదారిక యొసంగు విషమసమస్యలకు గీష్పతి గాక మనుష్యమాత్రుం డుత్తరము సెప్పం జాలునే!

గుణమాలిని. ఓసీ! ఏమే యీవింత! సకలశాస్త్రపారంగతుం డనియుఁ గవితాపారసర్వస్వవేదియనియుఁ బ్రఖ్యాతిఁ గాంచినయీకరూశాధినేతకుమారుండు నిట్లయ్యెఁగా! ఇతండు నితని సెయ్యుండు కళాచంద్రుండు నీయిరువురే మదనసేనను విద్యావివాదంబునం గెలువంగలవార లని యెల్లరుం జెప్పఁగొన విని సంతసంబు నందుచున్నందు కిప్పగతి యిట్టు లయ్యెఁగా! కళాచంద్రుండు గొన్నినాళ్లనుండి యున్నచో టెఱుకపడక యుండెడిని. ఇంక మదనసేనను బెండ్లాడంగలవాఁ డెవ్వఁడో తెలిసికొన శక్యంబు గాకయున్నది.

వసుమాలిని. ఓఆర్యా! గౌతముఁడు దగ్గఱనుండుదనుక నీరాజసుతను జయింప నెవ్వరికి నలవి గాదు. అతఁడు మాయావి. కరము కుశలుఁడు. కపటయుక్తులచేఁ బరుని బరాభూతునిం గావించుసామర్థ్యం బతివేలంబుగఁ గడించి యున్నవాఁడు. రాజపుత్రికివాని నేరిపి దానిచే నఖిలవిద్యావంతులను మోసపుచ్చుచున్నవాఁడు.

గుణమాలిని. ఓసి! మనభర్తృదారిక తనయందుం గపటవృత్తిం జరించుచున్నాఁడని గౌతముని నిరాకరింపకయున్నది చూచితివా! ఇవ్విధంబునం బండితుల నెల్ల నిరాకరింపఁగా భర్తృదారిక తన్నే పెండ్లాడు నని యెంచి సుమా? యీగౌతముం డిట్లు సేయుచున్నాఁడు. ఇది మదనసేన యెఱింగి యుండదా!

వసుమాలిని. ఓ ఆర్యా! అంతయు నెఱింగియు నెఱుంగనిదానివలెఁ బలికెదవు. నీప్రేమము బట్టిది. మనభర్తృదారిక; గౌతమునికి గురుదక్షిణ సమర్పింపంబోయిన వాఁడతండు గావించినమహాతిక్రమమును సయితము గురుభక్తివిశేషంబున మనసునం దుంచుకొనక యిఁక నితఁడేమి సేయంగలఁ డని యొప్పరికించి యథాపూర్వముగ నతని యందు నిర్వ్యాజములగు వినయభయభక్తులతోఁ బ్రవర్తించుచున్నది. అట్టిఋజుహృదయ తక్కిన యవగుణలేశంబుల గణించునే!

గుణమాలిని. ఓసి! నీమడివినది వరే! ఆనాఁడీగౌతముఁడు భర్తృదారికయందుం జేయంగడంగినమహాతిక్రమంబు రాజునకుం దెలిపియుండిన నప్పు డతండు దండితుండై యెప్పటికేని రాచనగరునం బ్రవేశంబుఁ గాంచకపోవుం గదా! అక్కాలంబున స్త్రీబుద్ధిసంజాతం బగుబ్రాహ్మణదండనపాపభీరుత్వంబు ప్రబలినకతంబున మదనసేన వానియెడరున

నుండి తప్పింప మాత్రమె తలంపుగొని రాజున కత్యంతగౌరవ్యుండగు వృద్ధబ్రాహ్మ
ణుండును తదీయాభీష్టసంకాంక్షియు నైయుండు గౌతమునిం బ్రార్థించి యాతనిం
గొని భూపతికి భర్తృదారికను గానుక బంచితిని. అప్పుడు నాకు బుద్ధి పెడకలఁ బట్టి
యుండె. ఇప్పు డయినను రాజపుత్రికి గౌతమునియందుటంబుఁ దప్పినయెడ నన్నునో
మదపతికిగలుగురుభక్తివిశేషంబు నామాటను చెవిం జొనిపి యొసంగుచు నూరకున్నదాన.

వసుమాలిని. ఓ ఆర్యా! ఇట్టిసపరితము స్నేహదత్త్వంబున నాకు గానిచింతా
సంతానంబునం బొక్కుచుండునీకు నప్రతిహతేచ్ఛం జైనవేఱొకసంకటమును సంప్రా
ప్తం బయి యున్నది. అది యెద్ది యంటివేని! వినుము. ఈదినమునఁ గరూశదేశా
ధీశకుమారుని మదనసేన తనతోన నేకవిద్యల వివాదంబు సలిపి జయంబుఁ గాంచిన
వానిందుదకు విషమసమస్యల నోడించెను. అది రాజెరింగి తనపుత్రికజయంబుం గని
తుండై సమీపమున నుండిన గౌతమునిం గాంచి యిట్లనియె.

ఓ విప్రోత్తమా! ఈ మదనసేన భవదుపదిష్టం బగువిద్యావిశేషంబున గర్వించి
యఖిలరాజపుత్రులనవమానితులం జేసినయది. ఎతన్మూలకముగ రాజచక్రంబునకు నాప
యివిరోధంబునయ్యె. ఇఁక దీనికిం దగినవరుని సంపాదించుట నీ భరంబు. అందుకుం
గావలసినధనసంచయంబులు మదీయాజ్ఞానుసారి వయి కోశాధికారులవలనం గైకొని
యితరదేశం బులకరిగి యుత్తమైనవానిం దోడ్కొని రమ్ము. వాఁడు బ్రాహ్మణుం
డయియుండె క్షత్రియుం డయియుండె నుండ నగును. అని ముదలచేసె. అది విని
గౌతముఁడు కడుసంతసంబున సెలవు వీడ్కొని పోయినవాఁడు. గౌతముఁడు రాజ
పుత్రి కెగ్గుసేయందలంచి యున్నాఁ డని నీవు భయంపడుచుండినదానికిం దగినట్టులు
విధియుం బ్రవర్తించుచున్నయది.

గుణమాలిని. వెలవెలఁబోవుమొగంబుతో,,

హా దైవమా! యివ్విధంబున నా! యొనరించితివి. ఓ వసుమాలినీ! నాకు
హృదయావేగం బుత్కటంబై శిరోవేదనాదిబాధలం గలిగించుచున్నవి. అప్రతివిధే
యం బగు కార్యంబున నేల యిట్టిచింత యని యనుకొనినను మానసంబు నివర్తింపక యు
ద్యుత్తలం పడుచుండెడిని. బాల్యంబునందొట్టి సహవాసంబు రచియించుచు వచ్చిన
కారణంబున నెచ్చెలి కభద్రం బే మగునో యని చింతంగూరుచున్నవి.

ధనమాలిని. ప్రియసఖి గుణమాలిని! ఎందుకే యి ట్లుమ్మలించెదవు! గౌత
ముఁడు తోడైవచ్చువాఁ డతనికంటెఁ గడు సమర్థుండై యుండడఁడటే!

గుణమాలిని. ఓసి ప్రియసఖి! దూరాలోచన లేనిదానవై పలికెదవు! రాజపుత్రియందుఁ దమకంబుం గొనియున్నవాఁడు దానికిం దనకంటె వలంతిం దెచ్చి చూపునటే! ఇంతమాత్ర మెఱుంగవా! అతఁడు కడు మాయావి భర్తృదారిక తన్ను నిరాకరించిన దనుగూడు మనంబున నుంచుకొని యుండువాఁడు. యీరాజపుత్రి కేవిధి నైన గర్వభంగంబు సేయవలయు నని యాయారాచనగరుదాసికలతోఁ జెప్పకొనుచున్నాఁడు.

ధనమాలిని. ప్రియసఖి! గౌతముఁ డెవ్వనిఁ దోడ్తెచ్చినను మనభర్తృదారిక పరీక్షింపక పరిణయముఁ జేసికొనదు గదా! పరీక్షసమయంబున నెట్టివాఁడైనదియు బయల్పడకపోదు.

గుణమాలిని. ఓసి! ఆపాఱుండు తాఁ జేయునిక్కృతిఁ బయల్పడనీఁడు. మాధుసింబండితుం డని యనిపించు. ఎట్టివారికేని మతిభ్రమంబు గల్పించు. నిక్కృతికల్పనంబున మయశంబరమారీచాదులతోఁ దులఁదూగువాఁడు గాని సామాన్యుండు గాఁడు.

ధనమాలిని. ప్రియసఖి! యేలనే యిట్లు లేనిపోనిచింతలు గల్పించుకొని దుఃఖించెదవు? వాఁడు నొసట వ్రాసినవాఁడు నేడు తుడుపఁబోఁడు.

శ్లో. † హరిణాపి హరేణాపి బ్రహ్మణాపి సురై రపి,
లలాటలిఖితా రేఖా పరిమార్ష్టుం నశక్యతే.

అని నీతికుశలులు వక్కాణించి యుండలేదా? యీచింతమానుము. జరుగవలసినది జరుగకపోదు. శ్రోవం బోవుచుం బ్రియసఖివగుట నిన్నుం జూడ వచ్చితిని. యింటికిం జనవలయు.

గుణమాలిని. ప్రియసఖి ధనమాలిని! మంచిది! అట్లయొనర్పుము.

వసుమాలినిం గాంచి,,

ఓసి వసుమాలినీ! ఇప్పు డేమియు మాటలాడుటకు మనం బొల్లదు. నేనుగొంతతడవు విజనస్థలంబున నుండినంగాని యీమనోవ్యాకులత యుపరమింపదు. నీవు గృహకార్యంబులు సూచుకొనుము. నే నీయింటిచంద్రశాలయందు వివిక్తం బయినచోటఁ గొంతతడవుండి హృదయవిశ్రాంతిం బడసెద.

---

† హరియొండె హరుఁడొండె బ్రహ్మయొండె సురలొండె నొసటివ్రాఁత తుడుపంజాలరు.

అని యందఱు నిష్క్రమింతురు.

ప్రవేశకము.*

గౌతముఁడు. ప్రవేశించి,,

ఆ! మదనసేనకు మగని సంపాదింపు మని రాజు నడిగిననుడువు నెంతసంతసంబునం గైకొంటినో! అంతసంతాపంబు పడుచున్నాఁడను. ఎంతకష్టము సంభవించినను దాని నోర్చుకొని మఱియుం గొన్ని దేశంబులు సంచరించియైన మదనసేనకు గర్వంబడంగ నేనుద్దేశించినవానిం దెచ్చి పెండ్లిసేయ సంకల్పించి పన్ను పట్టితి నే! కట్టా! నాయభీష్టంబు నెఱవేఱుట యెట్లో! అభినవమన్మథసమానంబగు రూపంబు గలిగి కరము మాధాత్మ్యుండై యుండెడువాఁడు గదా మదీయాభిప్రాయంబు తుదముట్టించువాఁ డగును. అట్టివాఁడు దొరకుట కడు దుర్లభంబై యున్నది. పెక్కుదేశంబులు దిరిగి యూరవైనవాఁడ చేకూరమి మఱలి మధుమంతపురసమీపకాంతారంబుం జేరి యున్నాఁడ. ఇకఁ నెయ్యది చేయుదు. ఉద్దిష్టకార్యంబనుకూలతాపరిహారంబున నాయాసప్రద మయినకారణంబుచే మనంబునం గలయుల్లాసంబు దక్కె. ఏపనులయందు నితికర్తవ్యతాజ్ఞానంబు స్ఫురింపకయున్నది. నేఁ దలంచియుండువాఁడు బ్రహ్మక్షత్రవంశములలోనివాఁడు గాక నీచకులజాతుండైనచోఁ దోడ్కొనిపోయి యుత్తమవంశజుం డనిబొంకియైనఁ గార్యము ముగింపవలయు. నాతోఁ జరించియుండు సారథి జయసేనుఁడు బహుదినములుగా నొప్పుకొనకయుండి దేశాటనశ్రమంబున నోర్వక తుదకట్టివానినేని రాజానకల్పుండని తోడ్కొనిపోయినం జాలు నని తలంచి నాతో నో యార్య గౌతముఁడా! రాజపుత్రికి వరుని సంపాదించుటయందు నీ కెంతఁ బ్రతికూలాభిప్రాయము గలవాఁడఁ గాను. నీవు నన్నెట్లు పొమ్మన్నను నా కిష్టమే! ఎట్టివానినైనం దోడ్కొని వైళంబ యూరికిం బోయి చేరుట నాకుం బ్రియంబు. ఏపనిజరిపినను నీనికిసమాధానంబు చెప్పవలసినవాఁడవు నీవయైయున్నాఁడవు. అని నుడివి శిథిలప్రయత్నుండై యుండెడిని. ఇఁక నా నేయుపని కడ్డంకియు నుండదు. అయిననేమి నేతు. రూపవంతుండును లేఁబ్రాయముగలవాఁడును దొరకినచో వానిని సువేషాలంకృతునిం గావించి పండితుం డని చెప్పి నిక్కృతిమెయి నాబుద్ధిచాతుర్యంబున రాజును

---

* ప్రవేశక మనఁగా :—పూర్వాంకంబునందు శేషించియుండునవియు నుత్తరాంకంబునందు సూచితముసేయఁదగనవియు నయి యొప్పుచుండుకథాంశంబులం దెలుపునది. విష్కంభప్రవేశకములచే సూచ్యార్థంబు సూచిత మొనరించి యంకంబులందు దృశ్యమగు వస్తువును సందర్శితము సేయుదురు. ప్రవేశకము నీచపాత్రప్రయోజితమయి యుండు.

రాజపుత్రిని భరియింపంజేసి వానికి మదనసేన గంతముఁజూపునట్లొనర్తు. జరగవలసిన కార్యంబుగతి యిట్టిదే! ఇక్లేశం గాని దానికర్థం బడంగదు. ఇప్పు డిక్కాంతారంబున ననేకతరుషండమండితంబగు దానియందుం బ్రవేశించి దూరదేశప్రయాణాయాసంబు వాయం గొంతసే పుండి సురభికుసుమరాజివిరాజితం బగువనరాజిం గాంచుచు; రథరథ్యంబుల నేటినీటం గడిగి పచ్చిపచ్చిక కడుపార మేపి జయసేనుఁడు రథంబునగు రథ్యంబులం బూన్చి తోలుకొనివచ్చునంతదనుక గాలంబుఁ గడపెదను.

దూరమునను దృష్టులు నిగుడించి,,

అదిగో యింతకుం జెంతం మనుష్యులు మెలంగువిధంబు జూపట్టెడు. వారి నారయుదును.

పరిక్రమించు చున్నాఁడు,,

ఇరువురు కిరాతకుమారులు ప్రవేశించిరి.

ఒకఁడు. లంబభుజుఁడా! మనయొడయఁడు పోతరాజానకుం బోలేకిని జాతఁకేయం గడంగినవాఁడు. ఆ దేవరరాతికిం బందిరి పెట్ట గట్టిగూచంబులనతికి తెంపని మదలయిడెమొ. కానఁ దలుచుగ నుక వైనచెట్టు లుండునికవులకుం జని చెట్టులు నతికి తెత్తము. గొడ్డలి మున్నగుకొలముట్లు గొనిరమ్ము. పోదము.

లంబభుజుఁడు., ఓరీ కుటిలభుజుఁడా! పోవచ్చునుగాని నేనడిగినకత యొకింత చెప్పుము. మామయ్య యిప్పు డున్నట్టుండి యీజాతర పెట్టుకొన్నాఁడ దేలా!

కుటిలభుజుఁడు. ఓరీ నీవెఱుంగవా! కడచినరేయి పెందలకడ నొకగద్దె చెప్పు మెఱుకలసాని మనచవనకు వచ్చినయది. ఆమెం గూరుచుండంబెట్టి కొల్లాపురమ్మకుఁ బండేరంబిడి యామెను మాపిల్లవానికి రాఁబోవుబాగోంబు చెప్పుమని యడుగఁగా నా యెఱుకత తనయిలువేలుపుంకు మ్రొక్కుచిడి నీతలిదండ్రులతో నిట్లనియె. ఓ యెఱుక రొడయఁడా ఓ యొడయనిమేంతీ! మీకొమరుం డీనాడేలు కాని కల్లుండు గాఁ బోయెడి. వానిబాగెంబు చెప్పందరంబు గాదు. అనియెను.

లంబభుజుఁడు. సంతసముతో,,

ఓరీ అల్లుఁడ నగుదు నన్నుఁ గూఁతురిమగడనగుదు ననియేకదా! తెలిసెడి.

కుటిలభుజుఁడు ఓరి కూఁతురిమగఁడవుగాక మఱి మేనల్లుండ వగుదువా!

లంబభుజుఁడు, కౌతుకంబుతో చంక లెగరవేయుచు,,

ఓరీ రాజుకూఁతురు బాగుండు నందురు. మనకొదమగాఁడ దెవతె నుండదటరా!

కుటిలభుజుఁడు. ఓరీ మనయాఁడంగు లప్పుడప్పుడు పాలపూస లమ్ముకొన రాచ నగరునకుం జని వవవుడంపుంబవంతులు పిలుచుకొని పోఁగా రాచగతిత లుండుచోటు

లదుం జనట గలదు. సనగాజాపూజఁపం బెం దళతళలాడు పెక్కువన్నెలజటువురాలు
వాఁడిగానపాముల వారు పెట్టుకొందురట. వారికన్నులు జింపిల్లకన్నులవలెఁ గడు
సొంపై యుండునట. ఆకన్నులతోఁ జెపరి జెపరి చూతురట. వారినడుము కొంచి
రీగకుంబోలెఁ గడు సన్ననై యుండునట. వారియొడలిచాయ పచ్చిపసుపుమోడితోఁ
దులఁదూఁగుచుండునట. పిండితోఁ జేసిపెట్టిన బొమ్మలే యనవచ్చునట.

లంబభుజుఁడు. ఆ! అంత యందకత్తెలా యా పడంతులు. నాకేనా వారిం
బెండ్లాడఁ గాఁబోయెడివారు.

కుటిలభుజుఁడు. ఓరీ యందఱు గారు. అం దొక్కతెయే నిన్నుఁ బెండ్లాడుననది.

లంబభుజుఁడు. ఇసీ! ఒక్కతె నాకేందుకు! మనచుట్టలలో నెవ్వఁడైన నిరు
వురకు ముగ్గురకుం దక్కువగఁ బెండ్లిసేసికొనినవాఁడు గలఁడె? ఒక్కతెను జేసికొనుట
గౌరవంబునకుం గొఱంత కాదా!

కుటిలభుజుఁడు. ఓరీ! ఒకతెకు మగఁడవైన నంతకుం బైనజూచుకొనవచ్చును.
దానికి పైమాటలు గదా నీవు చెప్పునది. ఇప్పుడు కూచములు నఱకుటకుం బోదము రా!

లంబభుజుఁడు. అట్ల కానిమ్ము,,

అని గొడ్డలిమొదలగు కొఱముట్లులు గైకొని.

ఓరీ యింకఁ బోదము రమ్ము.

పరిక్రమించుచున్నారు.

గౌతముఁడు. ఇయ్యెడ నెఱుకలు దిరుగుచున్నట్లు దోఁచెడి. వీరలుండుచను
పల్లె సమీపమున నుండం బోలును. కొంతదూరము నడచి వారిం జూతము.

పరిక్రమించి. లంబభుజునిం గాంచి. ఆశ్చర్యంబభినయించి,,

ఔర! ఇట్టియుత్తమలక్షణసంతుం డగుమహాపురుషుని నింతదనుకఁ గాంచినది
లేదు. ఏమి వీని గాంభీర్యము! వీనినగుమొగం బున్నతభ్రూయుగశోభితంబు నతివిశా
లలోచనద్వయశోభావిభ్రాజితంబు నీపచ్ఛలితకుటిలనీలకుంతలావృతనిటలతటఫలకామ
నోహరంబును నయి సౌందర్యలక్ష్మీనివాసం బగుకమలంబు నాఁ బొలుపారుచున్న
యది. కర్ణంబులు దోస్తంభదోలాయమానంబులై యొప్పెడిని. భుజాగ్రశంబులు జాను
భాగపర్యంత ప్రలంబంబులై యతిమనోహరంబులై పొల్చెడి. ఉరంబు కడువెడందయై
యానందంబుం గూర్చెడిని. ఈలక్షణంబులను దేజంబును గనుంగొన నితండు బలవ
త్కారణంబున నీయెఱుకలలోఁ జేరినవాఁ డనియు రాజకుమారుండొండె బ్రాహ్మ
ణకుమారుండొండె నిట్లు కిరాతులతోఁ గలసికొనియున్నాఁ డనియు విస్పష్టం బయ్యె
డిని. ఇట్టియాకారంబుండియు నా కేమియు నుపయోగము లేదు. మూఢుఁడు నై
యుండవలెఁ గా! వీఁడట్టివాఁడు నయ్యేనేని నాకోరిక పండినయదియా. ప్రాయి

కంబుగ నిట్టివారు మూఢులై యుందురు. ఇంచుక తడసి చూచిన వీనియోగ్యతయు వెల్లడి యగును.

అని నిలువంబడుచున్నాఁడు,,

లంబభుజుఁడు. ఓరీ కుటిలభుజుఁడా ! నే నీచెట్టున కెక్కెద. నీ వాచెట్టున కెక్కుము.

కుటిలభుజుఁడు. ఓరీ ! అగుఁగాక. నీవు వైళంబ యెక్కి యురవైనకొమ్మల నఱుకుము.

లంబభుజుఁడు. ఓరీ ! యిదె నఱికెదను జూడుము నాదెబ్బ !

అని చెట్టెక్కి యాచెట్టుకొమ్మ నూర్ధ్వంబునం గూరుచుండి దాని యధోభాగంబున నఱికి దానితో నిలువయుండబడి లేచి మరలమరల నశ్లీలగావించుచున్నాఁడు.

గౌతముఁడు. సంతసంబుతో,,

ఆ ! నే నెట్టివానిని సంపాదింపం దలంచి యుంటినో యట్టిమూఢుండె యతి సుందరవిగ్రహుండు నా కనుకూలం బయినవిధిచేతఁ గాన్పింపంబడియె. చెట్టుకొమ్మ కొనకెక్కి దానిమొదలు నఱుకువాఁ డెట్టిమూఢాత్ముం డనవచ్చు. ఇట్టివానిని సంపాదింప నేననేకదేశంబులు దిరిగి తిరిగి తుదకు మధుమంతనగరసమీపమునన గనిపెట్టితిని. కాలంబనుకూలించిన నేకార్యంబేని తనకుఁ దాన యనుకూల మగును. వీనిసమీపమునకుం జని వృత్తాంతము విచారింతము.

దగ్గఱకుంజని,,

ఓరీ యెఱుకా యిటు రమ్ము.

లంబభుజుఁడు. మరలిచూచి. భయంబుతో,,

అయ్యలూ ! ఏదో యొకదయ్యము నన్నుం దినం బిలుచుచున్నది. ఓరీ కుటిలభుజుఁడా ! మన మియ్యెడ నుండం జనదు. నీవు నాతోఁ బరువిడుచురమ్ము.

అనిపరువిడుచున్నాఁడు,,

కుటిలభుజుఁడు. ఓరీ వీఁడు మానిసివోలె నున్నాఁడు ! దయ్యము గాఁడు. మనమెన్నఁడును జూచినవేషంబు గాదు గాన బూఁచి యని తోఁచుచున్నది.

గౌతముఁడు. నవ్వుచు. ఆత్మగతమున,,

నా నాగరికవేషంబుం గాంచి యిట్టివేషము ధరించినవారిని జూడనియారణ్యకులుగాన వీరు నన్నుఁ బిశాచం బని యనుకొని దగ్గఱకు రా భయంపడియెదరు. నేను వీరితో సంభాషించినచో నీ సంశయంబు వీరికి నివర్తించు.

ప్రకాశముగ,,

ఓరీ! నేనుదయ్యమునుగాను మనుష్యుండను. భయంపడకుము. దగ్గఱకురాకుము.

లంబభుజుఁడు. ఓరోరి! దగ్గఱకుఁ బోకుము పోకుము. మోసపుచ్చి నిన్నుఁ దినంబోయెడిని. మాసిన ప్రేతపిన్నాస్త రాకిరాఁడిన్నదే యిద్యోవస వచ్చె ఓరీ మానిసిదైన వీఁడిద్యోడ కేల యేతెంచెనో యెఱుఁగము. మమ్ము నేల పిలుచుచున్నాఁడో తెలిసికొనుము.

గౌతముఁడు. ఓరీ! మీలో నొక్కరునితో నక్కఱయుండి వచ్చితిని.

లంబభుజుఁడు. ఆ! తెలిసికొంటివా! వీఁడు మనలో నొక్కరునిఁ బట్టితినం బోయెడిని. వీఁడు దయ్యమనుట నిక్కువంబు. ఓరీ అక్కడ నుంటివేని యీదయ్యమువాతం బడం బోయెదవుసుమా! వేగముగ రమ్ము. ఈయడవులలో మానిసులుండుదురా ఈచెట్లనడుమ దయ్యంబు లున్నవి యని వినుము. తనకుం జిక్కక పోవుదమని తలంచి యనువుమెయి నీపాటుఁ బన్నినయది. తప్పక పట్టుకొని తినును. వేగిరంబ రమ్ము. నేఁ బోవుచున్నాఁడను.

అని కిలకిలారవంబులు సేయుచుం బరువిడెను.

గౌతముఁడు. ఆత్మగతమున,,

ఔర! వీఁడెంతమూర్ఖుఁడు? వీఁడేమి చెప్పిన నొప్పుకొనఁడు. ఏమి సేయుదును. నేను దగ్గఱకుఁ బోవం బోవ వీఁడు బెగ్గడిలి పరువిడుచుండం బోయెడిని. వీని నెట్లు పట్టుకొననగును?

చింత నభినయించి,,

జయసేనుండు నాకు రథంబుఁ దోలుకొనివచ్చినవాఁడు ననుదాఁచెనేని వీని నిర్బంధపఱిచి పట్టుకొనును. ఇతరప్రకారంబునం గాదు. అతం డింతకుం జెంతల నేటి నీట గుఱ్ఱంబులం గడగఁ దడసినవాఁడు. నేనును కాననలక్ష్మీవిలోకనోత్కంఠచే నింత దూరము చనుదెంచితిని ఇంక నతఁడు రాలేదు.

జయసేనుండు. రథంబుతోఁ బ్రవేశించి,,

ఆర్య! గౌతమ! ఇదె వచ్చినాఁడ. నాకేదేని పనుపు గలదే!

గౌతముఁడు. కరముచే నపవారణముఁ గావించుకొని.

ఓజయసేన! నీరథచోదనసామర్థ్యంబు మెఱయించుచుం జని యీపాదసూపు కిరాతకుమారు నతిసుందరాకారుం బట్టిరథంబున బెట్టుకొని రమ్ము. ఇంతకు సమీపమునన యీతఁడు వసియించుచనుప యుండంబోలును. అందు వీఁడు సారెఁ బోనీక రథంబునడ్డంబుగ నడపి యనువుమెయి వీనిం బట్టితెమ్ము.

జయసేనుఁడు. ఆర్య ! గౌతమ ! యట్ల కానిమ్ము.

రథమును లంబభుజునికడకుం దోలుచున్నాఁడు.

లంబభుజుఁడు. చూచి వెవ్వెఱపడుచు.,

ఆ! ఇ దేమి! ఎన్నడును గాంచినది గాదే! కట్టా! ఇది నాకడకే వచ్చుచున్నది. వేగముగఁ బరుగెత్తి ఓడారంబుం జొరవలయును.

జయసేనుఁడు. ఆసేనాపతియును లఘురథచర్యలఁ జూపుచు లంబభుజునిం బోనీక యాలయించి పట్టుకొనెను.

కుటిలభుజుఁడు కనుఁగొని.

ఆ! వీనిం బట్టుకొన్నాఁడిఁక నన్నుం బట్టుకొనును. వీనిచేతికిం జిక్కక పరువిడెదను. ఎవరి కిక్కిరింతుం జెయ్యో.

లంబభుజుఁడు. ఏడుచుచు,,

ఓయయ్యా! నన్ను వదలిపెట్టుము. నీపాదముల కిదె మ్రొక్కెద.

అని చేతులు మోడ్చుచున్నాఁడు.

జయసేనుఁడు. ఓరీ! నీపాదంబుల కేమెల్లరము మ్రొక్కవలసినకాలము వచ్చియుండఁగా నీవు మాపాదంబుల కేల మ్రొక్కెదవు ?

లంబభుజుఁడు. దీనత్వంబుతో,,

సామీ! నన్నేమియు నిడుములు పెట్టఁబోకుము. నేను మీబానిసను సామీ!

జయసేనుఁడు. ఓరీ! యీతని నింతదనుక దయ్యం బని యంటివి గాదా!

లంబభుజుఁడు. దేవరా! అంటినయ్యా! ఎఱుక లేక చెప్పినయీయెఱుకను మన్నింపుము.

జయసేనుఁడు. ఓరీ! నా చెప్పినచొప్పునం బ్రవర్తించెదవేని నిన్ను దండింపను. లేనిచో దండింపకపోను.

లంబభుజుఁడు. ఓ యయ్యా నీమాటకు జవదాఁటను. నీ చెప్పినపను లెల్లం జేసెద. మాయమ్మకడకుం దోడుకొని పోయెదవా ?

జయసేనుఁడు. ఓరీ! ఆమాట యనం బోకుము. ఇఁక నమ్మయుం లేదు. అబ్బయుం లేఁడు. వారలం బాసి నీవు నగరంబునకు రావలసియున్నది! ఇఁక నింటిమాట యనఁబోయెదవు సుమా!

లంబభుజుఁడు. శోకముతో,,

అయ్యలూ! మాయమ్మను జూడనీవా!

ఏడుచుచున్నాఁడు,,

జయసేనుఁడు. కోపాక్రాంతుఁడై,,

ఓరీ నీవెలుంగెత్తి యేడ్చెదవేని యీ కత్తిచేఁ గొట్టుదును. నోరు మూసికొనుము.

లంబభుజుఁడు. అయ్యలారా! ఏడవనయ్యా! కొట్టకుఁడయ్యా!

అని రెండుచేతుల నోరు మూసికొని వెక్కుచున్నాఁడు.

గౌతముఁడు. సాక్షీ! వీఁడు పరమ భయపడినవాఁడు. ఇఁక వెఱపింపకుము.

జయసేనుఁడు. ఆర్య! గౌతమ! గానుగకోకట పెట్టక చెలికా! పాపిష్ఠ నిన నిచ్చునా! సామంబున వీఁడు సాధ్యుండగునే! ఇప్పుడు చూడు మే జేసి చెప్పునా!

లంబభుజునిఁగాంచి,,

ఓరీ! కిరాత యీతనికి మ్రొక్కుము.

లంబభుజుఁడు. కాళ్లు గౌతమునలనికిఁ జూపి జయసేనునిం గాంచుచు నిలాతలంబునం బడియె.

జయసేనుఁడు. ఓరీ మూఢ! మ్రొక్కు వేయవలసినవిధ మిదియేనా ఏమి? నీవు ఒడలెఱుంగక యున్నాఁడవు.

లంబభుజుఁడు. భయసంభ్రమంబులతో,,

దేవరా! యేను మ్రొక్కు వేసి యెఱుంగ. నాకు మీరు మ్రొక్కి చూపుఁడు. అట్లు గావించెదను.

జయసేనుఁడు. అలీకకోపముతో,,

ఓరి నీకావరం బెంత యనవచ్చురా!

లంబభుజుఁడు. దేవరా! కోపము సేయవద్దు. తెలియక యడిగితిని. ఎంతటి వారికైనఁ జెప్పనిది యెట్లు తెలియును.

గౌతముఁడు. ఓరీ! యెఱుక! నీవ్రేఁ జెప్పినచొప్పున నుంటివేని నీకుం గొప్ప మేలు సమకూరం బోయెడిని.

లంబభుజుఁడు. సామీ యట్లె వినియెదను. నాగాడిదకుఁ గాలు విఱిగియున్నది. అది కుమురువా.

జయసేనుఁడు. కన్నెఱ్ఱజేసికొని,,

ఓరీ యింకను గాడిదెను దలంచుచున్నావు. మూఢ! ఆ మాట నీనోట నిఁక వచ్చెనేని నిన్ను పెడకెక్కలు విఱిచికట్టి కొట్టెదను సుమీ!

లంబభుజుఁడు. దైన్యంబుతో,,

అయ్యా! యది కోదమగా నున్ననాటంగోలె దాని నేన పెంచితిని. దాని నెట్లు విడుతును. దానికి నిన్న కాలు విఱిగినది. కట్టుకట్టి వచ్చినవాఁడను.

జయసేనుఁడు. ఓరీ మూర్ఖ! యింక నీ కావిచార మక్కఱలేదు.

లంబభుజుఁడు. అగుఁగాక! అయ్యా! నాగాడిదెల నీవు గాచెదవా! అట్లైన నేఁ నాతలంపు మానుకొనియెద.

జయసేనుఁడు. ఓరీ బుద్ధిహీనుఁడా! నీ కింక గాడిదెలవిచార మక్కఱలే దను మాటకు నే వానిని గాయుదు ననియటరా యర్థము! వినుము. అది యర్థము గాదు.

నీ కిఁక గాడిదెలఁ గాయవలసిన కష్టము లేదు. అది యిప్పటినుండి తొలఁగినది యనుచున్నాఁడను.

లంబభుజుఁడు. ఓయయ్యా! గాడిదెలఁ గాయక యూరకుండిన నాకింట మా యమ్మ కూడు పెట్టదే! కూటికిఁ ద్రోవ యేమి?

జయసేనుఁడు. ఓరీ మందుఁడా! నీవు నగరంబునకు రాఁబోయెదవు. నీకు నీ తల్లియుఁ దండ్రియు నిం కేలా! అయ్యెడ నీ కన్నమునకుం గొఱంతా! అన్నము పెట్టువారు లేరా!

లంబభుజుఁడు. అయ్యో! అక్కడ నా కొకయమ్మ యున్నదా! ఆయమ్మ గాడిదెలు గాయకయే కూడు పెట్టునా!

జయసేనుఁడు. కళం జూపుచు,,

ఓరీ నిన్నిఁక ఛిట్టు గొట్టెదను. ఇఁకఁ గాడిదె యనుమాట యెత్తఁ బోయెదవు సుమా!

లంబభుజుఁడు. అయ్యలూ! లేదయ్యా లేదయ్యా!

అని నోరు మూసికొనుచున్నాఁడు.

గౌతముఁడు. ఓరీ కిరాత నీకట్టుకొనియుండుపుట్టము వీడ్చివేయుము.

లంబభుజుఁడు. అయ్యా బట్టలు నయిత మూడఁ బెఱుకుకొంటారా! నేను దిస మొలతో నింటి కెట్లు పోదు. పోయిన మాచనుపలోనివారు నన్ను దూఱుదురుసుమా! నాబట్టలు మాత్రము వీడ్చుకొనకుఁడు.

జయసేనుఁడు. ఓరీ! జాల్మ! నీ దుర్భాగము లైనపుట్టములు మేము సంగ్రహించుకొనిపోవుటకుఁ గాదు నీబట్టలు విడువుమన్నది! మఱి మహార్ఘ్యంబు లగుటలఁగు వలువలు నీకుం గట్టుటకు!

లంబభుజుఁడు. ఓయయ్యా! నాబట్టలకంటె నవి నాకేమగునవో! బర్దెలు పెద్దవిగా నుండునా! వీనికంటె మఱింత ఒళసరిగా నుండునోటు!

జయసేనుఁడు. ఓరీ! మూర్ఖ! ఉత్తమవస్త్రము లనఁగా నిట్టివియే యని యనుకొంటివో. తోల్లింటిపుట్టములు విడువుము. మఱియు నీ యఱుత వ్రేలాడుపాలపూసల దండలును దీసి వేయుము.

లంబభుజుఁడు. సశోకముగ,,

ఈ దండలు మాయమ్మ గట్టిన వయ్యా! ఇంటికిం బోతినేని నాతల్లి మెడ దండ లెక్కడ నని యడిగిన నేమి చెప్పుదును? ఆపని వల దయ్యా!

జయసేనుఁడు. ఓరీ! అనర్ఘ్యమణిగణఖచితంబు లగునాభరణంబులు దాల్చుకొన వలసినయదృష్టంబు సమీపించియుండ నింక నీపాలపూసల కేడ్చెద వేమిరా! ఓరీ నీకు బుద్ధిలేదా!

లంబభుజుఁడు. సామీ! కోపగించుకొనవలదు. మీ కివి గావలయునా! కావలసియున్న మాయింట నున్నవి యెల్ల మీ కిప్పించెదను. నన్ను మాగుడిసెకుం బోనిండు.

గౌతముఁడు. సారథీ! వీఁడు కడు మూర్ఖుఁడు. మనమాట వినఁడు. వీనిం బట్టి యీ చెట్టునకుం గట్టి యొడలితోలు వ్రీలం గొట్టుము. అట్లయిన వీఁడు తనవాదప్రస్తాపంబు మానును. మనయిష్టానుసారంబుగఁ బ్రవర్తించు.

లంబభుజుఁడు. అయ్యలూ! మీరు చెప్పినట్టు ఉండెదనయ్యా! నన్నుం గొట్టవద్దు.

జయసేనుఁడు. ఓరీ! అట్లయిన రహస్యస్థలంబునకు బోదము రమ్ము. అయ్యెడకుంజని యీపుట్టంబులు విడిచి మంచివి గట్టుకొని యీపాలపూసలకు బదులుగా రత్నహారములు దాల్చుకొని రాఁ గలవు.

లంబభుజుఁడు. ఓయయ్యా! మీ రేమిచేసిన నేమి? మీచేతలకు మాఱునేరగలదా! అని దీనాననుండై జయసేనునితో నిష్క్రమించి; వస్త్రాభరణభూషితుండై ప్రవేశించి,,

జయసేనునితో,,

ఓయయ్యా! ఇవి నా ప్రాఁతపుట్టంబులు ప్రాఁతసొమ్ములు. ఇవి పదిలపఱిచి వెండియు నాగూడెమునకుం బోవునప్పుడు నా కిమ్ము.

అని ప్రాఁతపుట్టంబులును పాలపూసలును సారథిచేత కీఁగడంగుచున్నాఁడు.

జయసేనుఁడు. ఓరీ మూఢ! అవి య టుండనిమ్ము.

లంబభుజుఁడు. వస్త్రాదులిలపయిం బెట్టి,,

అయ్యా! నా కిప్పుడు కైసేఁతచేసితిరిగదా! పోలేరి కిట్లు కైసేయఁగాఁ గోడి పుంజులను గొఱియలను బలి యిచ్చుటగలదు. అట్లు నాకుం బలివెట్టెదరా!

జయసేనుఁడు. ఇఁక వీఁ డివ్విధంబునన ప్రల్లదంబు లాడుచుండు. వీని మాట లాడకుండం జేయనగును. ఓరీ యిఁక నీవు నోరు దెఱచితివేని నీపడఁబోవుపాట్లు జూడుము.

లంబభుజుఁడు. దేవరా! నోరుదెఱవకయున్నఁ గూడు గుడుచుట యెట్లు? కుడువనేని బ్రతుకంగలనా!

జయసేనుఁడు. ఓరీ కుటిలబుద్ధీ! మాటలు నిలుపు మంటిని గాని నోరుదెఱవ వలదన లేదు.

లంబభుజుఁడు. దేవరా! అట్లయిన సరే! నాయబ్బసోడు. ఇఁక మాటలాడను.

అని చేతులతో నోరు మూసికొనుచున్నాఁడు.

గౌతముఁడు. సారథీ! వీఁ డాకారంబున నతిమనోహరుండై యుండెడిని. కాన రాజపుత్రి వీనిం బరిణయంబు చేసికొనం గడంగు. రాజు వీనికిం బ్రణామము చేసినప్పుడుగాని రాజపుత్రి నమస్కరించినప్పుడుగాని వారల నాశీర్వదింపకున్న మన కపటంబు బయల్పడి కార్యంబు చెడును. ఇందు కొక్కయనువుఁ బన్నవలయును. ఇరువదేఁడునక్షత్రములపేళ్లు వీనికిం జెప్పి యివి వీనిచేత నానమయంబునం జెప్పించి తదనుసారముగ సమర్థించుకొనియెదము.

అని యశ్విన్యాదినక్షత్రనామములు చెప్పి యవి చెప్పు మనుచున్నాఁడు.

లంబభుజుఁడు. నోరు మూసికొని యూరకుండెను.

గౌతముఁడు. అసూయతో,,

కష్టము కష్టము! వీఁడు కడు మూర్ఖుఁడు. మాటలాడవల దన్నందు కిప్పు డూరకుండెడిని. ఓరీ మూఢ! నోరు తెఱువుము.

లంబభుజుఁడు. నోరు తెఱచుచున్నాఁడు.

గౌతముఁడు. వెకవెకనవ్వుచు.

ఓరీ నోరు తెఱవఁ గాదు ; నాయడిగినపలుకులు నుడువు మనుచున్నాను.

అశ్విన్యాదినామము లిఱువదియేడును జెప్పించెను.

ఓరీ ! యిది రాజు నీకు మ్రొక్కు చేయునప్పుడు సెప్పుము. రాజపుత్రిక వచ్చి నమస్కరించునప్పుడు "త్రిపీడాపరిహారోస్తు" అని యాశీర్వదింపుము.

జయసేనునిం జూచి,,

సారథీ ! పురోపవనసీమను జేరి మఱియు [illegible]. వీని రథా రూఢునిం జేయుము.

జయసేనుఁడు. ఆర్య గౌతమ ! అట్లగాక.

లంబభుజునింజూచి,,

ఓరీ ! యీరథంబుపై కెక్కుము.

లంబభుజుఁడు. కడువేగముగ రథముకొన కెక్కును.

జయసేనుఁడు. నవ్వుచు,,

ఆ ! ఏమి వీనిమూర్ఖత !

కోపముఁదెచ్చుకొని,,

ఓరీ ! అక్కడనా ! కూరుచుండవలసినది.

లంబభుజుఁడు. భయంబభినయించుచు,,

దేవరా ! నీవు పై కెక్కుమన్న నెక్కితిని.

కోపగించుకొనుచున్నావ దేమి ? ఎక్కడ నుండు మనియెదవో! అక్కడనుండెదను.

జయసేనుఁడు. ఓరీ! యడుగునఁ గూరుచుండుము.

లంబభుజుఁడు. దేవరా ! అట్లయ !

అని రథంబుదిగి దానియడుగునం గూరుచున్నాఁడు.

గౌతముఁడు. నవ్వుచు,,

సారథీ ! యీయనాగరికుని సముచితస్థలంబునం గూరుచుండం బెట్టుము.

జయసేనుఁడు. అట్లుగావించుచున్నాఁడు.

గౌతముఁడు. సారథీ! యిఁక నేనును రథం బెక్కెదను.

అని రథారోహణం బభినయించి,,

సారథీ. ఇఁక స్యందనంబుఁ మందగమనంబునం బోనిమ్ము. నగరంబునకుం జేరునంతలో రాజునను రాజపుత్రికను గార్యంబు ముగియునంతదనుకఁ బ్రవర్తింప వలసిన విధంబుఁ గఱపెదను. ఇదె దినకరబింబంబు చరమగిరిసానుతటీవిలంబమానంబై గగనలక్ష్మీకరగళితం బయినలీలారవిందంబుగతిం దోఁచుచున్నది.

చం. మునినిశచర్విలాససుషమం జెలువొందెనుమర్త్యుఁ డౌసుధా,
వనధికిఁ గాంతిపర్బడెఁ గప్పఁగఁ జేయఁ గడంగి సంధ్య యా,
స్ఫుటతరరాగయై వెలుఁగఁ దోఁచెడుతారకలక్ష్మి తోఁ బతిం,
బడ నాగకాంతకీర్తిని గ్రాజిత యావ్యే వతిస్ఫుటంబుగన్.

జయసేనుఁడు. రథవేగము నిరూపించుచు ,,

ఆర్య! గౌతమ! మహోజవంబు లగునశ్వవరంబులం బూన్చిన దగుటం జేసి వైళంబ పురసమీపంబునకు రథంబు వచ్చి చేరినయది.

గౌతముఁడు. సారథీ! అట్లయినఁ బురోపవనసీమకు రథంబుం బోనిమ్ము. అయ్యోధ్య కరదంబు నేనుఁడు నీవు దిగి మున్నె యానికడకుం బోయి మదాగమనంబుం జెప్పి యపరిమేయవైభవవిభూషితుం డగు నరుండు వోకకినవాఁ డాతని సెమక్కొన రాఁజనని యాభూపతికి నాచెప్పినపిపనరీతిం దెల్పవలయును.

జయసేనుఁడు. ఆర్య! గౌతమ! అట్లగాక ,,

అని రథగమనంబు నిరూపింపుదు రందఱు నిష్క్రాంతు లయిరి.

ఇది కాళిదాసచరిత్రప్రకరణంబునందు

ద్వితీయాంకము సంపూర్ణము.

శ్రీరాధాకృష్ణ పరబ్రహ్మణే నమః.

శ్రీరస్తు.

శ్రీః

కాళిదాసచరిత్రప్రకరణము.

తృతీయాంకము.

అంతః పురమునందు దేవీసహితుఁడై రాజు ప్రవేశించుచున్నాఁడు.

రాజు. దేవీ! మదనసేనకు విద్యాధికుం డైనవరుని సంపాదింప గౌతముఁడు దేశాంతరంబులకుం జని యున్నాఁడు. బహుకాలం బయ్యె నింతదనుక రాక యుండెడిని. అట్టివిద్యాధికుండు లభించిన మరలి రాక యుండునే! ఇంతదనుకఁ దొరకి యుండఁ డనితోఁచెడిని. ఈ చతురుదధివేలావలయితం బగుభూమండలంబునం గల బ్రహ్మక్షత్రంబులందు నీ మదనసేనకంటె నధికుఁడు లేకయున్నాఁడా! ఏమి యీ యాశ్చర్యము!

దేవి. ప్రాణనాథ! మదనసేనకుం దగువరుని సంపాదింపవలయు నన్నవ్యసనంబె మీమానసంబున నెలకొని యున్నది. దీనిచే ననుకలము వ్యాకులపడుచు నన్నము నిద్రయు ననాదరించి యుండెదరు. విధి దాని కనుకూలుఁ డగునేని తగువరుండు లభించు. కాఁడేని మన కట్టివానిని సంపాదింపం దరంబు గాదు. పురుషుండు దా నుద్దేశించినపనిఁ జేయంగడంగుటయు తాఁ జేయఁ దలఁచినపని సఫలంబు సేయుటకు దైవంబ స్వతంత్రంబు. మన మిట్లు చింతించియు నుపయోగంబు లేదు. కాన భగవంతునిపై భారంబు మోపి తదీయధ్యానంబు సేయుచుండవలయును.

రాజు. ప్రాణవల్లభా! ఏమి చెప్పెదవు! సంపూర్ణయౌవన లగురాకేందుముఖులు రసభావాభిజ్ఞ లగువారు మగలఁబొందు వడయనినాఁడు వారియిడుమలు దుర్విభావ్యంబులయి కాఁతియపెట్టుచుండు. ఎట్లనిన!

చం. మనమున నుప్పతిల్లఁ గలమానినికోర్కులు లీయమానతం,
గనఁ దమబోటిజవ్వనులు కాంతులకౌఁగిలుల న్సుఖించుటల్,
మునుకొని చూచి దుఃఖమున మున్గుచు డెందము రాయి చేసికొం,
చనంగతమారవేదనల నవ్వహముం దపియింతు రాత్మలన్.

ప్రతీహారి. ప్రవేశించి,,

మహారాజ! గౌతమప్రేషితుం డగుసారథిపుత్రుండు జయసేనుండు ద్వారంబుకడ నిలువంబడి లోపలం బ్రవేశింప నేలికయానతిం బ్రతీక్షించుచున్నవాఁడు. ముదల యాయినం దోడ్కొనివచ్చెద.

రాజు. సత్వరంబుగ,,

ప్రతీహారీ! తడవేల! వైళంబ ప్రవేశపెట్టుము.

ప్రతీహారి. మహారాజ! ప్రసాదంబ.

అని నిష్క్రమించె.

రాజు. దేవీ! జయసేనుండు రాఁగలండు. యవనికాంతరితవై యుండుము.

దేవి. నిష్క్రమించుచున్నది.

ప్రతీహారితో జయసేనుండు ప్రవేశించె.

ప్రతీహారి. సూతపుత్ర! అదె భూపతి పశ్చిమసంధ్యోపాసనంబుసలిపి భవత్సమావేశమునకుం బ్రతీక్షించుచున్నవాఁడు. దగ్గఱకుంబొమ్ము. అని నిష్క్రమించె.

జయసేనుఁడు. రాజు సమీపమునకుంజని,,

మహారాజ! విద్వజ్జామాతృలాభంబునంజేసి వర్థిల్లుదువుగాత.

రాజు! సంతసంబుతో,,

భద్రముఖ! నీ విట్టివచనంబు వల్కుటంజేసి నా కభివృద్ధి నిక్కంబ. భవద్వచనసుధాధార నామనంబునం గలసంతాపం బార్చె.అనుకూలుం డగుజామాత లభించెఁగా!

జయసేనుఁడు. మహారాజ! మన మిన్నిదినంబులదనుకఁ బడినయిడుమలు నేటికి సుఖరూపంబు లయ్యె. నీ వొనరించిన పున్నియంబులపంట పండినయది. ఇప్పుడు నీకు లభించియుండెడుజామాత మానవశరీరంబుం దాలిచినసరస్వతియే యనవచ్చు. ఆమహాపండితునెదుట మనగౌతముఁడు సయితము మాటలాడ నోపఁడు. పెరవార లెంతటి వారు? బహుదేశములు దిరిగి మేము మానుషలోకబృహస్పతిని సంపాదించితిమి. అతనిం దోడ్తెచ్చి యస్మన్నగరబహిరుద్యానసీమను విడియించి వృత్తాంతంబుం దెల్ప గౌతముఁడు నన్నంపినవాఁడు. ఇప్పుడ యతని నెదుర్కొని పట్టణంబునకుం దోడ్కొని రావలయు.

నేపథ్యంబునం గలకలంబు.

రాజు. ఆలకించి,,

సూతపుత్ర! మననగరువాకిటం బోలె నున్నది. ఇంతకలకలం బేల?

జయసేనుఁడు. మహారాజ! నేను గౌతమప్రేషితుండనై యతివేగంబున రాజరక్ష్యయుందుం జనుదెంచుచుండ మంత్రిపుంగవుండు భవదీయంబు లగురాచకార్యంబులు సూచి రాత్రియగుట నింటి కరుగుచుండువాఁడు నా కెదురువడి నన్నడిగి వృత్తాంతంబుం దెలిసికొని నన్ను విడిచిపుచ్చి యింటికిం బోక మరలి యేలిక పండితవర్యు నెదుర్కొనం

భోవుటకుం దగురీతి నియోగిజనంబులచేత సకలసేనాసముదయంబులను రథాశ్వగజపా దాతంబును గణికాజనసంతానంబులను రప్పించి నీకు వృత్తాంత మెఱుకపఱుచునంతలోఁ బౌరులను రప్పింపం బ్రయత్నించుచున్నవాఁడు. ఇప్పటి కంచుకియు జేరి యుండం జను. ఆకలకలరవంబ వీతెంచుచున్నయది.

రాజు. కరమనుమోదంబుతో,,

అట్లయిన మనమును త్వరితగతి నరిగి గౌతమానీతుం డగుపండితుని బహూకరింతము.

అనిలేచి,,

ఎవ్వతె యక్కడ ?

చేటిక ప్రవేశించి,,

మహారాజ! యిదె దాసిన నాజ్ఞాపింపుఁడు.

రాజు. ఓసీ మేము జామాతం దోడ్కొని వచ్చునంతలో నగ రంతయు మంగళాలంకారాలంకృతము గావింపవలయు. సర్వాంతఃపురసుందరీనికరంబులు సమస్తాభరణంబులలంకరించుకొని పరిణయకార్యంబులఁ జేయుచుండవలెను. మదనసేనయు సర్వాభరణభూషితురాలై కన్యకాంతఃపురంబునఁ బ్రతీక్షించుచుండం జనును. మీ రెల్లను దేవ్యాజ్ఞానుసారిణులరై పరిణయకార్యంబులు దీర్పుఁడు. ఈవృత్తాంతము దేవితోఁ జెప్పి యెవ్వరి కెవ్వరి చేయఁదగుపనుల నియుక్తులం జేయునో వారు వారు తత్తత్కార్యంబులు సేయుఁడు.

చేటి. మహారాజాజ్ఞానుసారిణులమై ప్రవర్తించెదము.

అని నిష్క్రాంత యయ్యె.

రాజు. సూతపుత్ర! మనగౌతముఁడు మెచ్చి తెచ్చినవాఁ డెంతో మహాత్ముం డైయుండకపోఁడు. అట్టివానికడకుం బాదచారులమై యేగుట లగ్గుగదా!

జయసేనుఁడు. మహారాజ! భవదభిమతం బెట్లో యట్లే ప్రవర్తింపుము.

రాజు. అట్లయినం బోదము రమ్ము.

అని పరిక్రమించుచున్నాఁడు.

మంత్రి. ప్రవేశించి,,

మహారాజ! అభిమతజామాతృసంప్రాప్తిచేత నతులామోదంబుం గాంచుము. ఏను జయసేనునివలన గౌతమసమానీతుం డయినజామాత యుపవనంబున నున్నాఁ డని విని యతండయ్యోడం దడయుట యుక్తంబు గా దని యెంచి నీతోఁ గడచిపోవుటకుం దడవగు నని సకలపౌరవృద్ధులను సేనాసముదయంబులను జేర్చుకొని జామాత విడిసి

యుండుచోటికిం జని యాతని మత్తదంతిసమారూఢునిం జేసికొని తోడ్తెచ్చినవాఁడను. జామాతయు నేనుఁగుం దిగి యిదె గౌతమసహితుండై వచ్చుచున్న వాఁడు. తత్సమావేశమహోత్సవసుఖం బనుభవింప సభాభవనంబునకువిచ్చేయుము.

రాజా. సంతసంబుతో,,

ఓమంత్రీ! నీవంటిమంత్రికుశలుండును గౌతమునివంటిపురోహితుండును భాగ్యవిశేషంబునఁ గాని లభింపరు.

మంత్రి. మహారాజ! అతిరూపగుణోపేతుం డగుజామాత దొరకుటంజేసి నీ భాగ్యంబు సకలజనశ్లాఘనీయం బయ్యె. వైళంబ జామాతయు రాఁగలండు. సభాభవనంబునకువిచ్చేయవలయు.

రాజా. మంత్రీ! అట్లయగుంగాక.

అని మంత్రితోఁ బరిక్రమించుచున్నాఁడు.

లంబభుజుండును గౌతముఁడును బ్రవేశించిరి.

గౌతముఁడు. లంబభుజునిం గాంచి,,

మహాభాగ! ఇటురమ్ము.

లంబభుజుఁడు. పరిక్రమించుచున్నాఁడు.

రాజా. లంబభుజునిం గాంచి. మహాశ్చర్యంబుతో. ఆత్మగతమున,,

ఉ. చందురుఁబోలుమోము నవసారసపత్రసమానభావముం,
జెందిననేత్రయుగ్మమును శ్రీరమణీయ మురస్స్థలంబు నిం,
దిందిరవారనీలరుచి దేరెడుముంగురులుం బ్రలంబ మౌ,
నందపుబాహుయుగ్మము మహాపురుషుం డితఁ డంచుఁ దెల్పెడిన్.

గౌతముఁడు. మహారాజ! నీకూఁతురుకుం దగినవరుని సంపాదించినాఁడ. ఇమ్మహానీయునిపాండిత్య మనన్యాదృశము. మాబోంట్లితనియెదుట నోరు దెఱచిన నుపయోగంబులేదు. సకలవిద్యావిచక్షణుఁడు. ఇతనివిద్యాపరిశ్రమము నాకె గాక యితరులకుం దెలియదు. ద్విజకులకలశపయోరాశిపూర్ణచంద్రుండు. నాయొనర్చిననిర్బంధం బునలన నీవిశుద్ధయశస్సుండు భవత్కన్యకాపాణిగ్రహణంబున కొడంబడి భవద్వంశంబు ననుగ్రహింప విచ్చేసియున్నవాఁడు.

రాజు. బ్రాహ్మణోత్తమా! యీమహాత్ముని [illegible] జనక్షాత్ర్యశేముషీవిశేషభూషితుఁడగఁ జెల్లుచున్న [illegible] ల్లుండెడి యింక యితనియారోగ్యతావిశేషం బడుగవలయునా! ఈసాధుసత్తముని పాదపంకజముంబుజంబు సోకి నాయిల్లు పవిత్రంబయ్యె. ఏ సుకృతహేతువో తెలి[illegible].

అనిలంబభుజునికినమస్కరించెను.

గౌతముఁడు. లంబభుజునిం గాంచి,,

ఓమహాత్మా! యీభూకాంతుండె మీకు శిష్యుండు గాఁబోలు నెడిగి. ప్రణతుండయినయితని నాశీర్వదింపుము.

లంబభుజుఁడు. ఆత్మగతము,,

కట్టా! యీపాఱుండు నాకుం దొలుతఁ గఱపినది మఱచితిని. అది యిప్పుడు రాజు నమస్కరింపఁ గాఁ జెప్పవలసినదిసూవే!

అనితలంచుకొనుచునూరకుండెను.

గౌతముఁడు. ఆత్మగతమున,,

కట్టా! యీమూఢుఁడు తొలుత నేఁ గఱపి; రాజు ప్రణతుండైనం జెప్పుమన్న దానిని మఱచిపోయినాఁడు. అది యితనికి స్మృతి కందంజేయవలయు.

ప్రకాశముగ,,

ఓమహాత్మా! అశ్వపతికులంబునం జనించినవాఁ డీరాజు ?

లంబభుజుఁడు. స్మరణాంబునకుందెచ్చుకొని,,

ఔనా! సరే!

తలపంకించి,,

అశ్వని. పునర్వసు. రేవతి. కృత్తిక ;

అని చెప్పి యూరకుండెను.

రాజు. భ్రమింపడుచు. గౌతమునిముఖంబుఁగాంచి,,

ఓబ్రాహ్మణోత్తమా! యీమహనీయుఁడు నాల్గునక్షత్రములనామములు మాత్రము వడువుటకును, అవియుఁ గ్రమంబు దప్పి యుండుటకును భావంబు స్ఫురింపక యున్నది. ఇది విశదీకరింపం గోరెదను.

గౌతముఁడు. ఆత్మగతమున,,

కట్టా! వీని కే నశ్విన్యాదిక్రమంబుగ నిరువదేడునక్షత్రములనామములు రాజు నెదుటం బ్రథమదర్శనంబు గలుగునప్పుడు చెప్పు మంటిని. తత్క్రమానుగుణముగఁ

పద్యములు రచించి రాజునకు మనస్సమాధానంబుఁ గల్పింప నగు నని యుంటిని ! ఈ విప్రశ్రేష్ఠుఁడు నానుడివిన్యాసక్రమంబు మఱచి యిట్లు చెప్పినవాఁడు. అయినను ఏ న్నేమి యుం జేగ. నాబుద్ధిబలంబున సమర్థించెదను. ఇది యీమూఢునియందుం గరము గౌరవము గలుగుటకుఁ గారణము గాఁగలదు.

ప్రకారముగ,,

మహారాజా ! యీపండితాగ్రేసరునిభావంబు మాఁబోటివారలమానసంబులకు సమితము నిలుకడమీఁద గాని యెఱుంగ ననువుపడదు. అట్లుండ నితరు లెంతటివారు. ఈవిద్వన్మణివచనంబులభావంబు సాధారణు లెఱుంగక దూషింత్రు. ఇతఁడు కరము మితభాషి. ఇప్పుడు అశ్వని, పునర్వసు, రేవతి, కృత్తిక, అని యీకవిపుంగవుండు చెప్పినందుకు భావంబు ; సకలవిద్యాపరిశ్రమంబు గలవాఁడ నగుటం జేసి నా కింత సేపటి కెఱుకపడెను.

అతనిభావంబుఁ దెల్పెదను వినుము.

శ్లో. * అశ్వనీ భవతు తే తు మందురా మందిరే భవతు తే పునర్వసు,
రేవతీపతికనిష్ఠసేవయా కృత్తికాతనయవిక్రమో భవాన్.

అని యీకవి నిన్నాశీర్వదించినవాఁడు

రాజా. మహాశ్చర్యంబుతో,,

ఇట్టియతిగభీరహృదయులభావం బెఱుంగ మే మేపాటివారము. ఈమహాత్ముండు పురుషమూర్తిఁ దాల్చినసరస్వతియే యన నొప్పును. ఇట్టిమహామతినిఁ బతిం గాఁ బడయఁ గలనాకూఁతురగు మదనసేనభాగ్యం బేమందు. అలంతు లగు నెలంతల కీమహానీయునిం జెట్టవట్టం గలుగునే! ఇన్నినాళ్లు మన మనురూపజామాతృసంపాదనార్థంబు పడినకష్టంబు లెల్లనీవిద్వద్రత్నలాభంబుచే సుఖరూపంబు లయ్యె.

గౌతముఁడు. ఓమహీపతీ ! ఇంకం బరిణయమునకు జాగు సేయం దగదు. మనమదనసేనయు నితనిం బరీక్షింపవలసియున్నది. ఈసభాభవనంబున నందఱును గూరుచుండి విదుషీరత్నంబుచేఁ బరీక్షితునిఁ జేసి యనంతరకార్యంబునకుం గడంగుదము.

---

* తే మందురా తు = నీగుఱ్ఱపుఁ బాగా, అశ్వనీ = ఉత్తమాశ్వములచే నొప్పునది, భవతు=అగుఁగాత. అనఁగా నీసేనాంగంబులు కడుం బెంపుఁ జెందుచుండఁ దగు నఁట. తే మందిరేతు = నీగృహమునందు, పునః=మఱియు మఱియు, వసు=ధనము, భవతు = కలుగుఁగాత. రేవతీపతికనిష్ఠ = రేవతీదేవికిభర్త యగుబలరామునియొక్క తమ్ముఁ డగుకృష్ణుని, సేవయా = పరిచర్యచేత, భవాన్=నీవు, కృత్తికాతనయవిక్రమః= కార్తికేయుఁ డగుస్కందుని పరాక్రమమువంటిపరాక్రమము గలవాఁడ వగుదువుగాత.

రాజు. ఓబ్రాహ్మణోత్తమా! నీమాట పెద్దు గదా.

లంబభుజునితో,,

ఓమహాత్మా! ఈరత్నపీఠం బలంకరింపుము.

లంబభుజుఁడు. ఉన్నతాసనంబున గూర్చుండెను.

రాజు. ప్రతీహారీ! నీవు కన్యకాంతఃపురంబునకుం జని మదనసేనను ; స్వయంవరసముచితాలంకారములతో నుండువాని నీయువతికాభ్యంతరంబునకుఁ దోడ్కొని రమ్ము.

ప్రతీహారి. మహారాజ యట్లయా.

అని నిష్క్రాంత యయ్యెను.

రాజు. ఓగౌతమా! బ్రాహ్మణోత్తమా! ఈయభినవసరస్వతీవిగ్రహంబుతో నొకింత సంలాపము సేయుటకేని మాబోంట్లకు యోగ్యత లేదు. ఇట్టిమహనీయుని సంపాదించినసీకు నే నేమి ప్రత్యుపకారంబు సేయంగలవాఁడను. నాయందుఁ గరుణించి నాసేయునర్పణం బంగీకరించి నన్నుం గృతార్థుని జేయుము.

అని మంత్రియందిచ్చుమణిగణపరిపూర్ణంబు లగుబంగరుపళ్లెరంబు లందుకొని గౌతముని పాదములందు రత్నంబులు గుమ్మరించుచున్నాఁడు.

లంబభుజుఁడు. నలువంకులుఁ జూచుచు. ఆత్మగతమున,,

ఈకాలమున గోడలపైన నీవన్నెలగీఁత లేమిటివో!

స్మరణమభినయించి,,

చిత్తరువు లని చెప్పుదురు గాదె! చిత్తరువునందు రామాయణప్రకథలు వ్రాయంబడియుండును అని వింటి. అవెక్కడనున్నవో!

నిరూపించి చూచి. చింతించుచు,,

మనయూరిలో గైతగాండ్రు కతలు చెప్పునప్పుడు ఏవ్వరికో పదితల లున్నవని రామాయణకతలందు వినియున్నాఁడను. వానిపేరు చెప్పరాకున్నది.

సంతసంబుతో,,

ఆ! తెలిసెను దెలిసెను! అయినను బాపనయ్య నడిగెద.

ప్రకాశముగ,,

ఓబాపనయ్యా! వీఁడేనా రాభణుఁడు!

తక్కినవారందఱును సంశయాకులత్వంబుం గానిపించిరి.

రాజు. ఆత్మగతమున,,

ఈమహాత్ముని సర్వవిద్యాధికునిగ గౌతముండు నుడివె. ఇతండు దురూహంబుగ వచియించినవాఁడు. ఇప్పుడు రావణుఁ డనవలసినశబ్దమును రాభణుఁడని పల్కుచుండె డిని. ఇందు మానసంబు సందేహాకులంబై యున్నయది. గౌతముని నడిగి తెలిసికొనం జనును.

ప్రకాశముగ,,

ఓగౌతమా ! లౌకికప్రయోగసిద్ధంబు రావణశబ్దంబు గాని రాభణశబ్దంబు గాదు. ఈమతిమంతుండు రాభణుఁ డని యుచ్చరించుట కుపపత్తి యేదియో యెఱుంగను. ఇది తెల్పుము బల్కుము.

గౌతముడు. ఆత్మగతమున,,

కట్టా ! యీవైశ్యుని నోఱు దెఱవకుండు మని చెప్పియున్నందు కది మఱచి సభాభవనవిలోకనసంతోషాక్షిప్తహృదయుండై తాము వాడుకొనువిధమున రాభణుఁ డని వక్కాణించె. దీనిని చతురముగ సమర్థింపకపోతి నేని కడు సంకటము వాటిల్లు.

ప్రకాశముగ,,

ఓమహీపతీ ! యితం డనేకవ్యాకరణంబులు పఠించి యున్నవాఁడు. వబలకు భేదంబు లేనట్లు వభలకును భేదంబు లేదు. మఱియు నామక్రమంబునకు భంగము లేక యుండవలెనని యీపండితోత్తమునిభావము.

శ్లో. * కుంభకర్ణే భకారోస్తి భకారోస్తి విభీషణే.
ఆగ్రజశ్చ స్వయం రాజా రాభణో న చ రావణః.

ఇది యీతనిభావము.

మంత్రిప్రముఖులు. ఈయర్థంబు సమంజసంబు నతివిచిత్రంబునై యున్నది. ఇది వినమహామోదంబు గల్గినయది.

రాజు. ఆశ్చర్యపడుచు,,

---

* పులస్త్యమునికుమారులు ముగ్వురు. అందు రెండవవాఁడగుకుంభకర్ణుని పేర భకారమున్నది. మూఁడవవాఁ డగువిభీషణుని పేరను భకారమున్నది. అట్లుండ, అట్టి భకారము ; రాక్షసకులశ్రేష్ఠుఁడును ప్రభువునగు పులస్త్యముని మొదటికుమారుని పేర లేకపోవుట క్రమభంగ మగును గాన రాభణుఁడని చెప్పుట తగును. రావణుడని చెప్పుట సరిగాదు. వబలకభేద ముండుట గాన వభలకు నభేదమే. వకారముండుటచేఁ దోచునర్థము భకారముండినను దోఁచును. అనిభావము.

ఏమి యీమహాత్ముని జ్ఞానము! ఇది యెఱుంగ మాకంటెవారి కింపునయేమి యుండరాకున్నది. అలోకసాధారణం బీతనిపాండిత్యము. ఇతఁడు చెప్పినయర్థంబు లోకవిరుద్ధంబయ్యు నెల్లరు మెచ్చుకొనం దగియున్నది.

ఖేదముతో,,

ఆ! మదనసేన యింతదనుక రాదేమి. నైశంబు పరిణయమహోత్సవంబు విస్తరించి కన్నులపండువుగాఁ జూడవలయు నని నామానసంబు త్వరాకులంబై యున్నది.

నేపథ్యంబున మంజీరధ్వని వినంబడుటయుఁ బ్రతీహారి ప్రవేశించి,,

మహారాజ! మదనసేన యవనికాభ్యంతరంబున కేతెంచియున్నది. సమ్ముఖంబునం బండితోత్తమునికి నమస్కారం బెఱింగింపు మన్నది.

గౌతముఁడు. చేయిచాటునను లంబభుజునిం జూచి,,

ఓరి! రాజపుత్రి నమస్కరించుచున్నది. త్రిపీడాపరిహారోస్తు, అని యాశీర్వదింపుము.

లంబభుజుఁడు. త్వరపడుచు,,

త్రిపీడాస్తు,, అనిచెప్పెను.

ఎల్లవారు నివ్వెఱపడిరి.

గౌతముఁడు. ఆత్మగతమున,,

కట్టా! యీమూర్ఖాత్ముండు త్రిపీడాపరిహారోస్తు అని చెప్పుమన్నం ద్రిపీడాస్తు అని యనెను. దీనికేమి సేయంగలను. ఇప్పు డిది సమర్థింపక పోయినం గార్యంబు చెడు. నాయభీష్టంబు నెఱవేఱదు.

ప్రకాశముగ,,

ఓరాజపుత్రి! మదనసేనా! ఈవిద్యాస్వయంవరపతి నుడివిన త్రిపీడాస్తు అను దానికి భావం బెఱుంగవు గాఁబోలు! కావునే సంశయాకులవై యూరకుండెదవు. ఈ మహితచారిత్రునివచనములయందలిగభీరభావంబు వింతయుం గొంతప్రవేశంబుఁ గాంచి యుండునాకుంగాక యితరుల కెఱుంగ శక్యంబు గాదు. త్రిపీడాస్తు అనుదానిభావంబు వివరించెదను వినుము.

శ్లో. * ఆసనే బాలపీడాచ శయనే పతిపీడనం,
భోజనే బంధుపీడాచ త్రిపీడాస్తు సదా తవ.

అని యీవిద్యానిధి నిన్నాశీర్వదించినవాఁడు.

ఇతనివచనంబులభావంబు విచారించునంతదనుక మనంబునకు సమాధానంబు చూపట్టదు. నీ వేమని యితనిం బరీక్షింపం దలంచితి వేని వైళంబ యడుగుము.

పుష్పమాలాహస్తయై గుణమాలిని ప్రవేశించి,,

ఆర్య ! గౌతమ ! భర్తృదారిక యీమహాత్మునియందుం గలవైదుష్యవిశేషంబునకుం గర మామోదించి మన్ముఖంబున నిట్లు విన్నవించుచున్నది. శిష్యనగునాయందుఁ గలవాత్సల్యవిశేషంబున మీరలు కడు పరిశ్రమంబుం బడి యిట్టిసరస్వతీస్వరూపుని సంపాదించి తెచ్చి యిచ్చినందుకుఁ బ్రత్యుపకృతి యేమి సేయంగలను ? ఇదె నీకంజలి యొనరించెదను. బృహస్పతితో సమానుండగునీమహాకవి నుడివినవచనంబులకె మాబోటివారల కర్థంబుఁ దెలిసికొనఁ జాలక యుండఁగా నితనిం బరీక్షించుట యన్నమాట లేదిఁక! ఇదె సర్వజనాభినందనీయముగ నీవిద్యానిధిని వరియించెదను. ఈపుష్పమాలిక మత్ప్రియసఖీకరంబువలన నితనియంసంబున నిడియెద.

---

* ఓకాంతాతిలకమా ! నీకుఁ గుమారులు గలిగి నీవు సుఖాసనంబునఁ గూరుచుండినప్పుడా శిశువులు నీపయిం బడి యాడుకొనుచు నిన్ను నలయింతురుగాక. అనఁగా నిట్టియలయిక ప్రార్థనీయము గానఁ దత్కారణ మగుపుత్రసంపద కలుగుఁగాక యనిభావము. మఱియు నీ వింటిపనులు దీర్చుకొని శయనంబుకడకుం జేరునప్పుడు నీభర్త కడుఁ దమకమున ననేకవిధరతిబంధములకు నిన్నుం దార్చి యలయించి నఖదంతక్షతాదుల నతిసుకుమార మగునీదేహమునకు శ్రమ గలిగించి "సురతమృదితా బాలవనితా తనిమ్నా శోభంతే" యన్నట్లు చూడఁ జూడ నానందము జనించు తెఱంగు దోఁపింపఁ జేయు నది పీడనమయ్యు సుఖప్రదంబు గాన నాయతిశయము నీ కగుంగాత. అనఁగా నీభర్తకును నీకును నిరవద్యయౌవనం బుండి యాసుఖం బనుభవించుచుండ నగు నని భావము. బంధుగులతోడ భోజనము సేయుట యుత్తమము గాన నట్టిసమయంబున వారల సమకూర్చుకొని పోవుటవలన నగుశ్రమము నీకుఁ గలుగుఁగాక అనఁగా "ఎప్పుడు సంపద గలిగిన నప్పుడు బంధుగులు వత్తురు" అన్నట్లు బంధుసమావేశమునకు సంపద కారణ మగుటం బట్టి నిరతిశయసంపద నీ కుండం దగు నని భావము. ఈమూఁడు బాధలు నీ కెల్లప్పుడు నుండ నగు ననియాశీర్వదించుచున్నాఁడు.

ఉ. ఈమహితాత్ముఁడైనఋషి యీ దేశికి నైన నెలుంగ కర్త్యమే,
భూమిని వాణి యాస్తుకుమభూషణమై జనియించెఁ జూడ యీ.
శ్రీమహితాత్మ పాదసరసీరుహయుగ్మమునం గొల్వ నాకు నా,
శ్రీమహిళాప్రియుండు కృపచేసినవాఁ డధికప్రియంబునన్

అని లంబభుజునియంసంబునం బుష్పమాలిక యిడెను. నేపథ్యంబునను మాంగల్య వాద్యధ్వానములును మంగళాశీర్వాదవిరావంబులు వినంబడియె.

రాజు. సంతసంబుతో,,

ఎన్నిదినంబులుగానో యిమ్మహోత్సవంబుఁ గనుంగొనం గోరి యుంటిని. ఈదినము నాకోరికి సఫలం బయ్యె.

గౌతముఁడు. ఆత్మగతమున,,

నాపంతంబు నీడేరె. నన్ను వరియింపు మన్నమాటఁ ద్రోచిపుచ్చినయీరాచ కన్నియ గాడిదెలమేపువానితో నేమిసుఖంబుఁగాంచం బోయెడినో చూతము.

ప్రకాశముగ,,

ఓమహారాజ. ఇఁక నగ్నిసాక్షికముగఁ బాణిగ్రహణంబు జరిపింపఁజనును. తదర్థంబు వైళంబ ప్రవర్తింపం దగు. పరిణయమంటపమునకు నీఁబ భూసురులం దోడ్తెచ్చి పోవలయు. ఎల్లవారు నామహోత్సవంబుం గనుంగొన నర్యోదకు రండు.

లంబభుజునితో,,

ఓమహాత్మా! పరిణయవేదికకడకేగుదము. లెమ్ము.

ఎల్లవార లాసనంబులు విడిచి లేచిరి.

లంబభుజుఁడు. ఆత్మగతమున,,

ఈబాపనయ్య నాతో రాజుకూఁతురు గాడిదకొదమవలె నందము గానుండు నన్నాఁడు. అవ్విధంబునం గానంబడదు. నామూపుపై నొకలంజ వేసిపోయినయిది య రాజుకూఁతు రేమొ? ఇట్లైన నిది నాకెందుకు?

అందఱునిష్క్రాంతులైరి.

ఇది కాళిదాసచరిత్రప్రకరణంబునందుఁ

తృతీయాంకము సంపూర్ణము.

శ్రీరాధాకృష్ణ పరబ్రహ్మణేనమః.

శ్రీరస్తు.

శ్రీరస్తు.

కాళిదాసచరిత్రప్రకరణము.

చతుర్థాంకము.

వీణావాహిని యైన గుణమాలిని ప్రవేశించి. చింతయభినయించుచు,,

అక్కటా! మనభర్తృదారికను గౌతముఁడు వంచించె నని తోఁచుచున్నది. సర్వవిద్యావిచక్షణు లగు దేశాధీశకుమారుల రప్పించి విద్యాగర్వంబువలన వారి నవమానితులఁ జేసినందుకుఫలము చేనేత సమకూరినయది గాఁబోలు? ఈలంబభుజుఁడు గడు ననాగరికుండు. వీఁడు వచించునవి యెల్ల గ్రామ్యోక్తులు. గౌతముఁడు తనకుఁ గల విద్యానైపుణ్యంబున వాఁడువచించిన యనాగరికోక్తులనతిచతురముగ సమర్థించిచెప్పి మదనసేనకును రాజునకునుమతిభ్రమంబుఁ గల్పించి రాజపుత్రి తన్ను వరింపక యొప్పరికించె ననుసూడు తీర్చుకొన్నాఁ డనితోఁచెడిని! పండితవర్యుండు గాన నపండితులతో మాటలాడఁడని కపటంబు నల్పి యుండంబోలు. వీఁడు పండితుం డగు నేని పాండిత్యప్రకటనసమయంబునం దన కీడుగానివారలతోఁ బలుకక యుండు నంతియకాని తనకుం గావలసినపనులకుం బరిచారకజనంబును బనుపనైన నోరు దెఱవక యుండునా. ఈమందుండు పురుషాకృతి గలరాతిబొమ్మవిధంబున నూరకయ యుండెడిని. అదియునుంగాక.

ఉ. వీరభటాళిఁ గన్గొనిన వేమఱు లోఁ బెగడొంది కాంచు శృం,
గారవతీవతంసములఁ గన్పడఁ గా వెఱ గంది చూచు భూ,
దారునిమ్రోల భీతిలుచుఁ దా నిలుచు న్వెఱబొమ్మమాడ్కి నీ,
ధీరహితుండు గన్పడెడి దీనతతో వనచారికైవడిన్.

నగరవాసం బెఱుంగనిపండితుండై యుండంబోలు నని యనుకొనవచ్చునన్ననో? యట్టిపండితుం డయ్యేనేని గావ్యనాటకాలంకారంబు లెఱింగి శ్రుతవస్తుసందర్శనంబున నామోదంబుం బొందువాఁడై యుండవలదా? ఏమియుం గానఁబడదే! సర్వవిధముల నాకనిచూడ గౌతముఁడు మదనసేన తనకు వశగత గానిసూడు మనంబున నుంచుకొని రాజపుత్రికిఁ గరము మూఢాత్ముని దెచ్చి మగనిం గావించినవాఁ డని నిర్ణయింపం జను. నిర్ణయించితినిపో! యిప్పు డేమి సేయంగలదానను. కార్యం బతిక్రమించినయది.

ఎదుటికి దృష్టులు నిగుడించి,,

ఏలకో! భర్తృదారిక కడ నుండంబనిచినధనమాలిని సత్వరముగఁ జనుదెంచుచున్నయది.

సత్వరయై ధనమాలిని ప్రవేశించి,,

ప్రియసఖి ! గుణమాలినీ ! నీవు మనభర్తృదారికకేళీకాగృహంబున సంగీతోప కరణంబులు నిలిచి భర్తృదారికాప్రాణనాథు నరయ్యెదకుం దోడ్తెచ్చి వృత్తాంతంబు నివేదింప ననుజ్ఞాతవైనదానవు ; వైళంబ జరుపవలసిన యీకార్యంబునందు దురంతచింతాసమా క్రాంతస్వాంతవయినదానవువోలె నత్యాలస్యంబున ప్రవర్తించుచున్నదాన వదేలా?

గుణమాలిని. ప్రియసఖి ! యిందేఁ జింతించి చేయఁగల దేమున్నది ? ఎవ్వరికిం గాని పుట్టినప్పుడు బ్రహ్మ నొసట వ్రాసినవ్రాఁతం దప్పింపం దరంబగునే. అది యట్లుండనిమ్ము. నీ విప్పు డింతత్వరతో వచ్చుటకుం గతం బేమి ?

ధనమాలిని. ప్రియసఖి ! అట్లడుగుచున్నా వదేమే? మనభర్తృదారిక యనుభవించు నుత్కంఠార్తి యెఱుంగనిదానవువోలె నడిగెదవు ! ఇప్పు డాయొప్పుల కుప్పకుంగల వంకాక వీఁక మెయిం జెరిగి యింతింతనరాని యిడుముల కాకములయినం జొల్పఱుచుచున్నది. వినుము.

చం. నిరుపమతోద్యతప్రణయనిష్ఠురదుష్టదీనభావనై,
యరుదుగఁ జండభానుని నవాబ్జినియుం న్మృగలాంఛను న్నమా,
దరమున నాకుముద్వతియుఁ దద్దయుఁ గోరుచునుండుచాడ్పునన్,
దరుణియు నాథుకేళికిఁ గృతత్వర వేడుకఁ దత్తఱిల్లెడిన్.

అట్లు ధృతోత్కంఠయై యాకలకంఠి పడుచుండుపాట్లు వినుము.

చం. సొలయుఁ బరుండు లేచు మతి స్రుక్కును వెక్కును దైన్యసంగతిన్,
బొలయును ద్రెళ్లు లేచు వగపుంగొను నెవ్వెఱపోవు నొంటిమైఁ,
బలుకును గోపగించుకొను బాష్పము రాలుచు నూరకుండు న,
గ్గల మగుతాపభారమునఁ గ్రాఁగు బయ ల్గను మూర్ఛఁ గైకొనున్.

ఈయర్థంబు నీకెఱింగించి యుద్దిష్టకార్యంబు వైళంబ సాధించుటకు నిన్నుంప నేగుదెంచితి.

గుణమాలిని. ప్రియసఖి! ధనమాలిని! నూతినీళ్లు వెల్లువఁ బోవు నని తహతహపడుచుండంబున నున్నది. మనభర్తృదారిక యిట్లు సంభ్రమించుట యేలనే! ఆకలిఁ గొన్నవాఁడు రెండుచేతులం గుడువఁ గడంగునటే! రాజును రాణియుఁ బరిణయ కార్యంబుతుదముట్టఁగా నీదంపతులం జేర్పం ద్వరపడుచు మంచిముహూర్తంబు విచా

రించుచుఁ గార్తాంతికులవలన నీరాత్రి సముచితం బని యెఱింగి యల్లునిం గూఁతుం గేళీమందిరసమాకృష్టుం జేయం గడంగి తదుచితకార్యంబుల నెఱవేర్ప మనకు ముదల యిడియున్నవారు. మనమును శుభవేళ సంప్రాప్తం బగునంతలోఁ బనుల నన్నిటిని ; బూర్వమున నిర్వర్తింపం దగు వానిని నిర్వర్తించుచుండెదము. ఇదె దినమణి యస్తం గతుం డగుడు భర్తృదారిక క్రీడాసౌధంబునం దననాయకునితోఁ గలయంబోయెడిని. ఇంతలో నిట్టిదుర్విషహవిరహవేదనా యాసవశీకృత యగుట కర మాశ్చర్యకరంబై తోఁచుచున్నది. ఏమను సతిప్రవర్తనము కష్టసంపాదకం బగును సుమా! ఈమదనసేనయుం గలిగియుండుమదనజ్వరార్తిం దలంచి చూడ నీరాజపుత్రికకు మనోరథలాభంబున నష్టాంకి లేక యుండనగునే యని మానసంబు చింతాకులత్వంబు నందెడిని. ఇందు కేమి సేయంజాలుదును ?

ధనమాలిని. ప్రియసఖి ! నీస్వభావం బెల్లప్పుడు నెల్లయర్థంబులందు నష్టాశంకందగిలి వగలం బొగులుచుండుట మే మెఱింగినదే! లేనిపోనిసందేహంబులు గల్పించుకొని యుత్తలంపడియెదవు. మదనసేన దనకుం దగినప్రాణనాయకుఁ డుపలబ్ధుం డగుడు సుచిరకాలంబునుండి యందుల కువ్విళులూరుచుండినయీయండజయాన యిప్పుడు క్లాంతితయగుటయరుదా ! అదియునుంగాక యీమదనసేనమగనిరూపరేఖావిలాసంబులు మానినులన్న వారలమానంబులఁ గొల్లబుచ్చకపోవునే !

ఉ. ఆనళినారిబింబరమ కాశ్రయ మానగు మోముగోము నా,
జానువిలంబిపీనఘనచారుసువృత్తము లైనబాహువుల్,
సానుమదింద్రశృంగసమసారమహోన్నత మంసయుగ్మముల్,
సూనశరాసుఁగీడ్పఱచుసుందరరూపము నాసఁ గొల్పదే.

వినుము. మఱియును.

ఉ. ఆనవమోహనుం గనిన దాదిగ నీపుటభేదనంబులో,
మానవతీమణుల్ మదనమార్గణవృష్టికిఁ జిక్కి స్రుక్కి స,
న్మానితరీతిఁ జైకొన మనంబున నువ్విళులూరుచుండ్రు సు,
మ్మా నవమన్మథుం గలయ నాసజనింపనిదాన లే దిటన్.

అట్టియతిరమణీయరూపకళావిశేషంబుల నొప్పువానిం బడసి తత్సమాగమసుఖంబునకు మదనసేన త్వరపడుట యొకచింతనీయం బైనయర్థంబె ! సర్వకళాసారసర్వస్వవేదిని గదా యీమదవతీమణి !

గుణమాలిని. ప్రియసఖీ ! నీవుడివినవెల్ల సత్యంబులే!

గీ. కనకకుసుమంబునకురూపగరిమ యున్న। బ్రిమల పాళికిమధువాసనలు గలుగవునె,
యనన్యకామోదభరితమౌ కుసుమమంద। యుల్లసుఖమబ్బు నీతి గల్గు నాస మించు.

ధనమాలిని. ప్రియసఖి! నీనుడివినవచనంబులవలన ననమారూపనైభవోపేతుం డయ్యు భర్తృదారికాకాంతుండు లజ్జావతుల జాతికళాచాతుర్యంబు లెఱింగి వారల నేలుకొనంజాలనియనాగరికుండై యున్నవాఁ డనుసత్యంబు దోఁచెడిని. అట్లుండినను.

గీ. సర్వవిధవిద్యలం దతిచతుర గాన। మదనసేనయ తననాథు మదనసదృశు,
రతికళానూనచాతురీగతులయందు। వానిఁ దాఁ దిద్ది యేల్గొన వలతి సుమ్ము.

గుణమాలిని. ప్రియసఖీ! నీ చెప్పినచొప్పు నొప్పిదంబై నదియే. అయినను మదీయమానసంబు శంకాతంకాకులత్వంబుం బాయక యున్నది.

ధనమాలిని. ప్రియసఖి! ‹‹ అతిస్నేహః పాపశంకీ ’’ అని యుండలేదా! మదనసేనయం దీ వతిప్రియం బునిచినదాననౌ గాన నీమానసం బాయతిపడియుం దట్లు చింతం గూరుచున్నయది.

కం. ఎవ్వరి కెవ్వరు ప్రియులో। యవ్వారలు వారలందు నవిశ మశుభముల్,
నివ్వటిలునో యటంచున్। నెవ్వగలం బొగలుచుంద్రు నిరతప్రీతిన్.

ఇది లౌకికవ్యవహారసిద్ధంబు. ఇదియునుం గాక.

ఉ. ఇష్టజనంబు కష్టపడ నెయ్యది దోఁపక చింతఁ గూరుటల్,
నష్టవివేకులౌ ప్రజలన న్వనుచుండుదు రార్యు ; లద్ది సం,
తుష్టికరంబు గాదు ; తమతోయమువారు మహార్తిఁ గుందఁ గా,
నిష్టముఁ గూర్పఁగా గడఁగి యింపుఁ జనింపఁగఁజేయు టొప్పగున్.

కాన మనము మదనసేన కిష్టసఖీజనం బగుటం జేసి యిది వేగిరపడుకార్యంబున ననురూపప్రవర్తనంబునకుం గడంగుట మనకుం గర్తవ్యంబు. ఉద్యుక్తకార్యంబునకుం ద్వరపడుము.

గుణమాలిని. నిట్టూరుపువిడిచి,,

ప్రియసఖీ! నీ వెంతబోధించినను నామనంబు సమాధానపడకున్నయది. ఏమి సేయ నగును? నిరతిశయామోదంబున నానందశిఖరి సమారూఢనువోలె నాచేయవలసిన యీపనులయందు మదీయప్రయత్నంబునం గాని కరచరణాదులు ప్రవర్తింపకయున్నవి. చిత్తంబును గరుణాయత్తంబై యుత్తలంపడియెడిని. ఇందునుం గొంచెము స్మరిం

పడక యున్నది. ఓసి! ఎట్లున్నం దీయనే! దేవీనియోగం బనుష్ఠింపం జనునుగాదె! కాన నేను భర్తృదారికకేళీమందిరంబునకుం జని యావీణియ నయ్యెడ నునిచి మదన సేనమగని సందుం బ్రవేశపెట్టి భర్తృదారిక నాతనితోఁ జేర్చెదను. వైళంబ పనులం గావించెదను. భర్తృదారిక యొంటి నుండెం బోలును. దానికడకుఁ బొమ్ము. ఇదె కేళీగృహంబునకుం జని మరలి వచ్చెదను.

అని నిష్క్రాంతలైరి.

ప్రవేశకము.

అంతం గామయమానావస్థ యై మదనసేన ప్రవేశించె.

మదనసేన. కటకటా! ఏమి సేయంగలదానను!

ఉ. నిద్దుర రాదు కంటికిని నిన్నటినుండి కరంబు దీర్ఘమై?
ప్రొద్దును బోదు వెచ్చెలఁగఁ బొందు మనంబునకుం బ్రియంబు గా,
దెద్దియుఁ దోఁచ దాత్మ కిపు డిక్షుశరాసనసాయకౌఘముల్,
తద్దయు నేఁచ సాఁగె నిఁకఁ దాళఁగఁ జాల వియోగవేదనల్.

ఏలకో దురంతం బగుకంతుసంతాపంబు త్రుటికొక్కవిశేషంబుతోఁ బయిం బయి హెచ్చుచు వచ్చుచున్నయది. ఎవ్వారలకేని యింత వేగిరంబ యిట్టిదురవస్థావిశేషంబు సంప్రాప్తం బగునే! ఇప్పు డిట్టియవస్థంబు గల్గుటకుం గారణం బేమొకో! ఏమిది! మఱియొక కారణంబుఁ జింతింపవలెనా! ఎట్టి ధీర లయిన సారసవదనామణులును మదీయప్రియతముని రూపరేఖావిలాసంబులకుం జంద్రకాంతమణిస్థలులు చంద్రకిరణంబులకుం బోలె కరంగి లతాంతాయుధనితాంతసంతాపంబులం బరవశలు గాక యుందురే! ఔరా! ఆసుకుమారాకారునిచక్కఁదనం బే మని పొగడం గలదానను.

చం. మదనుఁడు శాంబరీమహిమ మానవదేహముఁ దాల్చిపోల్చెనో,
ఉదితగతి న్వసంతుఁ డురువిభ్రమవైభవ మూనఁ జూప స,
మ్మదమున భూజనంబు ననుమానము మానఁగ గాన వచ్చెనో,
కద! యిటుగానిచోఁ బడయఁ గల్గునె యిట్టిసురూపసంపదల్.

మఱియుం బరిణయమండపంబున నారూపసారనిర్మాణుని యభినవవికచశతపత్రలక్ష్మీమనోహరం బైయొప్పునగుమొగంబుం గాంచిన దాదిగ మించుచుండు నుత్కంఠార్తిం దన్మయత్వంబుం జెంది డెందం బన్యంబుం దలంపక యున్నది. ఆ సౌభాగ్య మే మని వర్ణింపనగును?

చం. అభినవపుష్పపంకజము నాస కెలంగఁగఁ బ్రసన్నతేఁట్లు నా,
సుభగతఁ గాంచుచుందురుల సుందర మై [illegible] ంబున,
స్నిభ మయి యొప్పునెమ్మొగము సిందిడ వర్ణంబయి ప్రసన్నమందహాసా,
యభినవకామమూర్తిసొబగత్తులు గిల్గుటకు స్వప్నం బగున్.

తలంచిచూడ నంకురితపటవాసభాసురం బై యరుణాధరదళశోభాతిభాసితం బగుచు నతినీలకుంచితకుంతలకలాపమలత్వంబుతో రామణీయకంబునకు నెలవై నా నొప్పునతని ముఖాంబుజంబు నాయెదుటఁ బొడసూపు చున్నది.

వైలక్ష్యంబుతో. వియోగవేదనాసహ్యత నభినయించుచు,,

ఇంతదనుక సహంబు గానఁ దహతహ యించుక యడఁగియుండె. ఓర్వం జాలియుంటిని. ఇప్పుడు గాళరాత్రివోలె రాత్రియు సంప్రాప్తం బయ్యెడిని. ఇంకఁ బటంబో వునిడుమలు కడుదుస్సహంబులై కాతియంబెట్టక పోవు.

కన్నులనుండి వెడలు బాష్పంబులతో,,

ఉ. కట్టా! మారుఁడు క్రూరుఁడై పెలుచ నగ్గారింపఁగా సాఁగె. నిం,
కెట్టో! తోఁచ్పడ దేవెలుంగితని; కేయుక్తిట్టు లెత్తోర్తు! జా,
పట్టు నుత్తిట్టడి వేసి కూయుఁ దొడఁగె స్వల్పాత్రలు నిక్కోవన్,
జొట్టుం బయ్యెర గ్రమ్మి ప్రాణముల నాకుం ద్రక్రియుఁ దీవెడిన్.

అని మూర్ఛపోవుచున్నది.

ధనమాలిని. ప్రవేశించి, మదనసేనం గాంచి. ఉపాయమున గడం బికచెంని,

కట్టా! యీభర్తృదారిక యెట్టిదారుణదశావిపాకం బనుభవించెడిని!

త్వరితగమనంబున మదనసేన యొండుచోటికిం జని,,

ప్రియసఖి! భర్తృదారికా! ఊరడిల్లు మూరడిల్లుము!

నిరూపించి చూచి,,

కట్టా! ప్రియసఖికి మూర్ఛ కరము గాఢంబై వాటిల్లెడిని. ఏమి సేయుదుము! ఇంతతడ వయ్యుఁ దెలివిఁ దెచ్చుకొన నలవడకయున్నది. చంద్రాతప, మలయమారుత, కోకిలాలాపప్రముఖంబు లెల్ల రాత్రియగుకతంబునం గంతుపికిఁ దోడ్పడి దురంతం బగుసంతాపంబుం గల్పించుచున్నవి. గుణమాలిని సమాదించి ప్రాణనాథుని కడకుం దోడ్కొని పోవునంతలో నీకాంతాతిలకం బగణితము [illegible] బోగలు నని తోఁచెడిని. ఈకష్టంబుం గనుంగొనుచు నెట్లోర్తు! అహా! మాయందు కడుఁ

క్రూరుండు. సుకుమారం బగుకులకుమారీజనంబునం దప్రియంబు గావించుటయె వాని పని. త్రిపురాంతకునంతటివానిపౌరుషంబు గాంచిన త్రిభువనమోహనంబు లగు వాతని యస్త్రంబులకు నీశిరీషకుసుమకోమలి యెట్లోర్చు? విధి యేమి సేయ నున్నాఁడో! ఒక్కయెడుగున నిట్టిదురవస్థ సంభవించుట కరమచింత్యంబై యున్నయది. ఏమి సేయం గలను. సఖీజనకల్పనీయం బగువిరహతాపోపశమనంబు సంపాదించు శీతోపచారంబులు గొన్ని సల్పెదను. ఇంతదనుక నే మనకు సాధ్యము.

అని నాట్యంబున శీతోపచారవిధులు సలుపుచున్నది.

మదనసేన. ఇంచుకయాశ్వాసంబుం జెంది,,

ఆ! ఈమందభాగ్యకు సకలసౌభాగ్యభాగ్యనవావతారం బగు మనోహరునితోఁ గలయుసుఖంబు గల్గం బోవు! కాదేని వలవంత యింత దురంతంబై కాంతుని సమావేశంబగునంతలో నిక్లాంతయుం గాఁతియు పెట్టం బూనుకొను నే! మదీయంబు లగులావణ్యాదులు కాననంబునం గాయు వెన్నెలవలెఁ గాఁబోయెడినో! మఱ్ఱాల దేవతలయనుగ్రహంబు నాకుంగలిగినం గాని యీభాగ్యం బబ్బుననుట యెక్కడిమాట!

నిట్టూరుపుపుచ్చుచు,,

ఉ. ఎప్పటి కాత్మనాథు నిఁక నేలొకొనఁ గల్గునో మోద మారఁగా,
నెప్పటి కబ్బు నాసరసు నింపునఁగౌఁగిటఁ జేర్చు సౌఖ్యమిం,
కెప్పటి కానొకో రతుల నెక్కటి రై వగకానిఁ గూడ నిం,
కెప్పటి కానొకో దయితుని పగువాతెర నొక్కి సొక్కఁ గన్.

ధనమాలిని. ఆత్మగతమున,,

సహజలజ్జావిభూషణం బగుకులకుమారీజనంబు సయితము శీలం బున్మూలితంబు సేసి యివ్విధిం బ్రలపించునట్టు లొనరించెడిని. ఈయనంగునవర్థకారిత్వంబు నేమని చెప్పంజనును.

ప్రకాశముగ,,

ప్రియసఖి! ప్రియసఖి! ఇంత వంతపడియెదవేల? త్వరితగతిం జని నీప్రియుతమునిం దోడ్తెచ్చి కేళీగృహంబున విడియించి యాలస్యంబు మాని నీకుం దెల్ప గుణమాలినింబనిచి వచ్చినదానను. అదియు నట్ల ప్రవర్తించు. ఇంచుక సే పూరడిల్లియుండుము.

మదనసేన. తిరిగిచూచి. లజ్జపడుచు. ఆత్మగతమున,,

అక్కటా! ఏను మోహపరవశనై సిగ్గుమాలి యుత్కంఠార్తినుదృక్తకంఠంబుగఁ బల్కితిని. ఇంకకంటె నవినయంబు గలదే! కులకుమారీజనంబున కిది తగవే! ఏమి

యిట్టిచిత్తభ్రమంబు? ప్రియసఖి యేతెంచినయర్థం బెఱుంగక యిట్లు గావించితివి. మించిన కార్యంబునకు వగచి యేమి సేయం గలదానను?

అని యూరకుండెను.

ధనమాలిని. ప్రియసఖి! భర్తృదారికా! నన్ను నీవు నిరంతరహృదయం బని యెంచి యుండెడుదానవు. ప్రియజనసంవిభక్తం బగుదుఃఖవేగంబు సహ్యవేదనం బై యుండుంగనుక నాకుం దెల్పి యించుక యాప్యాయత నందుము

మదనసేన. కరుణతో,,

ప్రియసఖి! నీకు గోప్యంబు సేయునర్థం బేది నాకుం గలదు! వేయుమాట లేల? చెప్పెదను వినుము.

చం. విలయకృశానుకీలఁ గడు వృద్ధి వహించి వియోగతాప మా,
కులపడఁ జేయ నాకిపు డకుంఠిత మై తమకంబు మీఱుటన్,
గలయును గల్పకోటిశతకాలముగాఁ గనుపట్టసాఁగె నె,
చ్చెలియును రాదు వేగఁ బతి జేరఁగ నేగిన దేమి సేయుదున్.

గుణమాలిని. ప్రవేశించి. వితర్కించుచు,,

కట్టా! కఠోరచరితం బగుదైవంబు మదనసేన కిట్టిదుఃఖంబుఁ గల్పించె? హా దైవమా! యేమియు నెఱుంగనిగోల నిట్టియిడుమలు వడం జేయ సమకట్టితివిరా! ఇందు నీ కగులాభం బేమియో యెఱుంగ! సకలవిద్యాపారసర్వస్వం బెఱింగి యపరభారతి యనం బోలు నీలీలావతి కొక్కముక్కడిమానిసిం దెచ్చి కూరిచితివి. ఈ పసిబాలయందు నీదుఃఖదాననైపుణ్యంబుం జూపితివి. ఇం కేమి సేయంగలవు?

స్మరణ మభినయించి,,

ఔరా! ఏ మనవచ్చు నామానవునిమాహాత్మ్యంబు? నే నావనచారిం దోడ్తెచ్చి చంద్రశాలయందుం బ్రవేశపెట్టునప్పుడు,

ఉ. కేళిగృహంబుఁ గాంచి బలు కేకలు వేయుచు మ్రొక్కు నొక్కమై,
సాళిని గీలుబొమ్మలను భామిను లంచును బల్కరించుచున్,
వాలిడి వోలెఁ దాను వలవంతల జూపెను హంసతూలికా,
లాలితతల్పమెక్కెను లులాయము రీతిని పొరలిల్లుచున్.

వీఁడు నాగరికజనంబులం గనని మాహాత్మ్యం డని విస్పష్టం బయ్యె. అంతియు గాక ! కడుదుర్భగులలో మెలంగుచుండినవాఁ డనియు నెఱుకపడుచున్నది.

శా. కేలం బొమ్మలఁ జూచి గాడిదెల సాఁగించు ప్రకారంబునం,
దోలం బూని వితానమార్గకలనం దుండు దాను బన్నుండె ను,
త్తాలశ్రీకరకేతుకంకతుల సందర్శించి లంఘించి తా,
లీలం దన్ను పవిత్రపత్త్రములు మాళిం దాల్చి ఖండించుచున్.

కట్టా ! ఏమి సేయుదు. భర్తృదారిక లోకంబున సాటిలేని విద్యావిశేష విచక్షణుని గోరి నందుకుం బ్రతిగ లోకంబున సాటి లేనిపరమమూర్ఖుండు సంప్రాప్తుం డయ్యె. ఈవృత్తం బెఱింగె నేని యీమదనసేన యిప్పుడు ప్రాణంబులు వాయు. కాన నెఱింగింపం జనదు. తానె వానిమూర్ఖత్వంబు నెఱింగె నేని యప్పటి కేవిధంబున నైన దిద్దుకొనును. ఈపాకబేక్షణ సర్వకార్యంబుల నతివిచక్షణ గాదె ?

ఎదుటికి దృష్టులు నిగుడించి,,

ఇదె కన్యాంతఃపురంబున విరహోపచారంబులు వడయుచు భర్తృదారిక యున్నది. దగ్గఱిలి దీనితో దీనిమగనిని గేళీగృహంబున విడియించితి నని చెప్పెదను.

అనిపరిక్రమించి,,

భర్తృదారికా ! నీవల్లభుని కేళీగృహంబున విడియించి యిదె వచ్చితి. భవదాగమనమునకుం బ్రతీక్షించుచున్నవాఁడు. ఆలస్యం బగు నేని యతనిగతు లెట్లగునో! లెమ్ము. పోదము రమ్ము.

మదనసేన. నిట్టూరుపునిగుడ్చుచు. లేచి.,

ప్రియసఖి ! గుణమాలిని ! ఏలకో యెఱుంగ ! పాతాళంబునం బడినదానం బోలె నేమియు నెఱుంగక యున్నదానను. ఏమి సేతు ?

గుణమాలిని. ఆత్మగతమున,,

ఓసి! దైవంబు నిన్నుఁ బాతాళంబునన ద్రోచినయది. ఇంకం జేయునదేమున్నది?

ప్రకాశముగ,,

ప్రియసఖి ! మోహాంధకారం బట్లు గ్రమ్మి నిన్నుం గాఱియపెట్టుచున్నది. ఇంక నదియు నివృత్తం బగును.

మదనసేన. లేచి నిలువంబడి. కలయ నవలోకించుచు,,

ప్రియసఖి! గుణమాలిని! శారదచంద్రికాపూరపూరితం బగునీభువనాంతరాళంబు గంగాప్రవాహసహస్రసంప్లావితంబు వోలెఁ బొడసూపెడిఁ. చూడుము.

గీ. అమృతసాగరపూరవిభ్రమముఁ గ్రక్కు।చుండునందమిఁ జ్యోత్స్న నిండుచుఁ బొదలఁగ
పాండురద్వీపవరవాసభవ్యగరిమ। గాంచుచున్నది వోలె లోకంబు వెలఁగె.

గుణమాలిని. ఆత్మగతమున,,

కట్టా! ఇట్టియుదారకవితాచాతురీవిభూషిత యగుమానవలోకభారతి కొక్క యొక్కఁడు సంప్రాప్తుం డయ్యెఁగా! ఇట్టియనురూపఘటనయందు విధి కేమి ఫలంబో? ఎఱుంగను.

మదనసేన. ప్రియసఖి! మద్విరచితం బగుచంద్రవర్ణనంబు నీమానసంబునకుం బోలినట్లు గనంబడదు. కాదేని పూర్వపుఁదెఱంగున నావచనార్థంబునం గలుగుణాగుణంబుల నుడువవా!

గుణమాలిని. ప్రియసఖి! భర్తృదారికా! నీకుం గలయుత్కంఠావిశేషంబుం గాంచి నాహృదయంబు సుగుణదుర్గుణవివేకశూన్యం బయి యాకులపడుచున్నయది. కాన నీవచనంబునం గలయర్థంబును నిరూపింప సమర్థను గాక యుండెదను. ఆయర్థం బటుండనిమ్ము. అంగనాజనానుష్ఠేయం బగుచంద్రోదయార్ఘ్యదానంబు నిర్వర్తించి కేళీగృహంబునకుం బోఁగడంగుము.

ధనమాలినిం గాంచి,,

ప్రియసఖి! భర్తృదారికకుం జందనోదకంబు లందియిమ్ము.

ధనమాలిని. ప్రియసఖి భర్తృదారికా! ఇదె వికచకలారపరిమళసురభితంబు లగు చందనోదకంబులు నిండియుండుకనకభృంగారంబు! దీనిం గైకొని కుముదబాంధవున కర్ఘ్యం బిడుము.

అని భృంగారం బందియిచ్చుచున్నది.

మదనసేన. భృంగారంబుఁ గైకొని. అర్ఘ్యం బిడంబోయి. శిథిలితాంగుళియై బంగరుగిండిని యిలాతలంబునం బడవేసి. ఉలిక్కిపడి,,

ఏమో యిది? ఈగిండినిసయితము పట్టుకొనం జాలక యున్నదాన. శిథిలితాంగుళినై పడవేసితిని.

గుణమాలిని. చింతపడుచు. ఆత్మగతమున,,

ఇది యశుభంకలయనర్థంబునకు సూచకంబు.

ఘనమాలిని. ప్రియసఖి భర్తృదారికా! ఎంతయు నస్వస్థశరీరవై యుంటివవు. ఆగిండి పోయినవి బోలుగాక. ఇదె యీవజ్రకరకం బందుకొని తదంతర్జలంబుల జలజవైరి కర్ఘ్యం బొసంగుము.

అనివజ్రకరకంబందియిచ్చెను.

మదనసేన. అందుకొని. చంద్రునింగాంచి,,

చం. నిరతము సాధుసంతతులు నెమ్మిఁ గ్రియ ల్రచియించి మించఁ గా,
సరసిజబాంధవుం గలసి సమ్మదముం గలిగించుచుండు నీ,
వరుదుగ దేవత ల్పితరు లాదటఁ దృప్తి వహింపఁగా సుధా,
కరనికరంబు నల్లెదవు గైకొను మాశశి మత్కృతార్ఘ్యముల్.

అని చంద్రుని కర్ఘ్యం బిడి వజ్రకరకంబు ఘనమాలినిచేతి కంటిచ్చినిలిచెను,,

గుణమాలిని. ప్రియసఖి! యింకం గడలుము. ప్రాణనాథునికడకుం బోదువుగాక,

మదనసేన. అడుగెత్తిపెట్టి. దక్షిణాక్షిస్పందనముఁ జూపి. ఆత్మగతమున దుఃఖంబుతో,,

ఆ! దైవం బిది యొకటి యుపక్షిప్తంబుఁ గావించె. కట్టా! ఇది మహానర్థ సూచకము.

అని కూరుచుండెను.

గుణమాలిని. ఆత్మగతమున. చింతాకులత్వంబుతో,,

సర్వంబు ననర్థానురూపంబై ప్రవర్తిల్లెడిని. స్త్రీల కుద్దిష్టకార్యోద్యోగప్రవర్తనమున దక్షిణాక్షిస్పందనంబు కామితార్థసిద్ధివిఘటన సూచకంబు. మఱియు ననతిపాత్యానర్థసంప్రాప్తికిం గారణంబు నగును. దీనికి మూథుఁ డగునాథుండు సంప్రాప్తుండై యుండుటతో మఱియు నేమియిడుమ రాఁబోయెడినో! ఏదియయిన నేమి నేఁటం జాలుదుమ.

ఘనమాలిని. ప్రియసఖి! దక్షిణాక్షిస్పందనంబు గూడనిది యని యుపవిష్టవయితివో! ఇట్టివి యెల్ల ఫలియించుట కాకతాళీయ మని యెఱుంగుము.

కం. అనువాదికంబు స్వప్నం । బున గ్రహచరితంబు శకునపుంజము లివి యొ,
ల్లను యాదృచ్ఛికముగ ఫల । మును గల్పించు నని యెంచి నొల్లమునియనంగను బడున్.

కావునఁ బ్రాజ్ఞ వగుచు నీ విందుకు భయంపడం జనునే! లెమ్ము. నాథునిచెంగటికిం బోవుదము రమ్ము. ఇంక నొక త్రుటి యే నాలసించితి నేని,

కం. అభినవశిరీషసుమమృదు । సుభగం బగు నీదు మేను సుందరి దరి,
న్నిశితమదనబాణశిఖికిం । బ్రభచెడి దుస్సహప్రసిద్ధుమపాలై డిందున్.

త్వరితతరంబుగం జన కున్న నీయభీష్టంబు గలుగక పోదు. కావునఁ బదయుగ నెడ లంటయ కరం బుర వనియెదను.

గుణమాలిని. భర్తృదారికా ప్రియసఖీ! ధనమాలినివచనంబులు సంగతార్థంబుల యనం జనును. ఇటఁ దడసి చేయంగలకార్య మేమి? రా నున్నది రాకమానదు. లెమ్ము.

మదనసేన. లేచెను. ముగ్గురును బరిక్రమించిరి.

గుణమాలిని. భర్తృదారికా! ప్రియసఖీ! ఇదె నీ కేళికాఽగారంబుఁ దరియం జొచ్చితిమి. చంద్రకాంతశిలానిర్మితంబగు నీయుపవనవర్తికృతకగిరితటంబు బొడమి నిర్ఝరిణి భవదీయంబగు కేళికామందిరద్వారోపకంఠంబున నిదిగో! ప్రవహించుచున్నది. ఇం దుద్యానతరువాటీ సంచారసంక్రాంతం బగుపుప్పొడి పోవునట్లు పాదంబులు గడఁగి కొని లోనం బ్రవేశింపుము.

మదనసేన. నాట్యంబునఁ బదంబులు గడిగికొని. ఆలకించి,,

ఓసి! ప్రియసఖి! ఇ దేమి? ఇయ్యెడ నాగం బొక్కటి బుసలుకొట్టుచున్నది యుంబోలె భీతిప్రదం బగుధ్వని యొకటి వినంబడియెడిని.

గుణమాలిని. ఆత్మగతమువ,,

ఆయొడ్డెడు గుఱువెట్టుచుండు వికృతధ్వని యిది. భర్తృదారిక యెన్నఁడు నిట్టి నలివు విన్నదిగాదు గాన భయంపడియెడిని. ఇందుకు భయంపడినం దీరునా!

ప్రకాశముగ,,

ప్రియసఖీ! రాత్రివేళ యగుటం జేసి యెన్నియో భూతంబులు వికృతధ్వానములు సేయుచు నయ్యెయెడల మెలంగుచుండు. అందుల కీవు భయంపడవలసినది లేదు. మెల్లన సోపానంబు లెక్కి కేళీగృహంబుం బ్రవేశింపుము.

మదనసేన. నాట్యంబునం జొచ్చుచున్నది.

గుణమాలినీ, ధనమాలినులు. ప్రియసఖి! భర్తృదారికా! ఏము కన్యకాంతః పురంబునందు ప్రదీప్తం బగు నపూర్వమణిహారంబును గూర్చుచున్నయెడ నచ్చి మఱచి లేచి వచ్చినారము. ఎక్కండో దానియుండెడుచోటు మఱచితిమి. ఇదె పోయి యన్వేషించి తెచ్చెదము. దానినే కద! నీవు నీదయితునకుఁ ఫలకాలంకారంబు గావించి యాసొంపుఁ జూచి యానందింప దలంపుఁ గొనియున్నదానవు.

మదనసేన. ఆత్మగతమున,,

ఈ చతురలు నన్నుం గాంతునంతికంబునకుం జేర్చి తాము వెడలిపో నుపాయంబు గాన నీవ్యాజంబుఁ గల్పించుకొనిరి. వీరల నిప్పు డిచ్చోట నిలుపుకొనం జనదు.

అని యనుకొని యూరకున్నది.

గుణమాలినీ ధనమాలినులు నిష్క్రాంతలైరి

మదనసేన. చంద్రశాలాంతరంబుం బ్రవేశించి. ఆలకించి. సభయముగ,,

తొల్లింటి భయావహం బగు బలితంపుఁజలివు వెండియుం బొడముచున్నది. మానసంబునకుఁ గరంబు భయంబు పుట్టెడిని.

అంతటం గలయ నవలోకించి,,

ఇం దెందేని యేసత్వంబేనిఁ గానంబడదు. ఇచటఁ దడయ ధైర్యంబు చాలకున్నది. ప్రాణనాథునిచెంగటికిం జనియెద.

అని త్వరితతరంబుగఁ జనుచుం నిలువంబడి,,

మదీయం బగుశయనమందిరంబునను నీచలివు వొడమునట్లు తోఁచెడిని. పరీక్షించెదను.

అని శయనాగారంబులోనికిం జనంబోయి. భయపడి. వెనుకంజయిడి,,

కట్టా! నాప్రాణనాథుండె యిట్లు గుఱువెట్టుచున్నవాఁడు. ఈయర్థం బతివిచిత్రంబు. ఈయుత్తమపురుషలక్షణోపేతం బగునతిమానుషరూపసారోదారం బైనవిగ్రహసౌష్ఠవం బెక్కడ? కరము దుర్భగుల కుండందగునీగుఱు వెట్టునవలక్షణగుణం బెక్కడ? ఇతని కిది చందురునికిం గళంకంబువోలెఁ గానంబడియెడిని. „నవసంత్యేకత్రసర్వేగుణాః,, అని పెద్దలు నుడువియుండలేదా! ఇదియు గాఢనిద్రయు దూరప్రయాణాయాసంబువలనను గలుగుట గలదు. బహుదూరదేశమునుండి చనుదెంచుటంజేసియు నిన్నిదినంబులు పరిణయమంగళకార్యాతిపాతంబున నిద్రఁగూరక నయితిగామింజేసియు నధిక పరిశ్రాంతిం జెంది యీయతిసుకుమారాకారుం డిట్లు లుండెడిఁ గాఁబోలు! సమీపమునకుం జని మేల్కొలిపెదను.

అనిపరిక్రమించుచున్నది.

శయనంబున మోకాళులు నేలపుల్లోనికి [illegible] లంబభుజుండు ప్రవేశించెను.

లంబభుజుఁడు. నిద్రించుచున్న ట్లు నటించుచున్నాఁడు.

మదనసేన. ఆత్మగతముగ,,

ఆ! నాప్రాణనాయకుండు పాదంబులు [illegible] శయనంబున ప్రవేశింప బయలుదేరుటం జూచి [illegible] చున్నది. ఇది కేవలము జుగుప్సావహం బయ్యును [illegible] తొల్లి ఋష్యశృంగాది మహాత్ములు నిట్లున్నవారల యెడ యితిహాసంబులు [illegible]! గాఢ నిద్రఁ గూరుకువారల మేల్కొలుపం గూడదందురు. ఇంచుకసేపు వీణాగానంబు సేయ మేల్కొనకపోఁడు.

అని వీణె వాయించి,,

కట్టా! యితఁ డింతకును మేల్కొనఁడు. మోహతాపంబు దేహంబును దహింపుచున్నది. ఇతనిమోమున మోమిడి ముద్దిడుకొనియెదను.

అని ముద్దిడుకొనుచున్నది.

లంబభుజుఁడు. ఇసీ! తొలఁగించి యుండుచోటఁ గట్టుమురా! మొగంబు పయిఁజతికిలంబడుచున్నది.

అని చేతులం బట్టి త్రోసివేసెను.

మదనసేన. కట్టా! యితనివచనంబులు పసుపాలకులపలుకులం బోలి యున్నవి. ఇట్లగుటకుఁ గతం బేమొకో! పరికించిచూతము. ఇతఁడు కలవరించి నోఁటు చెడుచుకొని పరుండి యుండెడిని. మృగమదఘనసారప్రముఖపరిమళసువాసితం బగువీడియము మిసెదఁగాక. అంతట నైనను మేల్కొనఁడా!

అని తమ్ముల మాతనినోట నుమిసెను,,

లంబభుజుఁడు. తమ్ములమును తుపుక్కున నుమిసి,,

ఓరీ! యీపెంటిగాడిద పెంటికలు వేయుచున్నది. పెంటకట్టునకుం దీయ కోరి పోలిగో!

అని కూయుచు రేచెను,,

మదనసేన. ఆశ్చర్యపడుచు. కొంతతడవుసెప్పఁజపడిన్రిలిచి. సశోకముగ,,

కట్టా యీతండు గాడిదెలం గాయుచుండుమూఢమనుష్యుండని తెలిసె. హా దైవమా! సన్నిశ్శేషంబుగనా! వంచించితివి. సర్వవిద్యాపారంగతుం డగువానిం బతిం గాంబడయం గోరియుండుదు నా గర్వంబు బడంగ గాడిదెలమేపువానిం దెచ్చి కూరిచితివే! ఇంక నాజన్మమేల! హా! అయ్య! హా! తల్లీ! మీరు నాకై కరము ప్రయాసపడి యఖిలరాజచక్రవర్తిశ్రేష్ఠంబుగ సంపాదించుకొని మనంబున మనముద్దులపట్టి మదనసేన సదృశవరసమాగమ సుఖంబున నానందింపం గాంచి యెన్నఁడింత మని తలంపుం గొని యుంటిరి. ఆమనోరథంబు వమ్మయ్యె. అసమానవైదుష్యభూషితులగు రాజకుమారుల ననాదరించి తుదకు మదనసేన యొకమూఢునిం గాడిదెలమేపువానిం జేపట్టె నన్న యాడికె వీనులం బడిన మీర లెట్టివగలం బొగలం బొరయుదరో! అది వినువంతదనుక నాజన్మం బుండవలెనా! ఆ! దైవమా! కరము కఠోరుండవై యింతపని యొనరించితివి. ఇంకనైన నీ యనాథ; నశరణ; నతిదీన; నదృష్టవిరహిత; ననుకంపనీయ; ననుగ్రహించి మరణం బిచ్చియైనఁగావుము.

అని మూర్ఛపోయి యిలపయిం బడి కొంతతడవున కొడలు దెలిసి,,

అయ్యయో! నాప్రియసఖులు నన్నుఁ బాసి పోయిరి. ఈమూర్ఛ యైన నింకం గొంతకాల ముండక నివర్తించినయది. ఇఁక మరణంబు గాని శరణంబు లేదు. అదియును నీమందభాగ్యకు లబ్ధం బగుట యరుదు. రజ్జువిషాగ్నిజలంబులం బ్రాణంబులు వాయుచున్నను నాత్మహత్య యొనరించుకొనువారల కంధతామిస్రంబు లనులోకంబులు శాశ్వతంబు లగును గాదె! ఇఁక నేమి సేయుదును? ఏగతిఁ బ్రవర్తింతును? ఎవ్వనిం జేరుదును? ఎవ్వరితోఁ బల్కుదును? ఎవ్వరితోఁ జెప్పుకొందును? ఏది గతి? ఇట్టియపరిమితైశ్వర్యసంపన్నం బగుజన్మంబు వడసి యాఁడుపుట్టువై పుట్టి యపరిమితవైదుష్యవిశేషంబున సంగతి మెప్పించి మించిననాకిదియా ప్రయోజనం బయ్యె! ఇట్టి దౌర్భాగ్యశాలిని నేఁ దెలవారఁగా నెట్లు ప్రియసఖులమొగంబులు గాంతు. కన్యకాంతఃపురంబు వెడలినప్పుడు నాకైనదుర్నిమిత్తంబు లిట్లగుటకు సూచకంబైగదా పొడమె. ఇది యెఱింగియె కాఁబోలు గుణమాలిని నాకుం బ్రాణనిర్విశేష యగుసఖి యుత్సాహంబు మాని యనుపదము చింతం గూరుచుండినయది. అది యెఱుంగక యప్రవర్తించుచుంటి.

విచారంబుతో,,

ఔరా! యే నెంతయవిమృశ్యకారిణిని. లోకంబున ప్రాయికంబుగ నెల్లవారును స్వప్నంబున నైనరణావణకంబున నసంభావితార్థంబులు వచించుటయుఁ గలదు. అట్టులుండం బోలదా! కొంతదనుక నారసి చూచినం గాని నిక్కంబు దెలియదు.

అని సమీపమునకుం జనుచున్నది,,

లంబభుజుఁడు.

శయనంబున నాకరించుకొని కూర్చుండి. రాజపుత్రింజూచి. వెఱచుచు.

ఆత్మగతంబున,,

అయ్యలూ! ఏమి యిడుగు గద్దె!

ప్రకాశముగ,,

అహాహా! బలుటక్కరిదయ్యమురా యిది! ఓరి! పోలిగాఁడూ! ఓరి! మారిగాఁడూ! ఈదయ్యమును మన మెప్పుడుగాని చూచియుండలేదురో! ఓ యన్నా! యిది మిణుఁగురుంబురువులదయ్యమురా! ఓరి బాలిగాఁడూ! యిది యొంటిం దళతళలాడుమిణుఁగురుంబురువ్వుల నతికించుకొనివచ్చినదిరో.

నలువలంకలు చూచుచు,, ముందుఁ దాఁ గొనితెచ్చిపెట్టుకొన్నచిత్రవస్త్రంబులు శయనంబున నయ్యెయ్యెడల నుండువానిని బ్రోఁగుజేసి దగ్గఱ నుంచుకొని. రాజపుత్రింజూచి,,

ఓసి దయ్యమా! బలునొయ్యారంబునఁ బయింబడం గడంగెదవే! ఓసీ! యిదె చూడు. ఈబట్టలన్నియుం గట్టి యొకపెట్టున నీమోఁదఁ బడుదు! గొట్టెదను. చూడునాయేటు?

అని బట్టలు దిండుగాఁ జుట్టుకొనుచున్నాఁడు,,

మదనసేన. ఆత్మగతమున,,

కట్టా! మనంబున కొకతీరున నాశ్వాసంబుఁ గల్పించుకొంటిని. అదియు నివృత్తం బయ్యె. ఈతనిపల్కులవలన నితఁడు దయ్యాలతోడను గాడిదెలతోడను వసించు వనచారి యగుమోటుమానిసి యని నిర్ధారితం బయ్యెను. ఆ! యింకనేమి సేయంగలదానను.

చింత నభినయించుచు,,

ఇతండు దూరదేశప్రయాణాయాసపరిశ్రాంతుండై గాఢనిద్రాపరవశంబు వీన కతాఁ జూచినవస్తువుల నిప్పుడు తడవుచున్నాఁడని యూహం దలంపవచ్చు. ఏదియైనను వీనిం జేయి పట్టుకొనిగాని యడిగి తెలిసికొనం బోలదు. వీఁడు లేచి యూపనిబాధం గడంగెడిని.

అని సరసకుం జేరుచున్నది.

లంబభుజుఁడు. యెదురుచూపులం జూచుచు,,

ఓరీ దుష్టకిరాతా! పోకముక దగ్గఱకుం జేరి పట్టుకొనం బోయెదవో! నీజిత్తు లే కెఱుంగా! ఈమెయుక నాయంతిగ నీకు దొరకు ననుకొంటివో!

అని దయ్యాలరూపంబు దిగి బట్టలదిండును చేతం బట్టుకొని తిరిగితిరిగి చూచుచు నోరుగుపాటుపడు చున్నాఁడు.

మదనసేన సశోకముగ. ఆత్మగతముగ,,

ఇది యితనికి పిశాచావేశజనితం బయినచరణకంబు గాదు. స్వాభావికంబు. ఈపిమాటలవలన వీఁడెఱుక యని తెలిసె. అక్కటా! యీమదనసేనజన్మంబు ఎంతటి దీనదశావిశేషవిదూషితం బయ్యె! అత్యుత్తము లగు రాజసత్తములవంశంబునం జనించి యొకకిరాతునికిం గొంగు వేయ వలసివచ్చెఁగదా! చాలుంజాలు! మదనసేనజన్మం బును దాసి జననీజనకులవంశంబును గడతేరినయదియ. ఇట్టి యతినీచకులునికిం గంతంబు సూపవలసి వచ్చినమదీయదుర్భగకాయంబు కఠోర మగు దావవహ్నియందుం గాచక శుద్ధిం బొరయదు. ఇప్పుడు ప్రియసఖులు సమీపమున నుండి పెనుసాదం జేర్చిన నంతం దుమికి యీహృదయతాపంబు వాపికొనంగలను. నావిధివైపరీత్యంబు వారల దవ్వులకుం గొంపోయె. ఏమి సేయుదును? ఎల్లి యెవ్వరిమొగంబుగాని యెట్లుగాంతును,

వితర్కంబుతో,,

ఇతనియాకారవర్ణం బగురూపంబుంగన నుత్తమవంశసంజాతుండనియెంచింగించుచు న్నది. సత్తము లగుజాతిరత్నంబులు కృత్రిమరత్నంబులతోఁ గలసికొని యుండుట యుం గలదు. అట్లేహేతువునను సితఁడు కిరాతులతోఁ జేరియుండు నోకో! ఇది యారయంజనును. ఉత్తమవంశజాతుం డయ్యెనేని మజ్జనకకులంబు దోషాస్పదంబు గాక యుండునఁగా! కాదేని నావలన నీరాజవంశంబు యశోవిదూరం బయ్యె నని యనుకొనం జనును.

అని పెండియు నాలంబభుజునిదరసకుం జేరం బోయెను.

లంబభుజుఁడు. చూచి. భయంపడుచు. వెనుకంజయిడుచు,,

ఇదీ! యీదయ్యము నిన్నుం దినం బూనియున్నది. వదలదు కాఁబోలు? ఏమి సేయుదును? కానీ! దగ్గఱకు రానిచ్చి యీబట్టలదిండుతోఁ గొట్టెద. ఈదయ్యము మనచనుపరుం దవ్వుల నెప్పుడుగాని కనుగొన్నది లేదు. మఱి యనేకవిధంబు లగు దయ్యంబులప్పుడప్పుడు గానంబడుచున్నవి. ఇది వదలి పోక వెంబడించుటం జూచిన నలంతిగం బోనిపెనుమాయలది యని తోఁచెడిని.

అనివస్త్రములమూఁట చేతికెత్తుకొనుచున్నాఁడు.

మదనసేన. ఆత్మగతముగ,,

ఇతఁడు కరము మూర్ఖుం డనుటయందు సందియం బొకింతయును లేదు. వచనంబుల సమ్మతిం గైకొనిగాని చెంగటి కేగం జనదు. వాస్తవ్యాంబు దెల్పి నన్ను దయ్యమనుకొనియుండుటచే నతని భ్రమంబు వాపెదను.

ప్రకాశముగ,,

ఓసత్తమా! నేను దయ్యమను గాను భయంకరమైనయది యింతయు గాదు. ఉద్యానవనంబునందలి కేళీగృహము నాదే. ఇవి మగరాజసొమ్ములు. మిమ్ముపట్టు పురుషులు గావు.

లంబభుజుఁడు. సస్మరణముగ,,

ఔనౌను! బాపనయ్య నన్నుం బ్రోత్సహించెఁగా! అని యిట్లు ఆదివితిని. ఇవి రాజనగ రని తెలిసికొంటిని. అట్లయిన నీ వెవ్వతెవు?

మదనసేన. ఓసత్తమా! నేను రాజపుత్రిని.

లంబభుజుఁడు. ఇసీ: యింతవఱకు నింటటి రాజపుత్రికలు పెక్కండ్రు నన్నుం బలసికొని కాళ్లు పట్టి యీడిచియును జేతులు పట్టి పెరికియును మొగము పట్టి ద్రేలాడియు నిట్లు పలుదెఱంగుల నన్నుం గాఱియపెట్టి తుదకుఁ దాళఁజాలక నే నిట్లుగనవ చిన నిదె పడియున్నవారు. కనుంగొనుము. వారు నాతో మాటాడక పోయిరి. నీవు మాటలాడెదవు.

అని భగ్నము సేయంబడియుండు కీలుంబొమ్మలఁ జూపుచున్నాఁడు.

మదనసేన. కనుంగొని,, ఆత్మగతమున,,

ఔరా! యితండు రాఁగానే యితనికిం బరిచర్య సేయుంబనిచిన కీలుంబొమ్మలు తన్నుం బలసికొన నితండు జంత్రపుంబొమ్మ లని యెఱుంగక వానిం గలయఁ గమకించియుండు. కాననే యివి యను వెతింగి నవపం జెటియమిచేత నితనిఁ గాఱియపెట్టి యితనిచేఁ గొట్టువడి యీలపయిం బడియున్నవి.

ప్రకాశముగ,,

ఓసత్తమా! యివి జంత్రపుంబొమ్మలు. రాజపుత్రికలు గారు.

లంబభుజుఁడు. సరి! సరి! ఈపాటానసే యొక్కొక్కరొక్కొక్కటి చెప్పుచుండుదురు కాఁబోలు! తొలుత నే వచ్చినప్పు డొకలంజె పూలుఁగుచ్చినట్లాటి నొకదాని

నాయఁడుతేఁ బడక్రేయ నడిచు రాజకుమారుతు కనఁగొంటిని. ఆబాపనయ్య నాకు చెప్పకపోవుటకు రాజకుమారుఁడుకు బలిశంపుకంపుగలదీ? మెత్తనైయుండు నని నాకుం జెప్పె. అంతపని గాకపోయె. నీవు మాత్రము రాజకుమారుఁడవని నమ్మం గారణ మేమి?

మదనసేన. ఆత్మగతమున,,

ఇతఁడు చెప్పినట్టిబాపనయ్య ఎవ్వఁడో! క్రమంబుగ తెలియంగవలయు.

ప్రకాశముగ,,

ఓసత్తమా! ఏను రాజపుత్రిక నగుటకు నాకుం గలసౌందర్యాదిగుణంబు లట్లుండ సకలవిద్యలయందును సామర్థ్యము సంపాదించి యున్నదాన నగుటయుం గారణమగు.

లంబభుజుఁడు. సోత్ప్రాసముగ,,

ఓసీ! ఎన్నిచదువు తెలియంగను చదుచున్నావుగదా! గడ యెక్కి దొమ్మరియాటయాడఁగలవా? ఎగిచి యెగిచి పులుఁగులం బట్టం బోదువా! కొండలపేటుల కెక్కి మెండుగఁ బెటులు గొట్టి తేనియలు పట్టంగలవా! ఈఁతపేళ్లు చీల్చి గంప లల్లంగలవా! గాడిదెలను మేపుకొని రాఁగలవా!

మదనసేన. ఆత్మగతమున,

ఔరా! యివియా విద్యలు? ఆరణ్యకు లగుతెలుకల కుఱువైనవి యీవిద్యలు!

ప్రకాశముగ,,

ఓసత్తమా! నీవుడివినవి నాగరికు లభ్యసించునవి గావు.

లంబభుజుఁడు. ఆ! అలాగా! ఆనాగరికవిద్య లెట్లుండునో చూపెదవా.

మదనసేన. సత్తమా! అట్లే తెలిపెదను. ఆనాగరికవిద్యలలో నుత్తమంబు గానము. అందు వీణావాదనంబు కడుమనోజ్ఞము. అదివినుము

వీణియుం గైకొని స్వరసంయోజనము నేయం దంత్రులు సవరించుచున్నది.

లంబభుజుఁడు. ఆత్మగతమున,,

ఈనాలిమాలినబేల యీసన్నంపువానిం ద్రెంపలేక యిడుమ గుడుచు చున్నది. ఇదియు కాఁబోలు నాగరికవిద్య యున్నది. ఇది యేమెఱుంగినా!

ప్రకాశముగ,,

ఓసీ యీవిద్య నాకుఁ జెప్పితివే! అని యుప్పరించి యుత్త

రించి చేతులు సాచెను,,

మదనసేన. ఆత్మగతముగ,,

ఎల్లవిద్యలెఱింగియుఁ గొద్దికింబోలెఁ దోఁచునట్లుండెనేమి యితండు? కాదేని యీతెరవారించుసామర్థ్యం బుండునే! అని గంతులువేయుచుండఁగ జూచును.

వీణియ నందిచ్చుచున్నది,,

లంబభుజుఁడు. చేకొని. క్రిందం బెట్టుకొని,,

ఇసీ! యింత తేలిక యగుదీని త్రాళ్ల బెంచుట యొకప్రజ్ఞచేయుటగునటవెయా! ఇదె చూడుము. ఈపని యెవఁడు సేయంజాలఁడు.

అని వీణెతంతులు తెగదీసి,,

ఓసీ చూచితివా! నే నొక్కచిటికవేయునంతలో జేసినాఁడను. ఈపనికి కాఁబోలు! నీవు కష్టములు పడుచుంటివి.

మదనసేన. ఆత్మగతముగ,,

ఆ! ఏమి వీనిమౌర్ఖ్యము? ఈమూఢునికిఁక నేమి చెప్పఁగాఁ దెలియంగలదు.

ప్రకాశముగ,,

ఓసత్తమా! నీ వభ్యసించినవిద్య కరము గొనియాడందగినదియ. మీవిద్యలతో మా నాగరికవిద్యలు సరిపోలవు!

లంబభుజుఁడు. ఓసీ! యది యట్లుండనిమ్ము. రాజపుత్రి నాకుం బెండ్లామయ్యె నని బాపనయ్య యనిరెనే! నీవేనా యాపెండ్లామవు?

మదనసేన. ఔను. నేనె నీప్రాణవల్లభను.

లంబభుజుఁడు. భయంపడుచు. వెనుకంజయిడుచు,,

ఓసీ! తెలిసె! తెలిసె! నాప్రాణంబులకు నీ వేలిక నంటివి గనుక నీవు దయ్యమవే! నాప్రాణంబులు గొనవచ్చియున్నదానవు? చిక్కను. ఇదె చూడుము, నేను నీకుంజిక్కుదునా!

లం॥ చంద్రశాలోర్ధ్వభాగంబున కెక్కి కూయుచుండెను,,

మదనసేన. చింతాయత్తంబుఁ గాన్పించుచు. ఆత్మగతమున,,

ఇతనిమూఢభావంబుం గనిన నిక నే మేను వాయుట లగ్గని తోఁచుచున్నది. ఇతనిసౌందర్యంబుం జూచిన మించినయనురాగంబుచే నట్లుసేయ మనంబురాదు. ఇతని శక్తికొలఁది దిక్కు చూచిన యనంతరముగాని యెద్ది సేయుటకును నిశ్చయింప జనదు. అవశ్యమెయి యితని నామాటకు వశంవదుండై ప్రవర్తించునట్లు చేసికొనందగును.

ప్రకాశముగ,,

ఓసత్తమా! నేను దయ్యమును గాను. నీపెండ్లామనే! నీయిచ్ఛానుగుణముగనే మనము ప్రవర్తింతము. దిగి రమ్ము.

లంబభుజుఁడు. భయపడుచు దిగివచ్చి. వీఁపుమీఁది పుట్టముఁ దీసికొని మరలిచూపి,,

ఆబాపనయ్యయును నతనికి బండిఁదోలుకొనివచ్చినవాఁడును నన్ను గుజ్జుపుంజులతోఁ గొట్టిన దెబ్బలవద్దులం గాంచితివా! నాకోరినకోరిక దెల్పం గూడ దని వారు నన్నుం గొట్టిరి. అట్లుండ నే నెట్లు చెప్పుదును?

మదనసేన. లంబభుజునివీఁపునదద్దులు గనుంగొని దుఃఖించుచు,,

ఆ! కడు నిర్దయులై వార లీకుసుమసుకుమారాకారు నిట్లు గొట్టిరి. ఔరా! మనుజునికేముండియును బుద్ధి యొకింతయు లేనిచో నేయుపయోగంబు నుండదు గదా! కట్టా యీయుత్తముఁ డిట్టికఠోరప్రహారంబుల కర్హుండె?

ప్రకాశముగ,,

ఓసత్తమా! గతించినకార్యంబునకుం జింతింపనేల! నాసదనముం జేరితివి గాన నిఁక వారలవలనిభయంబు మానుము. నీయిష్టంబు నుడువుము. అవశ్యముగ నెఱవేర్చెదను.

లంబభుజు-డు: ఓసీ యట్లయేని నాచేతఁ జేయివేసి పతిన గావించెదవా!

అని చేయి చాచెను,,

మదనసేన. ఓసత్తమా! అట్ల యగుఁ గాక.

అని యాతనిచాచినయందుకేలంబుఁ గాంచి. ఆశ్చర్యంబుతో. ఆత్మగతమున,,

చం. హలకులిశాదిచిహ్నయుత మై యరుణాంబుజరాగలీలలన్,
వెలయుచు సర్వభూతలము వార్థిపరీతము నేలఁజాలును,
జ్వల మగుభాగ్యరేఖయును సర్వమహీపతిమాననీయ పా,
లలితకవిత్వ వైఖరి నెలంగుసుకీర్తిఁ గల్గుబు దెల్పెడిన్.

కాన నీయుత్తముండుత్తమవంశసంజాతుండనుటయందు సందియంబు లేదు.

అని యతనిహస్తంబునందు హస్తంబిడి,,

ఓసత్తమా! నీయభీష్టంబు నెఱవేఱుచుం బల్కుము.

లంబభుజుఁడు. ఓసి! నేను మాచనువకుం బోయి మాయమ్మం జూడవలె!

మఱియు నా కొకగాడిదెకోడము గలదు. దానికిం గాలు విఱిగియున్నది. అది కుదిరినదా లేదా తెలిసికొనవలయు.

మదనసేన. ఓసత్తమా! మీచనువ యెయ్యెడ నున్నది! మీయమ్మ పేరేమి? మీయయ్య యెవ్వఁడు? వచింపుము. వారలకడకుం దోడ్కొనిపోయెదను

లంబభుజుఁడు. ఓసీ మాయయ్య యెఱుకలతిండు; వికటఘాలుం డనవాఁడు. మాయమ్మ నెలబాల యనునది. ఈ యూరికిం దెంకట నుండువడవిలో మా చనువ యున్నది.

మదనసేన. ఓసత్తమా! నీవు వారలకుం బుట్టినపట్టివా!

లంబభుజుఁడు. ఓసి! కాను.

మదనసేన. కడుసంతసంబుతో ఆత్మగతమున,,

నే నితఁడుత్తమవంశసంభూతుండై యుండనోపు నని తలంచినతలంపును సఫలార్థంబగు నేమో? ఎఱుకలకుం బుట్టినవాఁడుగాఁ డని యితఁడు పల్కుటచేఁ బావక జ్వాలాదూయమాన మగుచుండు పాదపము జలభరితంబగుజలదంబునుఱుమునం బోలె నంతనిలుచున్నదానను. కలతెఱంగెఱుంగం జనును.

ప్రకాశముగ,,

ఓసత్తమా! కానంటివే! అప్పటి కీప్ప కిరాతులతోఁ గలసినవాఁడవే గదా! ఎవ్వనికిం జనించితివి? ఎట్లు బోయలలోఁ గలసితివి?

...ంబభూషణుఁడు. ఓసీ! నీ యెల్ల నామనంబునకుం దోఁపవు. ఇందు మా పాంగ ప్రవాళాంశ... లాడుకొనెడి యేమి వినవ్వాఁడ. అది యిప్పుడు బుద్ధికిం దోఁచెను. చెప్పెదను వినుకొనుము వా

మదనసేన. ఓ పుణ్యమా! చెప్పుము.

...భూషణుఁడు. ఓసీ! వినుము. ఒకనాఁడు మాయమ్మ నీడ కొరకై యిలువచ్చి వచ్చుం జూపుడు వీఁడు వినాయకుఁడై చేరి సన్నాటిగాంచి మీలగ్నము లెట్లున్నవి? యని యడిగిన మాయమ్మ యుల్లసిల్లె. ఓసీ! ఈ వ్రేలుం జేతులాఁడు మాలోఁ గలసినవాఁడిగ మానుష యత్నంబుగ పెంపు వహియించున్నది మాతోఁ జేఁకులు లెక్కపెట్టుచు యయ్యో జేపోరపురం నూడిన సొమ్ము పెలుచనైనది. వీఁడు గాయుచుండుగాడిదె యున్నతో తండతండంబులై మెందుకొనుచుండెడిని. ఇంతకంటె మనకుంగావలసిన దేమి? వీఁ డింకఁ గాలిడిన వేళ యెట్టిదో కాని యొకముహూర్తము గోదయైనం జచ్చినది గాదు. అట్లుండ మా కేమి తక్కువ? అనఁగా నాకొరవంజి యోగాల బాలా వీఁడు నవజీవసిరిగలగొప్ప వంగడంపుం బిడ్డం డని యెంచం బోలు? వీఁ డుండినచోటు లెల్ల నిట్టు లుండునుపో! మోకాళులదనుక వ్రేలుకాడు చేతులు గలవాఁ డుండుచోటుల సిరి పరంబు పెంపు వహియించుం. మఱియు నొక విసుమానము గలదది వినుము. ఏనొ కవిలాతికిం బోయి యుండి యయ్యోడ నాప్రోలి మన్నించిన మంత్రికుమారుం డిటుకల జోగలసినవాఁ డని విని యతనిరూపుంగల తెఱంగునం దెలిసికొని వచ్చినదాన. ఆ విన్న వానియందం బెల్ల నీ చిన్నవానియం దున్నయది. ఇతం డామంత్రికొమరుండై యుం డం బోలుసుమీ! అనఁగా మాయమ్మ యేగుట్టైన రెఱుంగుదు రనఁగా నాయెఱుకల సాని మాయమ్మతో నో సెలబాలా! ఆ కొమరుండు మీ బిడారమునం జేరుకొన్నవాఁ డని యాయా విలాతులవార లాడుకొను మాటలు నే వినియున్నదానను. కాననుడివితిని. అని చెప్పి తనయిచ్చం జనియె.

మదనసేన. కడుసంతసంబునఁ, ఆత్మగతముగ,,

ఒకమహనీయవంశంబునం బుట్టినవాఁ డితని కిట్టి సురూపసంపద గలుగుట యెట్లు? నాతర్కం బభ్యుదయోదర్కంబయ్యె. నా సామర్థ్యంబున నితని నఖిలవిద్యాపారం గతునిం గావించి యితనితో సుఖించెదను.

ప్రకాశముగ,,

ఓసత్తమా! ఒకబ్రాహ్మణ్యుని చిన్నం గొంగ్రొంచె నంటివే! ఆ పాటునీ కీ నిల్లాగు దువా!

లంబభుజుండు. ఓసి! తెలియంగుదును. వాండె నన్నీనగంబానకుం దోడ్తెచ్చిన వాండు. ఒకనాడు వేకువ బ్రాహ్మణ్యులు గొందఱు చిన్నదానింబెట్టి యేమేమో గొణుంగుచు నెయిబోసిరి గదా! అందునకె నాయొద్దనుండి వాండు పలాయనంబొసంగి జనియె. ఇదె మరలి వచ్చెదనని పోవ వాని చింతవలనకె మొగమును జూపక యుంటిని.

మదనసేన. ఆత్మగతముగ,,

నావిద్యాచార్యుండు గౌతముండె తనయభీష్టంబు నెఱవేఱకకారణమున నాయందుం గోపగించి విద్యాధికుని బెంగ్లాడెద నన్ను నాయనోరథంబునకుం బ్రతిగా విద్యాగంధశూన్యుని నొక్కని నెత్తిమూడిసికొం దెచ్చి నాకుం బతిచేసి నన్ను గష్టపెట్టవలయు నని తలంచి తనమనోగతి కనుగుణం బగుసితిని గన్వేషించి తోడ్తెచ్చి నాకుం బతి చేసె. ఇట్లొనర్చి తనమూడు దీర్చుకొనియె. ఇంక నితని నెల్లవిధముల విద్యాభూషితునిం జేసితినేని మన్మనోరథంబు సిద్ధింపదు. ఇప్పుడితనికిం ద్రిగమ్ముగ విద్యలంగలుపుటకుం దగుసమయంబు గాదు. దేవతానుగ్రహంబునన యితనికి విద్యలబ్ధింపంజేయం దగును. బహుదినములనుండి నాయుపాసించుచుండిన కాళీమంత్రంబును మదీయకులగురుప్రసాదాసాదితంబగుదానిని నితనికుపదేశించి యుచితకాలంబున నాయొనర్చిన పునశ్చరణఫలంబు నొసంగిన నితండు కాళీకానుగ్రహపాత్రుండై యఖిలవిద్యాపారంగతుండగును. చేయందగుకార్యం బిదియె. ఇప్పుడితని కిదె సేయుదంగాక.

ప్రకాశముగ,,

ఓసత్తమా! ఇంక మీచరపకుం బోదము. ఇదె యీయంగడుగిండిలో నుండుజలంబులం బాదంబులు గడిగికొనుము.

అని యఱ్యోడనుండుబంగరుగిండి యందిచ్చుచున్నది.

లంబభుజుండు. ఓసి! యూరికిం బోవలకు ముందు గాళులు గడగికొనవలయునా?

మదనసేన. ఔను! పంతియము నాచరణము సేయవలయును.

లంబభుజుండు. స్మృతిని మన్నించి,,

ఓసి! ఆచమనమును తొల్లి యెక్కడో నేఁ జేయుచుండినట్లు తలంపునకు వచ్చుచున్నది. ప్రతిసిటం బోసికొని నీళులు త్రాగుట గదా! అది. అది నేయునప్పుడు గొణుఁగు కొనవలసినవి పల్కు లేవో కొన్ని గలవు సుమా! నా కవి మఱచిపోయె.

మదనసేన. ఆత్మగతమున సంతసించుచు,,

ఇతఁ డుపనయనాదిసంస్కారంబులును వడసి యేదేని యొకమహాన్నిగ్రహంబున నిట్టికలచిత్తుం డయ్యెనని విస్పష్టం బయ్యెడిని.

ప్రకాశముగ,,

ఓసత్తమా! ఆగొణుఁగుకొనవలసినపల్కుల నే నుడిచెదను. పాదంబులు గడిగికొని ప్రతిసిట నీళులు పట్టుకొనుము.

అని యాతని త్షాళితచరణునిం గావించి సమంత్రకంబుగఁ దీర్థోదకంబుల నాచమింపం జేసెను.

లంబభుజుఁడు. ఓసీ! యిది కొంతకాలమునకు ముందు మావారు సేయించినదే! ఇఁకఁ బనున మర్యాదము లెమ్ము.

మదనసేన. ఆత్మగతమున,,

ఆ! ఏను జింతించినది నిక్కువంబయ్యె! ఇతం డుపనయనాదిసంస్కారంబులంబడయునివాఁ డగునేని యాచమించి యిది మావారు పూర్వము సేయించినదే యనియునఁడు. మే లయ్యెను.

ప్రకాశముగ,,

ఓసత్తమా! ఇదె పయిన మగుదము. మఱియు నాపల్కొక్కటి వినుము.

లంబభుజుఁడు. ఓసి! నీవు మంచిదానవు. నీమాటలు నాకు బాగున్నవి. విని యెదను. ఏమి సెప్పెదవు?

అని చెవి యొగ్గుచున్నాఁడు.

మదనసేన. ఆత్మగతమున,,

ఓ భగవతీ! నాపెనిమిటి కిపుడు భవన్మంత్రం బుపదేశింపవలసినది విధియయ్యె. దీనఁ గనుపాపంబు నా కేమాత్రము దగులుకొనకుండం జనును.

అని కాళి కంజలి యొనర్చె. కాళికామంత్రంబు లంబభుజానిచెవిలో [illegible] చున్నది.

లంబభుజుఁడు. కాళికామంత్రంబు విని మదనసేనం జూచి,,

ఓ ప్రాణవల్లభా! నీవలన నేను మహాదుఃఖసముద్రంబుం దాఁటితిని. చండ కుండలినీప్రసరణంబున నంధతమసంబు వోలె నామోహంబు నివృత్తం బయినయది. ఏత న్మంత్రశ్రవణప్రభావంబునం జేసి మదీయంబగు పూర్వవృత్తాంతంబు విస్మృతంబయియుండు నది యెండియు స్మృతిసమారూఢం బయ్యె. ఓ సుందరీతిలకమా! గౌతమునికపటంబున నైన మహాసంకటంబువలన నీవు కడు దుఃఖించెదవు. అది యెంత మాటవు.

ఏను కరూశదేశాధీశుని మహామాత్యుం డగు మిత్రమాధవుని కుమారుండను. కళాచంద్రుం డనువాఁడను. యుక్తవయస్కుండ నైన మదీయజనకునిచే నుపనీతుండనై వేదశిరుండను బ్రహ్మర్షికడ సమస్తశాస్త్రంబులును వేదంబులును వేదాంగంబులును బురాణంబులు నభ్యసించుచుంటిని. ఏదేవతానుగ్రహంబువలననో నిఖిలశాస్త్రార్థంబులు నితరులకవిదితములగునవి సాకల్యముగ మదీయబుద్ధికి నిరూఢప్రక్రియ విస్ఫురితంబు లగుచుండె. మఱియు సకలరసికజనశ్లాఘనీయలలితపదరచనాచమత్కారసారం బయి యొప్పు కవితయు నుద్భవిల్లె. ఆభూసురుం డుపన్యసించు శాస్త్రార్థంబులకును మదీయబుద్ధికిం దోఁచునాయర్థంబులకును భేదంబు వొడసూపుచు వచ్చుటం జేసి సంశయాకులుండనై తద్విచారంబులందు నాతనితో వివాదంబు సలుపవలసి యట్లు గావించుచుంటి. అందు నాకుం దోఁచినయర్థములె ప్రమాణసహంబు లగుచువచ్చె. ఇట్లు జరుగుచుండ నొక నాఁడు నేనడిగినప్రశ్నముల కుత్తరం బొసంగంజాలక కడుఁ గుపితుండై యాభూసుర వరుండు గనలుచు నన్నుం గాంచి ఓరీ! నీ వలంతిగఁ జదివినవాఁడ వయ్యు వలంతివి వోలె నన్నాక్షేపించెదవు! గురుతిరస్కారపాపంబునం జేసి నీవు నీకుం గలసర్వ కళాకౌశలగర్వం బడంగి కడు మూఢమానవుండవై వర్తింతువుగాత అని శపియించి యెండియుం గినుకఁ బూని యోరీ! నీ వపరమిత్రైశ్వర్యసంపన్నుండ నని యు నాగరికుండ నని యు రసజ్ఞశిఖామణి నని యుం గడము గర్వించి యితరుల సరకుసేయవు. ఇట్టి యహంకారం బడంగ నీదినంబుదొట్టి నీచవృత్తు లగుకిరాతులతో సహవాసంబును ఆ యనాగరికజనంబు సయితం బవమానింపం దగుబుద్ధిదౌర్బల్యంబును గలిగి యతినీచవృత్తివై మెలంగుచుండుదువుగాత. అనియును దట్టిననేను విప్రశాపంబున కుభయంపడి యాతనికి వందనంబు లాచరించి వేడుకొనంగాఁ బ్రసన్నుండై యాతండు నాయందుఁ గర మనుతపించుచుం జేయునది లేక సమాధిని నెలకొని దివ్యజ్ఞానంబునం గాంచి యోరీ

వత్స కళాచంద్ర! నీకు నే నొసంగినశాపంబు నిరతిశయాభ్యుదయంబునకు మూలం బగు. భారతీసమాన యగునరనాథసుతిం జేపట్టి మహాభాగ్యంబనుభవింపం బోయెదవు. ఆ రాజతనూజవలన నీకుం గాళికామంత్రంబు సంప్రాప్తంబగు. ఆమంత్రప్రభావంబునంజేసి శాపదోషంబు నివృత్తంబై పూర్వస్మృతిం జెందెదవు. అప్పుడు నీకపరిమేయ వైదుష్యవిశేషంబు గల్గం బోయెడిని. నీవు మూఢత్వంబున నుండునప్పుడు భవదీయం బగుపూర్వస్థితి యెఱుకపడక యుండును గాన నీచకృత్యంబులు సేయ నేవగించుకొనక యుండంగలవు అని నుడివిన నేనును శాపోపహతుండనై స్మృతి చెడి వికట ఘోరాటవుల నెఱుపల నేచిచనువుపంజేరితిని. తన్మూలకముగ నెట్టిమహారాజకుమారులకు సంవరాని భవదీయపాణిగ్రహణమంగళంబుం గంటిని. భవదుక్తం బగుకాళికామంత్రంబును బుశ్చరణంబు చేసి సకలకవికులతిలక సంస్తవనీయం బగువైదుష్యంబు సంపాదించి నీమనోరథంబును బూర్ణము గావించెదను. ఏను గాళికాలయంబునకుం జనియెద.

మదనసేన, మహాముదంబుతో. బాష్పంబులు విడుచుచు,,

ప్రాణనాథ! నీరూపరేఖావిలాసవిశేషంబులు గాంచిన దాదిగ నిన్ను మహాకుల ప్రసూతుండ వని తలంచుకొని యుండెదను.

ఇప్పుడు భవద్వచనసుధాధారలవలన నామానసతాపం బుపశాంతిం బొందినయది. మహానందగిరిశిఖరసమారూఢ నైతిని నేను నాకంటె రసజ్ఞుం డగుసర్వవిద్యావిచక్షణుని బరిణయంబు చేకొనం దలంచి యనేకరాజపుత్రుల విద్యావివాదంబునకు రప్పించి యోడించుచుండునప్పుడు నాసఖీజనంబు; లితరదేశాగతులవలన మదనసేనవిద్యావిశేషంబునకును రూపరేఖాతిశయంబునకుం దగినవాఁడు కళాచంద్రుండు గాని యితరుండు గాఁ డనుమాటలు విని వచ్చి నా కప్పుడప్పుడు చెప్పుచుండువారు. నాకును నిన్నుం గవంగొనవాసన జనియించియుండె. నాకులదేవతలయనుగ్రహంబున నాకునీవు లభించితివి. ఇంక నిన్నుం బాసియుండనిముషంబేని యోర్వం జాల. ఏఁ జేసియుండుమంత్రపురశ్చర్యాఫలంబు నీ కొసంగెదను. అది నిర్హేతుకముగఁ జేయంబడినది గాన ననంతఫలప్రదంబై యొసంగునది; యిప్పుడు సహేతుకత్వప్రతీతి నొడమంకతంబునం గడునైశంబ ఫలంబుంగూర్చుచు. దీనంజేసి నీవు దేవిదయావిశేషంబు వడసి సుజ్ఞానవారిధిం దేల్పంగలవు.

అని తనమంత్రపురశ్చర్యాఫలంబు ధారవోసెను.

మహాకాళి. ప్రవేశించి. కళాచంద్రునిం గాంచి,,

ఓవత్సా! కళాచంద్ర నీప్రియురా లగుమదనసేన బహుకాలమునుండి నన్నారాధించుచు సత్పాత్రాభ్యర్థితుం డగుపతిం బడయం గోరి భక్తి సలుపుచున్నది. ఇక్కన్య యింతపుంబాట్లనుభవించుచుండెన మహాదుఃఖంబుం గాంచి కరుణాయత్తచిత్తనై

దీని మనోరథంబు సంపాదింపం దలంప్రం గాని మదీయమంత్రప్రకర్షాశ్చర్య ఫలంబును ఫలసిద్ధి చేయావృత్తింజేసినదగుటచేత దేవతానుగ్రహంబుం గడుకైకొంచు గోరుచున్నాని నీరాజపుత్త్రి నీ కొంపంగుడు నీకు నే సాక్షాత్కరించితిని. ఏను ... మంత్రదేవతనగు కాళిని. నీకుం గోరినవరంబులీం జనూడించితి. మదనుగ్రహంబున ... ర్యాదులు నీ కవగతంబు లగు.

మదనసేనయుం గళాచంద్రుడును. ఆశ్చర్యపడుచు. సర్వాంగీణభూతలంబుగం బ్రణమిల్లిరి.

కళాచంద్రుడు। భక్తిప్రశ్రయంబులతో నంజలిబంధంబుం గావించి కొని,,

* శ్యామలాదండకము.

---

*శ్యామలాదండకము అనఁగా=మాతంగీదేవతను వర్ణించుదండకము అని యర్థము. శ్యామలా దేవతయే మాతంగీదేవత. మంత్రరత్నాకరగ్రంథమున బాలాలఘుశ్యామలామంత్రకథనతరంగమందు.

శ్లో. న్యాసా న్దేవావిధా న్కృత్వా మాతంగీ మానసే స్మరేత్,
సురార్ణవాంతరీపస్థ రత్నమందిరమధ్యగే.

ధ్యానం. మాణిక్యాభరణాన్వితాం స్మితముఖీం నీలోత్పలాభాంబరాం,
రమ్యాలక్తకలిప్తపాదకమలాం నేత్రత్రయోల్లాసినీం,
వీణావాదనతత్పరాం సురనుతాం కీరచ్ఛదశ్యామలాం,
మాతంగీం శశిశేఖరా మనుభజే త్తాంబూలపూర్ణాననాం.
లక్షం జపే న్మధూకోక్తైః జుహుయా దయుతం హుతైః,
మాతంగీప్రోదితే పీఠే లఘుశ్యామాం ప్రపూజయేత్.

అమఘోటఁ జిలుకఱెక్కలరంగువంటి దేహచ్ఛాయగలుగుటంబట్టి శ్యామల యనియు నాయర్థమే శ్యామ యనుపదము దెల్పుచున్న దనియు నేర్పడుటయే గాక మాతంగీప్రోదితమయినపీఠంబున శ్యామలనుబూజింపవగు నవుటచే మాతంగీశ్యామలల కేకత్వము సువ్యక్త మయ్యెడి. మఱియుః శ్లో వాణీ శుకప్రియా శాంతా విద్మహే మీనకేతనః। కామేశ్వరీ ధీమహీతి తన్నశ్శ్యామా ప్రచోదయాత్ ॥ అను మాతంగీగాయత్త్రియందు శ్యామలాపదమునే మాతంగీపదమునకుఁ బర్యాయముగఁ బ్రయోగించి యుండుటవలనను దానిమీఁదట శ్లో॥ ఏషోదితాతు మాతంగీగాయత్త్రీ సర్వసిద్ధిదా,, అనుశ్లోకమున శ్యామాఘటిత మగుదానిని మాతంగీగాయత్త్రి యని చెప్పుటచేతను మాతంగియు శ్యామలయు నొక్కతెయే యని సిద్ధించుచున్నది.

స్తోత్రము.

1 మాణిక్యవీణా ముపలాలయంతీం మదాలసాం మంజులవాగ్విలాసాం,
మహేంద్రనీలద్యుతికోమలాంగీం మాతంగకన్యాం మనసా స్మరామి.

2. చతుర్భుజే చంద్రకళావతంసే కుచోన్నతే కుంకుమరాగశోణే,
పుండ్రేక్షుపాశాంకుశపుష్పబాణహస్తే నమస్తే జగదేకమాతః

3 మాతా మరకతశ్యామా మాతంగీ మధుశాలినీ,
కుర్యాత్కటాక్షం కల్యాణీ కదంబవనవాసినీ.

---

1. మాణిక్యవీణాం=రత్నములు చెక్కిన వీణియను, ఉపలాలయంతీం=వాయించున దియును, మదాలసాం=యౌవనమదమువే సోక్కుచుండునదియు, మంజులవాగ్విలాసాం=మనోజ్ఞములగు వాగ్విభూతి గలదియు, మహేంద్రనీలద్యుతికోమలాంగీం=ఇంద్రనీల మణులకాంతివంటి కాంతి చేనందమైయొప్పు నంగంబులుగలదియు, నైన; మాతంగ కన్యాం=మతంగమునికన్యకను, మనసా=మానసంబున, స్మరామి=చింతించెదను.

మతంగకన్యను శ్యామలయని మాతంగి, యని శబ్దార్థకల్పతరువునం జెప్పంబడి యున్నది. కాన మతంగుఁడను మునికిం గూఁతురని యొప్పుచున్నది. మతంగశబ్దమే మాతంగ అనియగును. కాన మాతంగుఁడనఁగా మతంగుఁడే. అతని కన్యయని యర్థము

మాతంగి మతంగమునికన్యక యనుటకును ఈమెయే శ్యామల యనుటకును బ్రమాణము

సౌభాగ్యలక్ష్మీకల్పమునందు స్కాందేశ్వరసంవాదమున దశమపటలమునందు,,
శ్లో. ఛందో నుష్టుప్ తథా ప్రోక్తం దేవతా శ్యామలాంబికా। అంగన్యాసం కరన్యా సం కుర్యాత్తాత్త్రయేణతు। జననీంజగతాం ధ్యాయే న్మతంగమునికన్యకాం,, అని.

2. చతుర్భుజే = నాలుగుభుజములుగలదానా! చంద్రకళావతంసే=చంద్రరేఖను శిరోభూషణముగఁ దాల్చియుండుదానా! కుచోన్నతే = గొప్పబిగువుగుబ్బలుగల దానా! కుంకుమరాగశోణే=కాశ్మీరంపురక్తకాంతిచే నెఱుపుమీఱినదానా! పుం, డ్రేక్షు, పాశాం, కుశ, పుష్ప, బాణ, హస్తే=తెల్లదామర, చెఱకు, పాశము, అంకుశము, పుష్పములు, బాణములు హస్తముల ధరించుకొన్నదానా! జగదేకమాతః=జగ ములకు మొదటితల్లీ! తే=నీకు. నమః=నమస్కారము.

3 మరకతశ్యామా=మరకతమణివలె నల్లనిదియు, మధుశాలినీ=మదిరాఘూర్ణితయు, కదంబవనవాసిని=కడిమిచెట్లతోడవియందు వసించునదియు, కల్యాణీ=మంగళ మొసఁగునదియు, నైః మాతా=తల్లియైయొప్పు, మాతంగీ = మాతంగి, కటాక్షంకు ర్యాత్=కటాక్షించుఁగాత.

4. జయ మాతంగతనయే జయ నీలోత్పలద్యుతే,
జయ సంగీతరసికే జయ లీలాశుకప్రియే.

దండకము.

1. జయజనని 2. సుధాసముద్రాంతహృద్యన్మణిద్వీపసంరూఢబిల్వాటవీమధ్యకల్పద్రుమాకల్పకాదంబకాంతారవాసప్రియే 3. కృత్తివాసఃప్రియే 4. సాదరారబ్ధసంగీతసంభావనాసంభ్రమాలోలనీపస్రగాబద్ధచూలీసనాథత్రికే 5. సానుమత్పుత్రికే 6. శేఖరీభూతశీతాంశురేఖా మయూఖావళీనద్ధసుస్నిగ్ధనీలాలకశ్రేణిశృంగారితే 7. లోకసంభా

---

4 మాతంగతనయే=మాతంగునికూఁతురా ! జయ=గెలిచెదవు. నీలోత్పలద్యుతే=నల్లకలువలవంటి కాంతిగలదానా! జయ=వర్ధిల్లుము. సంగీతరసికే=గానరసమెఱిఁగినదానా! జయ= ఎసఁగుము. లీలాశుకప్రియే=క్రీడాశుకమునందుఁ బ్రియముగలదానా! జయ=జయమునొందుము.

1. జనని=ఓతల్లీ! జయ=జయంబునొందుదువుగాక. ఈజయ అనుపదము పీఠికస్థ్యవసంతేనచానంధితే, యను సంబోధనముదనుక నసువర్తించుకొనఁదగినది.

2. సుధా . . ప్రియే:—సుధాసముద్రాంతహృద్యన్మణిద్వీప=అమృతసముద్రమునడుమఁ బొడమెశమణిద్వీపమునందు సంరూఢ=మొలచిన, బిల్వాటవీ=బిల్వకాననపు, మధ్య=నడుమనుండెడు, కల్పద్రుమ=కల్పకవృక్షములు, ఆకల్ప=అలంకారముగాఁగల, కాదంబకాంతార=కదంబవనమున, వాస=వసించుటకు, ప్రియే=ప్రియముగలదానా ! జయ. ఇట్లేమీఁదటను.

3 కృత్తివాసః ప్రియే=శివునికిం బ్రియురాలా!

4. సాద. . త్రికే :— సాదర = ఆదరముతో, ఆరబ్ధ = ఉపక్రమింపంబడిన, సంగీత= గానమును, సంభావనా=శ్లాఘించుటవలన, లోల=కదలునట్టి, నీపస్రక్=కదంబపుష్పమాలికచే, ఆబద్ధ=చుట్టంబడిన, చూలీ=కీల్జడతో,సనాథ=కూడిన, త్రికే=నితంబోపరిదేశముగలదానా!

5. సానుమత్పుత్రికే=పర్వతమునకుంగూఁతురైనదానా !

6 శేఖ ..రితే:— శేఖరీభూత = శిరోభూషణమై యుండు, శీతాంశురేఖా= చంద్రరేఖయొక్క, మయూఖావళీ=కాంతిపుంజముచే,నద్ధ=వ్యాపములైన,సుస్నిగ్ధ= కరమునునుపుమీఱిన, నీలాలకశ్రేణి = నల్లనిముంగురులగుంపులచే, శృంగారితే=అలంకరింపంబడినదానా !

7. లోకసంభావితే=జనులచేతఁగొని యాడంబడినదానా!

రాతే 8. కామలీలాధనుస్సన్నిభభ్రూలతాపుష్పసందేహకృచ్చారుగోరోచనానాపంకశేఖరలామాభిరామే 9. సురామే 10. రమే 11 ప్రోల్లసద్వాళికామౌక్తికశ్రేణికాచంద్రికామండలోద్భాసిగండస్థలన్యస్తకస్తూరికాపత్రరేఖాసముద్భూతసౌరభ్యసంభ్రాంతభృంగాంగనాగీతసాంద్రీభవన్మంత్రతంత్రీస్వరే 12 భాస్వరే 13. వల్లకీవాదనప్రక్రియాలోలతాళీదళాబద్ధతాటంకభూషావిశేషాన్వితే 14 సిద్ధసమ్మానితే 15. దివ్యహాలామదో

8. కామ . . . రామే :— కామలీలాధనుస్సన్నిభభ్రూలతాపుష్పసందేహకృత్ =మన్మథునియొక్క లీలాచాపమునకుసమానము లగుకనుబొమలను తీవెలకుం బొడమినపుష్పమో యనుసందేహమును గలిగించునట్టి, చారుగోరోచనాపంకశేఖరలామ = సుందరమగుగోరోచనాపంకమునకుంచఁబడినతిలకంపునొసటిబొట్టుచే, అభిరామే = మనోజ్ఞురాలా!

9 సురామే=ఉత్తమురాలైనకాంతా !

10. రమే=లక్ష్మీరూపిణీ!

11. ప్రోల్ల. . .స్వరే:—ప్రోల్లసద్వాళికామౌక్తికశ్రేణికాచంద్రికామండల= కరముకులకు లోలుకు బావిలీల ముత్తియంబులగుంపుల తెల్లనికాంతులచేఁబొలుచు, గండస్థల=చెక్కిళులయందు, న్యస్త=వ్రాయఁబడిన, కస్తూరికాపత్రరేఖా=కస్తూరిచే వ్రాయఁబడినమకరికాపత్రములనుండి సముద్భూత=పొడమిన, సౌరభ్య=పరిమళమునకు,సంభ్రాంత=త్వరపడునట్టి, భృంగాంగనా=ఆఁడుతుమ్మెదల, గీత=గానముచే, సాంద్రీభవత్= అధికమగుచున్న, మంత్రతంత్రీస్వరే=మంత్రవీణియొక్క స్వరముగలదానా !

12. భాస్వరే=ప్రకాశమానురాలా !

13. వల్ల. . .న్వితే :—వల్లకీవాదనప్రక్రియాలోల = వీణవాయించుతెఱంగునం గదలునట్టిదియు, తాళీదళాబద్ధ = తాటాకుచేఁజేయంబడినదియునగు, తాటంకభూషావిశేష=కమ్మ లనుసొమ్ముతో, అన్వితే=కూడినదానా !

14. సిద్ధసమ్మానితే=సిద్ధులచే సమ్మానింపఁబడినదానా !

15. దివ్య. . . . . .త్పరే :—దివ్య=దేవతాయోగ్యమ్మగు, హాలా=మధిరవలనఁ గలిగిన, మద = మత్తుచే బొడమెడు, ఉద్వేల = మేరమీఱిన, హేలా=విలాసములచే, లసత్=వెలుంగునట్టి, చక్షుః=కన్నులయొక్క, ఆందోళన్రశ్రీ=తూరుకుపాటుతోఁగలసిన తిరుగుడుపడుసొంపుచే, సమాక్షిప్త=చెదరిన, కర్ణైకనీలో త్పలే=ఒంటి చెవిమీఁది నల్లకలువగలదానా ! మదిరామదమున ఘూర్ణిత మగులోచనపుంగాంతిచేత నొకచెవిమీఁదిక లువపూ రేకుకాంతి యాక్షిప్తమగు చున్నదని భావము.

ద్వేలహేలాలసచ్చతురాందోళనస్త్రీసమాక్షిప్తకక్షే కవిశ్లోకసిద్ధే 16. పూరితాఽశేష లోకాభివాంఛాఫలే 17. స్వేదబిందూల్లసత్ఫాలలావణ్యనిష్యందసందోహసందేహకృన్నాసికామౌక్తికే 18. సర్వమంత్రాత్మికే 19. కుందమందస్మితోదారవక్త్రస్ఫురత్పూగకర్పూరతాంబూలఖండోత్కరే 20. శ్రీకరే 21. కుందపుష్పద్యుతిస్నిగ్ధదంతావళీ నిర్మలాఽలోలకల్లోలసమ్మేళనస్మేరశోణాధరే 22. చారువీణాధరే. 23. సులలితనవ

---

16. పూరి......ఫలే:—పూరిత = సమగ్రముగా నిండఁబడిన, అశేషలోక వాంఛాఫలే=ఎల్లజనుల కోరికలపంటలు గలదానా!

17. స్వేద.....క్తికే:—స్వేదబిందు=చిఱుచెమట బొట్లతో, ఉల్లసత్ = ఒప్పుమిగులు, ఫాల=నొసటి, లావణ్యనిష్యంద=లావణ్యప్రవాహముల, సందోహ=గుంపు లని యెడు, సందేహకృత్=సందియమును గలిగించునట్టి, చారు=మనోహరమగు, నాసికా మౌక్తికే=ముక్కుముత్తియముగలదానా! ముక్కుముత్తియము చిఱుచెమటబొట్లతోఁ గరఁగి జాఱుఫాలలావణ్యబిందుసందోహమో యనఁ దనరుచున్నదియని భావము.

18. సర్వమంత్రాఽఽత్మికే=సమస్తమంత్రమయురాలా!

19. కుంద.....త్కరే:—కుందమందస్మితోదార = మొల్లలకాంతిం గొల్లలాడుచిఱునగవు దేఱుటం జేసి కరము మనోహరంబైయొప్పు, వక్త్ర = మొగమున, స్ఫురత్=అమరునట్టి, పూగకర్పూరతాంబూలఖండ=పోకలును బలుకులును కర్పూరఖండం బులును తమలంపుమడుపులును, ఉత్కరే=తెగఁగలదానా!

20. శ్రీకరే=సంపత్కరురాలా!

21. కుంద.....ధరే:—కుందపుష్పద్యుతిస్నిగ్ధ=మొల్లమొగ్గల యాకారముతో నునుపుమీఱు, దంతావళీ=పలువరుసల, నిర్మలాఽలోలకల్లోల=నిర్దుంపువెన్నెలం జెన్నుమిగులుచుంగదలు కాంతితరంగంబులయొక్క, సమ్మేళన = చేరికగల, స్మేర = చిఱునగవుతో నొప్పు, శోణాధరే=ఎఱ్ఱని పెదవిగలదానా! మొల్లమొగ్గలవంటిపలు వరుస యించుక వెలికిందెలియునట్లు లలితిలేనగవు నవ్వఁగా నా నగవుయొక్క కాంతులు క్రొంచెముచలించుచు ఎఱ్ఱనిమోవిపయి నోలలాడుచున్నవి యని భావము.

22. చారువీణాధరే=మనోహరమగు వీణియను దాల్చియుండుదానా!

23. సుల..ధరే: —సులలితనవయౌవనారంభ=కడు మనోజ్ఞమగునభినవతారుణ్యారంభమనియెడు, చంద్రోదయ = చంద్రోదయముచేత, ఉద్వేల = మేరమీఱు, లావణ్యదుగ్ధార్ణవ = లావణ్యమనియెడి పాలమున్నీటినుండి ఆవిర్భవత్ = పొడముచున్న, కంబు=శంఖమునకుంగల, బిబ్బోక=విలాసములను, హృత్=అపహరించెడు, కంధరే =

యౌవనారంభచంద్రోదయోద్వేలలావణ్యదుగ్ధార్ణవావిర్భవత్కంబుబిబ్బోకహృత్కంధరే 24. మంథరే 25. బంధురచ్ఛిన్నవీరాదిభూషాసముద్యోతమానానవద్యాంగశోభే 26. శుభే 27. రత్నకేయూరరశ్మిచ్ఛటాపల్లవప్రోల్లసద్దోర్లతా రాజితే 28. యోగిభిః పూజితే 29. విశ్వదిఙ్మండలవ్యాప్తమాణిక్యతేజస్స్ఫురత్కంకణాలంకృతే 30. సాధుభిస్సత్కృతే 31. వాసరారంభవేళాసముజ్జృంభమాణారవిందప్రతిచ్ఛన్నపాణిద్వయే 32. సంతతోద్యద్దయే 33. దివ్యరత్నోర్మికాదీధితిస్తోమసంధ్యాయమానాంగులీపల్లవో

కంఠముగలదానా ! కంఠము; వారి వారికిఁదోఁచునభినవతారుణ్యోదయ మను చంద్రోదయమువలన నీమెయొక్క లావణ్య మనియెడిసుధాసముద్ర ముప్పొంగఁగా నందుం బొడమెడు శంఖమో యనునట్లు వెలుంగుచున్నదని భావము.

24 మంథరే=యౌవనమదమున నలస యయినదానా !

25. బంధు . . . శోభే :—బంధురచ్ఛిన్నవీరాదిభూషా=సొంపులుగులుకు సంగిళ్లమొదలగుసొమ్ములచే, సముద్యోతమాన=కడుఁ బ్రకాశించు, అనవద్య = దోషము లేని, అంగశోభే=అవయవముల కాంతిగలదానా !

26 శుభే=మంగళమయురాలా !

27. రత్న......రాజితే :—రత్నకేయూరరశ్మిచ్ఛటా = రతనంపు బాహుపురుల మెఱుంగుల గుము లను, పల్లవ=చిగుళ్లచే, ప్రోల్లసత్=కడుసొంపు సంపాదించు, దోర్లతా=బాహులతలచేత, రాజితే=ప్రకాశించుదానా ! బాహువు లను తీవెలకుఁ గేయూరమణికాంతిరేఖలు పల్లవములభాతిం దోఁచుచున్నవని భావము.

28 యోగిభిః పూజితే=యోగనిష్ఠులచేత నర్చింపంబడుదానా !

29 విశ్వ......కృతే :—విశ్వదిఙ్మండల = సమస్త మగుదిశాసమూహము నందును, వ్యాప్త=వలయంబఱచిన, మాణిక్యతేజః=మణులతేజంబుచే, స్ఫురత్=వెలుంగు నట్టి, కంకణ=చేతికడియములచే, అలంకృతే=అలంకరింపంబడినదానా !

30. సాధుభిః=సాధువులచే, సత్కృతే=పూజింపఁబడినదానా !

31. వాస.. .. .. ద్వయే :—వాసరారంభవేళా = దినోదయకాలమునందు, సముజ్జృంభమాణ = వికసించునట్టి, అరవింద = ఎఱ్ఱతామరపువ్వులతో, ప్రతిచ్ఛన్న= సాటియగు, పాణిద్వయే=చేఁదోయిగలదానా !

32. సంతతోద్యద్దయే=ఎల్లప్పుడు నావిర్భవించుచుండు పెల్లప్రాయముగలదానా!

33 దివ్య...వలే :—దివ్యరత్నోర్మికాదీధితిస్తోమ=దేవతార్హము లగుమణులు చెక్కిన ముద్దుటుంగరపుఁగాంతిపుంజముచే, సంధ్యాయమాన=సంజయైతోఁచెడు, అంగుళీ

ద్యన్నఖేందుప్రభామండలే 34. ప్రోల్లసత్కుండలే 35. తారకారాజినీకాశహారా
వలిస్మేరచారుస్తనాభోగభారానమన్మధ్యవల్లీ వలిచ్ఛేదవీచీసముల్లాససందర్శితాకార
సౌందర్యరత్నాకరే 36. శ్రీకరే 37. హేమకుంభోపమోత్తుంగవక్షోజభారావనమ్రే 38.
త్రిలోకావనమ్రే 39. లసద్వృత్తగంభీరనాభీసరిత్తీరశైవాలశంకాకరశ్యామరోమావళీ

పల్లవ = చిగుళ్లకొప్పైనచేతివ్రేళులవలన, ఉద్యత్ = పొడముచున్న, నఖేందు ప్రభామండలే = నఖచంద్రప్రభాపుంజముగలదానా! ముద్దుటుంగరములందుచెక్కఁబడియుండు రత్నములకాంతులు పర్వినయట్టివ్రేళులు సంధ్యారాగములవలెఁదోఁప నందునఖకాంతి మండలముచంద్రోదయమయినట్టులొప్పుచున్నదని భావము

34. ప్రోల్లసత్కుండలే = కడునొప్పిదంబుగల కుండలములుగలదానా !

35. తార . . . కరే:—తారకారాజినీకాశ = నక్షత్రములవరుసతోసరిపోలు, హారావళి = ముత్తియంపుసరులగుములయొక్క, స్మేర = వికాసముచేత, చారు = మనోహరమగు, స్తనాభోగ = గుబ్బలనిబ్బరమునకైన, భార = వ్రేఁగుచేత, ఆనమత్ = ఇంచుకవంగిన, మధ్యవల్లీ = కౌనుదీవియ యందలి, వలిచ్ఛేద = కడుపుమీఁదిముడుతల విభాగములయొక్క, సముల్లాస = నిక్కుచేత, సందర్శిత = కాన్పింపఁబడిన, సౌందర్య = సౌందర్యమనియెడి, రత్నాకరే = సముద్రముగలదానా! నక్షత్రపఙ్క్తికిసమానమగు ముత్యాలపేరులుదాల్చికొనియుండుటంబట్టి సొంపుమీఱుచున్నవి గుబ్బలు. అట్టి గుబ్బలనిబ్బరంపువ్రేఁగున వలియుంబాఱుచు నించుక వంగునట్టికౌనుదీవియను నిక్కించుకొనునప్పుడు కడుపుమీఁదిముడుతలు వెలుఁవడుచున్నవి. ఆముడుతలు సౌందర్యసముద్రమునకు తరంగములు అట్టియా తరంగములు గాన వచ్చుటంజేసి సౌందర్యరత్నాకరము పొంగివచ్చునట్లున్నదని భావము.

36. శ్రీకరే = సంపత్కారిణీ !

37. హేమ.. నమ్రే:—హేమకుంభోపమ=బంగరుకుండలకెనయయి, ఉత్తుంగ=పొడవుమీఱిన, వక్షోజభార = కుచభారముచే, అవనమ్రే=కొంచెమువంగినదానా!

38. త్రిలోకావనమ్రే = ముల్లోకములవారిచే సేవింపఁబడుదానా !

39. లస . . . షణే:—లసద్వృత్తగంభీర = పొలుపుమిగిలిబటువై లోఁతుగలది యగు, నాభీ = పొక్కిలియనెడి, సరిత్ = హ్రదముయొక్క, తీర = గట్టునమొలిచిన, శైవాల = తీఁగెప్రాఁచియోయను, శంకాకర = సందియముంగలిగించు, శ్యామ = నల్లని, రోమావళి = నారు, భూషణే = అలంకారముగాఁగలదానా ! అందముమీఱి గుండ్రనయిలోఁతుగలిగియుండుపొక్కిలియే హ్రదము. నారు దానిగట్టున నుండునాఁచుతీవియవలె నొప్పుచున్నది యని భావము.

భూషణే 40. మంజుసంభాషణే 41 చారుశింజత్కటీసూత్రనిర్భర్త్సితానంగలీలాధను శ్శింజినీడంబరే 42 దివ్య రత్నాంబరే 43 పద్మరాగోల్లసన్మేఖలాభాస్వరశ్రోణి శోభాజితస్వర్ణభూభృత్తలే 44 చంద్రికాశీతలే 45 వికసితనవకింశుకాతామ్రది వ్యాంశుకచ్ఛన్నచారూరుశోభాపరాభూతసిందూరశోణాయమానేంద్ర మాతంగహస్తా ర్గళే 46. శ్యామలే 47. కోమలస్నిగ్ధనీలోత్పలోత్పాదితానంగతూణీరశంకాకరోద్దా

---

40. మంజుసంభాషణే = మనోజ్ఞముగ మాటలాడుదానా.

41 చారు..బరే:—చారుశింజత్ =మనోహరముగ శబ్దించునట్టి, కటీసూత్ర= మొలనూలిచేత, నిర్భర్త్సిత = బెదరుపెట్టఁబడినదగు, అనంగలీలాధనుశ్శింజినీ = మన్మథునిలీలాచాపగుణముయొక్క, డంబరే = ఆడంబరముగలదానా ! కటీతటంబునం దాలిచియుండు రశనాదామముయొక్క నులివు మన్మథునిలీలాధనుర్గుణధ్వానమును మీఱి యున్నదని భావము

42 దివ్యరత్నాంబరే = దేవతార్హమగురతనంపువలువఁదాల్చినదానా !

43 పద్మ..త్తలే:—పద్మరాగ = పద్మరాగమణులచే, ఉల్లసత్ = ప్రకాశించెడు, మేఖలా = ఎనిమిదిపేటలుగల మొలనూలిచే, భాస్వర = అందముమీఱు, శ్రోణీ = నితంబముల, శోభా = ఒప్పిదముచే, జిత = కీడ్పఱచఁబడిన, స్వర్ణభూభృత్తలే = బంగరుకొండనెత్తములుఁగలదానా ! పద్మరాగమణులు సెక్కినయెనిమిదిపేటల మొలనూలునుపైనధరించియుండు నితంబబింబములు బంగరుకొండనెత్తములువోలెంగా న్పించుచున్నవని భావము.

44. చంద్రికాశీతలే = వెన్నెలవలెఁ గన్నులకుఁ జల్లనైనదానా

45. వికసితనవకింశుక = వికసించిన క్రొత్తమోదుగువలె, ఆతామ్ర = అంతట నెఱుపుమీఱు, దివ్యాంశుక = ఉత్తమమగు వలువచే, ఛన్న=ఆవృతములయిన, చారూరుశోభా = అందపుందొడలమెఱుంగులచే, పరాభూత = అవమానింపఁబడిన, సిందూరశోణాయమానేంద్రమాతంగహస్తార్గళే = సిందూరమలందుటంజేసియెఱుపుగలదియు గడియమ్రానునకుందీటగుచుండునైరావతపుఁదొండముగలదానా ! అప్పుడువికసించినమోదుగుపూలవలె నొప్పునెఱ్ఱని దివ్యవస్త్రముచే నావృతములగుటంజేసి తొడలు సిందూరమలందియుండు ; నింద్రునిమాతంగముయొక్క యర్గళములవంటి తొండములకు దీటై యున్నవియని భావము.

46 శ్యామలే = చిలుకఱెక్కలరంగువంటిదేహచ్ఛాయగలదానా !

47. కోమ...లతే:—కోమలస్నిగ్ధ = అందంపునునుపుగల, నీలోత్పల = నల్లకలువచే, ఆపాదిత = కలిగింపఁబడిన, అనంగతూణీరశంకాకర = మన్మథుని యంబుల

మజంఘాలతే 48. చారులీలాగతే 49. నమ్రదిక్పాలసీమన్తినీకుంతలస్నిగ్ధనీలప్రభాపుంజసంజాతదూర్వాంకురాశంకసారంగసంయోగరింఖన్నఖేందూజ్జ్వలే 50 ప్రోజ్జ్వలే. 51 దేవ దేవేశ, దైత్యేశ, యక్షేశ, భూతేశ, వాగీశ, కోణేశ, వాయ్వగ్నికోటీరమాణిక్యసంఘృష్టబాలాతపోద్దామలాక్షారసారుణ్యలక్ష్మీగృహీతాంఘ్రిపద్మద్వయే. 52. అద్వయే 53 సురుచిర నవరత్న పీఠస్థితే 54. సుస్థితే 55 శంఖపద్మద్వయోపాశ్రితే

పాదులోయును సందియంబు గలిగించెడు, ఉద్దామ=గొప్పవియగు, జంఘాలతే=తీవియల వంటి పిక్కలు గలదానా! జంఘాలతికలు మన్మథుని కందంపునల్లకలువలచే చేయం బడిన తూణీరములో యన్నట్లు లున్నవియని భావము,

48. చారులీలాగతే=మనోజ్ఞమగు లీలాగమనంబు గలదానా!

49 నమ్ర...జ్వలే:—నమ్రదిక్పాలసీమంతినీ = నమస్కరించునట్టి దిక్పాల కాంతలయొక్క, కుంతల=ముంగురులయొక్క, స్నిగ్ధ=నునుపుమీఱిన, నీలప్రభా=నల్లని కాంతుల, పుంజ=గుంపులవలన, సంజాత=కలిగిన, దూర్వాంకురాశంక=గఱికపోఁచ లనియెడు సందియము నొందిన, సారంగ = (చందురునిలోనుండు) జింకయొక్క, సం యోగ=కూడికచేత, రింఖత్=ఒప్పుమిగులు, నఖేందు=నఖచంద్రులచే, ఉజ్జ్వలే=ప్రకా శించుదానా! దిక్పాలకకామినులు ప్రణామము సేయునప్పుడు వారికుంతలముల కాంతి పుంజము దేవిచరణంబులపైఁబర్వఁగా నది గాంచి లీలాసారంగము పచ్చికగఱికపోఁచ లని శంకించి చరణముల నాకుటకు రాఁగా నా సారంగము చంద్రునిలోని సారంగమనియు నది రాఁగా దానితోఁ గదలివచ్చిన చందురుని బోలె నఖంబులొప్పుచున్నవనియు భావము.

50. ప్రోజ్జ్వలే=కడునందమగు కాంతిగలదానా!

51. దేవ.....ద్వయే:—దేవ = దేవతలయు, దేవేశ = దేవపతులయు, దైత్యేశ=దైత్యనాథులయు, యక్షేశ=యక్షనాథులయు, భూతేశ=భూతపతులయు, వాగీశ=సరస్వతీనాథునియు, కోణేశ = మూలలకధిపతు లయినవారలయు, వాయు= మారుతునియు, అగ్ని=అగ్నిదేవునియు, కోటీర=కిరీటములందలి, మాణిక్య=మణులచే, సంఘృష్ట=ఒరయఁబడినదియై, బాలాతపోద్దామ = రేపటియెండవలె మించునట్టి, లాక్షా రస=లత్తుకయొక్క, ఆరుణ్యలక్ష్మీ=ఎఱుపుం బెల్లిదంబున, గృహీత=కమ్మకొనంబడిన, అంఘ్రిపద్మద్వయే=అడుగుందమ్ములదోయిగలదానా!

52 అద్వయే=సాటిలేనిదానా!

53. సురుచిరనవరత్నపీఠస్థితే=అందమగునవరత్నసింహాసనంబుననుండెడుదానా!

54. సుస్థితే=చక్కనిదానా! [దానా!

55. శంఖపద్మద్వయోపాశ్రితే=శంఖాదిపద్మనిధులజంటచే నాశ్రయింపఁబడిన

56. ఆశ్రితే 57. దేవీదుర్గావటక్షేత్రపాలైర్యుతే 58. మత్తమాతంగకన్యాసమూహాన్వితే 59. భైరవైరష్టభిర్వేష్టితే 60. దేవీవామాదిభిస్సంశ్రితే 61. లక్ష్మ్యాదిశక్త్యష్టకాసేవితే 62 భైరవీ సంవృతే 63. పంచబాణేన రత్యాచ సంభావితే. 64. ప్రీతశక్త్యా వసంతేనచానందితే 65. భక్తిభాజాం పరంశ్రేయసే కల్పసే 66. ఛందసాం ఓజసే భ్రాజసే 67 యోగి

56, ఆశ్రితే=భక్తులాశ్రయించియుండుదానా!

57. దేవీదుర్గావటక్షేత్రపాలైః=దుర్గాదేవితో, వటవృక్షముతో, క్షేత్రపాలకులతో, యుతే=కూడినదానా!

58. మత్తమాతంగకన్యాసమూహాన్వితే=యౌవనమదమునం బొదలుమతంగముని కన్యకలగుంపులు బలసికొని యుండుదానా!

59. అష్టభిః భైరవైః = ఎనమండ్రు భైరవులచే, వేష్టితే = పరివేష్టింపఁబడిన దానా!

ఉన్మత్తుఁడు, కపాలుఁడు, భీషణుఁడు, డమరుభాస్కరుఁడు, రవిభక్షకుఁడు, కాలుఁడు, చండుఁడు, మహోన్మథానుఁడు, అనువారు భైరవు లెనమండ్రుగురు.

60. దేవివామాదిభిః=వామాదేవిప్రముఖులచే, సంశ్రితే=ఆశ్రయింపంబడినదానా!

61. లక్ష్మ్యా...... సేవితే=లక్ష్మ్యాది = లక్ష్మీప్రముఖులగు, శక్త్యష్టక= ఎనమండ్రుగురుశక్తులచేత=ఆసేవితే = సేవింపబడుచుండుదానా! లక్ష్మి, చాముండి, బ్రాహ్మి, మాహేశ్వరి, కౌమారి, వైష్ణవి, వారాహి, మాహేంద్రి అనువారు ఎనమండ్రుగురు శక్తులు.

62. భైరవీసంవృతే=భైరవీదేవతలచేఁ జుట్టుకొనంబడినదానా,

63 పంచబాణేన=మన్మథుని చేతను, రత్యాచ=రతీదేవిచేతను, సంభావితే=గౌరవింపంబడినదానా!

64. ప్రీతశక్త్యా = ఇష్టపడినశక్తిగలవాఁడగు, వసంతేనచ=వసంతునిచేత, ఆనందితే=సంతసింపబడినదానా!

65. భక్తిభాజాం=భక్తిగలవారలకు, పరం=మిగుల, శ్రేయసే = మేలుకొఱకు, కల్పసే=వలంతివయ్యెదవు.

66. ఛందసాం=వేదముల, ఓజసే=ప్రకాశమునకు, భ్రాజసే=బ్రకాశించెదవు.

67. యోగినాం=తపస్వులయొక్క, మానసే=మానసమందు, ధ్యాయసే=ధ్యానింపంబడియెదవు.

సామమానసే ధ్యాయసే 68. గీతవిద్యానుయోగాతితృష్ణేన కృష్ణేన సంపూజ్యసే 69 విశ్వహృద్యేన గద్యేన పద్యేన విద్యాధరైర్గీయసే. 70. యక్షగంధర్వసిద్ధాంగనామండలైర్మండితే 71 సర్వసౌభాగ్యవాంఛావతీభిర్వధూభిస్సురాణాం సమారాధ్యసే 72 సర్వవిద్యావిశేషాన్వితం చాటుగాథాసముచ్చారణాకంఠ ముల్లోలసద్వర్ణరేఖాన్వితం కోమలం శ్యామలోదారపక్షద్వయం తుండశోభాతిదూరీభవత్కింశుకాభం శుకం లాలయంతీమివ క్రీడసే 73 పాణిపద్మద్వయేనాపరేణాక్షమాలాగుణం స్ఫాటికం జ్ఞానసారాత్మకం పుస్త

---

68. గీతవిద్యానుయోగాతితృష్ణేన=గానవిద్యానుబంధమునం దనిచేఁడని, కృష్ణేన=కృష్ణునిచేత, సంపూజ్యసే=బాగుగఁ బూజింపంబడియెదవు

69. విద్యాధరైః = విద్యాధరులచేత, విశ్వహృద్యేన=ప్రపంచమునకు మనోజ్ఞమగు, గద్యేన=గద్యముచేతను, పద్యేన=శ్లోకముచేతను, గీయసే=గానము సేయఁబడియెదవు.

70 యక్షగంధర్వ సిద్ధాంగనామండలైః= యక్షులయు గంధర్వులయు సిద్ధులయు ముగుదలగుంపులచే. మండితే = అలంకరింపబడినదానా!

71 సర్వసౌభాగ్యవాంఛావతీభిః=సర్వవిధసౌభాగ్యంబుఁగోరెడు, సురాణాం వధూభిః=దేవకామినులచే, సమారాధ్యసే=పూజింపఁబడియెదవు,

72. సర్వవిద్యావిశేషాన్వితం=ఎల్లవిద్యావిశేషములతోఁగూడినదియు, చాటుగాథాసముచ్చారణాకంఠం = చమత్కారపద్యములుచ్చరించుకంఠంబుగలదియు, ఉల్లోలసద్వర్ణరేఖాన్వితం=విశేషించినమంచిరంగులు దేఱురేఖలతో నొప్పునదియు. కోమలం=అందమయినదియు, శ్యామలోదారపక్షద్వయం = శ్యామలవర్ణముగలగొప్ప రెక్కలజంటగలదియు, తుండశోభాతిదూరీభవత్=ముక్కుయొక్క మెఱుంగునకు దూరంబగుచున్న, కింశుకాభం=మోదుగుమొగ్గలనిగ్గు గలదియు నగు, శుకం=చిలుకను, లాలయంతీమివ=బుజ్జగించు నదివోలె, క్రీడసే=విహరించెదవు.

73. అపరేణ=మఱియొక, పాణిపద్మద్వయేన=కేలుఁదమ్మివోయిట, స్ఫాటికం= స్ఫటికమణి నిర్మితమయిన, అక్షమాలాగుణం=జపమాలికసరమును, జ్ఞానసారాత్మకం= జ్ఞానసారమయమగు,పుస్తకం=పుస్తకమును, బిభ్రతీ=తాల్చుచున్నదిగా యేన=ఎవ్వనిచే, సంచింత్యసే = చక్కఁగఁజింతింపంబడియెదవో! తస్య=అట్లుధ్యానము సేయువాని యొక్క, వక్త్రాంతరాత్=వదనమునుండి, గద్యపద్యాత్మికా=గద్యపద్యస్వరూపిణియగు, భారతీ=సరస్వతి, నిస్సరేత్=వెడలును. వీణెయు నొకకేలను శుకంబు నొకకేలను మఱియొకకేలందోయిట స్ఫటికాక్షమాలయుఁ బుస్తకంబును దాల్చియుండునట్లు భావించినవాఁడు మహాకవియగు నని భావము,

కం విద్రప్రతీయేన సంచింత్యసే తస్యపక్ష్మాంతరా ద్గద్యపద్యాత్మికా భారతీనిస్సరే 74, త్వ్య నవాత్వం సనాథాకృతి ర్భావ్యసే సోపి లక్ష్మీసహస్రైః పరిక్రీడతే. 75. కింనసిద్ధ్యేద్వపు శ్శ్యామలం కోమలం చారుచంద్రావచూడాన్వితం ధ్యాయత 76 స్తస్యలీలాసరో వారిధి 77 స్తస్య కేళీవనం నందనం 78 తస్య భద్రాసనం భూతలం 79 తస్యగీర్దేవతా కింకరీ. 80 తస్యవాచాకరీ శ్రీస్స్వయం. 81, సర్వయంత్రాత్మికే 82. సర్వమంత్రాత్మికే 83. సర్వ ముద్రాత్మికే 84 సర్వశక్త్యాత్మికే 85.సర్వవర్ణాత్మికే 86. సర్వరూపే 87. జగన్మాతృకే

---

74 త్వం=నీవు, యేనవా=ఎవ్వరిచేతనైని, సనాథాకృతిః = పెనిమిటితోఁ గూడినయాకారముగలదానవుగా, భావ్యసే=చింతింపంబడితివో! సోపి=అట్లుధ్యానించువాఁడు, లక్ష్మీసహస్రైః=వేనవేలలక్ష్మీదేవీజనముతో, క్రీడతే=క్రీడించును. పెనిమిటితోఁగూడిన యాదేవిని భావించినవాఁడు విష్ణుపదవిని బొందునని భావము.

75 శ్యామలం=చిలుకవంటి పచ్చవన్నెగలదియును, కోమలం=మనోహరమును, చారుచంద్రావచూడాన్వితం=మనోహరుఁడగు చందమామను శిరోభూషణముగఁదాల్చినదియునగు, వపుః=ఆకారమును, ధ్యాయతః=ధ్యానమొనరించువానికి, కింనసిద్ధ్యేత్= ఎది సిద్ధింపదు.

76. తస్య=అట్లుధ్యానించెడువానికి, వారిధిః=సముద్రము, లీలాసరః=క్రీడాసరస్సగును.

77. తస్య=అతనికి, నందనం=నందనవనము, కేళీవనం = క్రీడోద్యానమగును.

78. తస్య=అతనికి, భూతలం=భూస్థలి, భద్రాసనం=భద్రపీఠమగును.

79. తస్య=అతనికి, గీర్దేవతా=సరస్వతి, కింకరీ=దాసురాలగును.

80. తస్య=అతనికి, శ్రీః=లక్ష్మి, స్వయం=తాను, వాచాకరీ=పలుకుబంటగును.

81. సర్వయంత్రాత్మికే=సకలయంత్రస్వరూపిణీ !

82 సర్వమంత్రాత్మికే=సకలమంత్రస్వరూపిణీ !

83. సర్వముద్రాత్మికే=సకలముద్రాస్వరూపిణీ !

84. సర్వశక్త్యాత్మికే=సమస్తశక్తిస్వరూపిణీ !

85. సర్వవర్ణాత్మికే=సమస్తవర్ణస్వరూపిణీ !

86 సర్వరూపే=సకలస్వరూపిణీ !

87. జగన్మాతృకే=లోకములకుందల్లియగుదానా !

88. హేజగన్మాతృకే 89. పాహిమాం 90. పాహిమాం 91. పాహిమాం 92 పాహి.

అని స్తుతించి భక్త్యవనతుండై నిలువంబడియెను.

కాళి. కడుసంతసంబుతో,,

వత్స కళాచంద్ర! నీయొనర్చినసంస్తవంబున కతులామోదంబుం జెందితిం. భవదీయ కవితారసవిశేషంబునకు మానసంబున నలరి మహాకవి యనుబిరుదనామం బొసంగితిని. మదనుగ్రహంబున నిట్టివిశేషంబు నీ కబ్బినందుకు నిదర్శకంబుగ నీ కిది సుత కాళిదాసుండనునామంబు వహింపుము. నీవు కావ్యనాటకాలంకారాదుల నప్థరింప భూమియందవతరించినభారతీదేవివి గాని సామాన్యమనుష్యమాత్రుండవు గావు. ధారాపతి యగుభోజభూపతి భవదీయకవితాసారసర్వస్వం బెఱింగి యపరిమితధనంబు లొసంగుచు నిన్నుం గారవించు. మఱియు భవదీయసుకవితాచాతురికి మెచ్చి విక్రమేంద్రుఁడు దేశాధిపతు లగణితంబు లగుధనసంచయంబులు సమర్పింపంగలరు. కాన నిర్విచారుండవై రాజ్యతంత్రంబు నొప్పరికించి యిప్పుడు కలికాలనష్టం బయియున్న గీర్వాణభాష నుద్ధరింపుము. సుకవితా యద్యస్తి రాజ్యేన కిం,, అన్నట్లు సుకవితావి ర్వృత్తితజీవనోపాయంబుకన్న పట్టాంశవృత్తికి బాసటయై యుండుట సుఖావహంబు గామి నీ వందులకు నియ్యకొనకుము. నీవు జాతిస్మరుండవై యిన్నియుఁ దెలిసి పెక్కులు కార్యంబులు జరుపం బోయెదవు ఇంకను నీయపేక్షితం బెయ్యదియేని నీ వడిగిన వెల్ల నొసంగం గడంగియున్నదానను. మదనుగ్రహంబు వడసినవానికి సర్వంబు సిద్ధించు.

కాళిదాసుఁడు. ఓలోకైకజనని! ఇంతకంటె నాకుం గావలసిన దే మున్నది? అయిన నొక్కటి యడిగెద.

చం. అనుకల మీవు నన్ను సదయాత్మతఁ జూచుచు వైరిసంఘముల్,
పనుపడి చేయునెగ్గులను భవ్యగతిం దొలఁగించి కాచుచున్,
నిను మది నెంచునప్పు డతినిర్భరసత్కరుణాత్మమూర్తివై,
కనఁబడుచు న్నమస్తనరకాంతనతాంఘ్రివిఁ జేయుచుండుమీ !

---

88. హేజగన్మాతృకే=సర్వప్రపంచోత్పత్తికిం గారణరూపముగుప్రకృతిస్వరూపిణీ

89. మాం=నన్ను, పాహి=కావుము.

90. ,, ,,

91. ,, ,,

92. పాహి=కావుము.

కాళి. వత్స! కాళిదాస నీప్రార్థనంబు నంగీకరించితిని. భవదభీష్టార్థంబు సమకూర్ప నిప్పు డిప్పుడు నీకుం గన్పడుచుందును. భక్తజనాపేక్షితప్రదానంబుకన్న నాకుం బ్రియంబు లేదు. సుఖంబున నుండుము.

అని యంతర్హిత యాగునట్లు నిష్క్రాంత యయ్యె.

మదనసేన. కరముసంతసించుచు,,

ప్రాణనాథ! ఈదేవికి నీయందుఁ గలకరుణాతిరేకంబు కడు సంస్తవనీయంబు. ఇట్టి నిన్నుం బతిగాఁ బడసిననాయదృష్టంబె పొగడికొనం దగి యున్నది.

చం. అభినవమన్మథుం డనుచు నంగన లెల్లను మెచ్చురూపముల్,
విభవసముజ్జ్వలం బయినవిశ్రుతి యుం దగునాభిజాత్యముల్,
శుభగతిమీఱువైదుష్యము శుద్ధయశోవిభవంబు నింద్రస,
న్నిభ మగుసంపద ల్వొలయు నిన్ను నలంతుల కాని పొందఁగల్.

ఏను నాతొలిపుట్టువునం జేసినపున్నియం బెట్టిదియో! ఇట్టిసుకవికులావతంసంబు చేపట్టఁ గలిగితిని. మఱియు నీవు సరస్వతీనవావతారుండ వనుటకు సందియంబు లేదు. కానిని మంత్రోపదేశమాత్రంబునన దేవి సాక్షాత్కరించి వరంబు లొసంగునే! అది యటులుంగాక యిట్టిరసాస్పదం బగుసుకుమారార్థపదబంధురం బయినవచనరచనాచాతురి మనుష్యమాత్రుల కుండునే!

చం. అరుణకరప్రసారవికచాంబుజషండనికామనిర్గళ,
ద్వరమకరందబిందుఝరవైఖరిచారుపదావళీమనో,
హర మయి యొప్పునీకవిత నాస వినంగ సుధాబ్ధివీచికల్,
వరుసగఁ బైఁబయిం బరవి వచ్చువిధంబునఁ దోఁచె నాత్మకున్.

ప్రాణనాథ! చిరకాలసంప్రార్థితం బగుచున్నమన్మనోరథంబు నాయర్చించుచుండిన కులదేవతయనుగ్రహంబున నిప్పుడు ఫలియించె.

కాళిదాసుండు, మహోత్సాహంబుతో,,

ఓచంచలలోచనాతిలకమా! వినుము.

చం. సురగరుడోరగప్రముఖశోభనగాత్రలకందరానియీ,
నిరుపమరూపసంపదల నివ్వటిలంగలనిన్ను మన్ననన్,
నరభువనాంబుజాలయను నర్మిలిఁ బెండిలియైతి నింక న,
చ్చెరు వగుజన్మభవ్యఫలసిద్ధి లభించెను నాకు నెచ్చెలీ.

నేపథ్యంబునవైతాళికుండు,,

చం. చెలువపుఁబోవి యామదనసేనను బెండిలియై మహోన్నతిన్,
వెలుఁగుచుఁ గాళిదాసుఁడు మహాకవి నైతి వివేకి నీ,
కులము పవిత్ర మయ్యె సతికోరిక యున్ సఫలంబుచేసె నీ,
జలజసఖుండు దోఁచుఁ దతి చయ్యనఁ దిక్కున మేలుకొంగదే!

వెండియు నేపథ్యంబున వైతాళికుండు,,

చం. అమలిన మైననీయశము చంద్రుఁ బట్టఁగఁ జూచి వెన్నెలై,
యనుకలము న్నృశించు చిపు డంబుజవైరియుఁ గ్రుంకుచున్నవాఁ,
డమరవధూవితానసుమమానమునున్నతిగాత్రి. గూడఁగా,
భరిమ మిపు డొప్పదయ్య! శుభభానుఁడు గొల్వఁగ మేలుకొంగదే!

కాళిదాసుండు. ఓప్రాణేశ్వరీ! దేవిపాదభక్త్యాదిశుభపరంపరలఁ గాలంబు గడచుట యెఱుంగమైతిమి. ఇప్పుడు వేకువ యయ్యె! ఏను శాపోపహతుండనై యుండునప్పుడు కర్మానుష్ఠానంబు సేయక మానుకొన్నందునం బ్రాయశ్చిత్తంబు చేసికొని విశుద్ధిం బొరయవలసియున్నది. ఈనగరోపకంఠంబునం గలపుణ్యనదికిం జని యుపస్నానంబు సల్పి ప్రాచితంబుచేసికొని సూర్యోపస్థానాదులు దీర్చి వైళంబ వచ్చెద. మద్విరహంబున నీవు ఖిన్నతం జెందకుము.

మదనసేన. కాళిదాసుం గౌఁగిలించుకొని,,

చం నిను నెడబాసి యొక్కత్రుటి నీరజనాయకమున్ గణాళికిన్,
మనమున నోర్వఁ జాల నిఁక మానవలోకసుధామయాకృతీ,
స్మరుఁగొనకుంటిసేసిఁ త్రుటికాలము గల్పశతంబు గానగున్,
ఘనశుభకీర్తి రమ్ము వెస కావ్యసుకృత్యము దీర్చి యాసతోన్.

మఱియు నిప్పుడు,,

చం. నిను నెడఁబాయఁ బోవఁ గను నిష్ఠుర మైనవియోగవేదనన్,
మనము మహాంధకారమున మగ్నతఁ జెందినరీతిఁ గాంచెడున్,
త్తను విడి గ్రాఁగ పాగె నొకకష్టము దుర్భర మైన దిప్పుడే,
మునుకొని కల్గఁ బోవు నని మున్మను దోఁచుచునున్న దాత్మకున్.

ఆదియునుం గాక మన్మానసం బనిష్టాశంకి యై యుత్తలంపడియెడిని. కాన నీ వొంటి నేగకుము. ఈభవనంబునకుం గావలియుండురక్షకభటవర్గంబును వెంటఁ దోడ్కొని పొమ్ము. వేగ రమ్ము. నాయందుం గరుణ యుంచి యనుష్ఠానోపాసిత శోభామనోహరం బగునీనగుమొగంబు వైళంబ చూపియుం గాపాడుము.

కాళిదాసుఁడు. ప్రాణవల్లభా! నా కెన్నఁటను దోడు రావలయు నన్నది లేక, ఒంటిగా నీసన్నిధానంబునకొ జేరు నాకిందు దోడొక్కని పోయెదను. కాన నన్నింత యొకచింతచే నిశాంతసమాకులస్వాంతవై యుండకుము. ఓభీరు! నీవొంటి నుండఁగలవే!

మదనసేన. ప్రాణనాథ! ఒంటి యన నేల! శకున యయ్యె. ఇప్పుడె నాప్రియసఖులు గుణమాలినీశశిమాలినులు రారో! అందుకుం జింతింపవలదు.

కాళిదాసుఁడు. ప్రాణవల్లభా అట్లయిన నరే! ఏఁగిపోయి వచ్చెద.

అని నిష్క్రాంతుం డయ్యె.

మదనసేన. కొన్ని యడుగులు వెనువెంటం జని. నేపథ్యమునకు దృష్టులు నిగుడించి,,

ఆ! ఏమి యిది! ఇప్పుడు మూఁడవయామంబు ప్రవృత్తం బగుచున్న దని తారకంబు గాంచినం దెలిసె. వైతాళికులు శకున యయ్యె నని పల్కిరి. నాప్రాణనాథుని నన్ను నెడబాప నెవ్వఁడో యిక్రూరుం డిట్టినికృతిం గావించెనొకో!

శంకాతంకంబులతో,,

శకున యయ్యెనేని దీపములకాంతి తగ్గదా! అట్లు గానంబడదే: దూరాలోచన నేయకయ పతిం బంపితిని. మానసంబు కలఁగుచున్నది. ఏమి సేయుదు! మానసంబున దేవియేని యొకసుప్రియంబు గల్గంబోవు నని తోఁచెడిని.

ఎదుటికి దృష్టులు నిగుడించి భయసంభ్రమంబులతో,,

నావిద్యాగురు వనుచుఁ దలంచిన గౌతముండు వాఁడియొక్కరునితో నిమ్మెడకుం జనుదెంచుచున్నవాఁడు. కట్టా! ఇతండు నాపయిఁ బ్రేమం బుంచి తొలుత నత్రమంబు నీయం బూనినవాఁడు. ఇప్పుడు నేఁ డేసి యహితంబు సేయుటకే చనుదెంచుచున్నాఁడని తోఁచెడిని. కాదేని యిప్పుడిట్లేల నచ్చెదంచు నే నిట్టియెడ నుండుట యుచితంబుగాదు. దక్షాలకుంజనియెద. భవనరక్షకభటవర్గంబును లేదు. ఆశ్వక్షత్రునితోఁ జనియె. ఆహా! యొకనిమిషంబులోనన దురతిపాత్యం బగునట్టి యనర్థము సంభవించినయది!

అని వెనుకంజ యిడుచుఁ ద్వరితతరంబుగఁ జనుచున్నది,,

యవనభటసహితుండై గౌతముఁడు ప్రవేశించె.

గౌతముఁడు. ఓమదనసేనా! పోకుము పోకుము. ఇంకఁ దప్పించుకొన నీకుం దరంబుగాదు. ఇది నిశీథసమయంబు. నీ వీకేళీగృహంబునం బ్రవేశించుటకు ముందఱ గూఢగతి నేనీకేళీమందిరంబుం జొచ్చియుండి యిందు జరిగినవృత్తాంతంబు చూచుచు

నీ నాయకుని నిన్ను విడబాసి యన్నకాలింపు గహనాంత ర్గతైకాకినిం జేసి యీశ్వరేచ్ఛ మెయి నాకని వెలువడిచితిని. ఈతిఁ దుఃఖములు నాకుఁ గాకుండ దైవమ్ముగా నుండె రాబో ద్ఘటించిన నీపతి వెదకిం జనినన్ను వంటరంబున నీడ్చుకొని విమ్మయియాల్సితోఁ జేసుకొని నిన్నుహారింపఁ నిడ నన్ను వెంచినాఁడు. నిన్ను బజాభా గ్యనం గడిపొన్న నేను నాగొని తెచ్చినయం దింపదలం నెక్కి నాయం దెక్కిం జనినాఁ ఏలికే మేలును. ఉన్నాని ము జేసి నన్ను వాపముందు బంకరిక్షత్రఘాతుకుఁ డిక గాత్రిం గానరంబో యిడి.

మదనసేన. స్వయశోకంబుతో, ఆత్మగతముగ,,

కట్టా! నామానసంబునఁ దోఁచినయర్థంబు సత్యంబయ్యె. పతిపాత్రం బయిన యిదుమ వొడమినయది ఏమి సేయుంగలదానను. ఇందాఁక్క్యం జొరబ్బితి నేని యితఁడు నన్నుం బట్టుకొనుట నిస్సంశయంబు. అట్లు గాకుండఁ దలిచినం బదమ్మింపం బూనినదానంబో కాటించితి నేని త్రోఁ దెన్నడేని యీరు నన్నునదా!

అని చింతించుచుండె,,

గౌతముఁడు. ఓసి రాజపుత్రి! యింతవంత నీతోఁ బూనుటకు నవసరంబు లేదు. వెడలుము వెడలుము.

మదనసేన. శోకంబుతో,,

ఓయనాథరక్షకా! ఆశ్రితవాత్సల్యజలధీ! గజేంద్రవరదా! ద్రౌపదీమానపాలా! రుక్మిణీనాథ! నీకంటె నాకు దిక్కెవ్వరున్నారు! ఈదీనురాలు నీవు నాక్రందనం బెరుంగవా యని మిమ్మిరుచున్నదానను.

అని పల్కుచు వెడలుచున్నది.

గౌతముఁడు ఓసుందరీతిలకమా! నా యభీష్టంబు నెఱవేర్చెద వంటి వేని నిన్ను నేన రక్షించెదను. ఇంతటిపనికి గజేంద్రరక్షకునిం దడవ నేల! ఓసి కామినీమణీ! నీయిష్టంబుం దెల్పెద వేని యింద కింకో నాశ్రీకరంబు బహుఫలంబుచి నిన్ను వదలి చనియెదను.

మదనసేన. భయంపడుచు! ఆత్మగతముగ,,

కట్టా! నా కిద్యోగము నుండక చనటయు యిప్పటికి మేలు!

అని త్వరితగతిం జనుచున్నది.

గౌతముఁడు. ఓకాంతామణీ! నేను తుద కొకమాట నీతో విన్నవించెద నోరితిని. నీ విప్పుడు నాకు సంతసముం బ్రియముం నీయం గడంగెదవు. నాకు నీవంటి దుష్ప్రియురాలు గలదా! మందిరి పోయిము. ఏధం బాపోహింపనుము.

సుకాసేన. అడుగులుతడఁబడ రథముకడకుఁ ద్వరితగతిం బోవుచు నిష్క్రాన్తయయ్యె.

గౌతముఁడు. వెనువెంటంజనుచు,,

ఓసీ యవన ! నావచనంబున నీసుందరి రథారూఢ యయ్యె. ఏను నిదె రథం బారోహించెదను. నీ పతివేగంబున నరదం బెక్కి రథ్యంబుల నడుపుము.

యవనభటుఁడు. ఓబాపనయ్యా ! అట్లె యొనర్చెద.

గౌతముఁడు. సంతసంబుతో ,,

ఉ. అంబుజపాణి నాకును స్వహస్తధనం బయి పొల్చె నిప్పుడే,
బింబఫలాధరిం గొనుచు భీతిల కెయ్యెడ కైనఁ బోయి యీ,
యంబుదవేణిఁ గూడుచు సుఖాంబుధిఁ దేలుగు. మధ్యమార్గమం,
గం బరిపంథి యడ్డమయి తోఁచకయుండిన మేలె యయ్యెడిన్.
అని యురువురతో నిష్క్రాంతుండయ్యె.

ఇది కాళిదాసచరిత్రప్రకరణమునందుం

చతుర్థాంకము సంపూర్ణము.

శ్రీరాధాకృష్ణపరబ్రహ్మణేనమః.

శ్రీరస్తు.

శ్రీరస్తు.

కాళిదాసచరిత్రప్రకరణము.

పంచమాంకము.

వీర్యగుప్తుండు ప్రవేశించుచున్నాఁడు.

వీర్యగుప్తుఁడు. ఔర! మదనసేనకుం గల సౌందర్యంబు లోకంబున సందుష్ప్ర వ్యాబోధుల కెవ్వారలకేని యూహింప దగదని యనుకొనియెదను.

ఉ. ఆవనజాక్షి ముద్దుమొగ మక్షిపథంబునఁ దోఁచుటాదిగా,
భావిత మైనశీతకరపార్వణబింబము నింపు గాదు. నా,
భావము దానిచంచలతరాంచలలోచనము ల్గనంగ ని,
చ్ఛాగతిఁ గాంచ దుత్పలనిసర్గవిలాసము లాత్మ మెచ్చఁగన్.

మఱియును.

ఉ. దానిబొమ ల్గనుంగొనిన దర్పకచాప మదెంత కాను పో,
దానికుచ ల్పయోదములతండముల న్నిరసింపఁ జాలు న,
ద్దానిమెడల్ కఠోరశిఖితప్తసువర్ణమనోజ్ఞరేఖయో,
దానికి నీడుగారు పెకతామరసాయతనేత్ర లిద్ధరన్.

అదియునుం గాక ;

చం. రతి సౌందర్యవిలాససంపదల నారాజీవపత్రాక్షి భా,
రతి విద్యానిచయంబులందు సుషమారంభంబున న్జూడ శ్రీ,
సతి యైశ్వర్యకళావిశేషమున నాచంద్రాస్య తా నాశచీ,
సతి యా దానిని జూడకున్న నిఁక నాజన్మం బధన్యం బగున్.

ఇసీ! ఏమిది! ఏను దానితో విద్యావివాదంబున నోడినాఁడను. మఱియు నయ్యిందువదన పెరవానిం బెండిలియయ్యె. ఏ నీవిధి నందరానిపండ్ల కఱ్ఱు సాచుచున్నాఁడ. ఇఁక నాకాకన్యారత్నము లభించునపుట యెక్కడిమాట. శాస్త్రాంతికుండను విప్రుండు ధనలోభంబున నాకుం బ్రియవచనంబులు పెప్పి యానితీధినియందు న న్నలయింపం జేసెడినో! దానియందుం గలయుత్కంఠార్తివిశేషంబునం జేసి యాబాపనయ్య సెప్పినవచనంబుల నమ్మి యాచిమ్మచీఁకటులం బడి కడు నలయుచుఁ గడగళితం బయిన

పతనంబు నన్వేషించుచాడ్పున వీథులవెంట వెదకుచున్నాఁడను. ఆకన్యకారత్నం బియ్యెడ నొకసునాయని మఱికి నెవ్వెఱయుఁ బొడముక యున్నది. విధి యనుకూలం బగు నేని యభిమతార్థంబు సన్యద్వీపమునుండి యైనను గొనితెచ్చి కాకతాళీయంబుగతిం జేర్పకపోదు. ఇట్టులేకదా! తొలుత నీరాజపుత్రితో విద్యావివాదంబు సేయం గోరి యాయావారికిం జనుదెంచి పురబాహ్యోపవనంబున విడిసియుండి మదనసేనాసందర్శనం బున నిచ్చ వొడమి యున్నవాఁడ నగుటం జేసి యుత్కంఠితం బయినచిత్తంబునకు విం చుక వినోదంబు గల్పించుకొన నొంటరినై యా యారామసీమం జెలువారుచారుతరత రుపికరంబుల నిరీక్షించుచు నందుఁ గడుఁదవ్వులకుం జనినవాఁడ చెలికత్తెలతో నయ్యెడకు యదృచ్ఛాసమాగత యయినయారామణీయకనిధిదర్శనంబు నయనంబులకలిమికి ఫలంబుగ సమకూరినయది. ఇమ్మహోత్సవంబు లభించినకతంబున మఱియు నిట్టివి జన్మఫలంబులు సంప్రాప్యంబులు గలుగంబోలును. ప్రాయికంబుగఁ బ్రాహ్మణులపల్కులు కల్లలు గావు. ఎందఱో రాజకుమారులీరాజపుత్రికం గోరి వచ్చినవారలు దానితో వివాదం బున నోటువడి యవమానంబున గోర్చి తమపురంబులకుం జనిరి. ఎవ్విధినైన నీమదన సేనం దోడ్కొనిగాని మదీయపురంబుత్రోవం బట్టం జన దని యావిశ్వవసిష్టులవల నా కుం గలుగుటయుఁ దదనుగుణముగ నీనక్షత్రశాస్త్రవేది సెప్పుటయుంజూడ నభిమతా ర్థసిద్ధి గావచ్చునని యుం దోఁచుచున్నది.

సపారథికంబగురథంబున నారూఢులై గౌతముఁడును మదనసేనయుం బ్రవేశించిరి.

గౌతముఁడు. ఓ ప్రాణవల్లభా! ఏల నీవీయరదంబున నొకవంక సంకుచితాంగివై నిలువంబడి యుండెదవు? వేడ్కమెయి నాయంకతలంబునం గూరుచుండుము.

చం. సరసిజపాణి నీబిగువుఁజన్నుల నన్నురాగపూరభా,
సురగతిఁ జేర్చి పైకొనవె సుందరి నీనునుమోవిపానకం,
బరయుఁగఁ గ్రోలకున్న నిఁక నంగము నిల్వదు మన్మథాగ్నిని,
ష్ఛరతరకీలల న్దగిలి భస్మముగాఁగల దాదరింపుమా.

మదనసేన. శోకంబుతో,,

గురువరా! ఈబుద్ధి మీ కుండం జనదు. ఏను మీకు సుతాసమానను. శిష్యను. మఱియు మీయింట దాస్యంబు సేయంగలకింకరిని. అట్టికార్యంబుల నియోగించి నన్నుం బావనతరపదవీపరిచ్యుతం గాకయుండునట్లు సేయుఁడు. ఇట్టి తుచ్ఛసుఖంబులు మీపాలపైతేనియ లని మీర లెఱుంగరా! దయయుంచి నన్ను విడిచిపుచ్చుఁడు.

వీర్యగుప్తుఁడు. చెవియొగ్గి విని,,

ఆ! ఈమనోహరరూపంబున నెవ్వఁడో తనకు గూర్చినాని [illegible] వివహ రించి, దానిం బలాత్కరించుచుండ గూడదని [illegible] చెప్పనా [illegible] చేయునది లేక శోకభారాక్రాంతయై [illegible] ప్రతిధ్వనించుచున్నది. ఇది [illegible] కాంతకు ప్రాణసమానుండు [illegible] మాటలాడెదరు. [illegible]! ఆలకింపుఁడు.

స్త్రీప్రతిధ్వనియించి,,

ఎవ్వరో నాసకేల! గౌతముండు [illegible] మదనసేన యందనురక్తుండని [illegible]. [illegible] గౌతమమదనసేన [illegible] చున్నది. మదనసేనయే యయ్యోనని నాతపంబు పండె. బాగుగ నాలకించి నేనును కార్యంబునకుం గడంగెదను.

అని గౌతమాదుల కభిముఖుండుగ నడుచుచున్నాఁడు.

గౌతముఁడు. ఓసుందరీతిలకమా! ఈమాట లెల్ల వినుము.

కం. ఓమదనసేన వినుమా। రామామణి పిన్న నాఁటినుండి యయితి వో,
భామిని బహుకాలముగా। నే వెదకి తహతహ పడంగ నీ వెలుఁగవో.

వీర్యగుప్తుఁడు. సంతసంబుతో,,

ఏఁజింతించినయర్థంబు నిర్ధారితం బయ్యె. వీఁడు గౌతముఁడె! మదనసేన నప హరించుకొనిపోవుట నిక్కంబు. వీనిం బట్టి బంధించి ఈనాకీర్తి [illegible] గొందును.

నిరూపించిచూచి,,

ఇది ఏతదభిప్రేతం బగునదదంబు నాకసిద్ధమాయెతం బయినయది. [illegible] బుద్ధి [illegible] దినపురమున కార్యహాని యగును. [illegible] కోలాహలంబు గలుగకీకయు తొలుత సారథిం దునిమి గౌతమునిం బట్టి బంధింపవలయు. గౌతముఁడును సారథియుఁ దమలో కంబై యున్నారు. వీరల కెఱుకపడక రథం బెక్కిన నాయుద్దిష్టకార్యంబు సాధించు కొనుట సుకరము.

అని నాట్యంబున రథం బెక్కి గనచే సారథి నడచుచున్నాఁడు..

యవనుఁడు. అయ్యయ్యో చచ్చితినిగదా ఏ భూమిపయిం బడుచున్నాఁడ.

అని పగ్గంబులు వదలి. ప్రవాహ [illegible] నక్షీణయించుచుఁ [illegible]
సిపాయి తుంపెయ్య.

మదనసేన. సంతసంబుతో,,

నా వేఁడుకొనిన దీనాలాపంబు లాలకించి యా పాంచాలీమానరక్షకుండు వీరల రక్షింప నేతెంచెనో.

సకరుణముగ,,

ఓదయాసింధూ ! యీ బ్రహ్మబంధువును బ్రాణంబులు దీయకుము.

వీర్యగుప్తుఁడు. ఆశ్చర్యపడుచు,,

ఓకనకాంగీ ! నీ కింతవిప్రియంబు గావించినవాఁ డయ్యును వీనిం జంపవల దంటివి. నీదయారసంబునకు మెచ్చుకొంటిని. నీకొకవరంబీఁదలంచినాఁడ. ఇట్టిసుగుణ సంపత్తిగలనీయందు నీగర్భకుం డిట్లు కష్టుఁడై ప్రవర్తించెం గాన వీనిం బట్టి శిక్షించెదను.

అని కుప్పించి గౌతముశిసిగం బట్టి ధనుర్జ్యాగుణంబుచేఁ బెడరెక్కలు విఱిచికట్టి,,

ఓగౌతమా ! పూర్వము నే నీరాజకన్యకతో విద్యావివాదంబు సేయుంగడంగి నప్పు డీవు నిక్కృతిమెయి నన్నవమానించి నాకుం బాణిగ్రహీత గావలసినదీనిం దప్పించి తివిగదా ! ఇప్పు డేమి సేయంగలవో చూచెద. ఇది వాగ్వివాదంబు గాదు. వీర్య పారవివాదంబు. నీ విందుం జేయఁగలపని యేమి ? ఇందు నిన్ను వధింపవలయు నన్నది ధావ్యం బయ్యును బ్రాహ్మణుండ వని యీవనజాక్షి కనికరించి యట్లు గావింపకు మని ప్రార్థించియుండు కతంబున నా దారుణవ్యవసాయంబువలన నివృత్తుండ నైతి. ఇదె నిన్ను బంధించితి. ఇఁక నీకు విమోక్షణం బెప్పటికో !

అనిగుడ్లుఱుముచున్నాఁడు.

గౌతముఁడు. ఆత్మగతమున,,

కట్టా ! ఏఁజేసిననిక్కృతికిం జేసేత ఫలం బబ్బినయది. అట్టి కాళికానుగ్రహ పాత్రుని కళత్రంబును దొంగిలి తెచ్చుట యూరక పోవునే ! వీనికి నే నేమియుఁ బ్రతివచనం బొసంగఁజాల.

అనియూరకున్నాఁడు,,

వీర్యగుప్తుఁడు. మదనసేనం గాంచి,,

ఉ. చంచలనేత్రి నీవికచసారసపత్రవిశాలలోలనే,
త్రాంచలలీలఁ గాంచ మది నాస జనించినవాఁడ నుగ్మలీ,
కుంచితనీలముగ్ధశుభ కుంతలసంతతిసుందరంబు గా,
నంచితరీతిఁ గాంచు భవదాస్యసరోరుహ మెత్తి యాసతోఁ.

మదనసేన. సాతంకంబుగ, ఆత్మగతమున.

వీఁడు నన్ను రక్షింపం జనదెంచెనని యనుకొన్నంతనె క్రోధమెంతయు నూహించి శత్రువని మొయ్యె. గౌతముఁడు బ్రాహ్మణుఁడు గాన నుదీర్ణధనుర్విద్యా [illegible] రాజగుణంబు లకు భయంపడుచునతిక్రమింపం జాలక యూరకుండినవాఁడు. ఇతండు నాకు [illegible] వాఁడు గాఁడు. ఏమి సేయుదు.

ఆశ్వాసంబుతో,,

నామనస్సునకు సమాధానంబు కలదు ; వీఁడు [illegible] నాకు బుద్ధిమై కుత్సితంపుంబనులకుం జొరఁడు. గంభీరుఁడై ప్రవర్తించు. [illegible] దప్పించుకొనవచ్చు నని తోఁచెడిని. ఇప్పటికి సముచితముగ బోంకిన నితఁడు నన్నుఁ దాఁకకుండం జేసికొనియెద. మానభంగంబు [illegible] కొనుటకు బొంకులాడుట దోషావహంబు గాదని ప్రామాణికవచనం [illegible]. మఱియు నితఁడు నావచనంబులు వినకపోఁడు. ఎట్లనిన !

కం. వనజాక్షులయం దాసలు। గనియెట్టియెడ [illegible],
వనజాక్షులవచనంబుల। కును జవదాఁటుదు రదియుగాదు [illegible].

మఱియు,,

కం. రసభావజ్ఞులు మదిలో। [illegible],
ప్రసవంబులు సౌరభగతు। లొందఁగ [illegible].

ప్రకాశముగ,,

ఓవీర్యధుర్యా! నన్నుం జౌర్యమున నపహరించి [illegible] ప్రునిశిక్షించితివి. ఇఁక నేను నీధనమను గాని యితరునిసొత్తు గాను. నాకిప్పటి [illegible] బోనుభయంబుం గూర నావశ్యకంబు లేదు [illegible]. ఈ [illegible] నాథులు తారు చెప్పినమాట మరల్పరు. కాన నిప్పుడు నాయందు సంతసించి కోరిన వరం బొసంగెద నన్నవచనంబు యథార్థంబు గా నావేఁడినయర్థం బంగీకరింపుఁడు. అది యొద్ది యంటిరేని. తడవులంబట్టి యే నొక్క వ్రతంబు నేయం బూనుకొని యున్న దానను. అది యొకవత్సరమునకు సమాప్తింబొందు. అంతదనుక నాయందు [illegible] కులూరం జనదు. ఇదినాకు మీరు కరుణించి యీఁదగునది [illegible]. ఇది యొక [illegible] ప్రతి సమాప్త్యనంతరము [illegible].

వీర్యగుప్తుఁడు. సంతసంబుతో,,

ఓ సుందరీవతంసమా! అల్లయగుం గాత. రాజకన్యకం దోడ్తెచ్చినాఁడ నన్నుయశంబు నాపఁ జాలును.

కం. ఇంటికిని లక్ష్మియై నా। కంటికి దా నమృతవర్తికయుఁ బోలెను పె,
న్నింట ముదంబునఁ దేఁ: గఁ। గంటికి ఫల మనుచు, నిన్నుఁ గనుఁగొనుచుంగన్.

ఓసుందరీ ! ఏను మదీయం బగు కరూశదేశమునకు రథముదోలుచున్నాఁడను.

అని యరదముఁ దోలుకొనుచు నిష్క్రాంతుండయ్యె.

ఇది కాళిదాసచరిత్రప్రకరణమునందుం

పంచమాంకముసమాప్తము.

శ్రీరాధాకృష్ణపరబ్రహ్మణేనమః.

శ్రీరస్తు.

శ్రీరాధాకృష్ణప్రసాదగ్రంథము.

కాళిదాసచరిత్రప్రకరణము.

షష్ఠాంకము.

గుణమాలినియు ధనమాలినియు సంభ్రమంబుతోఁ బ్రవేశించిరి.

గుణమాలిని. ప్రియసఖి ధనమాలిని! ఏమీ యీచింత! మనభర్తృదారిక యగుపద్మసేనకేళీగృహంబున నిశీథసమయంబునందు వైతాళికులు చిత్రమేల్కొలుపు సల్పుచున్నది. గాఢనిద్రాభియోగహతమతులై యుండుక మేల్కొంచి యావైతాళికులు తటి మెలుంగక యిట్లు గావించిరి గాఁబోలు? పూర్వదినంబునం బరిణయకార్యవ్యాపృతులై యుండుటం జేసి యిట్లు జరిగియుండవచ్చును. ఎట్లయినను మనము వైళంబ రాజపుత్రికడకుం జనవలసినవారము గాదే! భర్తృదారిక యస్మదాగమనంబునకుం బ్రతీక్షించుచుండును. మనకును గతయామినియందు నిద్రలేమింజేసి నేఁకును యత్యధిక నిశీథమని తోఁచుచున్నదియో! ఎందుకుఁగాని వైళంబ చనవలయును.

అని ద్రుతతరంబుగఁ జనుచున్నారు.

ధనమాలిని. శ్రమం బభినయించుచు,,

ప్రియసఖి! గుణమాలినీ! మన మెంతవడువెత్తిన నుద్యానమునందలి భర్తృదారిక యుండుకేళీగృహపుమార్గంబు ముగియకున్నది. మనము భర్తృదారికను బాసి యింటికిం జనినకార్యం బుచితంబు గాదు. ఇప్పుడ యింటం దలవాల్చితిమి. అప్పుడ లేచి పరుగెత్తవలసివచ్చె.

గుణమాలిని. ప్రియసఖి! యిట్లు వచ్చునని యెవ్వతెకుఁ దెలియునే!

ముందునకు దృష్టులు నిగుడించి. భయంపడుచు నిలిచి,,

ఓసి! అదె కనుంగొనుము. యమభటుండువోలె నతిభయంకరాకారుం డెవ్వఁడో మరణవేదనకుం బొల్పడి యూర్పులు విడుచుచుఁ గాలుసేతుల నిలకుం దాఁచుచుం బొరలుచున్నాఁడు. సమీపమునకుం జన భయం బగుచున్నది. ఈసంకటదశ్యయందుఁ బోయినంగాని వైళంబ భర్తృదారికకేళీగృహంబునకుం జేరలేము ఏమిసేయునగును?

ధనమాలిని. ప్రియసఖి! భయంపడిన దేటికినా! భర్తృదారిక మనరాక కెంత తహతహపడుచుండునో! ఏమైనను గానిమ్ము పోదము రమ్ము! భర్తృదారికకేళీగృహంబుం బాసిపోవుటంజేసి మన మపరాధులము యగుచున్నారము. ఎవ్వఁడు నేడేవి యొక యప్రియంబు జరిగిన నాకు మాట రాదకే!

గుణమాలిని. ఓసీ ! నీ వేమిచెప్పినను నామనంబునకు ధైర్యంబు గల్గలేదు.

అని మెల్లన నడుగులిడుచు ముందు కొదలువంచి నిరూపించి చూచి.

ఓసీ ! నేఁడు మనభర్తృదారికయుం బత్న్యంతితుండై యుండుగౌతమునిపంచ కంబును రిత్తాకుంజుగయుపవసిరుండు. రథ్యాప్రదీపశిఖాప్రకాశంబువలన బాగుగఁ దెలి యుచున్నదియెడిది. పిసిం గాంచి యీనగరంబునం గలకాంచనాంగు లెల్ల భయంపడు చుండిరి. కేశాంగచ్యుతి నంతోషావహం బయ్యె వీఁడియ్యెడఁ గతోదప్రవాహంబున నిలుపం ద్రెళ్లియుండుటంబట్టి గౌతముఁడు నిష్కృతిమెయి భర్తృదారిక కహితంబుఁ గావించి మధ్యమార్గంబునఁ దననేస్తకానిం గోలుపోయి సంకటపడి యున్నవాఁడను నర్థంబు దోఁచుచున్నది. దీన మనభర్తృదారిక కేదియో యిడుమ సంప్రాప్తం బయ్యె ననుట నిర్ధారితం బయ్యె. వైళంబ పోయి ప్రియసఖిం జూతము రమ్ము.

అని త్వరితతరంబుగఁ బరిక్రమించుచున్నారు.

గుణమాలిని. పురోభాగంబునకు దృష్టులు వఱపి. నెవ్వెఱపడుచు. త్వరతో,,

ఓసీ చూడవే ! వసతలంకృతంబు విశృతంబు లగునుద్యానద్వారకవాటంబుల చేత నిర్ధారితం బగుచున్నది.

ఘనమాలిని. ఓసీ యాంతియు గాదు. కేళీమందిరరక్షకభటు లెవ్వరును గనంబ డరు. ద్వారకవాటంబులును దెఱవంబడియున్నవి. మఱియు నీమందిరంబు విజనం బయిన విధంబునం దోఁచెడిని. ఏమే ! యీకష్టము !

ఉరంబునవమోదుకొనుచు.

గుణమాలిని. ప్రియసఖి ! నీనుడువుపలుకులు వినినంతన నాయంగంబులు విశ్లథంబు లయినయట్లు శార్యక్షమంబు లైప్రసరింపకున్నవి. ఏమిసేయఁగలనే !

ఘనమాలిని. ఎట్లున్నను బోయి చూడవలయుఁగదా! ఇంటం బ్రవేశించిచూత మురా! ఇరువురును మందిరాభ్యంతరంబుం బ్రవేశించుచున్నారు.

గుణమాలిని. కలయఁగనవలోకించి,,

అయ్యయో ! మనభర్తృదారిక గనంబడదే ! కట్టా ! మదనసేనకు; సర్వవిద్యావిశారదకు; శారదాదేవీసమానకు; సకలైశ్వర్యసంపన్నురాలికి; మనప్రియసఖి కిట్టిగతియాపద్దెను?

ఆకాశము లక్ష్యముచేసి,,

ఓ ప్రియసఖీ భర్తృదారికా! ఓ ప్రియసఖీ మదనసేనా! ఓ ప్రియసఖీ యాభినవ మానసలోకరాజా! ఆ! ఎంతపిలిచినను పలుకవేమె?

[illegible],,

ఓసీ! నేనింకేమి సేయంగలనే! హా ప్రియసఖీ! నిన్నెంతయు గాఢముగాం గౌగిలించినదో! ఏ క్రూరకర్మునిచేతం జిక్కుకొంటివో! అక్కటా! నీ వేగతి పట్టితివో! ఆహా నీ వే యిట్టు మగుల వడియుంటివో! ఎవ్వనికంబునం జెక్కితివో! ఏరీతి నోర్చుకొంటివో! ఎవ్వరినెవ్వరింజీరితివో! ఏమని పలికించితివో! ప్రియసఖీ! నిన్నాక్రూరదస్యుండెవ్వండైనం భక్షించెనో ప్రియసఖీ! భర్తృదారికా. ఏమి నీవంటి [illegible] సంప్రాప్తమగుకాలమునకు నిష్ఫలమై యెడబాసిపోతిమిగదే! ఓముగుదా! మమ్ము ప్రియసఖి నిన్నమ్మి యుంటివే! ఏమి కఠినాత్ములమై యిట్టిసమయంబున లేకపోతిమిగదే! నీతండ్రి నిన్నెక్కడనని [illegible] జూడక యుండవలెనే! ఎక్కడయని [illegible] గాంచం బోను దేవి మమ్మెంగాంచి మదనసేనసుఖం బడిగెనేని యే మని సమాధానంగలవార మే! ప్రియసఖి! ప్రియసఖి జగం బంతయు జీర్ణారణ్యం బయ్యెనే! ప్రియసఖీ! నిన్నిట్టు లచింతితోపనత మగు యిట్టుమరణం బాలుచేసి యీగుణమాలిని భూమియందు దీర్ఘ జీవింపవలయునా! ఓదైవమా! కుటిల! యీతపస్వినికి మాధుర్యం బతిగాఁజేసిన కొంతకాలముండ నిప్పుడు మొదటికే మోసము దెచ్చితివి. హా! యీ కాళరాత్రి నాకు వేగంబోదు సుమా! వేగవచ్చునో! నేనెవ్వరి మొగం బెట్లు గాంతు. ఓగుణమాలినీ! నీకు భర్తృదారిక ప్రాణసర్వస్వ మనియాదురే! ఈమాట కల్ల యయ్యెంగదా! నీవు వానిం బాసినను ప్రాణంబులు పోకున్నయవి.

ప్రియసఖి! మదనసేనా!

హా! యింకేల నే గుణమాలిని బ్రతుకవలె! హా! నీనాయకునికతి యెట్లయ్యెనోగదే!

అని మూర్ఛపోయి [illegible]పడియె

భటుండు ప్రవేశించి,,

ఓసి ధనమాలిని! మనభర్తృదారిక యాగుమదనసేనదయితుండైనకళాచంద్రుండు తనప్రాణదయితకుం జెప్పుమని నా కాజ్ఞాపించి పంపినయర్థంబు విని యారాజపుత్రి [illegible] జెప్పుము.

ఉ. మన్ననగుమ్మ పిన్నఁ గడు మోహముచే నెడబాయలేక నేఁ,
దన్నయుఁ గుందు చున్నదికిఁ దక్షిణ వచ్చితిఁ దీక్షమాడ నీ,
ప్రొద్దును దీక్షమై రొయ్యఁగ పాత్రిరో వెండియు వత్తు నన్ననో,
కొద్దిగ రేయి యుండు నని కోమలి నిల్చితిఁ దాన మాడఁగన్.

కం. మానిని నే లే నగుచున్,
మానసమున మదమఁ దక్క మచికితము పదం,
బూనుకొనఁ బోకుమీ యను,
మానింపక వేగ వచ్చి మన్నింతుఁ జెలీ. అని.

ధనమాలిని. సఖి ! సఖి ! యూరటం జెందుము. మనమదనసేనకు భర్త యగు వాఁడు కళాచంద్రుఁడఁట. అతఁడు నదీస్నానార్థంబు నని ప్రొద్దు గల దని యయ్యో దన తడసి యాంగుకుం దనప్రాణసఖిత యుత్తాలంపడకుండఁ బ్రణయసందేశంబుం బంపి యున్నవాఁడు. దీనివలనం గళాచంద్రుండు మూఢవేషమున వచ్చి తనరూపంబు బయల్పఱిచి నైలాళికులవచనంబుల మోసపోయి తనప్రాణవల్లభ యింట నున్న దని యాసందేశ మంపినయర్థంబు సుస్పష్టం బయ్యె. అట్టికళాచంద్రునిం బతిఁ గాఁ బడసి యాసుకుమారాకారునితో సౌఖ్యంబుఁ గూడుటకు లేక యీరాజపుత్రిక యెంత దీనదశం జెందిన యది. కష్టా ! యీతపస్విని కెట్టిచెట్ట యుట్టిపడెనే !

గుణమాలిని. ఆశ్వాసంబుఁగల్పించుకొని.

సఖి! మనప్రియసఖికిం గళాచంద్రుండు బతి యయ్యె నన్నది విన్ననిత్తఱి దరిలేని దుఃఖసాగరంబున మానసంబు మునుంగుచున్నె ! ఆకళాచంద్రుండు కడుసమర్థుం డనియుఁ గరూశదేశాధీశునిమంత్రికుమారుం డనియు విందుము. మనము వైళంబ చని మదనసేన యిర్యోడం గానంబడనివృత్తాంతంబు నతనికి నివేదింతము.

అని ధనమాలినితో లేచి. భటునింజూచి,,

ఆర్య ! కళాచంద్రుం డుండుచోటికి మమ్ముం గ్రక్కునఁ దోడ్కొని పొమ్ము. రాజకన్యకావృత్తాంతం బతని కెఱింగింపవలయు.

భటుఁడు. ఓసి గుణమాలినీ ధనమాలినులార ! రండు పోద మతని కడకు !

అని వారలం దోడ్కొని సత్రప్రాంతంబుం జయ్యె.

ప్రవేశకము.

కళాచంద్రుండు ప్రవేశించి. శోకంబుతో,

ఉ. మానవతీమణిం దలఁచి మానస ముత్కటదుఃఖసాగరా,
నూనవినూత్నపూరమున నోలి మునుంగుచునున్న దక్కటా,
యానలినాయతాక్షి కుటిలాలకలాలితమందహాసల,
క్ష్మీనవకాంత మామొగము మేలిమితో నికఁ జూడఁ గల్గునే !

ఇది యిఁక నీమందభాగ్యునికి కందరానిదియ యనితలంచెదను. నియతముగ విధి యీకళాచంద్రుని గష్టములఁ బెట్టం బూనుకొని యున్నాఁడు.

ఉ. కోరుచునుంటి నేఁ దొలుతఁ గోమలగాత్రిను బెండ్లియాటకున్,
గూరిచి నామనోరథము గూఢముగా విధి యిచ్చె దైవతల్,
ఘోరవియోగతాప భర కుంఠిత వేదన పాలుచేసె. న,
న్నీరహి నేయ నీవియతి కేమి యొనర్చితినో విరోధముల్.

హా! దైవంబు తనకుఁగలకష్టదాననైపుణ్యంబు నాయందుం గాన్పించినవాఁడు.

ఉ. ఆనవమోహనాంగిఁ గనినంతన గాఁగిటఁ జేర్ప లేకనే,
మానసిమూఢభావమున మ్రాన్పడియుంటి నొకింతకాల మా,
మానిని నాకు మూఢదశ మానిచి యేలొ, యిఁక బూనునో
చానను నన్నుఁ బాపె విధి సహ్యమె యేరికి నైన నిట్టిదిల్.

ఇఁక నీకళాచంద్రుని కీలోకయాత్ర యెట్లాగఁ జరుగఁ బోవునో!

ఉ. కంటికి నిద్ర రాదు నృపకన్యకఁ బాసిననాటినుండి నా,
యింటికిఁ బోవఁగా హృదయ మెబ్బిధంబుల సమ్మతింపదు,
త్కంటకితత్వముం గనుచుఁ గాయముఁ దాపముఁ దాళలేదు న,
న్నొంటరిఁ జేసెనే విధి పయోరుహలోచనఁ బాపి క్రూరతన్.

ఇంక నీకళాచంద్రుండు భూతలంబునకు భారభూతుండు గాని మానితజీవుండు గాఁడు.

ఉ. పాపపునాభవం బిపుడు ప్రాప్తఫలంబును గోలుపోయె నా,
తాపపరీతమై తనువు దగ్ధతఁ గాంచుచు నున్న దింతి నన్,
జేపడుజాడ లెవ్వియును జిత్తమున న్స్ఫురియింప వేమికో,

ఆశ్వాసంబుఁజేసికొని ,,

శ్రీపతిపద్దయామహిమచేత శుభంబులె కల్గు నన్నియున్.

మదనసేనప్రియసఖులు గుణమాలినియుఁ ధనమాలినియుఁ నాకడకుం జనుదెంచి రాజకన్యక గానంబడ దని నాకుం దెలిపిన దాదిగ.

కం. పాతాళగుహను బడిన । ట్లాతతగాఢాంధతమస మలమినరీతిన్,
భూతోపహతము మాడ్కిన్ । చేతోగతి ప్రుక్కఁగరము చింతాకులమై.

ఏమనఁ జేయుంగలకార్యంబు దోఁచక మానసేన జననీజనకులం జూడ నొల్లక నాతలిదండ్రులకడకుం బోనిచ్ఛగింపక యాచ్చపలాక్షీమణిని దలంచుచు ననేకదేశంబులు దిరిగి ధారానగరంబుఁ జేరితిని ఈనగరాధిపతి భోజుండు కవిపుంగవులకశ్వాదిక ధనంబు లొసంగుచున్నవాఁడు. ఇతనిసభాస్థలంబునకుం జేరితి నేని సర్వకాలము కవులతో విద్యావినోదంబునం గాలయాపనము సేయుచుండవచ్చు. అట్లయినం బ్రియావిరహవిక్లబం బగుమానసంబునకు వ్యాపారాంతరప్రవణతాబలంబునం గొంత యాప్యాయత గల్గంబోలు.

ఎదుటికి దృష్టులు నిగుడించి. ఆశ్చర్యపడుచు,,

ఔరా ! యీయెదుటం బొడసూపు బాలికావతంసంబు పురహరనయనాగ్నిదగ్ధుండగుమన్మథునికిం గల్పించినసంజీవనౌషధివిశేషనవాంకురంబునాఁ దోఁతెంచుచున్నయది. ఔరా యీసుందరవదనయందం బేమందును ?

చం. నుదుటఁ బవడంపు దీవియ యనుంగుని గారపుఁగావిమోవి,
కుందనపుఁజోకాటపుంగొమరు తళ్కులకాలు మెఱుంగమేను తో,
ఘనపనీలనీరజనిభం బగువాల్గనుదోయి యొప్పు నీ,
యనుపమరూప బాలిక భవాంబుధి కింపిర నాఁగఁ బొల్చెడిన్.

ఈనితంబవతీకులాభరణంబుం గాంచినంతన యిది నాకన్నులకమృతవర్తికయుం బోలె నతులానందంబు సమకూరుచున్నది.

మఱియును.

ఉ. చానను బాసి దుఃఖభరసాగరమందు మునుంగుచుండునా,
మానస మీసుమాస్త్రునసమానజయేందిర బాలికామణిన్,
జూనుపడంగ నాత్మకును సంతరణం బనియెంచి మించి యీ,
మానవతీలలామపయి మక్కువఁ జొక్కుచునున్న దెంతయున్.

ఈకాంచనాంగి తనయొక్క బాల్యమునందు [illegible] నాదిశేషశోభసము హస్తయై చదువుచుండుటం గాంచినచో [illegible] యు నెఱుక విద్యాశాల కరుగుట సువ్యక్తం బయ్యెడిని. ఈచక్కఁదనంబొప్పు యిప్పుడు [illegible]టయు మించిన రాగవిశేషంబుం బుకిక్రొల్పుచున్నయది.

కం. ఈలలిత తాళపత్రముఁ । గేలం ధరియించి రాగ [illegible]గిబాహుం,
లీ [illegible] దనసునగని [illegible] దాచిది చదువుచు [illegible] దోచెఁ.

స్మృతిం[illegible],,

కొన్నిదినంబులకు [illegible] నామనస్సు [illegible]ణంబునకును జరుగుచున్నను [illegible] విధము గాఁబోలు ! అప్పు డేను [illegible] నరుగుచున్నవాఁడ నగుటంజేసియు నాకరకాంగి [illegible] బాగుగ నిరూపింపనయితిగాక యుండె. ఈ [illegible] ననుపుత్రకుగ నేతెంచు చున్నయది. బాల్యంబున నుండుటం జేసి యాంతర [illegible] గాను నసంచిత మనస్క యయి [illegible]. సుకుమారికా జనోచితంబు గాని [illegible] యుండెం బోలు, దీనితో సంభాషించి [illegible] [illegible] త్తంబై యుత్తలంపడుచి త్తంబున కొకించుక తెలిసి నమ్ముకొనియెదంగాక.

ఆని యుపక్రమించుచున్నాఁడు,,

వేశ్యాకన్యయు సఖులను ప్రవేశించుట

సఖులు. ప్రియసఖి యిటు చూడు! [illegible] మూర్తిం దాలిచినమన్మథుండునాఁ బో [illegible] గాంచుచు నీరామణీయకమున కెద [illegible] బుతో నీచెంగటి కేగుదెంచుచున్నవాఁ [illegible] జూడుము. మనకుం గరము గౌరవ్యుండు [illegible] యామహాభాగుని వచనంబులు విని సబహుమానంబుగ [illegible]. [illegible] కొన్నిదినంబులకు ముందు నీబాల క్రీడావిశేషంబుం గాంచి [illegible] విశేషవిభూషితుండు. ఇట్టి మహానీయుం [illegible] శ్రేయంబులెల్ల సమకూరు.

వేశ్యాకన్య. [illegible]

కాళిదాసుండు. కాంచనమాలను జూచి,,

* శ్లో. కా త్వం బాలే,,

వేశ్యాకన్య. వినయంబుతో,,

† శ్లో. కాంచనమాలా !

కాళిదాసుండు. ఆత్మగతమున,,

ఔర ! యిది దీనికిందగినపేరు. దీని నిరవద్యం బగు సౌందర్యంబునకు శోభావహంబుగ విద్యయు నుండుట బంగారమున కామోదం బబ్బుటయు.

ప్రకాశముగ,,

‡ శ్లో. కస్యాః పుత్రీ !

కాంచనమాల. ప్రణయంబుతో,,

§ శ్లో. కంచుకవత్యాః,,

కాళిదాసుండు. ఆత్మగతమున,,

కంచుకవతి భోజభూపతి రాణి యగులీలాదేవికిం బ్రధానసైరంధ్రిపదంబున నుండునది యనియును సమానరూపగుణగణోపేత యనియును విని యున్నాండ. దీని నయవివేకాదులు దానియాత్మజాత యగుటకుం దార్కాణ యయియున్నది.

ప్రకాశముగ,,

¶ శ్లో. కిం తే హస్తే,,

కాంచనమాల ముఖవికాసంబుతో,,

|| శ్లో. తాళపత్రం,,

కాళిదాసుండు. ఆత్మగతమున,,

ఔర ! దీనిప్రత్యుక్తిమాధుర్యంబు కర మభినందనీయంబై యొప్పుచున్నది.

ప్రకాశముగ,,

---

* టీ. బాలే = ఓపడుచా ! త్వం = నీవు, కా = ఎవ్వతెవు ?

† టీ. కాంచనమాలా = కాంచనమాలయనుదానను.

‡ టీ. కస్యాః = ఎవ్వతెకు, పుత్రీ = కూంతురవు.

§ టీ. కంచుకవత్యాః = కంచుకవతియనుదానికూంతురను.

¶ టీ. తే = నీయొక్క, హస్తే = చేతియందుండునది, కిం = ఏమి ?

|| టీ. తాళపత్రం = నాచేతనుండునది తాటాకు.

* శ్లో. కా వా రే ఖా.

కాంచనమాల సుందరాంగునితో,,

† శ్లో. కా ఖా గా ఘా.

కాళిదాసుఁడు. శ్లాఘించుచు,,

ఔరా! అతివిస్మయనీయం బగునీ బాలభావంబె యిట్టు లాలోకనీయంబై యుండ దీని నభినవతారుణ్యవిలాసం బింతకంటె నెంతో మనోహరంబై యుండునో!

ఉ. బంగరుతీవె యందు నవపల్లవ ముద్భవమౌట చిత్ర మా,
సంగతిఁ గాంచి తేఁటి యదియు సారసుధారస మొల్కఁ బల్కుటం.
బుం గలిగింపకున్న యిఁకఁ బుష్పసముద్గమకాల మయ్యెనే,
నిం గలుగంగఁ జో ఫలనివృత్తి యొకట్టిదొ తెల్ప దాత్మకున్.

అని కాంచనమాలం గాంచి నవ్వుచు,,

ఓకులుకులాడీ! యిప్పు డీక.

చం. కులుకులు గుత్తపుగుబ్బచన్నుఁగవలోఁ గ్రొవ్విల్లుచు మైఁదీఁగతో,
నలఘుశ్రోణిభరాలసం బగుకరంబందఁ ప్రయాసంబుతో,
లలితోదారవిలాసలాలసకళాలాలిత్యమై చిత్రితో,
విలసన్మాత్మవయోవిలాస వగుచున్ వేడ్కల్ దగం జేయవే!

కాంచనమాల. స్మితముఁ గావించుచు. ఆత్మగతమున,

---

* టీ. రేఖా=గీత, కా వా=ఏమి? ఈగీతయేమియను ప్రశ్న.

† టీ. కాఖాగాఘా := కాఖాగాఘాలు.

ఈకాంచనమాల నవసేలనీరజాక్షంబు లగువాలుంగన్నులను ఎటువంటివారినైనను మోహింపఁజేయఁగలది యని కవి వర్ణించుట వలనను ఆ సుందరాంగుఁ డగు పురుషునిం గాంచి విస్మయంపడుటవలనను ఇట్టిగుణములకుఁ బ్రాపించు తారుణ్యప్రాదుర్భావ పూర్వకాలికం బయినపదిసంవత్సరముల ప్రాయము గలది యని విన్నయింపవలసియున్నది. అప్పటికి కాఖాగాఘాలు పఠించుచుండుట వయస్సునకుం దగినది గా ననవచ్చు. మఱియుం గవి యడిగినశ్లోకసమస్యలకు శ్లోకరూపము గా [illegible] నొసంగుటం జేసి విద్యాకళావిచక్షణ యనియుం దెలియుచున్నది. కాన నిచట కా ఖా గా ఘా అని విశేషాకారమునఁ బల్కి నందుకు నక్షరసామాన్యతాప్రతీతియే భావ్యము సామాన్యమును విశేషముచేత బల్కుట యార్యోక్తుల విదిత మగుచున్నది. భక్తమందారుఁడు అనుచోట వృక్షవిశేషమును చెప్పుటకు సామాన్యమగుకల్పవృక్ష మని తాత్పర్యము గదా!

ఈ [illegible] మాల [illegible] ప్రాపుచేతం బరుచున్నది.

ఈతని [illegible] మరుగున కరిగెదను.

[illegible] మాటునకు జనుట [illegible] ప్రాఙ్గింతమా రెద్యో.

[illegible] దొరలగో,,

ఏమే యీచిత్రము? ఈ [illegible] గ్రుంగు మనసఖి యభినవయౌవనాగమంబు గల్గి గిన [illegible] దలంచుచుం దదనురూపంబు లగువచనంబులు [illegible] సమారూఢయౌవన యగుచు [illegible] దేవివిధంబునం బొలుపారుచున్నది. ఇట్టిమాహాత్మ్యంబు గలవాడు కళాచంద్రుండ యౌ [illegible]. అతండె యీ యోగ్యుండు [illegible] భాగ్యంబు పండినయదియ.

నేపథ్యంబునందొకింజూచి,,

ఓసి! ప్రియసఖి! కాంచనమాలా! ఏలనే యిట్లు సిగ్గుపడియెదవు? ఎప్పటికైన నిట్లు గావలసినదానవేగదా! అమ్మహాతిశయం బిప్పుడు సమకూరి యిమ్మహాప్రభుసాభినంద నీయం బగుటకు మహాముదంబు నందుచు నిట్టిమేలు సమకూరిచినయామహాకళికిం గృతజ్ఞతాసంసూచనం బొనర్పక మామాటునకుం జనుట పాడియే. అట్లు పోవం జనదు. ఇదిసిపీడ్కొని [illegible] జనవలయుం గాదే! కదికదకు రమ్ము.

అని చేతులు పట్టి తిగుచుచున్నారు.

అభినవయౌవనముతో లజ్జావనతాననయై కాంచనమాల ప్రవేశించి,,

ఓసి సఖులార యేమతిశయంబుం గాంచి మీరలిట్లు నన్నుగడు వెట్టం గడంగితిరి?

సఖులు. ఓసి ప్రియసఖి! నీ వెఱుంగవే? నేమతిశయంబు వొడసూపినది యెఱుంగవా?

కాంచనమాల. తన్నుదా గలయం గాంచుకొని. ఆత్మగతమున,,

ఉ. చిత్ర మిదేమి నాశ్రవణసీమలకుం జనె నేత్రపద్మముల్,
గాత్రము పీనసారెకని కాంతులనై మదిం గోర్కి గల్గె నే,
మాత్రము గానరాని గతి సఖ్యము నాఁగుగ నారు దోఁచెడిన్,
మాత్రన భార మయ్యెం గటిమండలి సిగ్గును నిగ్గుదేరెడిన్.

ఇట్టియభినవతారుణ్యకళావిశేషంబు వొడముటకు ఫలంబుగ,,

కం. సుభగవయోవిలాసుం డతిశోభనగాత్రుం డుదారకాంతి యౌ,
యభినవమన్మథుండు నను నాదర మారంగం జెట్టపట్టి నా,

యభిమతసిద్ధిఁ గూరిచి సుఖాంబుధివీచికలందుఁ దేల్చనే,
శుభగతి సౌభవంబును విశుద్ధతఁ జెంది కృతార్థతం దగన్.

సఖులు. ఒండొరులతో,,

ఓసి! యీకవికులకుంజరుండు కొన్నిదినములకు ముందు మనసఖి డాఁగిలిమూఁత లాడంగఁ డంగి యందు కనుపడకపోవుటం జేసి ఖేదంబుంగొన నాసొంపు వర్ణించి చెప్పుల పండువు సల్పినవాఁడు. ఈరసికవరునకు గాంచనమాల నొసఁగ నిబంధనంబుం గావింపంజనును.

కళాచంద్రునిం గాంచి,,

ఓసరసకులావతంసమా! నీవు కొన్నిదినంబులకుముందుఁ గార్యాంతరవ్యాపృతుండవు వోలెఁ ద్వరితగతి వేశ్యవాటికం జనుచుంటివి. అప్పుడు మాప్రియవయస్య తన యీడుబాలికామణులు డాఁగిలిమూఁత లాడుచుండుటకు సంతసంపడుచుఁ దాను నాయాటలాడం గోర్కి వొడిమి వారలం దరిసిన వద్దాని దమతోఁ జేర్చుకొనక తమతెగనుండి వెలువతిచినం గాంచనమాల యందుఁ గడు ఖిన్నయై యేడ్చుచుం దనతల్లికిం జెప్పఁగా నది యందుకుం గతంబు విచారించి తనూజాత యాత్మీయాసదృశాభిరూప్యద్యోతకంబులగు వచనంబులు కొన్ని ముకుదరింబునం జేసి వానిభావంబెఱుంగక పల్కిన నందు కలయుచు నల్లేడుచుచున్న దానిం బలుమాఱు ముద్దుగొనుచు నవ్వుచుండఁగా నందుకు మతికొండుఱు సవయస్య లబ్బురంపడుచు నయ్యెడకుం దత్కాలసమాగతుండవు నగునిన్నుం గాంచి నీరూపగాంభీర్యాదుల కలరుచు నీతో మాటలాడం గోరి ప్రియవయస్యవృత్తంబు నెపంబు గావించుకొని నిన్నుం జేరి యోభాగ్యా! యీ యబ్బురంబుం గాంచితివా! యీ బాలిక యేడుచనేడ్వ దీనితల్లి నవ్వుచు ముద్దుగొను చున్నది. ఇదియేమి? యని యడిగిరి. అందు కీట్లంటివి.

* శ్లో. న మాతుం శక్యం మే నయనయుగ మాళీకరతలైః,
తనుజ్యోత్స్నా నేయం ఘటయతి గాఢాంధతమసం,

సవయస్యలు తామాడుడాఁగిలిమూఁతలాటలకు రానీక దొంగిన ఖిన్నురాలైన బాలిక తనతల్లితో వారలు తన్ను వారియాటలలోఁ జేర్చుకొనమికిం గారణములు వచించుచు నేడుచుచున్నది.

టీ. * పుత్రివచనము. హేజనని = ఓతల్లీ! మే = నాయొక్క, నయన యుగం = కన్నుదోయి, ఆళీకరతలైః = చెలికత్తెలహస్తతలములచేత, మాతుం = మూ

సఖీనా మాహ్వాతిం విరచయతి సౌరభ్య మితి తాం,
రుదంతీం తన్మాతా హసితవదనా చుంబతి ముహుః.

మితియొనర్చుటకు, నశక్యం = సాధ్యముగాదు. ఓయమ్మా! నాకన్నులు చెలికత్తె యలచేరలకొలతకు మీఱియుండుటచేతఁ గన్నులు మూయించుకొనువారి తెగలోఁ జేర్చుకొనరని యనుచున్నది. కొందఱు దాఁచుకొనునప్పుడు వారిని వెదకి పట్టవలసి నవారిని మఱికొందఱు కన్నులు మూయుచు డాఁగనిచ్చినవారు డాఁగినవెంటనే కన్నులు తెఱచెదరనుటయును గరతలముచేతనే కన్నులు మూయవలయునన్నదియు లౌకికక్రీడావిశేషపరాయణులకు సుప్రసిద్ధము. కన్నులు పూర్ణముగ మూయనిచో డాఁగి కొనువారు కనఁబడుదురు. మూసియుం బ్రయోజనముండదు. దీనికన్నులు చేరల కెక్కువయై యున్నవి కావునఁ గన్నులు మూయునది తా మూయననుచున్నది. సేయంతను జ్యోత్స్నా = శరీరచ్ఛాయాచంద్రిక, గాఢాంధతమసం = దట్టమగునంధ కారమును, విఘటయతి = చెదరఁగొట్టుచున్నది. ఇతరులకుం దెలియఁబడకుండ నంధ కారావృత మగుస్థలంబున డాఁగెదని వెన్నెలవంటిశరీరకాంతి యాచోటియంధకారం బును రూపుమాపి యందఱకు నన్నుం దెలియునట్లు సేయుచున్నది. కాన డాఁగికొను వారు వైళంబ పట్టువడుదానిని జేర్పంజన దని తమ తెగ కవమానము రాకుండం గాఁచి కొనుటకుం గడంగి తన్నుం జేర్చుకొనుటకు సమ్మతింపరు. అని యనుచున్నది. కడు దవ్వులకుం జని డాఁగికొనవచ్చునే యన్నచో:— సౌరభ్యం = దేహమునంగలపరి మళము, సఖీనాం = చెలికత్తెలకు, ఆహ్వాతిం=పిలుపును, విరచయతి=చేయుచున్నది. పద్మినిజాతికాంతకు దేహమందు దివ్యపరిమళ ముండును గాన నీబాలికయు నాజాతి లోఁ జేరినది యగుటం జేసి పుట్టి సౌరభము శరీరమం దున్నది. ఇది పోయినమార్గమున సౌరభము గ్రమ్ముకొనుకారణముచేత దానిని నిరూపించి సఖు లక్రమమునం బట్టు కొందురు. ఎంతదవ్వుల కఱిగినను మార్గమున మూఁగిన సౌరభము కాంచనమాల యూ. పై పునకుం జనియె, రండు పట్టుకొనుండు అని తెలుపుచున్నది కానను డాఁగికొను వారలును తమ తెగలోఁ జేర్చుకొనరు అని జననితోఁ జెప్పుచున్నది. ఇతి = అని, రుదంతీం తాం=ఏడ్చుచుచుండునట్టిదానిని, తన్మాతా=దానితల్లి, హసితవదనా=నవ్వుదేఱు మోముగలదై, ముహుః=సారెకు, చుంబతి=ముద్దుకొనుచున్నది. తాను స్త్రీరత్న మగుటంజేసి తనకన్నులు చేరలకెక్కువయై యుంట కడు సౌందర్యవతి యగుటకుం దార్కాణ యని యెఱుంగక ముగుద యగుటంజేసి యిది యాటలాడుటకు లేక పోయెనే యని ఖేదపడుచున్న దే యేమి దీని మౌగ్ధ్యమని తల్లి దానిని దానియొక్క పల్కువకు ముద్దుకొనుచున్నది. ఇట్లే తక్కినరెండు నూహించునది.

అని వచించి యభీష్టకార్యంబు సాధింపం బోతివి. అది విని యీకాంచనమాల తల్లి కడు సంతసించుచు నిట్టిరసికకులావతంసంబునను రాగంబు వడసినం గదా యీ కాంచనమాలరూపరేఖాదులు సార్థంబు లగును ఇతనియుక్తిమాధుర్యంబు కరం బరుదై తోఁచుచున్నయది. ఇంతదనుక నీయతిలోభనీయాకృతికిం దగినవాఁడు రసికవతంసుండుపలబ్ధుం డగునా! యని చింతం గూరుచుండునాకు మానసంబునం గలిగియుండు నాకులభావం బిప్పుడు నివర్తించినయది. ఇట్టిసరసాగ్రేసరుఁడు తనకు రూపౌదార్యాది గుణంబులఁ దద్దయు నర్హ యగుముద్దుగుమ్మ లబ్బంగ నమరాగపూరితాంతరంగులు గాక పోరు ఊహింపనిమ్మా చింత దీని కభినవయౌవనంబు సంప్రాప్తం బయినయనంతరము గదా సంభవలయు. అందు కింకను రెండు మూఁడు వత్సరంబులు గడవవలసియున్నవి. ఆకాలమునకుం జూచుకొందము. అని యిట్లు చెప్పుకొనుచుం దనకూఁతు నూరడించె. ఓకవికులావతంసమా భవదనుగ్రహంబున నాయతిశయము సయితమిప్పుడ సమకూరిన యది. దానికి ఫలంబుగ మాప్రియసఖియం దనురాగంబుం గైకొని కంచుకిప్రార్థనం బంగీకరించి తదీయమందిరంబును భవదీయపాదకమలరజః పరిపూతంబు గావింపుము.

కాళిదాసుఁడు. ఓకాంతాతిలకంబులార! మీయనుకూలవచనంబు సంతసం బందితిని. అనాఁడు భువనేశ్వరీపాదవందనాభిరక్తి వైరంబ ననుచున్నవాఁడం గాన బాగుగ నిరూపింప నవసరపడకపోయె. ఆబాలికావతంసంబై యుండి యని నిర్ధారణ సేయంజాలక సంశయాక్రాంతమానసుండనై యుంటిని రూపరేఖావిలాసంబులం బరిస్ఫురసమానభావంబునం బరగుబాలికామణు లెందఱో యుందురుగదా! ఆబాలికావతంసంబె యిది యగుటవలన నాకుం బరమానందంబు సమకూరె. దీనితల్లి యంచుకవతి దీని ముద్దుగొనుచున్నాతిరయేనా! వాచికవినయాదిగుణంబులకుం గడుసంతసించినాఁడ

నేపథ్యంబునం గలకలంబు గల్గఁగా,,

కాంచనమాలసఖులు తిరిగిచూచి. భయసంభ్రమంబులతో,,

ఓసి ప్రియసఖి కాంచనమాలా! అదె కనుంగొనుము; భోజభూపాలుని శ్యాలకుండు కమలాలయాదేవిసహోదరుఁడు తురగారూఢుండై సమీపమున నుండి పురవీథులం బ్రచరించుచు మనయుండుకడకే తెంచుచున్నవాఁడు. ఇతఁడు కడు కఠోరుఁడు. రాజవల్లభుండు నగుటం జేసి తాఁ జేసినపనులకుం బదులాసేత యుండదని గర్వంబుం గొనియుండువాఁడు. మఱియుం గామవశీకృతుండై సుందరీసందోహంబునం దక్రమం బాచరించుచున్నాఁ డని వింటిము. వీఁడు మనకాంచనమాలం గాంచెనేని చంచలితస్వాంతుండై యవినయంబునకుం గడంగక పోఁడు. ఏమి సేయం జనును అక్కటా! యీదుస్తరంపు దుఃఖసముద్రంబునుండి ప్రియసఖి నెట్లు తప్పింపం జనును. ఏమి సేయుదము ?

తురగాధిరూఢుండై రాజస్యాలకుండు ప్రవేశించుచున్నాఁడు.

రాజస్యాలకుఁడు. ఆత్మగతమున

ఔరా! ఏమి యీచిత్రము! ఒకనిమిషకాలమునకు ముం దీవేశ్యాకన్యక నాకెదురయ్యె. అప్పుడు బాల్యంబు వీడకయుండినయీయండజయాన యిట్టు లొక్క యడుగునన గాలిడినవయౌవనోద్భేదసుభగ యగుట కర మబ్బురంబై యున్నది. ఆరయ దీనియౌవనాంకురము మన్మథోద్భేదంబు ఈపుండరీకాక్షికి శైశవంబునన యుండినదానికి సూచుచుండ నప్పుడే,

చం. ఉరమున నుబ్బుపొడెఁ గుచకుంభయుగ్మము కన్నుల దీర్ఘభావముల్,
సరసత నెచ్చెఁ గన్బొమలు సారెకు వక్రము లయ్యె. నంతకున్,
గరిమ వచోవిలాసము లిప్పుడె వక్రము లేచు మధ్యముల్,
బరువగుచు న్గమ్యముం గోరెయె. భారము లయ్యె నితంబబింబముల్.

అని మనంబుగాక యీరమణీశిరోమణికి యౌవనప్రవేశోద్భేదంబువలన నంగకంబులం గలిగిన సుగుణనిమ్నోన్నతంబు కరము శ్లాఘనీయం బైనయది బాల్యంబువీడుచుండ నేకపదంబునన ఈసౌభాగ్యంబు గూర్చుచుండ నప్పుడే.

ఉ. తనుభావంబు గటీతటంబు దొరఁగం దాఁ గైకొనె న్గావలో,
ఘనముల్ పాదవిముక్తచంచలగతుల్ శ్లాఘించు చంగీకరిం,
చెను వక్షంబు సరోజకుట్మలయుగశ్రీరమ్యతం బూనె యౌ,
వన మీకాంతకు భాంగకంబులగుణవ్రాతంబు వే మార్పఁగన్.

ఇది లీలాదేవిసైరంధ్రి యగుకంచుకివతికూఁతురు కాంచనమాల. దీని బహుదినంబులుగ రాజకులంబునం దనవారితో మెలఁగుచుండువానిం గాంచుచు దీని రామణీయకంబున కబ్బురంపడుచు దీనినవయౌవనాగమసంప్రాప్తిం గోరుచుంటిని. మదీయ భాగ్యబలంబునన నేఁడు కాఁబోలు నిపుడు యిట్టిరమణీయావస్థం గాంచినయది. బహుకాలంబునకు నామనోరథంబు నీడేరె. దీని నాయింటికిం దోడ్కొనిపోయెద ఈనగరంబున నానేయుంగడంగిన పనుల కడ్డముపల్కుట కెవ్వనికైనం దరం బగునే! ఏ తుర్యంబుం దిగి దీని నశ్వారూఢం గావించుకొని తోడ్కొని చనియెద. ఇట్లయిన నితరులు నన్నుం దటాయింపం జనుదెంచిరేని నా పితృదేవులు వారికి హస్తగత గాకయుండు నట్లు గాచుకొన నగును. ఇది సామాన్యకన్య యగుటంజేసి యిట్లు సేయుట యంతగా నపరాధంబుగఁ బరిణమింపదు. వైశేమ మనోరథంబు నెఱవేర్చుకొననగు.

తురగంబుడిగ్గి. కాంచనమాలనెత్తి యశ్వంబుపైఁ గూరుచుండఁబెట్టెను.

సఖులు. హాహాకారంబులు సేయుచు చేచాటుచేసికొని,,

ఓసీ! మనముద్దుచిల్క పావురంబిల్లివాతం బడియెనే! యింక నేమిసేయం గలవారము. ఈక్రూరకర్మునివలన విడిపింపనినాఁ డీముద్దుగుమ్మ యొడలు విడుచు. ఇందు జంపుసేయం జనదు. ఎగ్గు వాటిల్లు. కాన వైళంబ చని మనయేలికసాని లీలాదేవి కీయద్భుతంబు విన్నవించితిమేని యాదేవి కుతూహలపడి కాంచనమాలను గాంచం దనకడకు రప్పించుకొనును. అట్లయిన నీక్రూరునివిరోధంబు మనసఖికిం బాయు. ఒండుపాయం బిందుపయోగింపదు. ఇందు మనలోఁ గొందఱు పని విన్నవింపం జనుడు.

అనుకొనుచు సఖులలో గొందఱు నిష్క్రాంతలైరి.

కాంచనమాల. విన్ననైనమోముతో. కంపంబును భయంబును బెనఁగొన. వాఁడిమిగులుచూపులఁ గాళిదాసునిం జూచి,,

ఉ. రాతిరి నోవు కేవడ రాఁగలఁ ధైర్యముఁ దుద్భవించుఁబో,
నూతనకాంతి తమ్మిసిరి నూల్కొనసవ్వను సూపె యుంచు నీ,
ఖ్యాతిని పంకజోదరనిబద్ధము షట్పది యాసఁ గాంచ సం,
భూతమదంబు హస్తి యొకపూనిక నబ్జిని సంహరించెడిన్.

కాళిదాసుండు. ఆత్మగతముగ,,

ఈయింతి తానడిగినపద్యంబునకుఁ దాను వసకీర్తుండైన ప్రియునిసమాగమంబునకుం గుతూహలపడుచుండఁగా దన యిష్టార్థంబునకు విరోధంబుగ నీకష్టునిచేతం బడవలసివచ్చె నయ్యయో యేమిసేతు నను భావంబు నాకు సూచితము గావించినయది. ఈదుర్వృత్తునిమదం బడంచి యీనాతి నీసంకటమునుండి విముక్తం జేయ నగును.

ప్రకాశముగ,,

ఓరాజశ్యాలక!

* శ్లో. చతురం తురగం పరివర్తయతః పథి పౌరజనా న్పరిమర్దయతః,
నహి తే భుజవీర్యభవో విభవో భగినీభగభాగ్యభవో విభవః.

---

* టీ. పథి = మార్గమునందు, పౌరజనాన్ = అడ్డముగావచ్చినపురజనులను, పరిమర్దయతః = ప్రహరించుచు, తురగం = గుఱ్ఱమును, చతురం = చాతుర్యముతో, పరివర్తయతః = అస్ఖలితము, ధారితకము, వల్గితము మొదలగునట్టి ధారావిశేషంబులతో నడిపించుచు, తే = ఇట్లు ప్రవర్తించుచుండు నీకు, విభవః = ఇట్టివైభవము, భుజవీర్యభవః విభవః = బాహువీర్యముచేత సంపాదించిన విభవము, నహి = కాదు. మఱి :— భగినీ భగభాగ్యభవః = నీతోఁబుట్టినదానిభగముచేసినభాగ్యమువలననైన, విభవః = వైభవము. నీ విట్లు మార్గమున కడ్డమువచ్చినవారిం బ్రహరించుచు గుఱ్ఱపుస్వారిసేయు వైభవము నీకు నీ బాహువీర్యమువలన నైనది గాదు. మఱి నీతోఁ బుట్టినదానియం దనురక్తుండై యుండు భోజనియంతం గల [illegible]

రాజస్యాలకుఁడు. నివ్వెఱపోయి, కాళిదాసునిం గాంచుచు. ఆత్మగతముగ,,

కట్టా! వీఁడు నన్ను నిపుణంబుగ నుపాలంభించినవాఁడు. వీఁడు నన్నధిక్షేపించుట విని రథ్యాజనులు స్మేరముఖు లయి నన్నుం గాంచుచు నేగుచున్నారు. ఇంతకంటె నవమానం బేమి గలదు. వీనికి మాఱొడ్డితి నేని యింతకంటె మిక్కుటముగఁ బరిభవంబు గల్గుట నిక్కంబు. కాన వీనితో మాఱలాడం జనదు. మఱియు నీతఁడీయూర నుండు నేని నావంటిగర్వితులగర్వం బడంచుచుండు. వీని నేవిధి నైనం దుదముట్టించుట యుత్తమంబు. అట్లయినం గాని నాగడంగినకార్యంబు నిరభ్యంతరంబుగఁ జరగదు. ఏవిధి వీనిం జంపింతును.

చింత నభినయించుచు సోల్లాసముగ,,

ఆ! చింతితార్థంబు నెఱవేఱుచుకొనుటకుఁ ద్రోవ దొరికినయది. ఇట్లగు నేని వీఁడు బ్రహ్మరక్షోహతుండై చచ్చు. ఇదియ కర్తవ్యంబు.

హస్తసంజ్ఞచే భటునిం బిలిచెను.

భటుండు ప్రవేశించి,,

ఆర్య! యే మాజ్ఞ యిడెదరు?

రాజస్యాలకుఁడు. భటునికర్ణంబునం గొన్నియర్థంబులు వచించి,,

ఓరి! వైళంబ సని కార్యం బనుకూలింపం జేయుము.

భటుఁడు. అయ్యా! మీయానతిం జరిపెదను. ముదలఁ గొనుచున్నాఁడను.

అని నిష్క్రాంతుం డయ్యె.

స్యాలకుఁడు. ఎదుటికి దృష్టులు నిగుడ్చి.

ఇదె లీలావతీపరిచారికలు కొందఱు త్వరితగతిం జనుదెంచుచున్నారు. ఏలకో!

చింతం గూరుచుండెను,,

లీలావతీపరిచారికలు ప్రవేశించి. ఒండొరులతో,,

ఓసి యిదేనటే మనకంచుకపతికూఁతురు కాంచనమాల!

ఏమే యీచిత్రము! ఈనాటియుదయంబున మనము సూచినప్పుడు బాల్యంబున నుండినయది. ఇప్పు డిట్టితారుణ్యంబు నొందుట కరము చిత్రంబు గాదె! దీనిం గాంచుచుండినప్పుడెల్ల కమలాలయాదేవీసహోదరుం డీతండు శృంగారరసవశత్వంబుం జెందుచుండువాఁడు. వీఁడు దీనియౌవనాగమమునకుం బ్రతీక్షించుచుండినయర్థంబు రాజకులంబునం గలపరిచారికాజనంబునకెల్ల సువిదితంబ. ఇదియుఁ దగుసమయంబున వీనిచేతికిం దొరికె. లీలావతీసందేశంబుం జెప్పితిమేని యీనాతిని విడుపం జాలక [illegible]. ఎట్లైనను జెప్పక తప్పునే!

సమీపమునకుం జేరి..

ఆర్య! దేవి యగు లీలావతి తన ప్రధాన సైరంధ్రిక కూఁతునకుం గాంచనమాలకు నసమయంబున వింతగ నభినవయౌవనంబు గలిగె నని విని యాకనకాంగిం గాంచం దలంచి దానిం దోడ్కొని రమ్మని మమ్ముందల పంపియున్నది. దేవీనియోగం బనుష్ఠింపం జనుఁడు.

స్యాలకుఁడు. చింతతో ఆత్మగతమున,,

కట్టా! చేతులంతిం దొరికినబంగారము చేయిజాతిపోవున ట్లున్నది. ఏమి సేయనగును. దేవియానతి దురతిక్రమణీయము. తదీయపరిచారికాజనంబునకుం దదాజ్ఞాప్రతిపాలనంబు నప్రతిషేధ్య మగు.

అనిచింతించుచూరకుండె,,

కాంచనమాల. ఆత్మగతమున,,

ఇదియ వీనిచేతినుండి తప్పించుకొనుటకుం దగుసమయము.

గుజ్జిమునుండి దిగ్గనుతికి లీలావతీపరిచారికాజనంబుతోఁ గలిసికొనిరి.

నిరోగిజనులు కొందఱు ప్రవేశించిరి.

నిరోగులు. ఈరాజస్యాలకుండు మనకుం జెప్పివంపినదౌష్ట్యంబు చెలఁప మన మిర్యాద కేసుడంచియున్నారము గాదా! వీఁడీపాపం బెవ్వనియందు జేయం దలంచినవాఁడో?

కాళిదాసునింగాంచి,,

ఎవ్వనియందని విచారింపనేల! యీమనోహరాంగునియంద యని నిర్ణయింపం జను. వీఁడు రూపవంతులం జూచి యోర్వంజాలనివాఁడు. ఈతేజోవంతునెదుట గాఢాంధతమసంబు సూర్యునెదుటం బోలె రాజస్యాలకకృతం బగునిష్కృతి యడఁగక పోవునా! అయిన నతఁడు సేయుకపటంబు కడు దుస్తరంబు. ఎట్లయ్యెడినో! మన కుం జేసినయాజ్ఞ యనుష్ఠింపక తీరదు గదా!

కాళిదాసునిందరిసి,,

కవివరా! వందనము! ఈధారానగరంబున భోజభూపాలుండు తననగరంబున నుండువారిం గడుసమర్థులశిల్పివరులం గొని సకలజననయనమనోహరంబుగ నొకభవనంబు వినోదార్థంబుగ నిర్మించి దానం గ్రొత్తగ నీయూరికిం జనుదెంచినవారలం గని పిలిచికొనిపోయి యాతిథ్యంబు సేయ మమ్ము నియోగించియున్నాఁడు. మేముచు ప్రతిసంధ్యము సంచరించుచు సాధువులం గనిపెట్టి తోడ్కొనిచని వారలకు విం దొనర్చుచుందుము. నీవు కవికులవరేణ్యుండవు. నిన్నుం బూజించితిమేని యాధారాపతి యొనరించినపని సార్థకం బగును. మాప్రార్థనం బంగీకరించి మావెనువెంట రమ్ము.

కాంచనమాలయు సఖియలును ఆత్మగతంబున,,

కట్టా! ఈ నియోగిజనులు రాజశ్యాలకునియాజ్ఞయుంబునకు లోనై యీమనోహ రాంగుని బ్రహ్మరాక్షసునికి భక్ష్యంబు గాఁజేయం గడంగి యుండెదరు. వీరలు చెప్పిన భవనంబు ప్రాంతరథ్యయం దున్నది. అది నిర్మించిన దాదిగ నచటకు పాంథులెవ్వరు పోటున నాయింటం బరుండి దానిం గాచియుండు బ్రహ్మరాక్షసునిచేత భక్షింపం బడి మడిసినారని యిది యీయూర నెల్లరకుం దెల్లం బయినయది. భూతాధిష్ఠితం బైన యీమందిరంబునకుం గొనిచని యీకవిచంద్రునిం జంపంబోయెదరు. ఏమి సేయవచ్చు? ఈమన్మథోపమునికిం గలిగినదుస్తరంపుటిడుమ నెట్లు తొలంగింపవచ్చు. కట్టా! యిట్టి యాపదకుం జాల్పడిచె విధాత యీతనియం దకార్యంబు సేయం గడంగె. దైవమా నీకఠోరచరితంబు నేమనంజాలుదును. నీ సేయంగడంగినపనులకుఁ బ్రతివిధానంబు లేక యున్నది. ఓయనాథరక్షకా! శ్రీయఃపతీ! నీవ యీకవిం గావంగలవాఁడవు.

కాళిదాసుఁడు. ఓయధికృతులార! మీప్రార్థితార్థం బనుష్ఠింప నే సిద్ధపడి యున్నవాఁడ. పోదము రండు. ఆభవనం బనల్పశిల్పనైపుణసీమం బని విందు. దానిం జూడఁగోరిక నాకును గలదు.

కాంచనమాల. ఆత్మగతమున,,

ఆ! ఏమిసేయుదు? ఈకవివరుండు నియోగిజనులప్రార్థనకు సమ్మతించిన వాఁడు. ఈజగన్మంగళరూపనిర్మాణుని మొగంబుం గాంచనినాఁడు నే నీయొడలు దొరంగుట నిక్కంబు. ఈతని కేదేని యిడుమ దొడరిన నాప్రాణంబులుండవు. ఈ యభినవమోహనాకారునితో నయ్యేడకుం బోఁజన దని వచింతు నన్ననో ఈరాజ శ్యాలకునికిం గోపంబు గల్గు నని తోఁచుచున్నది. ఇందుఁ జేయంగలకార్యం బిది యని నాడెందంబునకుం దోఁపదు. ఈసుకుమారాకారునిం గూడనినాఁడు నాకా యంబు దురంతవేదనానికాయంబై యడంగుట నిక్కంబు.

లీలావతీపరిచారికలు. ఓసి! గాంచనమాల! దేవి నిన్నుం గాంచఁ ద్వరపడి యెడిని. పోదము రమ్ము.

అని దానిం దోడ్కొని చనిరి.

కాళిదాసుండు ఆత్మగతమున,,

కాంచనమాల దైవవశమున నీయవినీతునిచేతినుండి విముక్త యయ్యె. లీలావతీ దేవికడకుం దోడ్కొనిపోఁబడియెడిని. కానం దదాజ్ఞానుసారిణి యై కంచుకపతి యాత్మతనూజాతయభీష్టార్థంబు నెఱవేర్పకపోదు. క్రమక్రమముగ నిది నాకు లభించు. ఇప్పుడు ప్రియావిరహావిక్లబం బయినమానసంబున నీకాంచనమాలం గాంచి యించుక యాశ్వాసంబుం జెందనగు నని తలంచుకొనుచుండ విధి యాకాంచనాంగినిసయితే

మెడబాపుచున్నది. ఇప్పుడు ప్రతికూలప్రవర్తనంబున నుండువిధి యనుకూలప్రవర్తనంబు నకుం గడంగక పోదు. ఈనియోగిజనులు పిలుచుభవనంబునకుం జని యందు జరుగు కార్యంబులచేఁ గొంత ప్రొద్దుపుచ్చెదను.

కాంచనమాలసఖులు. ఓసి మనప్రియసఖి ! యీకవివల్లభునియం దనురాగం బుం జెందినయదియు. ఇతని కేదేని యాప్రియంబు గల్గిన జీవితమునుసయితము పరిత్యజిం పం గడంగు. ఇప్పు డీకవీశ్వరునికిం గలిగిన యుదయమున నితనికి రహస్యస్థానంబు విన్నవించిన చోఁ దప్పించుకొనం గలఁడు లేనిచో బ్రహ్మరాక్షసునివాతం బడును. మనలో నెవ్వతె యైనం గాననుసరించుకొని యాభవనంబునకుం జని యయ్యెడ వేచియుండి తతీ దొరకిన నితనికీకపటంబు విన్నవింపవలయు. ఇందు కీమధురవచనయ సరి.

రాజస్యాలకుఁడు. ఆత్మగతమున,,

పోని మ్మిక కాంచనమాల ; రాజకులంబునను డయుండునది ; నాకుం దొరకకపో వునే ! ఇప్పుడు నాసేయంబూనినకపటంబునం గని పిలుకుమార్చి మానసంబునకుం సుస్వస్థతం గలిగించుకొనియెద. తదుచితసంవిధానంబు జరుపం బోయెద.

అని నిష్క్రాంతుండయ్యె.

కాళిదాసుఁడు.

చం. ప్రియను దలంచి మానసము పెక్కుతెఱంగులఁ గుందసాగె నా,
నియతికి నాత్మలో నిపుడు నెమ్మి రొయికించుక యేని గల్గ దా,
శ్రయ మొకరైన లేక మది సంతతదుఃఖము వాయకున్న దిం,
తయు వనజాయతాక్షునికృతం బడలం బనిలేదు దీనికిన్.

కం. వనజాక్షునిదయ గల్గిన । ఘనతరసౌఖ్యాంబునిధిని గాల్వ్రయుఁ బోలెన్,
జనులు దరింతురు నా కత । డనఘుఁడు శరణంబు గాక యన్యుఁడు గలఁడే.

ఇప్పుడు రాజనియోగిజనంబులతోఁ జని చిత్రసీమం బుణ్యపేరం బురుషభవనోత్తి మంబుం గనుంగొనుచు రాత్రి పుచ్చెదను.

అని నియోగిజనంబుతో నిష్క్రాంతుండయ్యె.

కాంచనమాలసఖులు. ఈమధురవచన కవివెంట నరుగుంగాక. మనమందఱ మును గృహంబులకుం బోవుదము.

అని యందఱు నిష్క్రాంతలైరి.

ఇది కాళిదాసచరిత్రప్రకరణమునందుం

షష్ఠాంకము ముగిసెను.

శ్రీ ర స్తు.

శ్రీః.

కాళిదాసచరిత ప్రకరణము.

సప్తమాంకము.

భోజభూపతియు లీలాదేవియుం బ్రవేశించుచున్నారు.

భోజుఁడు. దేవీ! నీ విప్పుడు వింత యైనలేనగవుతోఁ గనుపట్టుచున్నావు. దీనిం గాంచ నీముఖసారసంబువలన నేఁ ద్రిలోలం బగు శ్రవణాభ్యంతరం బగు నొక్కవిశేషం బుండ దని తోఁచుచున్నది అట్టి దేదేని యుండిన వినుటకు వేం దొనర్పుము.

లీలాదేవి. స్మితము గావించుచు,,

ఆర్యపుత్ర! భవదీయం బగువదనారవిందంబు మందహాససుందరం బై యొప్పునది యిప్పు డీషత్సంశయాకులం బగుచుండుటం గాంచిన మీరు నన్నే దే నొకకార్యం బడుగం దలంచినట్లు సూచితం బగుచున్నది.

భోజుఁడు. దేవీ! నీతర్కం బుపపన్నంబు. కొన్నిదినంబులనుండి యొకవింత కాంత నానయనపథంబునం దగులుచున్నది. అది మనసైరంధ్రి యగుకంచుకపతికూఁతురు కాంచనమాల యని యూహింపం దగియున్నను దానికూఁతురు శైశవంబునన యుండునది గాన నాసంభావన యసంభావితం బై కనంబడుచున్నది ఆకాంత యెవ్వతెయో యని సంశయించుచున్నవాఁడ.

లీలావతి. లేనగవుతో,,

ఆర్యపుత్ర! ఆవింతకాంత యెవ్వతె యని మీ రనుకొంటిరి.

భోజుఁడు. దేవి! అది కాంచనమాలయే యని నిర్ణయించుకొనియుండెదను. కాంచనమాల యయ్యేనేని యిప్పుడ తరుణియయి చూపట్టం గతంబు లేదు. కాన సంశయించెదను.

లీలావతి. ఆర్యపుత్ర! మీరొనరించిననిశ్చయంబు యథార్థంబు.

భోజుఁడు. వైచిత్ర్యంబుతో,,

దేవి! యేమి యిది! అది కాంచనమాలయేనా! అట్లైన దాని కభినవయౌవనాగమం బకాలంబున నెట్లయ్యె?

లీలావతి. ఆర్యపుత్ర! ఒకమహాకవివలన నది లభించినయది.

భోజుఁడు. ఆశ్చర్యంబుతో,,

దేవీ! యిది కడు చిత్రమై యొప్పుచున్నది. అట్టిమహాత్ముం డెట్టికవివరుం డెవ్వండో! అకాలంబునన యౌవనాగమము గలుగునట్లు వచించిన యామహాత్ముని వాక్సిద్ధి యేమందును! ఈవృత్తాంతంబును సాకల్యముగఁ దెల్పుము.

లీలావతి. ఆర్యపుత్ర! విన్నవింతు వినుండు.

అని రాజుతోఁ జెప్పెను.

భోజుఁడు. దేవీ! నీచెప్పినకవి కాళిదాసుండై యుండవోపు! కానివాఁడితని వచనంబుల నర్థంబును వర్తించుట యెక్కడిది? అట్టి వాక్సిద్ధి యాతనికే గలదనియె నెఱుంగుదును.

ఇతనిం గాంచం గోరి బహుదినములుగ నేఁ బ్రయత్నించుచున్నవాఁడ. ఇట్లుండ నేను నామంత్రి యగునార్యబుద్ధిసాగరుండును నొకనాఁడు వేషాంతరధారులమై నగరపరీక్షార్థంబు రాజవీధిక నరుగుచు నందొకమాంసాపణముదగ్గఱ సన్యాసి నిలువంబడి పలలము బేరమాడుచుండుటం గాంచి ఆ! మననగరమందు నిట్టియధర్మము జరుగుచున్నదిగదా! యని యచ్చెరువందుచు నతనివృత్తాంతకారణంబు గోరి యాతనిం జేరి నే నిట్లంటిని.

* శ్లో. భిక్షో మాంసనిషేవణం కిముచితం,,

అని యడుగఁగా నతఁ డిట్లనియె.

† శ్లో. కిం తేన మద్యంవినా,,

అనఁగా నితం డింతటితో నుండువాఁడు గాఁడు; మద్యంబునను బ్రీతిం గలిగియున్నాఁడు. ఆ! ఏమి వీని సన్యాసప్రకార మని యనుకొని యిట్లంటిని.

‡ శ్లో. మద్యం చాపి తవ ప్రియం,,

అనఁగా నతఁడు,,

§ శ్లో. ప్రియమహో వారాంగనాభిస్సహ,,

---

* భిక్షో = ఓరిసన్యాసీ! మాంసనిషేవణం = మాంసభోజనము, ఉచితంకిం = యుక్తమాయేమి?

† మద్యంవినా=మద్యములేక, తేన=ఆమాంసముచేత, కిం=ఏమియుపయోగము.

‡ తవ=నీకు మద్యంచాపి=మద్యమునుహితము, ప్రియం = ప్రియమా!

§ వారాంగనాభిస్సహ = వారాంగనలు త్రాగఁగా శేషించినది వారితోఁ గలసి త్రాగుట, ప్రియమహో=ప్రియము:

అనెను. అదివిని నేను మనంబున మద్యపాననిరతునికి వారాంగనారతియు నత్యంతప్రియంబు గాకపోవునే యని తలంచుచునట్టి వారాంగనారతి ధనాఢ్యులకే కాని భిక్షుకునికెట్లు దొరకంబోవు నని శంకించుచు నాతనితో,,

* శ్లో. వారస్త్రీరతయే కుతస్తవ ధనం,,

అని యడిగితిని. అందు కాతఁడు,

† శ్లో. ద్యూతేన చౌర్యేణవా !

అనఁగా నే నతనిపల్కులకుఁ గడు నెవ్వెఱపోయి మనంబున నితని కీభిక్షువేషం బెక్కడ? చౌర్యద్యూత వారాంగనాసంగమమద్యపానమాంసభక్షణంబు లెక్కడ? బ్రహ్మవిద్యాపరిశ్రమమున కుచితం బగునీపావనాశ్రయమును స్వీకరించుట కిదియా ఫలంబనుకొని యిట్లంటిని

‡ శ్లో. చౌర్యద్యూతపరిజ్ఞతాఽస్తి భవతః,,

అని యడుగఁగా నతఁ డిట్లనియె.

§ శ్లో. భ్రష్టస్య కావా గతిః,,

అనఁగా విని యది యేను మున్ను సన్యాసి యొకండు కాంతానురక్తుండై యాశ్రమాచారభ్రష్టతం జెంది బ్రహ్మానందాధిరాజ్యపదవీచ్యుతియు సంసారసుఖసంప్రాప్తిరహితంబును గాంచి రెంటికిం జెడిన రేవణయై యుండ నదిసూచి తద్వర్తనం బరయం గోరి కవిసంఘంబున కీసమస్య యొసంగినాఁడ. ఆసమస్యార్థంబును నాకుం దెల్పి మనకవులలో నెవ్వఁడోని యిట్లు వేషాంతరధారియై వచ్చి నా కీయర్థంబె తెలిగించెనో కో! యని సంశయించుచు నాయర్థం బార్యబుద్ధిసాగరునితోఁ జెప్పఁగా నతండు రాజా! నీ

---

* వారస్త్రీరతయే = వారకామినులతో రతిసేయుటకు, తవ = నీకు, ధనం= ద్రవ్యము, కుతః=ఎట్లుదొరకును ?

† ద్యూతేన = మధ్యాహ్నమందు జూదమాడుటచేతను, చౌర్యేణవా = రాత్రివేళల దొంగతనము చేయుటచేతను సంపాదించెదను.

‡ భవతః=నీకు, చౌర్యద్యూతపరిజ్ఞతా=దొంగిలించుటయందును, జూదమాడుటయందును, పరిజ్ఞానము, అస్తి=కలదా !

§ భ్రష్టస్య=వర్ణాశ్రమాచారమువలనం జెడినవానికి, గతిః=గతి, కావా = ఏది. వర్ణాశ్రమాచారపరిభ్రష్టుని నెవ్వరు నాదరింపరు గాన నట్టివాని కిరితి గాక లోకయాత్ర జరుపుకొనుటకు గతి యే మున్నది ?

సభయం దీపాటిసమర్థుం డగుకవి లేఁడు. ఇతఁడు క్రొత్తగ వచ్చిచేరియుండం జనును. నీయొనర్చిన యూహయుపపన్నం బైనయదియ. అయిన నిప్పు డితని నింతటితో నొప్పరికించి యుండినం గొన్నిదినంబులకు వాస్తవాకారంబుతో వెలువడకపోఁడు. ఇట్టి మహాకవి భవత్సందర్శనంబునకు రాక మానఁడు. అనఁగా నేను మనంబున నీవిద్యా వంతుం డెవ్వఁడో! మన్మనోగతార్థంబును దెల్పినవాఁడు. ఈయర్థంబు విచారించి యిదిసత్యం బగునేని యితని మహాకవి యగుకాళిదాసుండుగా నెంచవచ్చునని తలంచు కొనుచుం బోయి కొన్నినాళ్లకు గూఢచారులవలనఁ బూర్వ మేను గాంచినభిక్షు సన్యాసి మద్యపానాదిరక్తుండై యుండుటయు నెఱింగి సత్యంబుపల్కనికవివచనం బులఁ దలంచుచు నాతనిపునస్సమాదేశమున కవ్వేళలూహించుచుండువాఁడను; బహుతర ప్రయత్నంబులు సల్పియు సఫలమనోరథుండఁ గాకయుండెద. ఆనాఁడు పత్యావిధిక యందు గానంబడినవాఁడే కాంచనమాలయం దీకతనువ్యవహారంబుం గావించినాఁ డని తోఁచెడిని. నీ వీకాంచనమాలను రప్పించుకొనఁగానే యాఁదె యొక్కడకేగెనో! ఎవ్వరి కైన విదితంబె?

లీలావతి. ఆర్యపుత్ర! భవదీయశ్యాలకుండు కమలాలయాసహోదరుండు వానినిక్కృతిమెయి బ్రహ్మరాక్షసాధిష్ఠితం బగుచిత్రసీమం బనుమాతసఘవనంబునకుం దదధికృతులంగొని తోడ్కొనిచనియె నఁట.

భోజుఁడు. ఉద్విగ్నుండగుచు,,

కట్టా! ఈకఠినచిత్తుండు కవివరుని సమయించి యీలోకంబున భారతీవిలా సంబుమాపం గడంగినవాఁడు. వీనికంటెఁ గడుఁ గష్టుండును గలఁడె? ఇప్పటి కాక విగతి యేమయియుండునో!

ఒకసుందరి ప్రవేశించి. దేవి! జయంబగుంగాత. నీకుం గాంచనమాలయందుఁ గరము ప్రీతి కలదుగాన దానిసేమంబు నీకు విన్నవింపం జనుదెంచితిఁ.

లీలావతి. సంతోషముతో,,

ప్రాణనాథ! ఈ మధురవచన నుడివినవచనంబులచేఁ గవివరుండు జీవించి యున్నాఁడని యెఱుంగం జనును. మీ కతనిం గాంచం గల్గు.

సుందరిం గాంచి,,

ఓమధురవచనా! నీవు కవివృత్తాంతం బారయ నాతనితోఁ జిత్రసీమంబునకుం జని యున్నట్టు లాకాంచనమాల వచియించె. ఆమందిరంబునం జరిగినవృత్తాంతంబుఁ దెల్పుము.

మధురవచన. దేవి ! కవికులచంద్రుం డగునామహనీయునిమహిమ యింతింతని చెప్పం దరంబు గాదు. పాల్యకచోదితు లయి నియోగిజను లాకవిని నిష్కృతి మెయిం జంపంగడంగి వినయంబుం గాన్పించుచు నాబ్రహ్మరాక్షసాధిష్ఠితం బైననూతనమందిరంబునకుం గొనిపోయి యాతిథ్యం బొసంగి మృష్టాన్నపానాదులం బరితృప్తునిం గావించి మహోన్నతశయనంబునం బరుండం జెప్పి చనిరి. ఏను నాకవి పరుండినశయనంబుసమీపంబున స్తంభాంతర్హితనై యామందిరంబులోన నితరుల కెఱుకపడకుండం గవివృత్తం బరయం గోరి నాప్రాణంబు లాకవివరుండు గావం గలవాం డనుధైర్యంబుతో నుంటిని. అట్లుండం దొలిజామున,

ఉ. జంజాలుపల్లవెంద్రుకలు జొల్లు దొరంగెడునల్లసృక్వమా,
యంజనశైల మట్లు నలు పారుమహోన్నత మైనకాయముం,
గుంజరదంతకుంతసమఘోరతరాకృతి దీర్ఘదంష్ట్రిలున్,
పంజాలం బోలుకన్ను లతిభస్థితి నొప్పెడురక్కసుం డొగిన్.

కవి యుండుచోటికిం జనుదెంచి యోరీ ! నేను బ్రహ్మరాక్షసుండను ; ఈగృహంబుం గాచియున్నాండ. నానడిగినసమస్యలకుం దగునుత్తరంబీనివాండు నిన్నుం జంపుదు. ఇట్లీమందిరంబునం బడవులంబట్టి నాచేత మడిసినవారల లెక్కింపం దరంబు గాదు. నీవునట్లు నాచే భక్షితుండవు గాంబోయెదవు సుమా ! నాకుత్తరంబీంగలవా ! వదువుము. అని యిట్లు సెప్పె.

బ్రహ్మరాక్షసుఁడు.

శ్లో. సర్వస్య ద్వే,, అనినుడివెను

భోజుండు. ఓ దేవి ! యిది పాణినిముని రచించినయష్టాధ్యాయియం దెనిమిదవయధ్యాయంబునందలి మొదటిపాదపు మొదటిసూత్రము. ఈవ్యాకరణసూత్రము వీప్సాఽభీక్ష్ణ్య ప్యాద్యర్థంబులందుం గొన్నిశబ్దములకు శబ్దస్వరూపమునకంతటికిని ద్విరుక్తి గలుగు ననునర్థంబు దోంపింపం జెప్పంబడినది. దీనికి లౌకికార్థంబు సుయోజితముగావించి వచింపవలయు ననునుద్దేశంబుచే సమస్యగా నీంబడియె. దీని కతం డేముత్తరం బొసంగంగలవాండో ! యారయ నగు. మధురవచనా ! అనంతరం బేమయ్యె? వచింపుము.

మధురవచన. మహారాజ ! ఆకవి యారాక్షసు నించుకేనియు సరకునేయక తత్క్షణమె యిట్లనియె.

కవి. శ్లో సుమతికుమతీ సంపదాపత్తిహేతూ,, అని.

భోజుండు. ఔర ! ఆవ్యాకరణసూత్రమునకు లోకవ్యవహారానుగుణముగ నర్థయోజనంబు గల్పించి తదనురూపముగ సమస్యాపూరణంబు గావించిన యాకవివరునిబుద్ధిచతురత [illegible]రము మెచ్చం దగినది. అంత నేమయ్యె ?

మధురవచన. మహారాజ! ఆరాక్షసుండు కవి పఠించినప్రత్యుత్తరంబు విని యప్పుడేమియుం జెప్పక చని రెండవయామంబున వెండియుం జనుదెంచి యాతనిం జేరి యోరీ! యీసమస్యను సయితము పూర్ణము గావింపు మట్లు సేయనినాఁడు నిన్ను భక్షించెదను. అని యిట్లు సెప్పె.

బ్రహ్మరాక్షసుఁడు. శ్లో. వృద్ధో యూనా,, అని.

భోజుఁడు. ఓసి! ఇదియుం బాణినిసూత్రమే! గోత్రప్రత్యయాంతశబ్దమునకుఁ బ్రాచీనులు వృద్ధసంజ్ఞ వక్కాణించిరి యువప్రత్యయాంతశబ్దముతో సమాసము నొందిన గోత్రప్రత్యయాంతశబ్దము శేషించు ననునర్థంబు గలయది యేకశేషాధికారమునం దున్నది. దీనికిని లౌకికార్థయోజన మతం డెట్లు గావించెనో! ఇవ్విషయంబు లంతఁ గదా! కవివరులబుద్ధి ప్రకటితము గావలయు. మధురవచనా! అందు కాకవి యేమి ప్రత్యుత్తర మొసంగె?

మధురవచన. మహారాజ! అతని బుద్ధివిశేషం బసాధారణంబు. అవధరింపు మారక్కసునినోట మాట వెడలినం నప్పుడె యతండు పఠియించె.

కవి. శ్లో. సహపరిచయా త్త్యజ్యతే కామినీభిః,, అని.

భోజుఁడు. శ్లాఘించుచు,, ఆకాశముఁ లక్ష్యమొనరించి,,

భళిర! ఓకవీ కవియనుశబ్దంబు నీకే తగును. బాగుగ నెఱింగి పల్కితివి. ఓ మధురవచనా! ఆకవివృత్తాంతంబు వినంబయింబయిం గుతూహలం బయ్యెడిని. పఠింపుము,,

మధురవచన. మహారాజ! ఆబ్రహ్మరాక్షసుం డది విని మిన్నక చని మూఁడవ యామంబున వెండియుం జనుదెంచి కవిం జేరి యీసమస్యను సయితము పూర్ణము గావింపనినాఁడు నిన్నుం దినక పో నని యిట్లనియె.

బ్రహ్మరాక్షసుఁడు. శ్లో. స్త్రీ పుంవచ్చ,, అని.

భోజుఁడు ఓసి! ఇదియు నచ్చోటిసూత్రమే! గోత్రప్రత్యయాంత మగుస్త్రీవాచకశబ్దము యువప్రత్యయాంతముతో సమాస మగునపుడు శేషించు. అది పోలుపుగా నాగోత్రప్రత్యయాంతము పుంలింగశబ్దమువలె నగును. అనునర్థంబు గలది. కవి తనబుద్ధికౌశలంబున నెట్లర్థాంతరయోజనంబు చేసెనో తెల్పుము. దీనికిని లౌకికార్థయోజనంబు సుకరంబు గాదు.

మధురవచన. మహారాజ! ఆబ్రహ్మరాక్షసునినోట మాట వెడలుటయు తడవు గాని కవి పఠించుట కొంకించుకయు నాలస్యంబు లేకుండె. అట్లు చెప్పినంతఁ గవి యిట్లనియె.

కవి. శ్లో. ప్రభవతి యదా తస్మి గేహం వినష్టం,, అని.

భోజుఁడు. ఓసీ! యిట్లు వ్యాకరణసూత్రమునకు సంగతమగు లౌకికార్థయోజన మునుగల్పించుట కలంతులకగునే! కడుమహనీయుం డనంజను. అంత వారలవృత్తం బెల్లు ముగిసె.

మధురవచన. మహారాజ! అప్పుడు కవిపల్కులువిని యాపాలసుదిండి యేమి యు ననక చని నాల్గవజాముస వైళంబ సనుదెంచి కవిం జేరి యోరీ! మనుక్తంబగు సమస్యాత్రయమును పూర్ణము గావించితివి. ఇఁక నొకటి గలదు. దానికి సయితము సంగతార్థంబుగ వచించితి వేని భవదభీష్టార్థంబు సమకూర్తు. లేనినాఁడు నిన్ను భక్షింతును. అని యిట్లువక్కాణించె.

బ్రహ్మరాక్షసుఁడు. శ్లో. ఏకో గోత్రే,, అని.

భోజుఁడు. ఓసీ! యిదియు నాపాణినిసూత్రమే. అపత్యప్రత్యయములు పెక్కు చోటం జెప్పఁబడినది. గోత్రార్థంబున నపత్యప్రత్యయములు పెక్కులు రావలయు నేని వానికిఁ బదు లొక్కటియే వచ్చు నని దీనియర్థము. దీనికిం గవి వచించిన దేమి కై

మధురవచన. అట్లు బ్రహ్మరాక్షసుండు వల్కఁగాఁ గవి మందస్మితసుందరవద నారవిందుడై కవి యిట్లనియె.

కవి. శ్లో. * ప్రభవతి పుమాన్ యః కుటుంబం బిభర్తి,, అని.

భోజుఁడు. ఓసీ! యేమి యీకవిచతురత! ఒకయర్థంబునకు మఱియొకటి వెతు దీయకుండం జెప్పినవాఁడు. ఇట్టి వాగ్వైచిత్ర్యంబు గలకవియందు స్వాలకునికిం గాక యితరునికి నరహంతకునైన దయారసంబు గల్గక పోవునే! అనంతర మాబ్రహ్మరాక్షసుండు కవియం దెవ్విధిఁ బ్రవర్తించినవాఁడు ?

---

* సర్వస్య ద్వే, ఇత్యాదులకులౌకికార్థము.

టీ. సర్వస్య=సమస్తమునకు, సంపదాపత్తిహేతూ = సంపదలకును విపత్తులకును గారణములైనవి, సుమతికుమతీ = మంచిబుద్ధి చెడుబుద్ధులనునవి, ద్వే = రెండు.

యౌవనసహపరిచయాత్=యౌవనముగలవానితోఁ బరిచయముసల్పుటవలన, కామినీభిః=స్త్రీలచేత, వృద్ధః=ముసలివాఁడు, త్యజ్యతే=విడువంబడును.

స్త్రీ=ఆడుఁది, పుంవచ్చ=పురుషునివలె, యదా=ఎప్పుడు, ప్రభవతి=పెత్తనము దీర్చునో! తత్ గేహం=ఆ యిల్లు, వినష్టంహి=చెడిపోయినదే.

గోత్రే=కులమునందు, యఃపుమాన్ = ఏపురుషుఁడు, కుటుంబం=కుటుంబమును, బిభర్తి=భరించునో; ఏకః=అట్టివాఁడొక్కరుఁడె, ప్రభవతి=కుటుంబమున సమర్థుఁడౌ చున్నాఁడు.

మధురవచన. దేవ ! వినుము. అంత నాబ్రహ్మరాక్షసుండు వినయంబు మెఱయఁగ వివరుం గనుంగొని యోమహాత్మా ! యేను భోజభూపాలుండు వినోదార్థము నిర్మించుకొనిన యీయింటం బ్రవేశించి యీసమస్య లడిగి వానిం బూర్తిసేయ వలంతులు గాకయుండ నట్టివారి నెల్ల భక్షించితిని. నాసమస్యాభావంబెఱింగి పల్కుటం జేసి నీయందుఁ గరం బనురాగంబుం గొంటిని. నీయభీష్టార్థం బేదేని సమకూర్పం గడంగి యున్నాఁడ. నీకార్యం బొనర్చి కృతార్థతం గనం దలంచెదను. అని సవినయంబుగం బ్రార్థింపఁ గవియు రాక్షసుం గాంచి యిట్లనియె. ఓభూతనాయక ! నీ కీభూతలంబునం జరుగుచుండువృత్తంబు లెల్లనారయుచుం దెలిసికొనుచుండుదివ్యజ్ఞానంబు గలదు గదా ! నాప్రాణదయిత యగుమధుమంతపురాధీశుని పుత్రి మదనసేన నన్నుం బాసి పోయినవిధంబును నీకుం దెలిసినది యే ! ఆకన్యకావతంసం బిప్పు డెయ్యెడ నున్నదో నీదివ్యజ్ఞానంబున నెఱింగి నాకుం జెప్పుము. ఇదియ నాకు నీవు చేయఁదగునుపకారము. అనిన నప్పుడ యంతర్హితుండై యారాక్షసుండు మఱునిమిషంబున,

సీ. పరిణతకేతకీపరిపాండుదుర్బలరమణీయతరకపోలములదాని,
ధూళిధూసరములై తూఁగుముంగురులతోఁ గడు విన్ననైనమొగంబుదాని,
కరుణరసంబె యీకనకాంగి రూపున వెలసెనో యనునట్లు వొలుచుదాని,
విరహవ్యథాభారవివశతావైచిత్రి యంగకంబులఁ బొలుపారుదాని,

గీ. జీర్ణమై కడు మాసినచీరదానిఁ । గంతుఁ బాసినరతియనఁ గ్రాలుదాని,
భూభువనలక్ష్మి యే యనఁ బొలుచుదానిఁ । దెచ్చె నొకరూపసారయామచ్చెకంటి.

దేవ ! వినుము.

ఉ. ఆరమణీయగాత్రి సొగ సారసి చూడ సరోజవాసినీ,
భారతులందు దేవపతిభామినియందు సుమాస్త్రురాజియం,
దారఁగ నుండఁ బోల దన వచ్చర లెంతటివారు తన్నవో,
దార మనోజ్ఞవైఖరికి ధారుణిఁ గాంతలు సాటిరేరిటన్.

దారుఫలకాశయితయై భూతనాథసమానీత యయినదాని నాకాంచనాంగిం గని కవియు నవిరళబాష్పధారలు నయనకమలంబులం దొరంగ నిట్లనియె.

ఉ. కామిని నీవు నాకొఱకుఁ గాఱియ నొందుచునున్నదాన వా,
కామనిశాతబాణహతిఁ గన్నియ యాపదిఁ బ్రుక్కుచున్నవో,
ద్దామవియోగదావశిఖిదాహముఁ గాంచుచు నుండె దయ్యయో,
భామిని యిట్లు నీవు పడుపాటులు సూచి సహింప లే నెదన్.

అనిచెప్పి బ్రహ్మరాక్షసునిం గాంచి యోభూతనాథ ! యీకామిని నిజవ్ర
తంబు నటుపుచుం గడు డస్సి శ్రమాకుల యయి నిదుర గూరుచున్నయది. ఇది
యెయ్యెడ నీ కుపలబ్ధ యయ్యె ? అని యడిగిన నారక్కసుండును గరూశపతిపురం
బున నొకమనోహరోద్యానంబునందు నా కీముచ్చెకంటి దొరకినయది. అనినం గవియు
నోభూతనాథ కరుణించి యీకాంచనాంగి నంద విడియింపుము. ఆకరూశాధిపతి
మజ్జనకునిచేత సుశిక్షితుం డగుటంజేసి తనయుం డిష్టపడని కామినులం దన్యాయం
బాచరింపఁడు. ఈ యంగనయు నచటం కేరినకతంబున నామనంబు గొంత దనిక
నాప్యాయితం బగుచున్నది. అతం డన్యాయ మాచరింపఁడు గాన నిట్లు చౌర్యంబునం
జెచ్చుట తగదు. ఎల్లరకు సువిదితంబగునట్లు దెప్పింపం గలను. దీనిం దీసికొని పొమ్ము
పూర్వమిది యున్నచోటన యుంచుము. అని ప్రార్థించినంతన నాకాంచనాంగిం
గొని రక్కసుండు సనియె. వెండియుం గడువేగిరంబ ప్రవేశించి యారాక్షసుఁడు
కవిం గాంచి యోమహాత్మ ! నీకు నొండుప్రియంబు సేయం గలను. అద్దానిని వచిం
పుము. అనినం గవియు రక్కసుం గాంచి యోరక్షోనాథ ! నీవు నాయందుఁ గరుణ
గలిగి యుంట నిక్కంబేని యీమందిరంబుం బాసి చనుము. ఇదియ నాకుం గావల
సినవరంబు. అనిన నట్ల యగుంగాక యని యాబ్రహ్మరాక్షసుండు సనియె.

ఇంతలోఁ దన్మందిరాధికృతులు తలుపులు దెఱచుకొని వచ్చి యాకవి జీవించి
యుండుట కచ్చెరు వందుచు నాతనిమాహాత్మ్యంబు వర్ణించుచు నతనికి వందనంబులు
సల్పి యిట్లనిరి. ఓయయ్య యింతదనుక నీయింటంబరుండి జీవించినవారు లేరు. నీవొ
క్కరుండవ బ్రతికితివి. బ్రహ్మరాక్షసునివలనం దప్పించుకొన్నవాఁడవు. ఈగృహం
బు భోజభూపతి వినోదార్థంబు గట్టించినది. కట్టిన దాదిగ భూతాధిష్ఠితంబై యుండి
నకతంబున నామహీపతి యీగృహంబుం బరదేశాగతుల కాతిథ్యంబు సేయుట కేర్ప
ఱచినవాఁడు. ఏమహాత్మునివలననైన నీయనిష్టంబు దొలంగునో యని తలపోయు
చుండు. ఈబ్రహ్మరాక్షసునిం దోలి రాజుకడ బహుమతులు వడయుకోరికతో ననే
కులు మంత్రశాస్త్రపారంగతులు సనుదెంచి యీభూతంబును బాఱఁదోలం గడంగి
దానిచే భక్షితులైరి. నీవు దానిం జయింపక జీవించియుండవు. ఈవృత్తాంతంబు రా
జెఱింగెనేని కరము నిను సన్మానించు. అని చెప్పుచుండఁగాఁ గవియు వారల వీడ్కొని
యామందిరంబుం బాసి పోయె. నే నామందిరంబుం జొచ్చి యచటి యధికృతులను
బరిచారకులను సనినయనంతరము కవితో మాటలాడందలంచుకొనుచు వారలు సనిన
వెంబడిన యాబ్రహ్మరాక్షసుండు రాఁగా నను వదకయుండి యింతలో నదియు
మరలి పోఁగా నిఁక నీకవికి దీనివలన భయం బుండదని తలంచి వృత్తాంతంబారయ నిగూ

ఘట్టంబున నుంటిని. కవి సనినయనంతరమున నేను వారలకుం గానంబడినచో నాయం దన్యథాబుద్ధిం గావింతు రని యెంచి నన్నుఁ గపటించుకొనకయె యొదిగి యొదిగి కంబం బులమఱువునన యీయిల్లు వెడలి వచ్చితిని. ఇట్లనుటం జేసి కవికిఁ గాంచనమాల యిల్లు సూపి యతనిం దోడ్కొనిపోవుట కనువుపడ దయ్యె.

భోజుఁడు. కుతూహలముతో,,

ఓమధురవచనా! యిప్పుడు కాంచనమాల యెయ్యెడ నున్నది?

మధురవచన. దేవ! భవదీయప్యాలకునికి భయంపడుచు నీలీలావతీదేవి సన్నిధానంబునన యున్నది. అతండు దీనిం దనకడకు రప్పించుకొనం దనవలన నైనంత దనుకను పాయంబులు పన్నుచున్నవాఁడు. దేవిసన్నిధానమువలన నిర్గమించెనేనిం గాంచనమాల యతని మాయాజాలంబునం దగులుకొనక పోదు. ఆకారణమునన దేవియు దాని నెడబాయదు.

భోజుఁడు లీలావతిం గాంచి నవ్వుచు,,

ఓదేవీ! కాంచనమాలం దప్పించుటకును దర్పసారు ప్రతిసంధానంబొనర్పను దగినయుపాయంబుం బన్నవలసియున్నది. ఇందుకు నాకుందోఁచినది చెప్పెదను. వినుము. నాకడ నడపంబుంజట్టునిర్జరుం డనువాఁడు కిరాలు చతురుండు. కాంతలం జేయువిలాసంబుల నభినయించుటయందు వానివలె నెట్టి దిట్టలును శక్తులు గారు. వానిప్రాయంబును గాంచనమాలప్రాయంబుతో సమాన మగుచున్నది. వానిం గాంచనమాలవేషంబు వేసి యది సమ్మతించినట్టులు ప్యాలకునికడ కంపినం గాంచనమాలయందు గలిగిన నిర్బంధంబువాయును. ఇదియ చేయందగినపని. వాఁడు నాకుఁ జుట్టఁడి గాన నతనిం బరిహాస్యునిం జేయుట తగనిది గాదు.

లీలావతి. మందహాసంబు సేయుచుం దలవాంచుకొనుచున్నది.

భోజుఁడు. ఓమధురవచనా! ఈయర్థంబున వానికై ప్రయత్నించునది యెవ్వతెయో! యెఱుంగుదువా!

మధురవచన. దేవ! కమలాలయాదేవీపరిచారిక వేత్రవతి యిందుం బ్రవర్తించి యున్నది. పెక్కుప్రయత్నంబులు సల్పి విఫలోద్యమ యయి మీఁదటికార్యం బాలోచించుచున్నయది.

భోజుఁడు, ఓసీ! యట్లయిన నావేత్రవతితోఁ జెప్పుము. కాంచనమాల రాజభవనసమీపమున నుండుకృతకోరకం బనునుద్యానంబునకు రాఁగలదు. నిజసం నైయుం డునచోటికి దర్పసారుండు వచ్చునేని యతనిమనోగతార్థంబు తెలిసెను. ఇది

రాజస్యాలకుని కెఱుంగం జెప్పుము. అని క్షేత్రపతికిం జెప్పి మఱియుం గృతకోరక వనాధికృతునితోఁ జెప్పి యావనము వివిక్తంబు గాఁ జేయుము. పొమ్ము. అర్జునుని కీవృత్తం బుం జెప్పి చందురుండు దోఁతెంచుట కించుకముందఱ కాంచనమాలానైపథ్యంబుతో నర్యోడకు ర మ్మనుము.

మధురవచన. నప్పుకొనుచు,,

దేవ ! దేవరయాజ్ఞానువర్తనంబుం గావించెదను. అని నిష్క్రాంతయయ్యె.

భోజుఁడు. దేవీ! మనము కృతకోరకోపవనమునం బొలుచు దారుపర్వతకంబుపై నుండుచంద్రశాలకుం జేరి యందుండి మాయాకాంచనమాలతో మదీయస్యాలకుండు ప్రవర్తింపంబోవు వేడ్కలు కొన్ని కన్నులపండువుగఁ జూతము. నిగూఢమార్గంబున నర్యోడకుం బోదము.

లీలావతి. ఆర్యపుత్ర ! మీ స్యాలకుని నందఱు నీకఁ బరిహసింతురు. ఇంక నతండు నలువురిలోఁ దలయెత్తం బోఁడు. బందు వగువాని నిట్లవమానపఱుచుట తగునా!

భోజుఁడు. దేవీ ! వాని చే నవమానింపవలసినది లేదు ! మఱి తనయవినయం బునన తనకుఁ దాన యవమానితుం డయ్యెడిని. చూడుము ; ఆకవివలన నెట్టిదూఱు వడసిన వాఁడు !

లీలావతి. ఆర్యపుత్ర! ఈ వృత్తంబు కమలాలయచెవి కెక్కెనేని దుర్మనాయమానమానస గాదా !

భోజుఁడు. దేవి ! తన సహోదరునిగర్వం బడంగునట్లు కవి వచియించినపద్యం బువిని యాకాంత తన సహోదరునియందు దుర్మనాయమానమానస యయి యుండుం. కాని మఱియెవ్వరియందును విరసంపడం బోదు. అదియునుంగాక వానికి గర్వభంగంబు సేయకపోరాదు. కావింపనిచోఁ వీఁడు సాధువుల కిట్టియపకారంబులు సేసి తిట్టుఁ బడుచుండు. దీన నపకీర్తి నాకును గల్గు. అది యట్లుండనిమ్ము. దారుపర్వతకారోహణంబుఁ గావింతము రమ్ము.

భోజలీలావతులు పర్వతారోహణం బభినయించిరి.

భోజుఁడు. దేవీ ! ఇదె చంద్రశాలకుం జేరితిమి. ఇందు జాలకాంతర్హితుల మైయుండి వేడ్కలు గనుఁగొందము.

అని దేవితో జాలకాంతరోపవిష్టుండై కృతకోరకంబువలనికి దృష్టులు నిగుడించి,,

దేవీ ! అదె కనంగొనుము. నాపాల్యలకుం దగుదర్పసారుండు మధురవచన వచ్చిన కపటంపువలం దగులుకొని కృతకకోరకంబుం బ్రవేశించుచున్నాఁడు. వీఁడు కాంచనమాలా సక్తుండు గావునఁ దద్విరహవేదనాజనితపాండుతాదిగుణంబులం దద్దయు మాఱియుండెడిని.

దర్పసారుండు ప్రవేశించి,,

కట్టా ! కవిని పమయింపం జేసినప్రయత్నంబు వమ్మయ్యె !

పోని వ్యర్థంబు ? కాంచనమాలాప్రాప్తికిః జేసినప్రయత్నంబులు ఫలోన్ముఖంబులు గా నుండె నది యే మయిన నేమి ?

ఉ. కాంచనమాలఁ గాంచి మదిఁ గామశరాహతిఁ గుందుచుండఁ గా,
నంచితమైత్రి వేత్రవతి యాత్మహితం బగుమాటఁ దెల్పినన్,
మించినకౌతుకంబునను మీనవిలోచనఁ గూడవచ్చితిన్,
పంచశరుండు నాపయిఁ గృపావశుఁడౌ గదె నేమి భాగ్యమో !

నలువలంకులు నిరూపించి,,

దైవవశంబున నీయుపవనంబును జనశూన్యంబై యున్నది.

కం. కృతకకోరకము వివిక్తము, సుతనువు ప్రేమమునఁ గూర్చె శుభగతిఁ ? నన్నా,
యతనుఁడు దయఁజూచెను న న్నతులితవాంఛాప్రతిభ మహోన్నతిఁ జేయన్,

ఏలకో తడ వయ్యెఁ గాంచనమాల రాకున్నయది !

కాంచనమాలావేషధారియై యర్జునుండు ప్రవేశించె.

అర్జునుఁడు. ఆత్మగతమున,,

ఏను భోజభూపతినియోగం బనుష్ఠించువాఁడ. కామాతురుండై పశుగతిం ప్రవర్తించునీదర్పసారు నవమానితుం జేసెద. వీఁ డీకసాలపాదపంబుమాటున నుండి కాంచనమాలరాక కెదురుచూచుచున్నాఁడు. నావచ్చినజాడ లెఱుంగఁడు. నాపోలు పవ రెఱుకపడదేని త్వరితగతిం బఱతెంచు. కాన నెఱిఁగించెదను.

ప్రకాశముగ,,

ప్రియసఖి వేత్రవతీ ! మధురవచన నీతో నీకాంచనమాల కృతకకోరకోద్యానవిలోక నోత్సుకతం జెలంగుచున్నది ; దీనిం దోడ్కొనిచని యీవనంబుసొంపు గాన్పింపుము ; ఏను దేవికార్యంబునకుఁ గాఁ జనవలసియున్నది యని చెప్పి నీచేతికి నన్నప్పగించినందుకు నీ వీయుపవనంబునన నన్నొంటి విడిచి పోతివి. ఇదేనాఁటి చెలిమి !

పసిడి యని యారయక పోతివి. ఈయుపవనంబు వివిక్తం బయి యున్నయది గాన నరిపోయె. కానిచో నేమిగతి కావలె? ఇట్టి మోసగత్తె వని యెఱుంగుదు నేని నీతో నేను రానే రాను.

నలువలంకులు దిలకించున ట్లభినయించి,,

సంభ్రమముతో,,

ఆ! ఇయ్యెడ నన్యపురుషులపాలఁబడ యున్నట్లు గానంబడియెడిని. ఏమి సేయవచ్చు! ఏకతంబునం బురుషుం డుండువోటికి ముగుద యొంటిమైఁ జను దెంచె నేని దానిం గాంచి గరగరికగలమగవాఁ డూరకుండునే.

భోజుఁడు. నవ్వుచు,,

దేవి! అర్జునుండు సేయుకపటంపువగలు సూచితివే!

లీలావతి. ప్రాణనాథ! యిట్టియర్థంబులందు మీరలె యాతనిం దిద్దినట్టులు న్నది. మీకు వీఁడడపగాఁడు గాన సర్వజ్ఞులరగుమీవలన ననేకము లగునర్థంబుల నెఱింగియుండఁడా.

దర్పసారుఁడు. మాయాకాంచనమాలం గాంచి. సంతసించుచు. ఆత్మగతమున,, వేత్రవతి యొనరించినయుపాయంబు కరము శ్లాఘనీయంబు. కాంచనమాలయుం జేయఱితిని జిక్కినయది. దీనిని విస్రంభణోపాయంబున వశగతం జేసికొనియెద.

సమీపమునకుం జని,,

ఓవగలాడీ! ఏ నన్యుండను గాను. తడవులంబట్టి నీయుం దాసఁ గాంచుచుండువాఁడను. నన్నుం గాంచి భయంపడఁ బోకుము.

మాయాకాంచనమాల. దర్పసారునిం జూచిన ట్లభినయించుచు. లజ్జావినయసంభ్రమంబులతో మఱియొండుచోటికిం జనియె.

దర్పసారుఁడు. వెంటనంటిచని,,

ఓముద్దులగుమ్మా! నీ వేల న న్నొప్పరికించి చనియెదవు?

ఉ. మారకఠోరశాతసుమమార్గణతాపభరంబు హెచ్చ నీ,
చారుపయోధరస్తబక సంగత చందన పంకలేప మి,
చ్ఛారతిఁ జెందఁ గోరితిని పాంకవగంధిరో నీవు నాపయిన్,
గూరిమిఁ గాంచి నాభవ మకుంతగతి న్నల మొందఁ జేయుమా.

మాయాకాంచనమాల. తలవాంచుకొనియుండె.

దర్పసారుఁడు. కామావేశంబుతో,,

కం. సుమగంధి మాటలాడవె। రమణీ సిగ్గువుడుగుచును వహింపకేర్పవె న,
ద్గమలాక్షి మోవితేనెలు। క్రమముగఁ గ్రోలంగనిమ్ము కనకపుఁబొమ్మా.

మాయాకాంచనమాల. చేతులుకుంజాపులంజాచి,,

చం. సరసము చాలు చాలు నిలు సారసలోచన లొంటి సంధిఁగా,
సరసకుఁ జేర రాఁ దగునె చక్కనివారల కాడికల్ ఘనుల్,
దిరముగఁ గల్గుఁ జూవె యలఁతిం గడుఁ గష్టము గల్గ నక్కటా,
పురుషుల కక్కరల్ గడవ పొల్తుల నొప్పరికింతు రంతటన్.

అని యవ్వలికిం జనుచున్నది.

భోజుఁడు. ఓరి! యర్జునా! భళిరా! నీనుడివినవచనంబులు మెచ్చుకొనం దగినవియ. చక్కనివారల కాడికలు గలుగు నమాట నిక్కంబు.

లీలావతి. ఆర్యపుత్ర! పురుషుల కక్కరల్ గడవ పొల్తుల నొప్పరింతు రన్నది తథ్యంబు గాదో?

భోజుఁడు. నవ్వుచు,,

దేవి యదియు సత్యమే! ప్రవృత్తం బగువినోదంబు గాంచెదము.

దర్పసారుఁడు. అనునయించుచు వెంటంజని,,

చం. నిలుము లతాంగి పోకు కరుణింపుము నాపయిఁ గోప మేలనే,
చిలుకలకొల్కిరో! భయముఁ జెందకు బంటను నేను నీకు నీ,
లలితవినూత్నయౌవనవిలాస వశీకృత మానసుండనై,
పలచితి నిల్వరేను పెరవాఁడను గాను మృగాక్షి గావుమా.

అని యామాయాకాంచనమాలచెయిపట్టెను.

మాయాకాంచనమాల. మొగమోరఁజేసికొని,,

శ్లో. సారతర మైనముత్యాలహార మొకటి। కపికిఁ దొరకిన మాణిక్యమును గాంచుమీఱ,
శేహనమొనర్చు నాసన మూహ నెత్తుకొని నటించుచు గాక తద్గుణముఁ గనునే,

భోజుఁడు నవ్వుచు,,

ఓరియర్జునా! మర్కటసాదృశ్యముచే బాగుగవీనినధిక్షేపించితివి. మాకహిమందు గాన వెండియు ని నన్నుసరింపం గడంగెడిని.

దర్పసారుఁడు. నెవ్వెఱపడినిలిచి వెండియు ననునయించుచు,,

ఉ. కోమలి రిక్తకోపములు గూడునె యొప్పటికైన నాపయిన్,
గాముని లీలలం బ్రణయగౌరవరమ్యము లైనకిన్కలం,
వేమఱు గాంచబోయెదవు వేడుక నన్నలయించె దింతయే,
సామజయాన మోడి యిఁకఁ జాలును లీలల నేలు గ్రక్కునన్.

అని చుబుకంబుం బట్టి యెత్తి ముద్దుగొనం బోయె.

మాయాకాంచనమాల. తటాలున వానిచేయిఁ దట్టివేసి,,

గీ. చనునె నీ కిటు పెద్దలచాటుఁ బాయ । కుందుముగుదలయందు దిట్టలుచితపక్షమ,
దప్పి నడచుట నీకొప్పుతనము సకున । దగినవిధమున నడచుకోఁ దగును నీకు.

దర్పసారుఁడు. ఆత్మగతమున,,

పయింబయిఁ బడఁ తులతో మెండొడ్డం గూడదు. కాన నిప్పుడు బలాత్కరించుటవలన నివర్తించుకొనుట యుత్తమంబు.

మాయాకాంచనమాల భుజంబు వదల్,,

ఉ. సారమసారముం గననిచానలపొందును గాంచుకంటె నా,
సారమెఱుంగు నాతిముఖసారసవీక్షణమేనిఁ జాలు బో!

మాయాకాంచనమాల. అసూయనభినయించుచు,,

ఉ. పూరుషపుంగవామణులబుద్ధులు శుద్ధ లెఱుంగ కానతోఁ,
జేరిన వారికూటములు చీయనరే కమలాక్షు లెల్లెడన్.

భోజుఁడు దేవి! మనుష్యుఁడు కాంచనమాలావేషంబుం దాల్చి యాదర్పసారుని వంచించుపంచు మించినవేడుక గలిగింపదే! ఇంతకుం గాంచనమాల మధురవచనచే బోధితయై తనయింటికిం బోయి యుండు. ఈదర్పసారుండును వంచితుం డయ్యె. ఇఁక వీరలు నివృత్తులౌట మంచిది.

దర్పసారుండు. ఆత్మగతమున,,

ఈ కన్యకామణి చేతులంతిం జిక్కియుం దప్పిపోవునట్లున్నది. ఏమి సేయనగు?

ప్రకాశముగ,,

కం. కరుణింపుము నాపయి నో । యరవిందదళాక్షి నీదునంఘ్రిలకును నా,
శిరముఁ గదియించి మ్రొక్కెద । పరవశ్ణిని నన్ను నేలు వాంఛలు మీఱన్.

అని మాయాకాంచనమాల యడుగులపయిం బడుచున్నాఁడు.

అర్జునుఁడు. నవ్వుచు,,

ఓరాజస్యాలకా! నేను వనవర్ణినిని గాను. ఇది మాయ మర్దళుండవ, నన్నుం గాంచి యేల మరులుపడియెదవు?

అని చీర విడిచి పాఱవైచి,,

ఓస్యాలకా! రాజును దేవియు నీవడుపాట్లు దాయపస్వ్రతకారూఢులై గాంచు చున్నవారు. ఇఁక నీవురాజునెదుట మోముఁ గాన్పింపం దగదు గాదు. పోఁ బోదుంగాక.

అని నిష్క్రాంతుం డయ్యె.

దర్పసారుఁడు. సెవ్వెలపడి. కొంతసేపూరకుండి. దీనాననుండై. ఆత్మగతము॥ ఆ! మోసపోతిని. ఏమి సేయవచ్చు! కామాంధునకు జ్ఞానంబు మాసిపోవుం దను నన్నది యథార్థంబయ్యె. ఇఁక నీయూర నుండి రాజుమొగంబు గాంచుటకంటె నవమానం బేమియు లేదు. ఇఁక నింటికిం జనుట యుత్తమంబు గాదు. నిజనగరంబున కరిగెద.

అని నిష్క్రాంతుం డయ్యె.

భోజుఁడు. సంతసంబుతో.

దేవి! ఈ మానహీనుని నూరువెలువడున నెంచియుఁ గమలాలయకు నొరవోఁడి యట్లు సేయకుంటిని. ఇప్పుడు విధివశంబున వీఁడె మనపత్తనంబు వదలి పోవనిశ్చినట్లయ్యె. ఇఁక నాయెదుటికి రా నోనాడును. కాంచనమాలాకవీంద్రులవృత్తాంతం బారయుదము. నగరువకుం బోదము. మధురవచనకథకుం గళాలాప నంపి వృత్తాంతంబుఁ దెలిసికొందము.

అని నిష్క్రాంతులైరి.

ఇది కాళిదాసచరిత్రప్రకరణమునందు

సప్తమాంకము సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీరస్తు.

కాళిదాసచరితప్రకరణము.

అష్టమాంకము.

కలాలాప ప్రవేశించి,,

ఏను భోజలీలావతులయాజ్ఞానువర్తినినై మధురవచనయింటికిం జనియెద. గతదినాంతంబున దారుపర్వతకమునుండి దిగివచ్చి రాజును రాణియు నన్నుం జీరి యోపి కలాలాప! దర్పసారుం డర్జుననికపటంబున వంచితుండై యీయూరు వాసె. కాంచనమాల నిర్బంధంబు నివృత్తం బయినది. నీవు మధురవచనకడకుం జని దానినడుగుము. కాంచనమాల యింటికిం జనినయనంతరము కవిసంప్రాప్తి దాని కయ్యెనా! లేవా! ఇది తెలిసికొని రమ్ము. అని యానతి చేసి పంపిరి. ఏనును మధురవచనయింటిదాపునకు వచ్చితిని. అదె నాప్రియసఖి మధురవచనయు నతిత్వరితగతి నెక్కడకో చనంబయునదై వచ్చుచున్నది.

మధురవచనప్రవేశించి. సంశయంబుతో,,

ఏలకో రేపకడన ప్రియసఖి కాంచనమాల నన్నుం బిలువ నంపినయది. ప్రియసంప్రాప్తివలన సంతసంబు గూరుచుండినయాకాంత కేదేని కొఱంత యుండునో! లేనిచో నన్నేల రప్పింపం బూనినయది?

ముందుకు దృష్టులు నిగుడ్చి. వైచిత్ర్యంబుతో,,

రాజాంతఃపురపరిచారిక కలాలాప యిదె నాకడ కేగుదెంచుచున్నయది. ఏదేని కారణంబు లేక యిది రాదు. కాన నారయ నగు. ప్రియసఖి! కలాలాప యంతఃపురపరిచారిక వగునీకు మావంటివారియిండ్లకు రాఁ గతంబు వీనులకు విందై యుండును. ఎఱింగింపుము.

కలాలాప. ప్రియసఖి! అవన్నియు న ట్లుండనిమ్ము. కాంచనమాలకుం ప్రియసంప్రాప్తి యయ్యెనా! ఈవృత్తం బారసి రమ్మని భోజలీలావతులు నన్ను నీకడ కంపిరి.

మధురవచన. ప్రియసఖి! లీలావతీదేవికిం గాంచనమాలయందుం గలప్రియంబు కడు నధికంబు; కాన విచారించుకొని రమ్మనినయది. చెప్పెదను వినుము. అర్జునుండు కాంచనమాలావేషంబుం దాలుచుకొని కృతకోరకోద్యానంబునకు నాతోఁ జనుదెంచె.

రాజస్యాలకునికార్యంబులందు వ్యాపృతలై యుండు నేత్రపటీప్రధానలు వారిం గాంచ నమాలయే యని యెంచి త్వరితతరంబుగ నతనికి వృత్తాంతము విన్నవించిరి. అంతట నేత్ర పటికపటంపుం గాంచనమాల ననుసరించె. అది గాంచి యేను దాని నెడబాసి పోయి కాంచనమాలాగ్రహణనియుక్త లగుదాసికలు తమకార్యంబు ఫలించిన దని యేమఱు పాటున వారివారియిండ్లకుం జనఁగా నతినిగూఢమార్గంబునఁ గాంచనమాలం దోడ్కొని తెచ్చి దాని యింట విడిచితిని. ప్రియసఖి కవిగతం బగుచింతతో విషాదంబు నొం దుచు స్నానాదులు నిర్వర్తించుకొని సౌధోపరిదేశంబున నుండి చలువలంకులు దిలకిం చుచుండె. అప్పుడు తత్సమీపరథ్యయం దాకవివయుండు చనుచుఁ గాంచనమాలం గాంచి యిట్లనియె.

శ్లో. * ఝుడితి ప్రవిశ గేహం మా బహి స్తిష్ఠ బాలే,
గ్రహణసమయవార్తా శ్రూయతే శీతరశ్మేః,
తవ ముఖ మకళంకం వీక్ష్య నూనం స రాహు,
ర్గ్రసతి తవ ముఖేందుం చంద్రబింబం విహైవ.

---

* టీ. బాలే = ఓపడుచా! ఝుడితి = వేగముగ, గేహం = ఇంటియందు, ప్రవిశ = ప్రవేశింపుము. బహిః = వెలుపల, మాతిష్ఠ = ఉండకుము. ఏలయనఁగాః— శీతరశ్మేః = చంద్రునికి, గ్రహణసమయవార్తా = ఉపరాగము సంభవించుసమయ మను వార్త, శ్రూయతే = వినంబడియెడిని. ఈయూరఁ జంద్రగ్రహణము గలుగం బోయె డుమని వదంతి వినంబడుచున్నది యని యర్థము. చంద్రోపరాగము గలిగినఁ గలుగ నిమ్ము! అందుకై వెలుపల నుండక యింటిలోపలికి జనవలసిన దేమి యన్నచో:— అట్లు పోనినాఁడు గలిగెడుకష్టము దెల్పుచున్నాఁడు. స రాహుః = ఆచందురుని మ్రింగం గడంగురాహువు, తవముఖం = నీమొగమును, వీక్ష్య = కని, చంద్రబింబం= చంద్రబింబమును, విహైవ = వదలిపెట్టియే, అకళంకం = కళంకరహితుఁడైన, తవము ఖేందుం = నీయొక్క ముఖచంద్రునిని, గ్రసతి = మ్రింగెడిని. నిర్దోష మగువస్తువు దొరి కనేని సదోషమగువస్తువును గోరరు. కాన నకళంక చంద్రుండైన యీప్పనీమొగంబుం గాంచి కళంకి యగుచంద్రుని వదలి రాహువు నీమొగంబును మ్రింగంబోవు. నీమొ గంబు కళంకము లేనిచంద్రబింబముపగిది నొప్పుచున్న దని భావము.

ఈ శ్లోకమునకు సరియయిన యాంధ్రపద్యము.

చం. ఘనకచ యింటిలోపలికిఁ గ్రక్కునఁ బొమ్మిఁక బైఁట నుండఁగా,
జన దుపరాగవేళ యిది చంద్రుని కంచును బౌరు లాడుటల్,
వినఁబడె నీముఖేందువును వీడక రాహువు గాంచెనేని భా,
మిని యకళంకి మ్రింగుఁ గడిమి న్సకళంకునిఁ బాసి శీఘ్రతన్.

ఇట్లు కవి వచియించినపలుకులు విని యతనిరసికతావిశేషంబునకు మనంబున మెచ్చుకొనుచు పండియు నాతనిసరసోక్తిసుధారసంబుం గ్రోలం దలంచి యూరకయుండఁగా నా కాంచనమాలభావం బెఱింగి నే నాకామినీమణి కంచుకము దాల్పకయుండుట మనంబునం దలంచుకొనుచుఁ గవిం గాంచి యో కవికులతిలకమా! యిది యింటి లోనికిం జని చేయవలసినకార్యం బే మేనిఁ గలదా! ఆనతిమ్ము అని యడుగఁగా నాతండు గాంచనమాలం గాంచి,,

శ్లో. * కనకాంగి కలయ కంచుక మనయో స్తనయో ర్జవేన ఘనతరయోః,
పురుహూతదిగ్విభాగా దుదయతి కోకారి రద్య పరిపూర్ణః.

అని చెప్పిన నాతనిసుధామధురంబు లగుచతురోక్తుల కలరుచు నా కాంచనమాల వేగంబ సౌధతలంబు డిగ్గి పరిచారిక యందిచ్చునారంజపు రైక దొడిగికొని సఖీకదంబకంబు తోడ రాఁ దనగృహబహిర్ద్వారదేశగతుం డైన తనసరసుని నెదుర్కొనం జను దేరనప్పుడు కవివరుండును బ్రణయరసపరిప్లుతంబు లయి మందహాసరోచిరుదంచితంబు లగు నుదారకటాక్షవీక్షణంబుల నా కాంచనమాలముఖాంబుజంబుపయి నోలయించిన సిగ్గుపడుచు నా ప్రియసఖి తనకేలం దమ్మిం బయింటచెఱంగు నెత్తి మోముదామర కడ్డముచేసికొని సుస్మితంబు సేయ నది గని కవి యిట్లనియె.

శ్లో. † ఉచితం గోపన మనయో స్తనయోః కనకాద్రికాంతితస్కరయోః,
అవధీరితవిధుమండలముఖమండలగోపనం కిమితి.

---

* టీ. కనకాంగి = బంగారమువంటి యొడలిచాయగలదానా! ఘనతరయోః = కడుఁగొప్పవియగుఁ అనయో స్తనయోః = ఈ స్తనములకు, జవేన = వేగముగ, కంచుకం = రవికను, కలయ = తొడుగుము. అద్య = ఇప్పుడు, పురుహూతదిగ్విభాగాత్ = తూర్పుదిశయొక్క భాగమునుండి, కోకారిః = జక్కవలకుసూడగుచంద్రుఁడు, పరిపూర్ణః = కడుఁబూర్ణుండై, ఉదయతి = ఉదించెడిని. ఓకాంతా నీయొక్క కుచములు జక్కవ లగుటంజేసి చక్రవాకవైరి చందురుం డుదయ మగునేని కుచచక్రవాకంబులు విరియుం గాన వేగముగఁ గంచుళికఁ దొడుగు మనుచున్నాఁడు.

ఈ శ్లోకమునకు సరియాయిన యాంధ్రపద్యము.

కం. కనకాంగి గబ్బిగుబ్బల। మినుపడఁ గంచుళిక దొడుగు ముద్దియ యదిగో,
కను కోకవైరి యేతెంచె। ఘనమండలుఁ డగుచుఁ బొడముఁ గాఁ బ్రాగ్దిశలోఁ.

టీ. † కనకాద్రికాంతితస్కరయోః = బంగరుకొండవన్నెలుదొంగిలించిన వగుటంజేసి, అనయో స్తనయోః = ఈ నీ స్తనములకు, గోపనం = దాపటికము, ఉచితం =

అనిన నతనిసరససంభాషణామృతలహరీపరంపరల నోలలాడుచు నానందపరవశం బగుచిత్తంబుతో నమ్మత్తకాశినీతిలకంబు మానసంబునఁ గుతూహలంబుం గాంచుచుండు నదియయ్యు లజ్జాగ్రహగృహీతయై యూరకున్న నాశ్చర్యంగా నవతీపతిసంభాషణం బెఱింగి యే మెల్లరమును బూన్ప నాసరసాగ్రేసరుఁ డీకిం గైదండ యొసంగి తోడ్కొనిచని కేళీమందిరంబున ననల్పసుఖదం బగు తల్పంబునం గూర్చుండం జేసినాఁడు. అంత మేము మాయింటికిం జనుదెంచితిమి. కాంచనమాల యింతకు ముందె నన్నుఁ దిక్కరింపఁ గతి రమ్మని చెప్పి పంపె. కతంబు స్ఫురియింపదు. ఇదియ ప్రవృత్తం బగువృత్తాంతంబు. ఇది దేవికి నివేదింపుము. వైళంబ యేను గాంచనమాలమందిరంబునకుం జని యది నన్ను రమ్మనిపంపినకారణ మారసి దేవీసన్నిధానంబునకు వచ్చి విన్నవించుకొనియెదను. ఒకలాలాప దేవి తపాతపపడుచుండును పొమ్ము. ఏఁ జనియెద.

అని దాసితో నిష్క్రాంతయగు.

ప్రవేశకము.

తగినదియే. ఇతరులసొత్తు దొంగిలించిన వారలను రాజభటులకంటికిం గనంబడకయుండ దాచియుంచుట యుక్తమే యనునది లోకవ్యవహారసిద్ధము. కాన బంగరుకొండ వన్నెలం దొంగిలించినది యైనకతంబునం గుచంబులను కంచుళికచే మూసిపెట్టుట యొప్పిదంబ యగు నని భావము. అవ... పదం—అవధీరితశశధరమండల = చంద్రమండలమును దిరస్కరించినదియగు, ముఖమండలం=ముఖమండలమునకు, గోపనం=దాచుట, కిమితి = ఎందుకు? ఇతరులను దిరస్కరించి విఱ్ఱవీగుచుండువారిని దాపఱిక మొనర్ప వలసినది లేదనుట లోకవ్యవహారసిద్ధము. కాన చంద్రమండలమును దిరస్కరించి విఱ్ఱవీగుముఖమండలమును దాపఱికముసేయ నుచితంబు గాదని భావము. స్తనములఁగప్పికొనుట యుచితమే! ముఖ మేలగప్పుకొనియెదవు? ఇది తగదని భావము.

ఈ శ్లోకమునకు సరియయిన యాంధ్రపద్యము.

చం. కనక మహీధరేంద్రశుభ కాంతులఁ బల్మఱు దొంగిలించుటన్,
స్తనకలశద్వయంబునకు ధారుణి గోపన మొప్పు గాని యీ,
ఘనమునకు న్శరచ్ఛశిఘనప్రభల న్నిరసించిమించుచున్,
చనరుపుఁ జెందుదానికిని దాఁపఱికం బొనరించు టొప్పునే.

కాంచనమాల ప్రవేశించి. దీనత్వముతో,,

నా ప్రియసఖి మధురవచన యింకను రాకున్నది. ఏఁ జెప్పిపంపి తడ వయ్యె.

మధురవచన ప్రవేశించి. ప్రియసఖి కాంచనమాలా! నీకోరినకాంతునిం బడసి యీ సంతోషాంబునిధియందుం దేలనివిధంబు నీవిన్నవైనమొగంబు దెలుపుచున్నది. మఱియును.

చం. మలయజపంకలేప మిటు మాయక యున్న దిదేమి చన్నులన్,
గలసినపత్త్రభంగములు గండములం జెడకున్న వేల ని,
స్తుల మగునోష్ఠబింబమునఁ దోరపుదన్తమలంపు రాగముం,
గలయక యున్న దేమి కలకంఠిరొ యుక్తివొక్కొ నాథుపై.

కాంచనమాల. ప్రియసఖి : యే మనియెదవే! ప్రాణనాథునిమోము గనంబడుటకు ముంద ప్రణయకోపమా! ఇంతలే నీమాటలు.

ఉ. కోప మదేల నాపయిఁ గోర్కులు నే కొనసాగకున్న వో,
రూపవతీవతంసమ! నిరూఢిగఁ జెప్పెద నాయకుండు సం,
తాపపరీతుఁడై వ్యసనతప్తమతిం గడుఁ గుందుచుండెఁ గా,
నే పగిది న్సుఖంబుఁ గను నింతి కృపాకలితాంతరాత్మతోన్.

మధురవచన. ప్రియసఖి ప్రణయంబు విశేషించిన నల్కగల్గుట చిల్కలకొల్కులకుం దగునర్థంబు గాన నడిగితిని. ఇట్టికారణము లేనినాఁడు రసాభిజ్ఞశిఖామణి యయ్యు ననురక్తయును సౌభాగ్యలక్ష్మీనవావతారయుందుం బూర్వమనుమోదితయైన దానియందుఁ గ్రీడావిముఖుండై యుండం గతం బెద్దియో!

కాంచనమాల. ప్రియసఖి! నాథుండు నాయం దనురక్తుం డగుట యథార్థంబ. ఇతండు కాంతాంతర సమాసక్తుండై తద్వియోగంబునం గుందుచుండు విధంబు గానం బడియెడి. బలవద్వియోగవ్యథావివశుండు తనయభీష్టాంతరంబులం బాటింపకుండుట తెల్లంబ కదా!

మధురవచన. ప్రియసఖి! ఆయర్థం బటుండనిమ్ము. గతరాత్రియం దతఁ డెట్లు ప్రవర్తించెనో యెఱింగింపుము.

కాంచనమాల. ప్రియసఖి చెప్పెదను వినుము.

ఉ. ఆరసికోత్తముండు ప్రియ మార సుఖాంబుధి నోలలాడఁటన్,
గోరక మన్మథాస్త్రచయగుంఫితవేదన కోర్వలేక తా,
సారెకు వెచ్చ నూర్పుచును సర్వము పై మది నీసడించుచున్,
వారనిబాష్పసంతతివివర్ణముఖాబ్జముతోడఁ జింతిలున్.

ప్రియసఖి ! యేమి సేయుదు. ఇంతులకు మూలంబు తాపంబని యెడంత
మనియేఁ జేసిన శీతోపచారంబులందు,

చం. తనువునఁ జందనం బలఁదఁ దక్షణమాత్రన పెట్లఁబాసె నా,
తనసుమమాల్యసంతతులు తాపమునం బడినట్లు వాఁడె నే,
మనియెదఁ దారహారము లహో యుర మంటినఁ గంద ప్రేల్చెడిన్,
ఘనఘనసారలేపము నికామగతి జ్వలియింపఁ బూనెడిన్.

ఇట్టి దురంతసంతాపవేదనావశీకృతస్వాంతుండైన యామనోహరాంగునికి,

కం. సర్వలోకైకమంగళసార మైన। తనువు విరహజపాండిమాధార మగుచు,
జిక్కి యభినవసౌభాగ్యశేష మయిన। సుందరాకారరేఖతో నందగించు.

మఱియు నాలోకోత్తరసౌందర్యలక్ష్మీస్వయంవరపతి యగునాప్రాణనాథుండు
నాకడకుం జేరిన దాదిగ.

చం. పులకలు గ్రమ్ముచుండు మొయి పొరిఁబాష్పము లైవశమ్ములన్,
కలితవిమూర్ఛనాశతవికంపిత మై వెతఁ గాంచుమానసం,
బలఘుసుశోచిశేష మయి యాదము మీఱుచుమేను కగ్గ యా,
కులపడఁజేసె నామనము ఘోరతరాత్రి మునుంగఁ జేయుచున్,

ఇవ్విధంబున రేయి యంతయుం గడిచినం బ్రభాతశేషంబున సంయతమాధ
న్యచరితుండు.

ఉ. తానము సల్ప నిచ్చ మదిఁ దాల్పఁడు పేమఱుఁ బల్కరింపఁగా,
దీనతతోడఁ జల్కు నతిదీర్ఘతరోద్గతమారుతాస్యుఁడై,
మానినిచింతతోడ నసమానవిలాసముఁ బాసి యుండు ను,
మ్మోనవనీరజాక్షి యెది యొక్కొ ? కతం బిదిఁ డిట్టు లౌటకున్.

మధురవచన. ప్రియసఖి ! ఇందుకుం గతంబు గలదు. మధుమంతపురాధినేత
కూఁతురీతనికిం బ్రాణనయిత. ఏకారణంబుననో దాని నెన-బాసి యితండు విరోగవ్య
థావివశాంతఃకరణుండై యుండెడిని. దానిరామణీయకం బనన్యసాధారణము.

బ్రహ్మరాక్షసున్న మానితమై యాశాఖోపరి నూతనమందిరాంతరంబున నాకంటికిం గనం బడియె. ప్రియసఖి ! లోకంబున నెందఱో సుందరాంగులు గలరు గాని యానిరవద్య రూపోపేతవంటి నాతి యీ భూతలంబున నుండదు. వినుము.

ఉ. ఆ నవమోహనాంగి కమలాలయ యే యన వచ్చు నాసరో,
జానన రూపసంపదల కచ్చెరు వందక పోరు లోకు లా,
చానవయోవిలాసములచారుత నేఁ బొగడంగజాల నో,
మానిని దానిఁ బాసి భువి మానవసత్తముఁ డోర్వఁజాలునే.

ఆకాంతం గాంచి యాకవివరుండు దానివిరహవ్యధావివశత్వంబునను వగచి బాష్పకలితేక్షణుండై భూతనాథునితో నెండియు నిది యెందుచోటికి దీనిం జేర్పుమని ప్రార్థించిన నాబ్రహ్మరాక్షసుం డట్ల యొనరించె.

కాంచనమాల. ఆ! ప్రియసఖి అట్టియనురూపవయోగుణోపేతయుం దనురక్తుండు గాననే యితరానురాగంబు తద్విరహవ్యధాకులితహృదయుం డగునితనియుల్లంబున రసభావంబుం జెందక యున్నది.

ఉ. ఆరుచిరాననం గలసినంతట గాని ముదంబుఁ జెందఁ డా,
సారవిచారుఁ డీనరసుసఖ్యము జన్మఫలం బదెంతయుఁ గా,
చారుముఖీవతంసము విచారము నేయుము దానిఁ జేర్పఁ గా,
బోరన సర్వయత్నములు పూనికఁ జేయుట యొప్పిదం బగుఁ గా.

ఆరమణీవతంసంబుం బడసెనం గాని యీతనిదురవస్థావిశేషంబు నివర్తింపదు. అది నివర్తింపనినాఁడు నాకు నీతనితో సుఖం బనుభవింపం బోలదు. కాన నాకాంతాసమాగమం బీకవివర్యునికిం గలుగం జేయ నగును. ఇందు కను వేదియో యెఱుంగను.

మధురవచన. ప్రియసఖి భోజునికిని కవికిని పరస్పరసమావేశం బయినం గాని యీకార్యంబు సాధితంబు గాదు. ఈవృత్తాంతంబు లీలావతీదేవికి విన్నవించి తన్మూలకముగ రాజుచెవి కెక్కింపం జనును. భోజభూపతి కవులయం దరమనురాగంబు గలవాఁడు. ఈకవివరునిం గాంచం గోరుచుండెడిని. ఈతనిం గనుంగొనె నేని కరూశదేశపతికి వర్తమ్రం బెట్టించి యానాతిం దెప్పించి యితని కర్పింపం గలండు. తొలుత నీకభినవతారుణ్యంబు గలుగం జెప్పిన యర్థంబు వినియే యితనియతిమానుషప్రభావంబునకు నచ్చెరు వొందుచున్నాఁడు. ఇట్టియద్భుతచరిత్రంబులు పెక్కులు కవివరుని యందుం గాన్పింపఁబడె. అవియు నతనిచెవి కెక్కినవి. కవియును రాజసన్నిధానం

బునకుం జను. పిరికింబరస్పరమైత్రి గల్గక పోను. ఇంగన భువనేశ్వరీపాదప్రణామంబు సతతము సేయుచుండుదునేని కార్యంబు సనకూడును. మీఁ జని లీలావతీవృత్తాంతం జెతింగింతు. నీవు భువనేశ్వరిం గొలుచుచుండుము. ఉద్దిష్టకార్యం బను కూలింపక పోదు.

ముందుకు దృష్టులు నిగుడ్చి. వైచిత్ర్యంబుతో,,

ఓకాంచనమాలా! ఇది యేమి వింతయో. ఆర్యుండు బుద్ధిసాగరుండు తా నేనాఁడేని యీవంకకు వచ్చినవాఁడు సన్నుతుండై ఘాతాంజనంబులు దాల్చి వైదికకర్మోచిత వేషంబుతోఁ బాదచారియై యిట్యేవ రేఁకుదెంచుచున్నవాఁడు. ఈతఁడాని ముఖ్యామాత్యుండిప్పు డిట్లు రాఁ గతం బేమొకో! ఇకఁ దెల్పుడు కేఁగెదనో.

ససంభ్రమముగ,,

ఎక్కడకో యన నేల ? మనయింటికే వచ్చుచున్నాఁడు.

కాంచనమాల. ప్రియసఖి! ఒకనాఁడేని యిట్లు రానివాఁడు తాన యిప్పు డిటు వచ్చుటకుం గారణము మహోత్కంఠ గనంగొనవలయు నదియెకాని యొండు గాదు. కవియు నింత ప్రొద్దెక్కినను నిద్రించుచున్నాఁడు బడలి యుండెడిని. త్వరితగతి లోనికిం జని బుద్ధిసాగరునిరాక కవికి నివేదింతుఁగాక.

అని మందిరాంతరాళంబునకుఁ జనం గడంగుచున్నది,,

బుద్ధిసాగరుండు ప్రవేశించి. సత్వరముగ,,

ఓకాంచనమాలా! నన్నుం గాంచి నీవు త్వరితగతిం జనుటకుం గారణం బెఱుంగుదును. కవి యెందు శయనాగారంబున లేన నిచ్చెద. అతనికిం బరిశ్రమము గొలుపంగ జనను.

అని మందిరాంతరప్రవేశ మభినయించుచున్నాఁడు.

శయనస్థుం డయి కాళిదాసుండు ప్రవేశించె.

కాళిదాసుఁడు. శయనంబునం దుపవిష్టుండై.

ఆర్య బుద్ధిసాగర! నీ విచ్చోటకుం జనుదెంచుటకుం గతం బెయ్యది!

బుద్ధిసాగరుఁడు. ఓమహాత్మా! వినుము పండితజనని కడు వృద్ధ నీ వీయూరికిం జనుదెంచిన నాఁడిగ నుసి గప్పిన నిప్పువంటివాఁ డితం డని చెప్పుచు వచ్చినది. కరము దేవపితృ సమారాధనంబునం దత్పరయై యుండినది. పతిభక్తిపరాయణ.

ఆయమ నీ ప్రభావంబుం గల తెఱంగున నెఱుంగు. ఆసతి తనప్రాణప్రయాణసమయం బున నన్నుం జీరి యోబుద్ధిసాగర! నేను పరలోకగత నైనయనంతరము నాకుం జేయ వలసినయౌర్ధ్వదైహికక్రియాలయందుం గళాచంద్రుని నిమంత్రితుం జేసి యతనియందు మనంబున నీసడించుకొనక భోజనం బిడవలయు. అట్లైన నేం బరితృప్తిం గాంచి యచ్యుతం బగుపదంబును బితరులయనుగ్రహంబునం బడసెద. ఇదియ నాయిష్టార్థంబు. అని నుడివిన నేనును. మాతృవాక్య మనశ్యానుష్ఠేయంబు గాన నట్ల యొనరించెద నంటిని. నాతల్లియుం బరలోకగత యయ్యె. తదిష్టార్థంబు నెఱవేర్ప నిన్నుం దోడ్కొని పో వచ్చితిని. ఈదినమున భవదీయపాదకమలరజఃపూతంబై నాయిల్లు సకల సాధు జనసంసేవ్యం బగుం గాత.

కాళిదాసుఁడు. బుద్ధిసాగర! నీనుడివినవచనంబుల కడ్డు గలదా! అట్లేఁ జనుదెంచెదను. నిమంత్రణోపాయంబునకుం బూర్వభావి కార్యంబులు సిద్ధపఱుచుకొనుము.

బుద్ధిసాగరుఁడు మహాత్మా! అనుగృహీతుఁడ నైతిని.

అని నిష్క్రాంతుం డయ్యె.

కాళిదాసుఁడు. ఓ ప్రాణదయితా! కాంచనమాల! ఏలకో నామానసంబు దుఃఖాకులం బగుచు సంతపించుచున్నది. ఎవ్వరితో నైన మాటలాడ నొల్లను. రాతిరి నిదురలేమిం జేసి యించుక శిరోవేదనయు బాధించుచున్నది. సూర్యుండు నడిజాముననెక్కునేని నా కెఱింగింపుము. అప్పుడ లేచి బుద్ధిసాగరునియింటికిం జనవలయు. ఈ శయనాగారంపుందలుపులు మూసికొని పొమ్ము.

కాంచనమాల. ప్రాణనాథ! యట్లయే నిచరింపుఁడు.

అని తలుపులు మూసి నట్లభినయింపం గాళిదాసుండు నిష్క్రాంతుఁడయ్యె.

మధురవచన. ప్రియసఖి నేను దేవిలీలావతి కీవృత్తం బెఱింగింపం జనియెదను. నీవు స్నానాదులు నిర్వర్తింపం బొమ్ము.

అని కాంచనమాలతో నిష్క్రాంతయయ్యె.

ఇది కాళిదాసచరిత ప్రకరణమునందు

అష్టమాంకము సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీరస్తు.

శ్రీరాధాకృష్ణపరబ్రహ్మణేనమః.

కాళిదాసచరిత్రప్రకరణము.

నవమాంకము.

భోజుఁడు లీలావతియుం బ్రవేశించుచున్నారు.

భోజుఁడు. దేవి! యీదిన మేము విద్వత్సభయం దుండు నప్పుడు శంకరుం డనుకవివరుండు సమరించి యొకపద్యంబు పఠియించె. అందు కలరి యేను వానికిం బండ్రెండులక్షలధనం బొసంగితిని. అట్లు లొసంగినందుకు మదీయహృదయగతం బగు కారణం బెఱుంగక కవులు తదితరు లగువారు విభ్రాంతమనస్కులై ఈ రాజు సమస్తశాస్త్ర విశారదుఁ డయ్యును లక్షధన మిచ్చుటయు గ్రామ్యోక్తి యగు శంకరునికిం బండ్రెండు లక్ష లిచ్చుటయు నాతని యవివేకం బని యనుకొనుచు నాయం దసూయాకులురై కోపంబు దీపింప వర్తించుటం గాంచి యేను వారికి యుల్లసిత నంతనం జను దని తలంచి రాజ్యకార్యవ్యాజంబున నింటికి నేతెంచితి?. నాయందు కవి యహంకారం బుపశాంతం బయ్యెనో లేదో యెఱుకపడకున్నది. తెలిసికొన వలయు. ఈ పరిచారిక నొకదాని నంపి నాచామరగ్రాహిణిని నీత యను దాని రప్పింపుము.

లీలావతి. ప్రాణనాథ! అట్లరా,

అని కలాలాపం గాంచి,,

ఓసి నీవు సభకుం జని నీతం దోడ్కొని రమ్ము.

కలాలాప. దేవీ! ఇదె నీయాజ్ఞ నిర్వహించెదను.

అని నిష్క్రమించి మొండియుం బ్రవేశించి,,

దేవ! ముఖ్యామాత్యుం డార్యుండు బుద్ధిసాగరుఁడు జలపూరితసువర్ణకుంభం బులు మోచుకొని యుండు బ్రాహ్మణులతో వాకిట నిలిచి భవద్దర్శనంబునకు వేచి యున్నవాఁడు.

భోజుఁడు. సంశయించుచు. ఆత్మగతముగ,,

ఇప్పుడు వృద్ధ యగుబుద్ధిసాగరునితల్లి కాలగతిం జెందియుండుటం జేసి తదౌర్ధ్వదైహికకృత్యంబుల వ్యాపృతుండై యుండవలసినవాఁడు బుద్ధిసాగరుం డిందులకు

జనుదెంచుటకుం గారణంబు బలవత్తరంబై యుండకపోదు. మఱియుం బూర్ణకుంభం బులు దాలుచుకొని యుండుబ్రాహ్మణులం దోడ్కొనివచ్చుట యేలకో;

ప్రకాశముగ,,

ఓసి! రమ్మని చెప్పుము.

కలాలాప. దేవ! అట్లయ,

అని నిష్క్రాంతయై బుద్ధిసాగరునితోడను బూర్ణకుంభంబులు దాల్చిన బ్రాహ్మణులతోడను బ్రవేశించి,,

ఆర్య! అమాత్యసత్తమా! రాజు మధ్యాహ్నస్నానశాలాపురోవర్తిమండప మున నుండి భవదాగమనంబునకుం బ్రతీక్షించెడిని. ఉపసర్పింపుము. ఏను దేవియానతి సేయంజనియెద.

అని నిష్క్రాంత యయ్యె.

బుద్ధిసాగరుఁడు. భోజునికి సమీపించి,,

ఓరాజా! మన మీదినమునందు జన్మసాఫల్యంబుం గంటిమి. స్వర్గలోకంబున నుండుమందాకినీపావనతీర్థంబు లివి బ్రాహ్మణులచే సువర్ణఘటంబులందు మోపించు కొనితెచ్చి యున్నాఁడను. ఇందు దేవికి బ్రాహ్మణసుమంగలులు వేఱుగ నాతీర్థం బులు దెచ్చియున్నారు. ఈపావనోదకంబుల నీవును దేవియుఁ దానమాడి సమస్త కలుషవిముక్తులరగుఁడు. నీకు మధ్యాహ్నస్నానకాలం బతిక్రమింపం బోవు నని త్వర పడుచు నీమహాతిశయంబు నీకుం బ్రాప్తింపఁజేయ నాకార్యంబు వదలిరైన నిది సేయం జను నని నిర్ణయించి నీయందుం గలవాత్సల్యంబున నివి దెచ్చితి. అఘమర్షణ మంత్రంబులతో నీ విప్రవర్యులు నీ కభిషేకంబు సల్పెదరు. బ్రాహ్మణపుణ్యయువతులు దేవిని దానమాడింతురు.

భోజుఁడు. మహాశ్చర్యంబుతో,,

ఆర్య! భగీరథునంతటివాఁడు తత్పూర్వపూర్వులును దానును రచించినమహత్త్వయంబగుతపఃఫలంబునను బడసినయాదివ్యగంగాజలంబులు నీకు లభించుట యెట్లు! ఇది కరమాశ్చర్యకరంబై యొప్పెడిని. భవన్మూలకముగ నాకు నీవిశేషంబు సంప్రాప్తం బయ్యె. మనయం దేదేవత కనుగ్రహంబు గల్గెనో తెలియదు. కృతార్థుల మయితిమి. నీకుం గలిగినయీమహాతిశయంబును నాకును సంప్రాప్తంబు గావించిన నీవాత్సల్య విశేషంబునకు నేను నీ కేమి సేయంజాలదు.

బుద్ధిసాగరుఁడు. రాజా! సాధుజనులసమాగమంబు గలిగెనేని యదియ జన్మఫలంబు. దానం బడయరాని దేదియును లేదు. అట్టిది యబ్బుటం జేసి యీయతిశయంబు సంప్రాప్తం బయ్యె.

భోజుఁడు. ఆర్య! అట్టిసాధు వెవఁడు లభించె? నిన్నివిధి ననుగ్రహించినవాఁ డెవ్వఁడు? ఈవృత్తాంబు జరిగినవిధం బెట్లు? సర్వంబు వినిపింపుము. కౌతూహలం బయ్యెడిని.

బుద్ధిసాగరుఁడు. రాజా! యిప్పు డీయూర నతిచతురకవితాచాతురీవిభూషితుండగు కవివరుం డొక్కరుండు దిరుగుచున్నాఁ డని నీ వెఱుంగుదువుగాదె! నాతల్లి యతని ప్రభావం బెఱింగినవృద్ధ తనయాబ్దికవైదికకార్యంబులం దతని నిమంత్రితునిఁ గావించి భోజనం బిడు మని నాకుం జెప్పి కాలధర్మంబు నొందినయది. ఏను మాతృవాక్యంబునకుం బద్ధుండనై గాన నతని నీదినమున నిమంత్రితుం గావించితిని. మధ్యందినమున కాలమయియు.

చం. నిరుపమసారసౌరభము నిర్భరమై యలరారుమేనితోఁ,
వరతనుమేనిచున్నసప్రసన్నల చెన్నలరారు నవ్వుతోఁ,
సరుణతరాధరోష్ఠమున సన్నపుముద్దుపసందుకాంతితోఁ,
పరఁగున వచ్చి స్నానవిధి పల్కెనయో కుతుకంబు గాంచగన్.

ఏను మదీయమాతృవచనగౌరవంబునం జేసి యాతనియందు దోషబుద్ధి యించుకంటేనిని గాని యాతనికి సహనిమంత్రితులైన విప్రులు తదశుద్ధిఁ గీసడించుకొనుచు నో బ్రాహ్మణుఁడు దానమాడక కుడుచుట యనుచితంబు. అంతియ కాదు. రాత్రి రియంతయు వేశ్యాగృహంబునం గడపి యా వేశ్యాసంభోగచిహ్నంబులను మాపుకొనక యా పాపపుంబాఁచి వేషంబుతో నీవైదికకార్యంబునకుం గడంగుట పరమొప్పునిపని. ఇట్టి యనుచితకృత్యంబులు సేయునీతోఁ గూర్చున భుజియించుట మాకుం బాతిత్యహేతువగు. బుద్ధిసాగరునిం గాంచి యోర్చుకొనవలసివచ్చె. అని పరుషవచనంబు లాడిన నాకవిచంద్రుండు విని యోవిప్రవర్యులారా! యిప్పు డేఁ జేయం దగుపని యేమియో! ఆనతిండు. అనిన నాబ్రాహ్మణులు నోవిప్ర! నీవు తొలుత దీర్ఘోదకంబులం దానమాడవలయు; ననంతరము ధౌతాంబరంబులు ధరించి వైదికకార్యంబున కుపయోగింపం జను అని చెప్పిన విని యామహాత్ముండు సరి యోవిప్రవర్యులారా! నన్నుం దీర్ఘోదకంబులం దానమాడు మంటిరి. అట్టియుదకంబులం గానఁ జేయుచున్నాఁడ. పర్యుషితంబు లైనయుదకంబులు విశుద్ధంబులు గానివి కొన్ని యెట్లు విశుద్ధంబుగాం జేయం జాలును.

భూమియం దుండు నేయుదకంబులు గాని పర్యుషితంబులు గానివి గలవా! యని యడుగ నావిప్రు లొకరిమొగం బొకరు సూచుకొనుచు బదులు సెప్పం జాలక యూర కుండిరి. అప్పుడు నే నాకవివరునితో నోమహాత్మా యీ యపర్యుషితంబు లగుతీర్థోదకంబుల రప్పింపంగలవాఁడ వని తోఁచుచున్నది. కానిచో నిట్లు నీవు వీరి నడుగవు. నన్నుం గాంచి నాయందుం గనికరించి నాతల్లి నీయం దుంచినభక్తిగౌరవంబులం బరికించి యట్టి యుదకంబులు రప్పించి యెల్లరం బావనులం జేయుము. అతులితం బగుయశోవిభవంబుం గాంచుము. అని ప్రార్థించిన నామహాకవి సంతసిల్లి యించుక ధ్యాననిమీలితనేత్రుండై యుండి కన్నులు దెఱచి యి ట్లనియె.

* శ్లో. ఆదౌ వాదిపితామహస్య నియమవ్యాపారపాత్రే జలం,
పశ్చాత్పన్నగశాయినో భగవతః పాదోదకం పావనం,
భూయశ్శంభుజటావిభూషణమణి ర్జహ్నో ర్మహర్షే రియం,
కన్యా కల్మషనాశనీ భగవతీ భాగీరథీ దృశ్యతాం.

---

* టీ. ఆదౌ = తొలుత, ఆదిపితామహస్య = ఆద్యుఁడగు బ్రహ్మయొక్క, నియమవ్యాపారపాత్రే=నియమానుష్ఠానమునకుఁగా నుంచుకొనియుండు పాత్రమునందు, జలం = ఉదకము. పశ్చాత్ = పిమ్మట, భగవతః = భగవచ్ఛబ్దవాచ్యుఁడైన, పన్నగశాయినః= శేషశాయియగునారాయణుని, పావనం=పరిశుద్ధమగు, పాదోదకం = పాదతీర్థము. భూయః = మఱియు, శంభుజటావిభూషణమణిః = మహాదేవునిజడల కలంకారరత్నము. జహ్నోర్మహర్షేః = జహ్నువనుమహామునికి, కన్యా= కూఁతురు. అయిన:—భగవతీ భాగరథీ = భగవతియగు దేవగంగ, ఇయం = ఇదితోఁతెంచెడిని. దృశ్యతాం = చూడనగుఁ గాత. ఇచట భాగీరథీశబ్దమునకు భగీరథపథప్రవృత్త యయినగంగ యర్థ మయినను మందాకిని కుపలక్షణము.

తొలుత గోలోకమున మహాదేవునిగీతంబు విని ద్రవీభూతు లయినశ్రీరాధాకృష్ణుల శరీరములవలననిస్సృతము లగుజలముఁ కధిదేవత యయియొప్పుచుగంగాదేవి యుద్భవించె. అదియాకృష్ణునిం గామించినందున రాధ కుపిత యై తజ్జలాత్మకస్వరూపంబున మ్రింగి రూపు మాపం గడంగుడు నది యెఱింగి గంగ తనస్వరూపముల నుపసంహృతముఁ గావించుకొని రాధానాథునిచరణకమలములందు లీన యయ్యె. జలతత్త్వంబుతో సంబంధంబువాఁడు బ్రహ్మాండంబు పెట్టి మాగిన బ్రహ్మదు లాయన్థంబు వారించు

అని వచియింపఁగా నప్పుడ,

ఉ. శారదనీరదప్రకరచందన చంద్రమయూఖపూర నీ,
హారరుచిప్రచార రుచిరాంశుఝరీకలితాత్మనై నభ,
శ్శ్రీరమణీయహార మని చెప్పఁగ నొప్పులుగుల్కుచుం దగన్,
శౌరనదూఁత నాకధుని భూమిని మద్గృహమధ్యసీమకున్.

అప్పు డాకవి నన్నుం గాంచి యీనాకధునీజలంబు లపత్యషితంబులు ; వీని యందుం దానమాడినం బాపవిముక్తులై విశుద్ధులగుదు రని తా నాజలంబులం దాన మాడిన నెల్లరము గ్రుంకితిమి. అప్పు డీవు సమీపమున లేవు గాన నీకొఱకా స్వర్ణది జలంబులం బంగరుకుండలం బాలుచేతం బట్టించి నీ మధ్యాహ్నస్నానకాలం బతిక్రమింపకుండం దెప్పించితిని. ఇదియ యీపావనోదకముల కొరకుటకుం గతంబు.

భోజుండు ఆశ్చర్యపడుచు,,

ఆర్య ! ఆకవివల్లభుని మహాత్మ్యం బేమని పొగడంగలవాఁడను. ఇతనియందు

కొన గోలోకంబునకేగి కృష్ణుని బ్రార్థించి యతనియాసతి రాధాదేవిని శాంతక్రోధను గావించిరి. అప్పుడు గంగ భగవంతునిపాదారవిందములొటనన్రేలం జలరూపిణియై వెలువడిరి. ఆపావనోదకంబులను దొలుత నలువ దనకమండలువున నుంచుకొనిరి. ఆతీర్థంబులను మహాదేవుఁడు శిరంబునం దాల్చుకొనెను. అంత యథాపూర్వముగ నాగంగ గోలోక స్వర్గలోకాదిస్థానంబులందుఁ బ్రవహించెను. త్రిజగత్పతి బలిదైత్యునియుక్కు సంపదఁగైకొని యింద్రుని కీఁ దలంచి వామనుండై పుట్టి త్రివిక్రముఁడై పెరిగినకాలంబున నూర్ధ్వాండమును గొలుప బ్రహ్మకిఁ బోయినంతనితనిచరణమును వలనఁగర్భుండు మున్నుదా సంపాదించుకొని యుండినకమండలూదకంబులం గడిగె. ఆ త్రివిక్రమపాదోదకములను మందాకినీ జలంబులు నొక్కటియై స్వర్గంబున నున్నయవి. మఱి కొంతకాలంబునకు భగీరథుండు ప్రార్థింపఁగాఁ గమలగర్భునాజ్ఞ నాగంగ యాకాశలంబునకు రా నయిన నాజలంబుల యురవడికి భూమి యోర్వంజాల దని మహాదేవుఁ డాయాకసంబునుండిపడుగంగాప్రవాహంబును శిరంబునం దాల్చి మెల్లన విడువఁగా నాప్రవాహము జహ్నుముని యజ్ఞవాటంబు నావరింప నతఁడు యజ్ఞవిఘ్నభీతిచే నాజలంబు లెల్ల యోగబలంబునఁ గ్రాగి తనచెవినుండి విడిచెను. కాన నీగంగ జహ్నుమునికన్య యయ్యె. ఈచరిత్రవిస్తారంబు లేఁ దెలిసించి యుండు శ్రీబ్రహ్మవైవర్తమహాపురాణంబునం దెలిసికొనవచ్చును.

దేవతలకు సయితము దయ కలిగియుండుట విస్పష్టం బయ్యె. ఇట్టిమహాత్మ్యం డీయూర నుండియుం గాంచుటకు లేకయున్నవాఁడు భాగ్యం బేమనవచ్చు! అంత నేమయ్యె?

బుద్ధిసాగరుఁడు. ఓరాజా మీ మహా దతసిమాహాత్మ్యంబున కచ్చెరువొందు చుండ నిమంత్రితు లగుబ్రాహ్మణులలో నొక్కరుండు చోళదేశాగతుండు నాతో నిట్లనియె. ఓమంత్రిపుంగవా! యింతదనుక నితఁడు కాళిదాసుం డని యెఱుంగకుంటిని. ఈయతిమానుష ప్రభావంబున నితని నిరూపించి చూచి గుఱుతుపట్టితిని. ఇతనిప్రభావంబు నితఁడు భగవత్కృపయపాత్రతం బడసినవృత్తాంతంబును వినుఁడు.

ఏను శ్రీరంగస్థలంబున నను కలము రంగనాయకీప్రాణనాథునిం దర్శించుచుం టిని. ఒక్కదినంబున రాత్రి వేళ నా దేవపూజానియుక్తులగు పూజారులు గుడిపనులు ముగింపుజేసికొని కవాటములు మూయుచుండిరి. అప్పు డీసువేషధారి యయ్యెడకుం జనుదెంచి రంగనాథుని దర్శింపం గోరి పూజారులం జీరి దేవుని దర్శింపవలయును దలుపులు తెఱవుఁడు అని యడుగఁగా నాగుడిపూజారు లితనిం జూచి ఓరి! దేవుఁడు నిద్రించుచున్నాఁడు; ఇప్పుడు దర్శనంబునకు సమయంబు గాదు అని చెప్పి గ్రామ్యునిం బోలెఁబరిహసింపఁగా నీకవి తలయూఁచి యి ట్లనియె.

* శ్లో. ఐంద్రీం పాటలయ న్నలక్తకరుచా మంఘ్రిత్విషాం జాలకై,
రాశాం రత్నకిరీటకాంతినికరైః పాశాయుధీయా మపి,
పర్యంకే పవమానతూలభరితే పారే కవే రాత్మజం,
ముద్రా కాచన ముక్తిదానకుశలా నిద్రాతి:—

---

* టీ. అలక్తకరుచాం = లత్తుకకొప్పయిన యెఱ్ఱని కాంతులుగల, అంఘ్రిత్విషాం = పాదకాంతుల, జాలకైః = సమూహములచేత, ఐంద్రీమాశాం = ఇంద్రపాలిత మైన ప్రాచీదిశను, పాటలయన్ = రక్త వర్ణముగలదిగానొనర్చుచు; రత్నకిరీటకాంతినికరైః = రతనంపుబొమిడికపు వన్నెలగుంపులచే, పాశాయుధీయామాశామపి = వరుణపాలిత మగుదిశను, పాటలయన్=రక్తవర్ణముగాఁజేయుచు, పారేకవేరాత్మజం = కావేరీనదీతీరమునందు, పవమానతూలభరితే = వాయువను దూదినింపినదయిన, పర్యంకే=పానుపునందు, (అనఁగా శేషశయనంబునం దనియు; నతఁడు సర్పంబుగాన వాతాశనుఁడనియు భావము) ముక్తిదానకుశలా=మోక్షము నొసంగుటయందు సామర్థ్యముగల, కాచనముద్రా = ఒకముద్ర:—రత్నకవస్తువు, నిద్రాతి=నిద్రించుచున్నది. జాగర్తివా = మేలుకొనియేయున్నది! శ్రీరంగనాథుఁడు కావేరీతీరమందుఁ దూరుపు దిశకును పాదపద్మములు సాచియుఁ బడమటి దిశయందు శిరం బిడుకొనియుఁ బరుండి యున్నాఁ డని భావము.

అని చెప్పినఁ దోడనె యాయాలయంపుఁదలుపులు తమకుఁ దామె తెఱచుకొనెను. అప్పుడు తదంతరంబునండి,,

సీ. శ్రీరంగనాయకీచారుకుచాభోగ కాశ్మీరసంగవక్షంబుతోడ,
నవనీలనీరదోద్భవసుందరచ్ఛాయఁ గడచు ప్రోవెసఁగు దేహకాంతితోడ,
తరళతారంగముల్ గలయఁబర్వఁగఁజేయు దళదబ్జపత్ర నేత్రములతోడ,
కుటిలబంధురనీలకుంతలావృత మయి కళ మీఱుముద్దుమొగంబుతోడ,

గీ. మణిమయోదారభూషణగణముతోడ, దంబు మీఱెడుకనకాంబరంబుతోడ,
మధుకరాకుల హారసమానతోడ, తరుణితోఁ గన్పడియె రంగధాముఁ డపుడు.

ఇట్లు ప్రత్యక్షం గనంబడి యాదేవదేవుండు కవిం జూచి యోశాంతిదాంత! మహాకవీ! మదీయ లగుపరిచారకులు నీప్రభావం బెఱుంగక నిన్ను గ్రామ్యులని తోలి పరిహసించి దేవుండు నిద్రించుచున్నాఁ డని యనిరి. తదనుగుణముగ నీవు నన్ను సంస్తుతించినశ్లోకముచే నిద్రాతి యని యంటివి. ఆపలుకువలన నీస్థలంబు ప్రభావయుక్తంబై నిద్రించినది యుంబోలె నడంగు. కాన నీస్థలంబున నికమీఁదఁ గన్పడకుండ సమస్థించు నది యని యానతిచ్చినం గవియు మహానందామృతంపురీచులం దేలియాడుచు ని ట్లనియె.

శ్లో. జాగర్తి వా.

అని యిట్లు వల్కి యాలక్ష్మీపతికిం బ్రదక్షిణనమస్కారంబు లాచరించి దేవా నీవు నాపయిం గరుణించి దర్శనం బొసంగుటంజేసి కృతార్థుండ నైతి నని సంస్తుతించిన నారంగధాముండు నంతర్హితుం డయ్యె. అంతం గవియు సహోద్యోగులు వాసి చనియె. అది గాంచి యచటనుండువార లచ్చెరువు నొందిరి. ఇది నే నెఱిఁగిన మంజీరయుక్ప్రభావంబు. అని యాబ్రాహ్మణుండు వల్కఁగా మే మాశ్చర్యపూర్వకంబుగ దేవరవారి కావేరీపావన జలంబులం బితరులకు తిలాంజలులు నిర్వర్తింప నంతలో మత్పూర్వులును నాజనకుండు నాతల్లియు మాకన్నులప్రత్యక్షముగ గనంబడి యోపుత్రకా! నీ వీమహాక్షేత్ర మహత్త్వంబువడసి స్వర్గంగాజలంబులం దానమాడి మాకు నివాపంబు లొసంగితివి గాన మే మెల్లరమును బాపంబులు వాసి యచ్యుతం బగుపదంబుం బ్రాపించుచున్నారము; అని చెప్పి చనిరి. ఓరాజా యాకవివరునిమాహాత్మ్యం బత్యద్భుతంబు నీకుం దెల్పితిని.

భోజుఁడు. ఆర్య! బుద్ధిసాగర! నీచేత యాకవివరునిమాహాత్మ్యంబు చెప్పించితివి; అవృత్తాంతంబు నీ వెఱుంగుదువేని వచింపుము. అది యెట్లు మా మోహము నాపుచో.

బుద్ధిసాగరుఁడు. రాజా! చెప్పెదను వినుము. వృద్ధ యగు నాతల్లి భువనేశ్వరీ పాదపంకజప్రణామబద్ధాశయ యొకనాఁడు తదీయదేవాలయంబునకుం జని యాజగదంబికకుం బ్రణమించి సంస్తుతించి తనమనంబున నోదేవి! యేను భవసాగరాంతర్నిమగ్ననై భవదీయచరణసమాశ్రయణం బనునావం గాంచినదానను. నన్నుత్తమగతికిం జేర్చు భారము నీది యని ప్రార్థించి యచ్చోటు వాసి యింటికిం జనుదెంచుచు మార్గమధ్యంబున విజనంబై యుండు నొకగుడిసెలో నొకయోగిని బిడ్డని నొకని నెత్తుకొని యత్యాశతో నోనాభార్యా! ముద్దమ్మా! యని యొకమాఱు ముద్దిడుకొని యనంతర మాబిడ్డ నినే భార్యాపుత్రుఁడా! యనియు, పుత్రునిపుత్రుఁడా! యనియు, మామగారూ! అనియు, కుమారుఁడా! యనియు, పినతండ్రీ! యనియు, మఱఁదీ! యనియు సంబోధించుచు ముద్దిడుకొనియెను. అది గాంచి నాతల్లి పరస్పరవిరుద్ధములయిన యీవచనంబు లొక్కనిం గుఱించుట యెట్లని వితర్కించుచుఁ గతంబు దెలియక యాయోగినికడకుం జని తనసంశయంబడిగిన నాయోగిని యిట్లనియె.

ఓయమ్మా! వినుము. ద్రవిడదేశమందు జంగమువాని కొక్కనికిం జారుతర సౌందర్యోపేత యగుకూఁతు రొక్కతె జనియించి మఱియొకజంగమువానికిం బత్నియై మగఁడు బిచ్చమెత్తుకొనుచు నూళ్లవెంటం దిరుగుచు దూరదేశంబునకుం బోయియుండ జనకునింటనుండెను. ఆ జంగమునింగారి సమారూఢయౌవనయై సమీపదేశంబున నుండు కోడెకాండ్రకుం దంగెడిజానయై ప్రవర్తించుచు నొకకుమారునిం గనియె. వానిజననీజనకు లావృత్తం బితరుల కెఱుకపడకయుండ దాఁచి యాశిశువును తమయింటి కతిథియై వచ్చిన కన్నడదేశపుజంగమువానికి సంతానశూన్యుని కొక్కనికిం బుత్రికగా నొసంగిరి. ఆవాతి తొల్లింటివలె మఱికొందఱవగకాండ్రం గూడి రహస్యంబుగఁ గామసుఖం బనుభవించుచు గర్భంబుఁ దాల్చి నన్నుం గనియె. పూర్వపుశిశువుంబోలె నన్ను నొక తెలుఁగుదేశపు జంగమువానికిం బుత్రికగా నొసంగిరి. క్రమక్రమముగ నక్రమప్రవర్తనము బయల్పడుటం జేసి బందుగులచే నాయంబ బహిష్కృతయయి యుదరపోషణంబునకు రూపవతిగాన వేశ్యావృత్తిం గైకొని బ్రతుకుచున్నది. నన్నును నాయన్నను గైకొనిపోయినవారు పరస్పరబంధుభావంబు గలవారగుటంజేసి తమతమయాకారసప్తుతు లనియే చెప్పుకొనుచు మాయిరువురకు వివాహంబు సల్పిరి. నేను మారుపురమునను భిక్షుకవృత్తిచే జీవించుచు నొకయూర నుండ నాభర్త యింట లేనిసమయంబున నొకయోగిని సనుదెంచి నన్నుం గాంచి యోసి! అన్నను వివాహముచేసికొన్నదానా! కడుఁ బాపిష్ఠురాలవే యనిన నేను గర మమతపించుచు నా యోగినిని జేడి వృత్తాంతంబుఁ దెలిపికొని భ్రాతృగమన పాపంబున కేవగించుకొనుచు నాయోగి

ని నాకీపాపంబుఁ దొలఁగు నుపాయం బుపదేశింపు మని వేఁడుకొనఁగా నాదయామయు
రాలు నాకు యోగం బుపదేశించి తనవెంటం దోడ్కొని చనియె. నామగండు
నన్నుం గానక దుఃఖాకులితుండై దేశంబులు దిరుగుచుఁ దల్లి వేశ్యయై యుండునగరం
బునకుం జేరి దానిని సంపదమా చేసికొనియె. ఆయిరువురకుం జనించినవాఁ డీ బిడ్డఁడు.
ఏను పుణ్యక్షేత్రదర్శనోత్సుకతం బెలంగుచుం బోవుచుండి మధ్యమార్గంబున వీనిం
గాంచి యాసఁ గొని దగ్గఱకుం జేరి నాకు నీకుమారునికిని గలసంబంధంబులు సెప్పు
కొనుచు ముద్దుపెట్టుకొంటిని. (1) వీఁడు నాజననికిం జనించుటం జేసి తమ్ముఁడాయెను.
(2) నాతోడంబుట్టినవానికిఁ గుమారుఁడు గాన నాకు మేనల్లుఁడయ్యెను. (3) నాజన
నికిం గుమారునికుమారుఁడు గాన దానికిం బతియగునాకు వీఁడు పౌత్రుఁడయ్యె.
(4) నాజననికి నేను కొడుకుపెండ్లామను గానఁ గోడలి నైతిగదా! దానంజేసి నాజనని
నాకత్తగాఁగలదు. అత్తగారిమగఁడు మామగారు. మామగారితమ్ముఁడును మామగా
రగును. నామగనితమ్ముఁడుఁ గొమరుఁడు గాన నతనికి సహోదరుండయ్యె. ఆకతంబున
నాకు మామగారయ్యె. (5) నామగనికిం గుమారుండు గాన నాకు సుతుండయ్యె.
(6) నాజనని పెనిమిటి నాకుఁ దండ్రిగదా! తండ్రితమ్ముఁడు పినతండ్రి యయ్యె.
ఈ బిడ్డఁడు నామగనియమ్మకుం గొడుకు గాన నతనికిం దమ్ముఁడగు. (7) నామగని
తమ్ముఁడు గాన మఱఁది యయ్యె. ఈ యేడుసంబంధంబులును జెప్పి ముద్దుగొంటినని
నుడివెను. నాతల్లియు నదివిని యాశ్చర్యంబు నొందుచు నిట్టిపాపాటవిపట విపరీతము
యోగాగ్నివలనఁ గాల్పంబడి పోయెఁగదా! సంసారమునమునుఁగువారికి నిస్తరణో
పాయం బిట్టియోగీంద్రుల యనుగ్రహంబగదా యని చింతించుచు నాయోగినితో
నో భగవతీ! నాయం దనుగ్రహించి యేదేని సద్గతి వడయు నుపాయం బుపదేశింపు
మని యడిగిన నాయవ్వయు నోబ్రాహ్మణీ! యేను పుణ్యక్షేత్రవిలోకనోత్కంఠాకులి
మానసనై వేగిరంబ యరుగుచున్నదానం గాననిప్పుడు భవదభీష్టార్థంబు నెఱవేర్ప నవు
పడదు; దివ్యజ్ఞానంబున నాకెల్లవృత్తాంతంబులు దెలియు; ఇప్పు డేను నీ బిడ్డనితో
నాడుకొనినసంబంధప్రకారంబు నాకుం గాక మఱియెవ్వరికిం దెలియదు; ఈ సంబంధ
ప్రకారంబు సమస్తంబుగాఁ బ్రకటించిన నందఱు సత్యంబెఱింగి యెవ్వండు వచ్చు;
నాతనివలన నీ కుత్తమగతి గలుగంబోవు నని వచించి చనియె. నాతల్లియు నయ్యవ
వాసి యేగుదెంచుచుం దన కెదురుగా భువనేశ్వరీపాదప్రణామాసక్తుండై పోవునీకవిం
గాంచి తనకడ నుండుపరిచారికలం గొని ॥ శ్లో ॥ శిశుం లాలయంత్యప్రపి త్వాం భ్రాత!
భ్రాతృవ్య! పౌత్ర! శ్వశుర! సుత! పితృవ్యేతి తం సేవ్యతేతి,, అను శ్లోకము
జెప్పింప నది విన్నతోడనే యతండు,

* శ్లో. జారోత్పన్నౌ విసృష్టౌ తనయదుహితరౌ దంపతీ దైవయోగాత్,
యోగిన్యా గర్హితా సా తదనుగమవశా ద్యోగినీత్వం ప్రపేదే,
పశ్చా ద్వేశ్యాకృతాంబాజనిత సుతశిశుం లాలయం త్యబ్రవీత్సా,
భ్రాత ర్భ్రాతృవ్య పౌత్ర శ్వశుర సుత పితృవ్యేతి తం దేవరేతి.

అని చెప్పి చనియె. నాతల్లియు నది విని యాసంబంధప్రకార మెఱింగి తెల్వి నందు కాకవిని సర్వజ్ఞుండైయుండునని మెచ్చుకొనుచు నానాటంగోలె నతనికతఁ దా సద్గతి నొందుటకుం దగినవెఱవు దెలిసికొనం గోరుచుండి యకస్మాత్తుగఁ దనకుఁ గాలగతింజెంద నైనం దనమనంబున వెర వూహించి నన్నుం జీరి యీవృత్తాంతంబుఁ జెప్పి తన యౌర్ధ్వదైహికకార్యంబునం దతని నిమంత్రితునింజేసి మృష్టాన్నాదుల సంతృప్తునింగావించినం దనకుఁ బరలోకంబున సమస్త సుఖంబు లబ్బు నని చెప్పి కాలగతిఁ జెందె.

భోజుఁడు. ఆర్య బుద్ధిసాగర! ఆకవి సర్వజ్ఞుండుగానినాఁ డీవృత్తం బతిరహస్యం బెట్లెఱింగి పల్కుట యెక్కడిది? పరోక్షమునం జరిగినవృత్తంబులు సయితమతని కెఱుక పడనివి లేవు. ఇతనిమాహాత్మ్యంబు సాధారణంబుగాదు. తదీయదర్శనంబె పాపాపహంబగును. అది నాకు సమకూరుకాలంబుం బ్రతీక్షించుచున్నాఁడ.

బుద్ధిసాగరుఁడు. ఓ రాజా! కాలంబు రాక యెద్దియుం గూడదు. అది రాఁగాఁగూడక పోదు. సర్వంబు కాలవశంబై యుండు. ఇప్పుడు మన కిట్టియతిశయంబు గల్గునని మనంబునకైనఁ దలపోసియుంటిమా! అది యట్లుండనిమ్ము. నేను కర్తవ్యశేషంబు గలవాఁడను. ఇంటికిం జనియెదను.

అని నిష్క్రాంతుం డయ్యె.

---

* టీ. జారోత్పన్నౌ = జారపురుషునిచేఁ గలిగినవారగుటంజేసి, తనయదుహితరౌ = కుమారుఁడును గూఁతురును, విసృష్టౌ=పరిత్యజింపఁబడినవారు; (అనఁగా నితరులకేఁబడిరనుట) దైవయోగాత్ = విధివశముచేత, దంపతీ = భార్యాభర్త లయిరి. సా = ఆకూఁతురు, యోగిన్యా = ఒకయోగినిచేత, గర్హితా = నిందితయై, తదనుగమవశాత్ = దానిననుసరించి చనుటచేత, యోగినీత్వం = యోగిని యైయుండుటను, ప్రపేదే = చెందెను, పశ్చాత్ = పిమ్మట, వేశ్యాకృతాంబాజనితసుతశిశుం = వేశ్యగానైనతల్లికి దానికుమారునివలనం జనించినశిశువును, లాలయంతీ=లాలనమొనర్చుచు, సా= ఆకూఁతురైనయోగిని, భ్రాతః=ఓతమ్ముఁడా! అనియు; భ్రాతృవ్య=అన్నకుమారుఁడా! అనియు; పౌత్ర=కుమారునికుమారుఁ డగుమనుమఁడా! అనియు; శ్వశుర=శ్వశురుఁడా! అనియు; సుత = కుమారుఁడా! అనియు; పితృవ్య = తండ్రితమ్ముఁడా! అనియు; దేవర = మఱఁది! అనియును; తం = ఆబిడ్డనిగుఱించి, అబ్రవీత్ = వచించెను.

భోజుఁడు. ఓదేవీ! కలాలాపపిలుపంబో యిపసీత యిందుకు రాలేదు. కవి పండితసంఘంబు శాంతక్రోధంబై యుంటికిం జని యుండవచ్చు! శానం దవయు చున్నది యని తోఁచెడిని. అదిపనుపుంచుననంతలో మాధ్యాహ్నికస్నానాదికృత్యంబులం దీర్చుకొని యర్ఘ్యపహారంబు సల్పి యుండెదను.

ఆని దేవితో నిష్క్రాంతుం డయ్యె.

మిశ్రవిష్కంభము.

సీత ప్రవేశించి. ఏను మహారాజు మాహూతనై తత్సన్నిధి కరుగుచున్నదానను. కవివరులు కలహించుకొనుచు సభ వదలి పోకుండుటంబట్టి యధిపతిముదల కప్పుడే చనుదెంచుటకు లేకపోయె. కలాలాప మహీపతి లీలావతీదేవిభవనంబున నున్నాఁడని వచించె గాన నక్కడకుం జనియెదను.

అని పరిక్రమించుచు స్మృతిని భిసయించి,,

ఔర! ఈరాజసభకుఁ బ్రొత్తగఁ జనుదెంచిన కవీంద్రుని సామర్థ్యంబె సామర్థ్యము. ఇంతటిసమర్థుఁ డిందాఁక నీరాజసభకుం జనుదెంచినవారు లేరు. రాజా శంకర కవి కొసంగిన ధనమునుగుఱించి కవ్రేకుం బ్రస్తుతం బయినకలహంబునకు దగుసమా ధానంబు చెప్పి యాజగడము నివర్తింపం జేసినయాకవిచంద్రుని బుద్ధికౌశలంబునకు రాజు కరము మెచ్చెను. అస్య బుద్ధిసాగరుఁడు మొదలగువారు సదస్యగా నతిమానుషం బగుసామర్థ్యంబు విని యాతనిం గాంచఁబోలు సభాస్థలి గనుంగొనం దమాతమాపము చుండెడిని. ఈయపరిమేయ ప్రభావసంపన్నుండు కొన్నిదినంబులకుండి యాయూరం బొడసూపువాఁడు దా నిందుకు రాజసభకు రాకుండి యాదికంబున సనుదెంచుట యారసి మాడ బ్రాహ్మణులు క్రోధమూర్ఛితులై యర్ఘ్యపహారాదికంబులు సయిత మొప్పరికించి యుండుటం గని దయమానమానసుండై వారల నుపశమితక్రోధులం జేయం దలంచి యె కవిపండితసంఘంబు నాత్మీయసమావేశంబున నలంకరించె నని తోఁచెడిని. ప్రాయికంబుగ మహాత్ములు పరులకష్టంబుల కోర్వంజాలరు. తనవలన నైనంతయుపకారంబుసల్పి యాయిడుమ దొలంగింపకపోరు. వారలప్రభావం బత్యు దారము ఈకవివరునిం గనినచో మహీపతి యెంత సంతసించునో!

ప్రత్యభిజ్ఞతో,,

ఆ! ఈకవి వర్యునియం దెంత సంతసంబు గల్గెనో యంత యసూయ యీరాజసం బున సభకు రాఁబోవు ఛాందసులయందు లేకిం గలుగకపోదు. ...

మనోహరంబగు కవితాచమత్కృతి యున్నం గాని సంతసింపఁడు. ఆఛాందసులకీగంధమే తెలియదు. వేదవిత్తము లగు బ్రాహ్మణవర్యులు రాజుకడకుం జనుదెంచి యాశాభంగంబుం గాంచి చనియెదరే ! యని మానసంబు చింతాకులం బగుచున్నది. ఇందు కేమి సేయఁదగు ?

చింతనభినయించి. తలయూఁచి,,

సరి ! ఇది యీవిధంబునం జరిపినచో సర్వము సమంజసంబ యగును. రాజుకడనాకవి రాజిందుకాలంబున ఛాందసబ్రాహ్మణులఁ బ్రవేశపెట్టినచో వారలందఱుం గలలోపంబును గవి సమరసపెట్టు. బ్రాహ్మణులును భగ్నాశులై చనరు. చేయందగు కార్యంబిదియ. ఇప్పుడు పగలపరాహ్ణంబు దాఁటె. సాయాహ్నంబు ప్రవృత్తం బయ్యెడిని. కవియు సభయందె యున్నవాఁడు. రాజునకు వృత్తాంతంబు నివేదింతము. ఇదె దేవియుండు నంతఃపురము.

ప్రవేశమభినయించి. ముందుకు దృష్టినిగుడ్చి,,

ఆదె మహీభర్త మహావాతాయనాంతరోపవిష్టుండై యుపవనమారుతంబుల సేవించెడిని. సమీపమునకుం జనియెదను.

అని యుపసర్పించుచున్నది.

వాతాయనాంతరోపవిష్టుండై భోజుండు ప్రవేశించుచున్నాఁడు.

భోజుఁడు. ఆత్మగతమున,,

ఏఁ జెప్పిపంపి కడుఁ బడువత్తుయ్య నింతనుక సీత రాకున్నయది. కవుల కలహం బింకను నివృత్తంబు గాకయుండునే !

సీత. రాజుసమీపమునకుంజని,,

మహారాజ జయంబు గల్గుంగాత.

భోజుఁడు. ఓసి ! సీతా ! నిన్నే తలంచుకొనుచుంటిని. వచ్చితివి. కరంబు సంతసం బయ్యె. నేను మధ్యాహ్నమునకు ముందె నిన్ను రమ్మంటిని. నీవు తడయుటకుం గారణం బేమి?

సీత. మహారాజ ! తా మేయర్థంబు నన్నడుగం దలఁపించితిరో ? ఆయర్థం బిప్పటికి సాంతంబు గాకయుండె. శంకరకవికి మహారాజా పండ్రెండులక్షలధనం బొసంగిన కారణంబునఁ బ్రవృత్తం బగు విద్వత్కలహంబు కలాలాప సమదెంచి దేవియాజ్ఞాప్రకారంబుఁ జెప్పినప్పటికి నివర్తింపక యుండెను. కవులు బరస్పరము గలహించుకొనుచు సభాభవనంబుం బాసి పోకుండిరి. అందుచే రా ననువుపడకయుండె.

భోజుఁడు. సరే ! వారలవివాదం బిప్పటి కెట్లు నివర్తించెనో తెల్పుము.

సీత. మహారాజ! మీరు సభాభవనంబుం బాసినయనంతరము తత్పూర్వ మంతః క్రోధపరీతులై లోలోపలన కలహించుకొనుచుండిన యాకవులకుఁ గ్రోధాగ్ని యుద్దీపితంబయిన నంతట నొండొరులు రోషపరవశులై వాక్కలహంబునకుం గడంగి ఈయవరపతియజ్ఞత యేమి ? వీని నిటఁ గొలుచుట యవమానకరము ; సకలవేదశాస్త్రవిశారదులమై తన్నాశ్రయించుకొని యుండుమనకు లక్షధనమే యిచ్చెను. మనవలె సమర్థుండుగాక గ్రామ్యకవి యగుశంకరునికిం బండ్రెండులక్షలధనం బొసంగె. పాత్రాపాత్ర వివేకంబు లేనివీఁ డిచ్చిన నేమి? ఈకుండిన నేమి? ప్రభు వవివేకమతి యయి గుణజ్ఞు లగుమంత్రులయందుం బెదమోముపెట్టి ఖలులయం దాదరించినవాఁ డగునేని యయ్యెడసజ్జనులు సేరం జనరు. అని యివ్విధంబునం బల్కుచు మాఁదపరాభవంబు గడచుదనుక సభాభవనంబు వదలి పోకుండిరి. అప్పుడు,,

సీ. మణిగణమండిత మహనీయకుండల కలితకపోలయుగంబువాఁడు,
మృగమదపంక సమ్మిశ్రితమలయజసాంద్ర చర్చితవక్షమువాఁడు,
కనకదివ్యాంశుకకల్పిత ప్రావరణానూనరుచులచే నమరువాఁడు,
శృంగారరస మిట్లు రంగారఁ బరిణామ మొందెనో యని చెప్పఁదగువాఁడు.

గీ. కవిత యాకృతి దేహంబుఁ గాంచె నొక్కొ,
వరవిలాసంబు మూర్తితో వఱలె నొక్కొ,
యనుచుఁ జూడంగఁ దగునట్టియందగాఁడు,
వచ్చె సభ కొక్కసత్కవివల్లభుండు.

ఇట్లు సనుదెంచినవాని ; మహీవలయంబునకుం దీపమై [illegible]వాని ; నాకవిశిఖామణిం గాంచి యావిద్వత్సభ భయంబును గౌతుకంబును జెంది యుండె. ఆతఁడంత నందఱకుం బ్రణామం బొనర్చి భోజభూపతి యెక్కడ ! అని యడిగిన సౌధాంతరంబున నున్నాఁ డని సభాసదులు బదులు చెప్పఁగా నతఁడు పండితులం గాంచి మీరలేల కుపితులై యున్నా రని ప్రశ్నచేసి యంతయుం గారణంబుఁ దెలిసికొని యిట్లనియె.

ఓపండితులార ! శంకరకవికి రాజు పండ్రెండులక్ష లిచ్చె నని మీ రనుకొనం జనదు. భోజునభిప్రాయంబు మీ కెఱుకపడినది గాదు. భోజుండు మానసంబున శంకరునిం బూజింపం దొడంగియుండినవాఁడు గానఁ దత్సమయమున [illegible] శంకరుని యందు నేకాదశరుద్రు లున్నా రని యవ్వార లొక్కొకలక్షచేతను శంకరకవి నొక

లక్ష చేతను బూజించినవాఁడు. ఇదియు రాజాభిప్రాయంబు. అని చెప్పెను. అని యిట్లు చెప్పఁగావిని నెవ్వెఱపడి పండితు లందఱు మాఱు పలుకక యూరకుండి కొంత సేపు లేచి పోయిరి.

భోజుఁడు ఆశ్చర్యపడుచు,,

ఔరా! యీమహాకవికౌశలం బే మని వర్ణింతును! నామానసంబునం గల భావంబుం దెలిసి చెప్పెను. ఇట్టికౌశలంబు మనుష్యమాత్రుల కుండదు. కాన నీతఁడు భారతీదేవ్యవతార మని యెంచ నగును. వైళంబ యీతనిం గనుంగొన నామానసం బుత్కంఠితం బగుచున్నయది.

సీత. మహారాజ! ఆతని నేను సింహాసనాసీనుం గావించి వృత్తంబు రాజునకు విన్నవించి నిన్నతనికడకుం దోడ్కొని వచ్చెద నని చెప్పి వచ్చినదానను. ముదల యిడినఁ దోడ్కొని వచ్చెద.

భోజుఁడు. ఓసి! యట్లయి! తోడ్కొని రమ్ము.

సీత. నిష్క్రాంత యయ్యె.

భోజుఁడు. ఆత్మగతమున,,

ఏమో! సీత దోడ్కొనిరాఁగలపురుషునిం గనుంగొనుటకు మానసం బత్యనల్పకుతూహలంబునం బొరలుచున్నది.

సీత. కాళిదాసునితో ప్రవేశించి,,

సీత. ఓమహాకవీ! అదె మహారాజు వాతాయనాంతరోపవిష్టుండై యుపవన మాధురీసేవ యొనర్చెడిని. సమీపమునకుం జనుము.

కాళిదాసుఁడు రాజసమీపంబునకుం జనుచున్నాఁడు.

భోజుఁడు. కవిం గాంచి లేచి నమస్కరించి. ఆత్మగతంబున,,

ఆ! ఏమి యితని సౌందర్యంబు. మన్మథవసంతాదులం దిరస్కరించునట్లు తోఁచుచున్నాఁడు. ఆదినంబున మాంసాపణంబుదగ్గఱఁ గానంబడినవాఁ డితండ యని తోఁచెడిని. అప్పుడు నాకుం గలిగిన విత్కారంబు పన్నంబయ్యె.

కాళిదాసుఁడు. మహారాజ! స్వస్తి గలుగుంగాత.

భోజుఁడు. ఓ విప్రోత్తమా! భవద్దర్శనంబున సంతోషాంబుధిం దేలుచున్నాఁడ.

అని యాలింగనముచేసికొని కేలు తనకేలం గీలించి,,

ఓకవివరా! భవన్నామంబునం దగిలి యే యక్షరంబులు సౌభాగ్యంబుం గాంచిన యవి? ఏదేశపుజనులు భవద్వియోగమున బాధపడియెదరు?

కాళిదాసుఁడు. భోజునిహస్తంబునందు "కాళిదాసః" అని వ్రాయుచున్నాఁడు.

భోజుడు. కాళిదాసునిపాదంబులపైఁ బడియె.

కాళిదాసుఁడు. రాజుంగవుఁగిటం గ్రుచ్చియెత్తెను.

భోజుఁడు. ఓ మిత్రమా! ఇప్పటికి నాయదృష్టంబు పండినయది. నీప్రభావంబు జనులవలన విని బహుదినములుగ నిన్నుం గాంచ దహతహపడుచుంటిని. కవివరసమాగమంబు మావంటివారలకు నిరవద్యకీర్తిసంపాదకంబు గాదె! ఇది భాగ్యవిశేషంబునం గాక యూరక దొరకునే.

కాళిదాసుఁడు. మహారాజ కవి యగువానికిం బ్రభుపరిగ్రహంబు లేకున్నను ప్రభువగువానికిం గవి లేకున్నను బ్రసిద్ధి గలుగం బోదు. వినుము.

* శ్లో. మణినా వలయం వలయేన మణి ర్మణినా వలయేన విభాతి కరః,
కవినాచ విభు ర్విభునాచ కవిః కవినా విభునాచ విభాతి సభా.

భోజుఁడు. మహానందంబులో,,

మిత్రమా! కవికులచంద్ర కాళిదాస! భవదీయసరసవచనామృతధారలఁ గ్రోలం గంటి. జన్మసాఫల్యంబుం గొంటి.

---

* టీ. మణినా = రతనముచేత, వలయం = కడియము, విభాతి = వెలింగెడిని. వలయేన = కడియముచేత, మణిః = రతనము, విభాతి=వెలింగెడిని. మణినా వలయేన= రతనముచేతను గడియముచేతను, కరః=హస్తము, విభాతి = ప్రకాశించెడిని. అట్లు:— కవినాచ=కవిచేత, విభుః = రాజును, విభునాచ = ప్రభువుచేత, కవిః = కవియు, కవినావిభునాచ = కవిచేతను ప్రభువుచేతను, సభా = సభయు, విభాతి వెలింగెడిని. రతనము చెక్కుటవలన వలయమును; వలయమునందుఁ బొదుగుటచే రతనమును; ప్రకాశము గాంచుచుండుట యట్లుండ నట్టి రత్నముచేతను వలయంబుచేతను వానిని దాల్చుకొను హస్తమునకుఁ బ్రకాశము గల్గును. అట్లు కవిగూడుటచే రాజును రాజాదరముచేఁ గవియు నీయిరువురు గూడుటవలన సభయుఁ బ్రకాశించెడిని. అని భావము.

ఈ శ్లోకమునకు సరియయిన యాంధ్ర పద్యము.

కం. వలయము మణివలనను నా। వలయముచే మణియు రెంటవరలెడిఁ గరమున్,
ట్లిలఁ గవిచే విభుఁడు న్గవి। యవిభుచే వీరివలన నలరెడి సభయున్.

దౌవారికుండు ప్రవేశించి. మహారాజ! యేదేశమునుండియో యిరువురు విప్రులు చనుదెంచి ద్వారదేశంబున నిలువంబడి భవద్దర్శనంబునకు వేచియున్నవాఁడు.

భోజుఁడు. ఓకీ ప్రవేశపెట్టుము.

దౌవారికుండు. నిష్క్రాంతుండై బ్రాహ్మణులతోఁ బ్రవేశించి.

ఓ బ్రాహ్మణులారా! అదె భూపతి కవితో మాటలాడుచు నిలువంబడియున్నాఁడు. సమీపమునకుం జని మీయభీష్టార్థంబులు దెల్పుకొనుఁడు.

అని నిష్క్రాంతుండయ్యె.

బ్రాహ్మణులు రాజుకడకుం జనిరి.

భోజుఁడు. ఓవిప్రులార! మీర లే మపేక్షించి వచ్చితిరి?

బ్రాహ్మణులు. మహారాజ ధన మపేక్షించి నీదగ్గఱకుం జనుదెంచినారము. వేదవేదాంగంబు లభ్యసించినవారము. నిష్ప్రచ్ఛరంబునం గలుగునిడుమలు సహింపం జాలక నిన్నుం గాంచ వచ్చితిమి.

భోజుఁడు. ఓవిప్రులారా! మీకుం గవితాసామర్థ్యంబు గలదా! శ్లోకం బేదేని రచించుకొని తెచ్చితిరా!

బ్రాహ్మణులు. ఓమహారాజ! శ్లోకము చేసికొని వచ్చితిమి. అది సగమే కాని పూర్ణము గాలేదు.

భోజుఁడు. నవ్వుచు.

మీరు ఛాందసు లరని తెలియుచున్నది. అర్థశ్లోకమును రచించినవారు తక్కిన సగము రచింపలేరా! మంచిది చేసిన యర్థశ్లోకంబైనను పఠింపుఁడు.

సీత. ఆత్మగతమున,,

వీరలను గుఱించి యే నేమ చింతించినయది.

బ్రాహ్మణులలో నొకండు,,

శ్లో. అణో రణీయాన్ మహతో మహీయాన్,, అనియెను.

మఱియొకబ్రాహ్మణుండు,,

శ్లో. యజ్ఞోపవీతం పరమం పవిత్రం,, అనియెను.

భోజుఁడు. నవ్వుకొనుచు.

మిత్రమా! ఈ విప్రులు కేవలము ఛాందసులు. తాము గఱచిన వేదవాక్యము లను శ్లోకఛందము లని పఠించెదరు. వీరలయజ్ఞానంబుం గాంచిన మాపసంబునకు వెగటయ్యెడిని. ఈరెండువాక్యములను కేర్చి సరసంబుగ నొకశ్లోకము పఠింపుము.

కాళిదాసుఁడు. మహారాజా వినుము. వీరలు వచించినవాక్యములలో అణో రణీయాన్, అనువాక్యము మొదటను యజ్ఞోపవీతం అనుదానిని కడపటను చేర్చుకొనిన నాఁడువువాక్యము నడుమ సరిపడివచ్చును. ఎట్లన:—

* శ్లో. అణో రణీయా న్మహతో మహీయా। న్మధ్యం నితంబశ్చ యదంగనాయాః,
తదంగహారిద్ర నిమజ్జనేన, । యజ్ఞోపవీతం పరమం పవిత్రం.

భోజుఁడు. సంతోషపరవశుండై కాళిదాసుని కౌఁగిలించుకొని,,

ఓమిత్రమా! కాళిదాస! కవి యన్న నీవ కావే! ఇట్లు సరసంబుగ వచియింపువాఁ డెవ్వఁడున్నాఁడు? ఇట్టి సరసాగ్రణి వగు నీకుఁ బ్రియతమావిరహం బుండం బోలదు.

కం. నవనీతమువంటిది యీ భువి । సరసుల హృదయ మెప్పుడు పూఁబోఁడులతోఁ,
గవఁగూడి మెలఁగకున్నను । నవనవమనుఖాగ్నిశిఖల నడిఁ జెంది చెడున్.

నీవు నా ప్రియావిరహంబున గుందుచున్నావని మధుపవనాబోధితయై లీలావతీ దేవి నాకుం జెప్పినయది. నీవు దయితాసహితుండవై సుఖంబుం గాంచుచుండటం జూచి యానందంబుం జెంద మనం బువ్విళులూరుచున్నయది. తదానయనాప్తిం జేకఁ బ్రయత్నింపవలయు. ఇప్పుడు సూర్యుండస్తాద్రిశిఖరారూఢుం డయ్యె. సంధ్యాసమయం బ్రవర్తించెడిని. నీ వీ సంధ్యను వర్ణింప విన నాకోరెదను.

కాళిదాసుండు. మహారాజ వినుము.

---

* టీ. యదంగనాయాః = ఏకాంతకు, మధ్యం = నడుము, అణోః = సూక్ష్మమునకంటె, అణీయాన్ = మిక్కిలిసూక్ష్మమో! నితంబశ్చ = పిఱుందు, మహతః = గొప్పదానికంటె, మహీయాన్ = మిక్కిలిగొప్పదియో! తదంగ..మజ్జనేన:—తత్ = ఆకాంతయొక్క, అంగ = తనువున నలందుకొనియుండు, హారిద్ర = పసుపునందు, నిమజ్జనేన = మునుంగుటచేత, యజ్ఞోపవీతం = జన్నిదము, పరమం పవిత్రం = పరమపరిశుద్ధము. అతిసూక్ష్మ మగుమధ్యంబు నతివిపులం బగునితంబంబులును గలకాంత కడుముత్తమమత్తకాశిని యై యుండక పోదు. అట్టిదానిఁ గౌఁగిలించుకొనిన నద్దానియంగసంగత మగుచున్నపసుపున మగ్న మైన జన్నిదమే పరమపవిత్ర మైనజన్నిదము.

ఈ శ్లోకమునకు సరియయిన యాంధ్రపద్యము.

ఉ. ధారుణి నేలతాంగికి నితంబయుగంబును గౌనుదీవెయున్,
హారిమహాత్త్వకంబెడు మహత్తనఁగా నణువైనదాని కిం,
పారసణుస్వరూప మన నందము మీఱును దానిసోఁకఁగా,
శ్రీకరనిమగ్న మైనపసుపుచెన్వజన్నిదమే పవిత్రమౌ.

* శ్లో. వ్యసనిన ఇవ విద్యా క్షీయతే పంకజశ్రీః। గుణిన ఇవ విదేశే దైన్యమాయాంతి భృంగాః,
కునృపతిరివ లోకం పీడయత్యంధకారో। ధన మివ కృపణస్య వ్యర్థతామేతి చక్షుః.

భోజుఁడు. సంతసంబుతో,,

మిత్రమా! ఇది దశమాసకల్పనము ప్రపంచానుసారంబై యుండుటంబట్టి కరము మోదావహం బయ్యె.

బ్రాహ్మణులంగాంచి,,

ఓ బ్రాహ్మణులార! మీకు శ్లోకము రచియించు సామర్థ్యము లేకపోయినను మీరు సంతరించి తెచ్చిన శ్రుతివాక్యంబులచే నీమహాకవివలన నతిరుచిరార్థామృతంబుఁ గ్రోలంగఁ గంటిని. ఇమ్మహానందంబునకుం గారణభూతుల రైతిరి గాన మిమ్ము సత్కరింపవలసియున్నది. ఓరీ యెవఁ డక్కడ ?

దౌవారికుఁడు ప్రవేశించి,, మహారాజ యేమి ముదల ?

భోజుఁడు. ఓరి దౌవారిక! ఈవిప్రులను గోశాధికారులకడకుం దోడ్కొని పోయి చెరియొక లక్షధన మిప్పించునది.

---

* టీ. పంకజశ్రీః = తామరసములయొక్క కాంతి, వ్యసనినః = ద్యూతాది సప్తవ్యసనములం దగులుకొన్నవానియొక్క, విద్యేవ = శాస్త్రజన్యజ్ఞానమువలె, క్షీయతే = క్షీణతనొందుచున్నది, శాస్త్రము లెన్ని చదివినను ద్యూతమద్యపానాదులం దగులుకొన్నవానికి జ్ఞానము క్షీణించుచు వచ్చు. అట్లే సాయంకాలము గాఁగాఁ బంకజముల కాంతి క్షీణించుచున్న దని యర్థము. గుణినః = గుణవంతులు, విదేశ ఇవ = పరదేశమునందుంబోలె, భృంగాః = తుమ్మెదలు, దైన్యం = దీనతను, ఆయాంతి = చెందెడిని. గుణవంతులు వారియోగ్యత యెఱింగి గౌరవించువారలు లేమింజేసి పరదేశంబున దైన్యంబు నొందుచందంబునం దుమ్మెదలు తమ కామెత లొసంగి గౌరవించు పంకజినీ సముదయంబు మొగిడ్చుకొనుటంజేసి దైన్యంబునుం జెందెడిని, అంధకారః = చీఁకటి, కునృపతిరివ = కుత్సితుండగు రాజువోలె, లోకం = జనులను, పీడయతి = బాధించెడిని. కునృపతి కప్పములు మొదలగునవి మెండుగ విధించి జనుల దారిద్ర్యదుఃఖంబున ముంచి పీడించును. కృపణస్య = పిశునునియొక్క, ధనమివ = ధనమువలె, చక్షుః = కన్ను, వ్యర్థతాం = నిష్ప్రయోజనత్వమును, ఏతి = చెందెడిని. కృపణుఁడు ధనమును దా ననుభవింపఁడు. పరుల కీఁడు. వానిధనమువలె దానోపభోగములు లేమింజేసి వ్యర్థతయే గతి.

దౌవారికుఁడు మహారాజ! అనుగ్రహాంబ.

అని విప్రులందోడ్కొని నిష్క్రమింతుండయ్యె.

భోజుఁడు. మిత్రమా! మహాకవీ! సంధ్యోపాసనాదికార్యంబులకుం బోదము రమ్ము. కొద్ది దినములలోనం గరూశదేశమునకుం జనం బ్రయత్నంబు సలుపుదము.

కాళిదాసుఁడు మహారాజ! యట్లయగుంగాక.

అని నిష్క్రమింతురైరి.

ఇది కాళిదాసచరిత ప్రకరణమునందు

నవమాంకము సమాప్తము.

శ్రీరస్తు.

శ్రీరస్తు.

కాళిదాసచరిత్రప్రకరణము.

దశమాంకము.

బ్రాహ్మణవేషధారియై భోజుఁడు ప్రవేశించుచున్నాఁడు.

భోజుఁడు. నేను గళాచంద్రునికార్యార్థము కరూశదేశాధీశునికడ కరుగ బ్రాహ్మణవేషధారినై యిదె వచ్చినాఁడ. కరూశదేశాధీశునినగరంబుం జొచ్చినాఁడను. బ్రాహ్మణవేషధారి నైతినిగాన రాజసభయందుఁ బ్రవేశంబు సులభంబ యగును. ఇదె రాజనగరు!

ప్రవేశం బభినయించి,,

ఓరి ద్వారపాలక! ధారాపతి యగుభోజభూపాలునిసభ నుండుకవి యొకఁడు సన్నార్థియై వచ్చియున్నాఁ డని వచింపుము. ఓరి! యేమనియెదవు! రాజు విద్వత్పరివేష్టితుండై యితరదేశాగత పండితులరాకకుం బ్రతీక్షించుచున్నవాఁడు; మీ రనుమతివ్యాంతరముగ రాజునొద్ద కరుగవచ్చు ననియా పల్కెదవు? అట్లైన మఱియు మేలయ్యె. ఇదె రాజసభ కేఁగెద.

పరిక్రమించి,,

వీర్యగుప్తుం డిదిగో! సింహాసనాధిష్ఠితుండై యుండెడిని. సమీపమునకుం జనియెదను.

అని కొన్నియడుగులు సనియెను.

విద్వత్పరివేష్టితుండై వీర్యగుప్తుండు ప్రవేశించె.

భోజుఁడు. రాజా! స్వస్తి గలుగుంగాత.

వీర్యగుప్తుఁడు. బ్రాహ్మణోత్తమా! నమస్కరించెదను. మీ రెక్కడనుండి వచ్చితిరి?

భోజుఁడు. ధారాపతి యగుభోజభూపాలునిసభనుండి?

వీర్యగుప్తుఁడు. సాదరముగ,,

అట్టు లయిన సారతరవిద్యావిశేషవిభూషితులరై యుండంబోలు.

భోజుఁడు. ఔను. ఆ ధారానగరంబునందు సయితము కవిగానివాఁడు లేఁడు. అట్లుండం దత్సభావిభాసితు లగువారి నడుగవలెనే! ఆభోజునిసభ కళింగ, ఘూర, పినాకాక, శంకర, శారేంద్ర, విద్యావినోద, రేఫణ, గోవింద ప్రముఖసుకవిగణంబుచే

నలంకృతంబై యుండు. అందుఁ గాళిదాస, భవభూతి, దండి, భట్టబాణాదులు కవిత్వమున
కరమతిశయించినవారు. అందును గాళిదాసుండు మిన్నయై యుండెను.

వీర్యగుప్తుఁడు. ఓబ్రాహ్మణోత్తమా! దండియును భవభూతియును భట్టబాణుం
డును నిరుపమకవితాచాతురీధురీణు లనిపించిరి. వారికన్నను గాళిదాసుండు శ్రేష్ఠుఁ
యని యేర్పడినచరిత్రంబు లుండునుగదా! అని చెప్పి వీనులకు విందొనర్చెను.

భోజుఁడు. రాజా! అట్టిచరిత్రంబులు పెక్కులు గలవు. వినుము. మహాకవి
కాళిదాసుండు తనకవితాచమత్కారంబుచే సకలము ధారాపతిని మెప్పించుచు నత
డొసంగినయర్ధసింహాసనమున నాభోజునితోడ నాసీనుండై యుండెను. ఇట్టిగౌరవంబు
గలుగుటంబట్టి భట్టబాణప్రభృతులు మనసునం గినియుచు సమానులగు వారలయి రాజున
కతనియందుం గలగౌరవజ్ఞానమును దొలంగింపం దలంచి యాలోచించి కవివరుండు
లేనిసమయంబున భోజునికడకుం బోయి దేవా! ధారాపతీ! కాళిదాసుండు వేశ్యా
లంపటుండై యున్నవాఁడే గాక; మత్స్యమాంసంబులు భుజియించుచున్నాఁడు.
అనుదినమంగడివీధిలో నుండి యవి విలుచుకొని పోవుచుండఁగా మే మెల్లవారమును
జూచినవారమే. బ్రాహ్మణుండై జనించి చేపలు తినుట ధర్మవిరుద్ధముగదా యని
యనిన రా జెదలో నాలోచించి వీర లతనిపయి నసూయచే నసత్యంబులు పల్కు
చున్నా రని నిశ్చయించికొనియు వారలమానసము చిన్నబోకయుండ నాద్విజులతో
నోపండితులారా! అతఁడు చేపల నెత్తికొనిపోవుచుండఁగా నేను కన్నట్లు చెప్పి
పిలుచుకొని రండు; మీరలు నుడివినయర్థంబు యథార్థం బయ్యెనేని యతని గాసి
వింతము. అని చెప్పి పంపఁగా వారలు తాము పల్కినయసత్యవచనంబుల సత్యము లని
నిరూపింప నోడి మఱునాఁడు మొదలు సభకు రాకుండిరి. కాళిదాసుం డది గాంచి
వారలవంతయు దుష్టం దలంచి యొకనాఁడు వారు చూచుచుండ తాంబూలమునకుం
జని చేపలఁగొని చంకఁ బెట్టుకొని రాజపథ్యంబునఁ జనుదెంచుచుండెను. భట్టబాణ
ప్రభృతు లట్లాతఁడు సనుదెంచుచుండం గాంచి మించినముదంబున నతనికడకుం జని
యోమిత్రమా! కాళిదాస! నిన్నిప్పుడ భోజుండు దోడ్కొనిరమ్మని మముఁ బంపె
నని చెప్పఁగా దీనాననుండువోలెఁ దోఁచుచు నొక్కింతతడవు తప్పించుకొనిపోవం
గడంగి తత్తరపడువాఁడునుంబోలె నభినయించి తుదకు విధిలేక చనుదేరంబూని వాని
మగిడిఁ దదాసీనుండై భోజసభకు రాఁగా,

రాజు కవిం గాంచి శ్లో (1) "కస్తే కిం తవ" అని యడిగెను.

అందుకు కవి రాజుం గాంచి (2) "పుస్తకం" అని బదులుచెప్పెను.

అది విని రాజు (3) "కి ముదకం" అని యడిగెను.

అందుకు కవి (4) "కావ్యార్థసారోదకం" అని బదులు చెప్పెను.

అది విని రాజు (5) "గంధః కిం" అని యడిగెను.

అందుకు కవి (6) "ఘనరామరావణమహాసంగ్రామరంగోద్భవః" అని చెప్పె.

అది విని రాజు (7) "పుష్పః కిం" అని యడిగె.

అందుకు కవి (8) "నవతాళపత్రలిఖితం" అని బదులుపల్కె.

అంత రాజు (9) "కిం పుస్తకం హే కవే! అని యడిగెను.

అందుకు కవి (10) "రాజన్ భూమిసురోత్తమాదృత మిదం రామాయణం పుస్తకం" అని యాచేపలకట్టను భూమిపయిం బడవేయఁగా నది కాళీకటాక్షంబున రామాయణపుస్తకం బై యొప్పెను. రాజు పరమానందంబుం జెందె. వైరులెల్ల విచ్చాయ వదనులై యేమియు ననలేక యుండిరి. అనినత భట్టిభాణుండు కాళిదాసునియం దతిమానుషప్రభావంబు గల దని యెంచి యాతనితో సఖ్యంబున మెలంగుచుండెడిని.

వీర్యగుప్తుఁడు. ఓ విప్రవర్యా! ఆకవివరునికిం గలదివ్యప్రభావం బేమని వర్ణింపంగలము.

భోజుఁడు. ఓరాజా! ఇంతమాత్రమే కాదు! దండికిని యాతనికి జరిగినకలహంబునం దీ తని ప్రభావంబు కరం బరుదై తోఁచు. అది సెప్పెదను విను.

---

1. కస్తేకింతవ=నీచంకలోనుండునదేమి?
2. పుస్తకం=పుస్తకము.
3. కిముదకం=నీళ్లేమి?
4. కావ్యార్థసారోదకం=కావ్యార్థంబులలోని సారమనియుదకము.
5. గంధఃకిం=కంపేమి?
6. ఘన..ద్భవః=రామరావణులమహాయుద్ధమునంజచ్చినపీనుఁగులకంపు.
7. పుష్పఃకిం=కోఁకలేమి?
8. నవ.. ఖితం=క్రొత్తతాటాకులందు మొదళ్లు కొనలు దఱుగనివానియందు వ్రాసినది.
9. హేకవేకింపుస్తకం=ఓకవీ! అదేమి పుస్తకము?
10. రాజన్భూ...పుస్తకం. ఓరాజా! విప్రోత్తము లాదరించుచుండు రామాయణ పుస్తక మిది.

ఒక దినమున నాఖేటకక్రీడకుం జని యుండి ప్రభాతసమయసమాగతుండై తాను అంగటనుండు కవివరులం గనుంగొని.

భోజుండు ; శ్లో. చరమగిరినితంబే చంద్రబింబం లలంబే ,,

అని ప్రభాతవర్ణనోదారమగు నొక సమస్య నొసంగ.

అంతకుం దొలుత భవభూతి; శ్లో. అరుణకిరణజాలైరంతరిక్షే గతశ్రీః,, అని యనిరి.

అంత దండియును ; శ్లో. చలతి శిశిరవాతే మందమందం ప్రభాతే,, అని వక్కాణించె.

ఈయిరువురు నడిగినయర్థంబులను దనభావంబునం బొదలునవి గామిచేఁ గాళిదాసుని నడిగెను.

అతఁడు. శ్లో. యువతిజనకదంబే నాథముక్తోష్ఠబింబే ,, అని

వచింపఁగా రాజు కరమునంతసించి కాళిదాసుని విశేషముగను దక్షిణాదిని యథోచితముగను సన్మానించెను.

అందుకు దండి కోపోద్దీపితుండై రాజుం గాంచి నీవు కాళిదాసునియందు బక్షపాతంబు గలవాఁడవు గాన నతని నెలుక సన్మానించితి వని మాటిన భూపతి మా యిరువుర తారతమ్యంబు భువనేశ్వరీసమక్షంబునం గాని వ్యక్తంబు గా దయ్యెదికుం జనుఁ డని చెప్పిన నతండు కాళిదాసునిం దోడ్కొని యయ్యాలయంబునకుఁ బయనమయి యూరు వెడలఁగా నొకనాఁడును వీ రిరువురును గాంచనిపూఁదోటయొకటి గన్పడియె. దానిరమణీయత కచ్చెరువందుచు నాయిరువురు నందుం జొచ్చి యాయుద్యానము నందుంబచ్చవిలుకానిమాయయో యనం దగు నొకమచ్చెకంటిం గాంచి తదీయసౌందర్య విశేషంబున కరుదందుచు నాపూర్ణచంద్రాననతో మాటలాడం గోరిక వొడమఁగా నాకుంభకుచచెంగటికిం జేరిరి. అప్పుడు దండి యిట్లనియె.

---

* టీ. అరుణకిరణజాలైః = అనూరునికిరణములగుంపులచేత, అంతరిక్షే = ఆకాశము, గతశ్రీః = నక్షత్రములు మాసినది కాఁగా; ప్రభాతే = ప్రాతఃకాలమునందు, శిశిరవాతే=చల్లనిగాలి, మందమందం=మెల్లమెల్లగా, చలతి=వీవఁగా; యువతిజనకదంబే=ఎల్లప్రాయంపుంబడఁతులగుంపు, నాథముక్తోష్ఠబింబే=నాయకులచే విడువంబడిన యధరబింబములు గలది కాఁగా ; అనఁగా నప్పుడే తమదయితల నధరామృతంబుఁ గ్రోలి విడుచుచున్నారని భావము. చరమగిరినితంబే=అస్తాద్రిసానువునందు, చంద్రబింబం=చంద్రునిబింబము, లలంబే=వ్రేలాడెను.

* శ్లో. చూర్ణ మానీయతాం తూర్ణం పూర్ణచంద్రనిభాననే,,

అని యడుగఁగాఁ గాళిదాసుండును.

† శ్లో. పర్ణాని స్వర్ణవర్ణాని కర్ణాంతాయతలోచనే ,,

అనియనియెను. అందు కాకాంతామణి తనసకియుం జేరి యిట్లనియె.

‡ శ్లో. పర్ణాని దీయతాం చూర్ణం తూర్ణం చంద్రనిభాననే.

కాళిదాసాయ కవయే దండినే పండితాయచ.

అని చెప్పి యాకాంత సఖితో నావనంబుతో నంతర్హిత యయ్యె. అట్లు కాఁగా నది తమతారతమ్యంబుం దెల్పం బొడసూపి యంతర్హిత యయినభారతి యని యెంచిరి. తన్నుఁ బండితసామాన్యునిగాఁ బల్కినందుకు దండి గతాభిమానుండై కాళిదాసుని గారవించె. ఇట్లె భవభూతియు నొకనాఁడు భోజునిచామరగ్రాహిణి సీతనేయుమన్న రత్యంతపద్యసంబున నితనికి నోడిపోయె. అది యెల్లరకువిదితంబు.

పిర్యగుప్తుఁడు. ఆశ్చర్యపడుచు ,,

ఆ! ఆకాళిదాసునియందు దేవికిం గలవాత్సల్యాతిశయంబు దేమని పొగడం గలవాఁడ? అత్యద్భుతం బాకవివరునిమాహాత్మ్యము.

---

* టీ. పూర్ణచంద్రనిభాననే=పున్నమచందురుని బోల్పయిన మోముగలదానా! తూర్ణం=వేగముగ, చూర్ణం=సున్నము, ఆనీయతాం=కొనితేఁబడుఁగాత.

† కర్ణాంతాయతలోచనే = చెవులదనుక దీర్ఘములై యొప్పుకన్నులుగలదానా! స్వర్ణవర్ణాని పర్ణాన్యపి=బంగారువన్నెగల యాకులును, తెమ్ము.

‡ చంద్రనిభాననే=చందురుని బోల్పయినమోముగలదానా, తూర్ణం=వేగముగ, కవయేకాళిదాసాయ=కవియగు కాళిదాసునికి, పర్ణాని=ఆకులును, పండితాయదండినే= పండితుఁడైన దండికి, చూర్ణం=సున్నమును దీయతాం=ఇమ్మా!

కవులునుడిపిన పద్యమునం బూర్వార్థమునందుఁ దూర్ణ మనిరెండుపద మధికము. ఉత్తరార్థమునందుఁ గర్ణాంతాయత ,, లోచనే యనుచోట హృదయంగమం బైనసారస్యముండుటంబట్టి పూర్వార్థము చెప్పినవాఁడు పండితుఁడనియు నుత్తరార్థముచెప్పినవాఁడు కవియనియు నభిప్రాయము.

మఱియు భోజునిసభయందు జరిగినయతనియతిమానుషప్రభావోత్కర్షకంబు లగు చరిత్రంబులు పెక్కులు వినియున్నాఁడను. ఆతనిం బిలిపించి యతనియిష్టార్థంబు లొసంగి పూజించి కృతార్థతం గాంచ నెంచియున్నాఁడ. ఇది యెప్పటికి లభించునో యెఱుంగ.

భోజుఁడు రాజా! నీ కాయతిశయంబుఁ జెందుట కిదియె యదను!

వీర్యగుప్తుఁడు. విప్రోత్తమా! అదెట్లు!

భోజుఁడు. రాజా! చెప్పెదను. వినుము. మధుమంతపురాధినేతకూఁతురు మదనసేన యిప్పుడు నీచేతం జిక్కియున్నదిగదా!

వీర్యగుప్తుఁడు. సత్వరముగ. ఔను! అయిన నేమి.

భోజుఁడు. ఆకన్యకాశిరోమణి నతని కర్పించితి వేని యతనియిష్టార్థప్రదానంబు సల్పినవాఁడ వగుదువు.

వీర్యగుప్తుఁడు. వైచిత్ర్యంబుతో.

ఈ కవి దానింగోరుటకుం గతం బేమి?

భోజుఁడు. ఆమదనసేన యతనిసతి.

వీర్యగుప్తుఁడు. సోద్వేగముగ,,

ఆ! ఆతనిపత్నినా! నే నపహరించితిని!

ఆహా! ఎంతటి దుష్కార్యంబు సేయంబడె! ఆ కన్యక విద్యుల్లతయను నవ్వోడించుటచే నీను వెరిగి సమయంబు రాఁగా నాకస్మికంబుగ దొరకిన యాకన్యకాలోకశిఖామణిని; గౌతమునిచేతం జిక్కి వెక్కుచుండు దానిఁ దప్పపోయుం డై సమదాంతిన యవనునిం బిలుకుమాఱిచి తోడ్కొని వచ్చితి. ఇతనిభార్య యని యెఱింగిన నప్పుడ యతనికి సమర్పించి నాజన్మంబుఁ గృతార్థతాభాజనంబుగఁ జేయక పోదునే!

భోజుఁడు. ఓ రాజా! ఇప్పటికి మించినదేమి? అట్లొనర్పం జనును సుమా!

వీర్యగుప్తుఁడు. ఓ విప్రోత్తమా! మదనసేన బ్రాహ్మణపత్ని యని యెఱుంగను. ఎఱింగితినేని తదపహరణంబునం బ్రవర్తింప. గౌతముఁడు కపటంబున నొకగాడిదెలమేపువానికి దానిం బెండిలిసేయించె నని వినియుంటిని.

భోజుఁడు. ఓ రాజా! ఆగాడిదెలమేపువాఁ డెవఁ డని యనుకొంటివో! వాఁడె నీముఖ్యామాత్యుఁ డైనమిత్రమాధవునికుమారుండు కళాచంద్రుండు. అతండె కాళిదాసుండని కీర్తికెక్కియున్నాఁడు.

వీర్యగుప్తుఁడు. ఉల్లాసంబుతో,,

ఆశ్చర్యం బగుమిత్రమాధవునిపుత్రుఁడా కాళిదాసుండు! కళాచంద్రుండు నాకు సహాధ్యాయుఁడు. అతఁడు గురుశాపంబునం గడుకష్టలం గూడి మెలంచున్నాఁ డని యెఱింగి మిత్రమాధవునితో మనంబునందుఁ గడు సంతపించుచు నానేకస్థలంబుల వెదకి వెదకితదుపలబ్ధిలేక చింతించుచుంటిమి. ఇట్టుండ నాకళాచంద్రుండె కాళిదాసుఁడయి గన్పడుచున్నాఁడని వింటి. ఇంతకంటెఁ బరమముదంబు గలదే! శపథంబు సెల్లింప మదనసేనం దెచ్చినాఁడ నంతియకాని దానియం దేదేని విప్రియంబు నడప నాకు మనం బొప్పదు. ఆకన్యకయు నియ్యెడకుం జనుదెంచుటాదిగ తనభర్తృసమాగమమునకేమొ ఘోరవ్రతంబు సల్పుచున్నయది. ఆసతీతిలకంబు నేయంబూనినవ్రతాచరణంబు పరమా మోదదాయకం బయ్యె. దైవవశంబునం బ్రాహ్మణాపరాధంబును మిత్రద్రోహంబును నాపుం గలుగక తప్పిపోయె. నేను తొలిపుట్టువున నేమిపున్నియం బొనరించితినో! నాప్రాణమిత్రం బగుకళాచంద్రునిం గాంచి యతనివల్లభ నతనికి సమర్పించి ధన్యుం డను గావలె నని యున్నాఁడ. ఆతం డెయ్యెడ నున్నాఁడో! ఈమహాతిశయంబు నా కెప్పటి కగునో! మదనసేనను గళాచంద్రునిం గూర్చి వారలు సుఖాంబుధిం దేలం జూచి నాకన్నులకుం ఫలంబు నెప్పుడుసంపాదించుకొనంగలనో!

భోజుఁడు. ఓ రాజా! ఆతం డీయూరన యున్నాఁడు. నీ వనుకొన్నకార్యంబు నెఱవేర్చి పరమామోదంబును భాసురతరయశంబుం గాంచుము.

వీర్యగుప్తుఁడు. ఓవిప్రోత్తమా! నాయందుఁ గరుణ యుంచి యాకళాచంద్రుం డుండుచోటికి నన్నుం దోడ్కొని పొమ్ము. ఆతనిని సపాదపతనంబుగ నభ్యర్థించి తెచ్చి మదనసేనతోఁ గూర్చెదను.

భోజుఁడు. ఓరాజా! అట్లయినం బోదము రమ్ము.

అనినిష్క్రాంతులైరి.

శుద్ధవిష్కంభము.

లీలావతియుం గాంచనమాలయుం బ్రవేశించిరి.

లీలావతి. ఓసీ కాంచనమాలా! నేను సాధారణవిప్రకామినీవేషంబుం బూని పతిప్రియవధానం గానో న న్నెవరు గనిపెట్టం జాలరు. ఈయుపవనంబు పురుషవర్జితంబై "ఐవి క్రొంబసుచు మనకుం గోరినచోటులకుం జన నను వై యున్నది. మఱియు నిది శంక

పిక నిరంతరారావభరితంబై చెవులు సోఁకియుంచెడిని. శుభకరంబు లగుశకునంబులు గానంబడుటం జేసి మనయభీష్టార్థంబు వేగమ సఫలమగు ననియుం దోఁచుచున్నది.

ముందుకు దృష్టులు నిగుడించి,,

ఓసి కాంచనమాలా! అదె! యాసరోవరంబును గ్రొత్తటం ... జూడుము. అయ్యెడ నొకమనోహరం బగుపర్ణకుటీరంబును పదంతరంబున నొక కాళికామూర్తియు నా దేవియెదుటఁ గఠోరతపంబు సేయుచు గూరుచుండినయొక పుండరీకపత్రాక్షియుం గనంబడెదరు. ఈకామినీతిలకంబె నీప్రాణనాథునిదయిత యై యుండవలెను. ఆయ్యెడకుం జని యాకామినీమణివృత్తాంతం బారయుదము.

పరిక్రమించుచున్నారు.

లీలావతి. ఆశ్చర్యముతో,,

ఓసి కాంచనమాలా! ఈ సుందరీలోకలలామంబును గాంచితివె!

ఉ. ఏమి వయోవిలాస మిది యేమి సురూపవిశేష మేమి యీ,
కోమలదేహభవ్యరుచికోమలికం బిది యేమి యారయీ,
కామకళామనోజ్ఞముఖకాంతి యి దేమియొ గాంచలేదె యీ,
సామజయానవంటి పెరసాంకవగంధుల నీధరాస్థలిన్.

ఈకోమలి యిపుడు కఠోరతపశ్చర్యావిశేషంబు సలుపుచుండుటం గాంచి.

కం. పతిఁ బాసి నవసి మానవ। సతిరూపున వ్రతము లోలి సలుపఁ గడఁగుచా,
రతియో యని తలఁపందగు। నతివ యి దేలా వ్రతంబు లాస సలిపెడిన్.

ఈ మనోహరాంగివృత్తంబు మన మారయుం దగునదియై యుండు. ఈ కాంత వసించుపర్ణకుటీరంబునకు దక్షిణమున నుండురసాలవల్లరీనికుంజంబుమాటున నుండి యిది యాడుకొనువచనంబులచే దీనివృత్తం బారయుదము.

కాంచనమాలయు లీలావతియు రసాలవల్లరీనికుంజాంతరిత లైరి. భోజుండును గాళిదాసుండును వీర్యగుప్తుండును బ్రవేశించిరి.

వీర్యగుప్తుఁడు. ఓభోజభూపతీ! నీవు విప్రవేషంబునం జనుదెంచి నన్ను మోస పుచ్చితివి. నీవు మన్నగరంబునకుం జనుదెంచినప్పుడు నిన్నే నే రీవిధి గారవించి తోడ్కొనిపోవలయునో యది గావింపకుండ నన్ను వంచించితివి. ఇట్లు విప్రవేషం బునం జనుదెంచి నాప్రమాదంబుం బ్రకాశింపం జేసితివి.

భోజుఁడు. శిష్యగుప్తుఁడా! ఏ మన్మథాకారుండనుకూలించెనో? లేక ప్రతికూలించెనో? ఈయుద్యానమెల్లఁగల ప్రఫుల్లపుష్పములచేఁ జనుదెంచితిని. ఇదియెట్లని [illegible] ప్రకాశితుఁడు గాకుంటిని. నిజ [illegible] గని [illegible] ప్రమాదపడితి [illegible] కామిని గానుటనుండుఁ బ్రమాదంబు జెందినయితివి. [illegible] గని మఱికొందఱు [illegible] యున్నది సుమా!

శిష్యగుప్తుఁడు. ఓభోజభూపతీ! ఇది నాయుపకరించినపుష్పయజ్ఞంబంట. బ్రాహ్మణపత్నియం దపరాధంబు సర్వము మిత్రపత్నియందు విప్రియంబు సర్వము శుద్ధం బొనరించువాఁడు గదఁడె! అట్టిదుష్కృత్యంబు నాకుం గల్గక యుండుటకుంటె [illegible] మిగులను! అదె యనుంగొనుఁడు; మదనసేన తపంబుసల్పుచుం గృశించుచుండెను; మన మీనాతి పరింపుకోటి [illegible] నుండుటమాత్రంబు మాటున నుండి యీరాజసేవను [illegible].

ఎల్లవారును దమాలకుంజంబుమాటునఁ జేరిరి.

భోజుఁడు. మిత్రమా! కాళిదాస! నీప్రాణసఖియగు యనుష్ఠించుచున్న [illegible] గనుంగొంటివే!

ఉ. కన్నులనుండి బాష్పములు గ్రిందుగ ధారలుగట్టి పైపయిం,
[illegible] గాఁగా,
[illegible] క్రోవలు లేక క్రుక్కెడిన్,
[illegible] దోఁచెఁగన్.

కాళిదాసుఁడు. కన్నులనుండి బాష్పంబులు గార నూరకుండెను.

కాళికాదేవిప్రార్థనాసక్తయయిన మదనసేన ప్రవేశించెను.

మదనసేన. శోకంబుతో,,

అక్కా! యేమి సేయుదు. ఏఁ జేయంబూనినవ్రతంబును ముగిసినయది.

ఉ. ఆదిని నేఁ గఠోర మగునట్టివ్రతంబుల నాచరించితిన్,
భూరిదయామయాంతరకు భూతపతీందుసిభాస్యకు న్నమో,
దాఁకు నాదెవ న్దయ యథన్యయొకన్ బొడసూపదయ్యె నే,
నేఁటి జీవితంబు ధరియించుచు మించుదు నాథుఁ గాంచుదున్,

[illegible] కొన్నిదినంబులకైనను ప్రాణనాథునిసమాగమంబు దొరకదా యనునడియాస [illegible] గాలంబు గడపుటకు సనువు లేకయున్నది.

ఉ. భూ[illegible] సాధుజన[illegible] [illegible],
[illegible] [illegible],
[illegible] [illegible].
మే[illegible] [illegible].

ఇంక [illegible] [illegible].

ఉ. ఏమి [illegible] [illegible],
భూమిని [illegible] [illegible],
[illegible] [illegible],
[illegible] [illegible].

భోజుఁడు. మిత్రమా! కాళిదాస! [illegible]! [illegible] బాలు. [illegible] కామిని [illegible] [illegible] చెప్పవలెదా!

కాళిదాసుఁడు. ఔను.

కాంచనమాల. దేవి! [illegible] యని యేడ్చుచున్నది. సమీపమునకుం [illegible].

ఇరువురును మదనసేనకు [illegible].

మదనసేన. [illegible] [illegible],,

ఈకాంతామణి చెప్పఁబోయెంగను. [illegible] నిర్వేదంబు [illegible] తెలుపుచున్నది. [illegible].

లీలావతి. మదనసేనతో,,

ఓయవ్వ! నీ [illegible]! ఏకారణంబున [illegible] ?

మదనసేన. ఓయవ్వలార! ఈమందభాగ్య[illegible] యడిగెదరు? [illegible] విన్నమాత్రాన మీకును సంతాపంబు గల్గు.

కం. ఏమందునాయభాగ్యము! [illegible],
శ్రీ[illegible] [illegible].

లీలావతి. ఓజవ్వని [illegible] మదనసేన పని [illegible]. [illegible].

మదనసేన. ఓయవ్వ! ఔను. [illegible]! [illegible] దప్పింపం దరం బగునే! [illegible] [illegible] గుందవలసివచ్చెనదే! [illegible] [illegible] బాయునట్లగునా!

శోకావేగంబుతో " బాష్పంబు లురల్చుచు,,

ఇంక.

గీ. భువనజననేత్ర నిర్మాణపుణ్యఫలము । లలితసౌభాగ్యలీలావిలాసపదము,
రూపగౌరవలక్ష్మీనిరూఢపదవి। మగనియాకారరేఖ నెమ్మదిఁ గాంతు.

అని యేడుచుచున్నది.

లీలావతి. ఓమదనసేనా! ఏయేకాలమున కెవరి యెది యెవనికి లభింపవలసియున్నదో! అది తప్పిపోవునా! ఇట్లని మానసంబునకుం దనవలన నైనంతదనుక సమాధానంబు చేసికొనవలయుంగాని యిట్లు దుఃఖావేశవేగంబున కెదురీఁదుచుండవచ్చునే!

మదనసేన. ఓయవ్వ! ఏమి సేయుదును. ఏటికిం దానమాడఁ బోయినవాఁడింటికిం జనుదెంచునంతలో నాగతి యిట్టు లయ్యెనే! ఇందు కెంత చింతించినం దీఱునా! అదియునుంగాక.

చం. అతిసుకుమారకాయుఁ డతఁ డంగజఘోరనిశాతసాయక,
ప్రతతికిఁ జిక్కి వేదనలపా లయి యోర్వఁగ లేక లోకనే,
త్రతతిఫలంబు వానిఁగను దక్కిన దౌతనదేహయాత్ర స,
మ్మతి విడనాడె నొక్కొ యని మాటికి మాటికిఁ గుందుచుండెదన్.

లీలావతి. ఓమదనసేనా! నీ వంతులకై చింతఁ గూరవలదు. నీదయితుండు కళాచంద్రుం డిప్పుడు ధారానగరంబున నున్నవాఁడు. కాంచనమాల యనువేశ్యాకన్యకవలన నతఁడు తనలోకయాత్రయందు శిథిలుండు గాక యుండెడిని.

మదనసేన. సంతసంబుతో,,

ఇన్నిదివసములకు నాదయితుని క్షేమవృత్తంబు వింటిని. చెవులకలిమికి ఫలంబుం గంటిని. ఆనందసుధాంబుధిం దేలం గంటిని.

ఆత్మగతమున,,

నానాయకుండు మత్ప్రాప్తియం దాశ మాని వేశ్యాకన్యకతో సుఖించుచున్నాఁడు గాఁబోలు!

ఆకాశములక్ష్యముచేసి. ప్రకాశముగ,,

ప్రాణనాథ!

చం. అమరసమాన! నేను గత మాసఁ గఠోరములౌ వ్రతంబులన్,
క్రమమునఁ జేసి చేసి కడుఁ గాసియఁ జెందుచు నుండు నుండెడన్,
రమణినిఁ గూడి నీవు ఘనరాగముతోడఁ జరించుచు న్సుఖం,
బు మహితరీతిఁ గాంచెదవు బోరనఁ బాసెద నిప్డు ప్రాణముల్.

అని విముక్తకంఠయై యేడ్చుచున్నది.

లీలావతి. ఓమదనసేనా! ఉత్తలంపడకుము. ఆకాంచనమాలయే నీకు నీరంబుల నిం జేర్పం బ్రయత్నించుచున్నది.

భోజుఁడు. ఓవీర్యగుప్త! మిత్రమా! ఈ మదనసేన ప్రియవిరహంబున నింకం గొంతతడవునకు శరీరంబు వాయును నని తోఁచెడిని. దానిసమీపమునకుం జని సుధా చంద్రునిరాక యెఱింగించి యూరడింపుము.

వీర్యగుప్తుఁడు. ఓభోజభూపతీ! యట్ల యగుంగాక.

అనిపరిక్రమించుచున్నాఁడు.

మదనసేన. వీర్యగుప్తునింగాంచి. భయోత్కంఠంబులతో. ఆత్మగతమున ,,

ఈవీర్యగుప్తుని కేఁ జెప్పినగడు విప్పటితో ముగిసె. ప్రతిసమాపనానంతరము తనశయనంబునకు వచ్చెద నని నేఁ జెప్పియుంటి మాటమేరకు నాతోఁ గలయ విది యాతం డేగుదెంచుచున్నాఁడు. వీనివలనం దప్పించుకొనుట కుపాయంబు లేదు. ఈప రో జలంబులం బడి ప్రాణంబులు వాయుటయ మానంబు గాచుకొన నను వగు విధానంబు.

ప్రకాశముగ,,

ఉ. ఏ నొకవత్సరంబు గడు వేడ్కతో వేడితి రాజ నిచ్చె న,
న్మానముతోడ నే వ్రతము మానక చేసితి వ్యర్థ మయ్యె పో,
పూనిక వీఁ డధర్మరతి పుట్టి నఘుం గలయంగ వచ్చెడిన్,
మానము గాచుకోఁజనమ మాన్యతఁ బ్రాణము లోలిఁ బాసియున్.

కం. జలములఁ బడి ప్రాణంబులు లలిఁ బాసిన నాకు నిం కిలం గలుగదు పో,
బలవద్వ్యసనము ప్రేల్మిడి। దొలఁగెదఁ గాయంబుతోడఁ దుర్విధివశనై.

అతి త్వరితగతిం జలములకడ కరుగుచున్నది.

భోజుఁడు. ఆ! కష్టము! కష్టము! వీర్యగుప్తుండు తనకడకు వచ్చుటకుం గతంబు యథార్థంబుగ గ్రహింపం జాలక యీనీలాలక యిటేఁడు తన నై జేరిఁ గావించునో

యని [illegible] చెంది [illegible] డిరి. [illegible] వాటిల్లి [illegible]. ఇది [illegible] చేయఁ దెలవారలు తరు. మిత్రమా! [illegible] నీవు [illegible] జేయ [illegible]. ఇం దాలస్య మొనర్పఁ దగదు. [illegible] జేయుము. [illegible] నిప్పుడు [illegible] జను.

కాళిదాసుండు [illegible];

[illegible] త్వరితగతి [illegible],,

ఉ. కోమలి యీయనర్థమునకు [illegible] మా[illegible]పిహా,
నీమది [illegible] డిటఁ బాయుము; [illegible],
[illegible] కీర్తి [illegible] వై [illegible] నీ,
కోమలి [illegible] సర్వము [illegible] వాంఛితమ్.

ఉ. చంద్రముఖీలలామ భవసాగరమగ్నుఁడ నీవు కాయముల్,
సాంద్రతరార్తిచేఁ ద్రొక్కఁగఁ జిక్కఁదనంబున కి[illegible] తేను ని,
స్తాంద్రసురూపలక్ష్మికి నిధానము లే దిఁక వొందటం గళా,
చంద్రుని కేది దిక్కు గుణాంబుధి [illegible] కెటు నంకు నుస్మృతీ.

మదనసేన. భయమోహలజ్జాసంభ్రమంబులతో నిలుచంబడి చూచి. ఆనంద బాష్పకలుకపోలయగుచు,,

నాథ! జయంబగుంగాక.

కాళిదాసుండు,,

కం. లలనా బాష్పస్తంభిత! గళవై పల్కుటయు నాకుఁ గడువడి జయముల్,
గళిగించు నింక నాకు! గ్గలవె భవల్లాభగరిమకంటె న్శుభముల్.

మదనసేన. ప్రాణనాథ! మీరలు ధారానగరంబున నున్నట్టులు వింటిని. ఇప్పు డిచ్చ్యోట కెట్లు వచ్చితిరి.

కాళిదాసుండు. ఓప్రాణదయితా! ధారాపతి యగుభోజభూపతిసహాయంబు యీకేమమునకుం గారణంబు.

మదనసేన. సత్యవమగు,,

ప్రాణనాథ! ఆభోజభూపతియు నేగుదెంచియుండెడివా యేమి?

కాళిదాసుడు. ప్రాణప్రియా! మన [illegible] హీ
పతియను నాకు [illegible] లీలావతియను [illegible]
రూపంబునను నీతో నింతవఱకు దొంగవలె మాటలాడినవాఁడ నీవు లీలావతీదేవీ! ఈవిద్య
గుప్తుండును నాకు బాల్యసఖుండు. ఇతఁడు నీవు నాయొద్ద యుండుట తెలిసి నన్ను
నాకు సమర్పింప నీయొద్దకుం బయలుదేరినవాఁడు [illegible] నాఁడు. అని
యొడంగ [illegible] చినది.

మదనసేన. (ఆత్మగతంబుగ),,

ఆ! ఏమి యిందుమూలమునఁ గదా నాకుఁ బ్రాణనాథునిసంప్రాప్తి గలుగఁబోవు.

లీలావతీదేవికి దగ్గఱి. (ప్రకాశముగ),,

ఆర్యా! మదనసేన యిదె వందనమాచరించెను.

అని నమస్కరించె

లీలావతి. ఓమదనసేనా! రాజపుత్త్రీ! ఇంక నెడఁబాయక నీనాయకునితో
సుఖింపుము.

మదనసేన. ఓయార్యా! ఏ నింతవఱకుఁ దెలియక [illegible] యథోచితవిధా
నంబుఁ జరుపకుంటి. అపరాధంబు క్షమింపం గోరెద.

లీలావతి. ఓమదనసేనా! ఈనాతియు నీదయితునిప్రియసఖి కాంచన
మాల. ఇదియు నీదయితునివిరహవ్యథావిశేషంబు మాకుం దెలిపి మమ్ము నిచ్చటకుం
దోడ్తెచ్చినది. దీనియందు నీవు సహజస్నేహంబుఁ గాంచుందగు.

అని కాంచనమాలకరంబు మదనసేనకరంబునఁ జేర్చి పట్టుకొనుచున్నది.

మదనసేన. ఆర్యా! నీయాజ్ఞ [illegible] మద్దస్తంబుకు గలదే!

కాంచనమాలకరంబు మదనకరంబును బట్టుకొనుచున్నది.

మదనసేన. ప్రియసఖి కాంచనమాలా! నాపనికంటె నెక్కుడు నీ [illegible] గలదా!

కం. పతి యన్యాసక్తుం డని। మతి నెఱిఁగి తదీయు మైత్రిఁ [illegible] దీర్చెన్,
సతి యెవతె గడఁగు నో। కృతమతి కాంచనమాల యట్టిమార్గము నీవే.

భోజుఁడు. కాళిదాసునెదుటకుం జనుదెంచి,,

ఓమిత్త్రమా! కాళిదాస! మహాకవి! మదనసేనాజీవితనిబంధన! వినుము.

చం. సుమసుకుమారగాత్రిని విశోభితపుణ్యచరిత్రఁ గాంచి తీ,
వమలినకీర్తితో విచట నప్పుడు నప్పుడు నాపురంబునన్,
గ్రమముగ సంతతంబును ని కామముదంబున నుండి యిర్వురన్,
రమణులఁ గూడి సౌఖ్యము చిరంబుగఁ గాంచుచునుండుమీ భువిన్.

ఓచెలికాఁడా ఇంకను నీ కేమి ప్రియం బొనఁగూర్పం గలవాఁడను ?

కాళిదాసుఁడు. ఓమిత్రమా ! భోజభూపతీ యింతకంటెను నా కేమి ప్రియంబు గావలెను ? అయిన నిది యగుంగాత.

భరతవాక్యము.

గీ. నిరత మగుఁగాత జనులకు నిండుసుఖము,
లవని ఫలియించుఁగాఁత సస్యంబు లెపుడు,
లీల వెలుఁగోటిరాజగోపాలకృష్ణ,
యాచభూమీంద్రు శ్రీసతి ప్రోచుఁగాత.

ఇది శ్రీరాధానాథచరణకమలచంచరీకాయమాణమానస భార
ద్వాజగోత్రపవిత్రతిరుమలార్య పుత్ర పెరుందేవీగర్భజన్మ
చిలకపాటి వేంకటరామానుజశర్మ ప్రణీతంబైన కాళి
దాసచరిత్రప్రకరణమునందు దశమాంకము
సర్వంబును సంపూర్ణము.

"హిందూరత్నాకర" ముద్రాక్షరశాల, చెన్నపురి :—1928.